14-05Pg1exHMNWJQE:Layout 1 5/14/23 12:40 AM Page 1

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం fb.com/vaartha

PUBLISHED FROM VISAKHAPATNAM ,VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

14-5-2023 ఆదివారం సంపుటి : 29 సంచిక : 103, పేజీలు : 10+6 వెల : 8.00

**మాజీ సిఎం జగదీష్ షెట్టార్‌కు తప్పని ఓటమి**

**ఒకేఒక్క రోజు ప్రచారం లక్ష పైచిలుకు మెజారిటీ**

కన్నడనాట..

# కాంగ్రెస్ జయభేరి

## 136 స్థానాలు హస్తగతం



బలవంతులపై బలహీనుల విజయం: రాహుల్



హైకమాండ్‌దే సిఎం అభ్యర్థి నిర్ణయం: ఖర్గే



### 65కే పరిమితమైన బిజెపి

### 19 స్థానాల్లో జెడిఎస్

### డికెఎస్‌కు లక్షకు పైగా మెజార్టీ

**బెంగళూరు, మే 13:** కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్ పూర్తి ఆధిక్యత సాధించింది. మీడియా సంస్థల ఎగ్జిట్‌పోల్ సర్వేల అంచనాలనుదాటి కాంగ్రెస్ మెజార్టీ సీట్లు సాధించింది. శనివారం సాయంత్రానికి మొత్తం 224 స్థానాల ఫలితాలు వెల్లడయ్యాయి. కాంగ్రెస్ 136 స్థానాల్లో గెలుపొందగా, బిజెపి 65 స్థానాల్లో, జెడిఎస్ 19 స్థానాల్లో, ఇతరులు 4 స్థానాల్లో విజయం సాధించారు. ఈ 4 స్థానాల్లో ఒకటి గాలి ≫13



శనివారం బెంగళూరులో గెలుపు అనంతరం కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు



కాంగ్రెస్‌కు అభినందనలు - ప్రధాని మోడీ



ఓటమికి బాధ్యత నాదే -సిఎం బొమ్మై



సోనియాకు మాటిచ్చా: - డికెఎస్



ఇన్‌చార్జ్ మంత్రి పెద్దిరెడ్డిని కలిసిన గుంతకల్లు వైఎస్సార్సీ నాయకులు

# గుంతకల్లు వైఎస్సార్సీ నేతల్లో అసమ్మతి

ఎమ్మెల్యేలపై ఫిర్యాదుల వర్షం

కళ్యాణదుర్గంలో అసమ్మతి వర్గం బాయ్‌కాట్

**అనంతపురం, మే 13 ప్రభాతవార్త బ్యూరో:** వచ్చే ఎన్నికల్లోపు అసమ్మతి కార్యకలాపాలను తగ్గించి స్తబ్దతగా ఉన్న నాయకులను మళ్లీ చురుగ్గా పని చేసే విధంగా చర్యలు తీసుకునేందుకు వైఎస్సార్సీ ప్రయత్నాలు చేస్తోంది. దిద్దుబాటు చర్యల్లో భాగంగా జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి శుక్రవారం నుంచి కసరత్తు ప్రారంభించారు. శుక్రవారం రోజు మూడు నియోజక వర్గాల సమీక్షలుముగియగా.. శనివారంరోజు మరో మూడు నియోజక వర్గాల వైఎస్సార్సీ నాయకులతో సమాలోచనలు జరిపి వారి అభిప్రాయాలను తీసుకున్నారు. శనివారం రోజు కళ్యాణదుర్గం, అనంతపురం అర్బన్, గుంతకల్లు నియోజకవర్గా ≫13

# వ్యవసాయ మహిళా కార్మికుల ఆరోగ్య పరిరక్షణ



● రక్తహీనత, సర్వైకల్ కేన్సర్ సమస్యలకు శాశ్వత పరిష్కారం ● ఎఎన్‌ఎంలతో ఇంటింటి ఆరా: సిఎం జగన్

**విజయవాడ, మే13, ప్రభాతవార్త ప్రతినిధి :** రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాల్లో స్త్రీలల్లో, శిశువుల్లో ఉన్న కీలక ఆరోగ్యసమస్యలను పరిష్కరించే దిశలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టింది. గ్రామాల్లో వ్యవసాయ మహిళా కార్మికుల ఆరోగ్య సమస్యలను గుర్తించి అందుకు తగినట్లు వైద్యం సహాయక చర్యలను అందించేందుకు సిఎం జగన్ ఆదేశాలకు అనుగుణంగా చర్యలు చేపట్టింది. గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ రంగంలోను, పాడి రంగంలోను మహిళల పాత్ర కీలకంగా ఉంటుంది. ఆరోగ్యపరంగా గమనించినప్పుడు వ్యవసాయ కార్మిక మహిళల్లో అనారోగ్య సమస్యలను గుర్తించారు. వారిని దృష్టిలో ఉంచుకుని సిఎం జగన్ ప్రతి గ్రామంలో విలేజీ క్లినిక్‌లను అందుబాటులోకి తీసుకుని వచ్చారు. వారికి ఫోలిక్‌యాసిడ్‌తో కూడిన మందులు అందజేస్తున్నారు. ఆరోగ్య కార్యకర్తలు ప్రతి ఇంటికి విధిగావెళ్లి వైద్యసేవలు పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఈ అంశానికి సంబంధించి గ్రామీణ వైద్యసేవలు, మహిళలకు అందుతున్న వైద్య సర్వీసులు ఆరోగ్య పరీక్షలపై సిఎం జగన్ అధికారులతో అప్డెట్ ఫీడ్ బ్యాక్ కోసం విస్తతంగా సమీక్షలు నిర్వహిస్తున్నారు. నేరుగా వైద్య, ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులతో సమన్వయం అవుతున్నారు.

ప్రధానంగా గ్రామీణ ప్రాంతాల్లో స్త్రీల్లో అత్యధికంగా కన్పించే రక్తహీనత పరిస్థితిని అధిగమించేందుకు చర్యలు చేపట్టింది. ఏడాదిలోగా రక్తహీనత అనే సమస్య ఉండకూడదని సిఎం జగన్మోహనరెడ్డి అధికారులకు గడువును నిర్దేశిస్తూ కీలకాదేశాలు జారీచేసారు. స్త్రీలల్లో రక్తహీనతతో పాటుగా ఎక్కువగానే కన్పిస్తున్న సర్వేకల్ క్యాన్సర్ నియంత్రణకు అన్ని విధాలుగా చర్యలు చేపట్టింది. పిల్లల ఆరోగ్య సంరక్షణకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. నవజాత శిశువుల మరణాన్ని నియంత్రించేందుకు చర్యలు చేపట్టింది. వారిలో అనారోగ్య సమస్యలకు ప్రధాన కారణంగా వున్న పౌష్టికాహార లోపాన్ని నియంత్రించేందుకు చర్యలు చేపట్టింది. ఆ దిశలో సిఎం జగన్మోహనరెడ్డి ఎప్పటికప్పుడు స్త్రీశిశు సంక్షేమశాఖ, వైద్య ఆరోగ్య శాఖను అప్రమత్తం చేస్తున్నారు. ఆరోగ్యవంతమైన మంచి సమాజాన్ని నిర్మించే క్రమంలో తల్లులు, వారి పిల్లలకు నిరంతరాయంగా పోషకాహారం అందిస్తున్నట్లు సిఎం జగన్ స్పష్టం చేసారు.

పిల్లలు, తల్లుల్లో ఆహారలేమి కారణంగా బలహీనత, రక్తహీనత వంటి అనారోగ్య సమస్యలున్నాయన్నారు. గర్భిణీల్లో 53%మందికి రక్తహీనత ఉందని, తక్కువ బరువున్న పిల్లలు 31,9శాతం ఉన్నారన్నారు. 17.9శాతం మంది పిల్లలు ఎత్తుకు తగిన బరువులేరన్నారు. మరో 31శాతం మంది పిల్లలు బరువుకు తగిన ఎత్తులో లేరన్నారు. ఇంత దుస్థితి ఉన్నప్పటికి గతంలో వున్న పాలకులు పట్టించుకోలేదనే విషయాన్ని గుర్తించాలన్నారు. రాష్ట్రంలో. పిల్లలు, తల్లులు ఎలాంటి అనారోగ్యకర పరిస్థితుల్లో వున్నారో గణాంకాలు, నివేదికలు చెప్పినా అప్పటి ప్రభుత్వాలు కనీసం స్పందించలేదన్నారు. ఇంట్లో తినడానికి తగిన పోషక విలువలతో కూడిన ఆహారం లేకపోతే, అది పిల్లలు మేదస్సు, ఎదుగుదలలో కనిపిస్తోందన్నారు. వైఎస్సార్ సంపూర్ణపోషణ పథకం, వైఎస్సార్ సంపూర్ణ పోషణ పథకం ప్లస్ పథకాల ద్వారా దాదాపు 30.16లక్షలమంది అక్కచెల్లెమ్మలకు లబ్ధి అన్నారు. మొత్తంగా ఏటా రూ.1863.11కోట్లు వ్యయంతో పౌష్టికాహారం సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వం రూ.500కోట్లుకుడా వ్యయం చేయలేదని పునరుద్ఘాటించారు. గతంలో ≫2



కర్ణాటక విజయంపై

# కాంగ్రెస్ సంబరాలు

**విజయవాడ, మే13, ప్రభాతవార్తప్రతినిధి:** దక్షిణ భారతదేశంలో బిజెపికి ఇక స్థానం ఉండదని పిసిసి అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు వ్యాఖ్యానించారు. కర్ణాటక సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ ఘన విజయం ఇందుకు నిదర్శనమన్నారు. దేశ ప్రజలు రాహుల్‌ను భవిష్యత్తు ప్రధానిగా నిర్ణయించారన్నారు. కర్ణాటకలో కాంగ్రెస్ ఘన విజయం సాధించడంతో రాష్ట్ర వ్యాప్తంగా ఆపార్టీ శ్రేణులు సంబరాలు జరుపు కున్నాయి. విజయవాడలో పిసిసి అధ్యక్షుడు రుద్రరాజు, కార్యనిర్వాహక అధ్యక్షురాలు సుంకర పద్మశ్రీ మిఠాయిలు పంచారు. ఈ సందర్భంగా గిడుగు మాట్లాడుతూ కర్ణాటక ప్రజలు కాంగ్రెస్ ఆశీర్వదించి అద్భుత విజయం అందించారన్నారు. ఎన్నికల ప్రారంభమైన దగ్గర నుంచి ఎఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జు ఖర్గే ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ, ప్రియాంకగాంధీ సహా ఎందరో టీమ్ వర్క్ చేసారన్నారు. 2024 ఎన్నికల్లో దేశంలో కాంగ్రెస్ విజయం ఖాయమన్నారు. గృహజ్యోతి, గృహలక్ష్మి, అన్నదాత, యువనిధి, మహిళా శక్తి పథకాలు ప్రజల్లోకి బాగా తీసుకుని వెళ్లారన్నారు.

# తిరుమల కొండపై పరిశుభ్రతకు కృషి

### ప్లాస్టిక్ రహిత కేంద్రంగా తిరుమల: మాజీ సిజెఐ జస్టిస్ రమణ



శనివారం తిరుమలలో ఉచిత బస్సు సర్వీసును ప్రారంభిస్తున్న మాజీ చీఫ్ జస్టిస్ ఎన్‌వి రమణ

**తిరుమల, మే 13ప్రభాతవార్తప్రతినిధి:** దేశంలోని ప్రతిఒక్కరూ తమ ఇళ్లలో దేవుడి గదిలాగే తిరుమలకొండలను భావించి పరిశుభ్రంగా, పవిత్రంగా ఉంచేందుకు కృషి చేయాలని సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్‌వి రమణ పిలుపునిచ్చారు. తిరుమల క్షేత్రాన్ని ప్లాస్టిక్‌రహిత ఆధ్యాత్మిక కేంద్రంగా మార్చడానికి తిరుమల తిరుపతి దేవస్థానం చేస్తున్న కృషిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు.

2008లో అప్పటి టిటిడి జెఇఒ,ప్రస్తుత ఇఒ ఏవి ధర్మారెడ్డిని తమకు ఇలాంటి సేవ చేసే అవకాశం కల్పించాలని కోరానన్నారు. భగవంతుడు తనకు ఇన్నాళ్ళకు ఆ అవకాశం ఇచ్చారని, "సుందర తిరుమల శుద్ధతిరుమల" కార్యక్రమంలో పాల్గొనాలని ఆహ్వానించారని ఆయన తెలిపారు. టిటిడి చేపట్టిన ఈ కార్యక్రమం ఎంతో గొప్పదని, ఇందులో పాల్గొంటున్న ఉద్యోగులు, శ్రీవారిసేవకులు, భక్తులను ఆయన అభినందించారు. తిరుమలలో 1,600మంది పారిశుధ్యకార్మికులు ముందస్తు సమాచారం లేకుండా సమ్మెలోకి వెళ్లడంతో 13రోజులుగా తిరుమలను టిటిడి అధికారులు, ఉద్యోగులు, మీడియా పరిశుభ్రంగా ఉంచేలా స్వచ్ఛందంగా చర్యలు చేపట్టిందన్నారు. శనివారం "సుందర తిరుమల శుద్ధ తిరుమల" కార్యక్రమంలో తిరుమల రెండు ఘాట్‌రోడ్లు, కాలినడక మార్గాల్లో ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించడం కోసం నిర్వహించిన కార్యక్రమం విజయవంతమైంది. మాజీప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్‌వి రమణ కుటుంబ సభ్యులు, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డి, జిల్లా ఎస్‌పి పి.పరమేశ్వరరెడ్డి, టిటిడి సివిఎస్‌ఒ నరసింహకిశోర్, టిటిడి జెఇఒలు సదాభార్గవి, వీరబ్రహ్మం, తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ డి.హరిత, తిరుపతి జిల్లా డిఎంహెచ్‌ఒ డాక్టర్ యు.శ్రీహరి , టిటిడి సిఇ నాగేశ్వరావు, స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ సలహాదారుడు డాక్టర్ జయప్రకాష్ ≫2

## ఆరోసారి గెలిచిన కాంగ్రెస్ కురువృద్ధుడు 'అప్పాజీ'

# తుళ్లూరులో ఉద్రిక్తత

### వైఎస్సార్సీ- అమరావతి రైతుల పోటాపోటీ ర్యాలీలు

**తుళ్లూరు, మే13, ప్రభాతవార్త:** రాజధాని ప్రాంతం తుళ్లూరులో శనివారం ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఆర్5 జోన్‌కు వ్యతిరేకంగా జై భీమ్ భారత్ పార్టీ అధ్యక్షుడు, న్యాయవాది జడ శ్రావణ్‌కుమార్, అమరావతి రైతులు అంబేద్కర్ స్మృతీవనానికి పాదయాత్రగా వెళ్లాలని సంకల్పించారు. మరోవైపు వైఎస్సార్సీ నేతలు కూడా ఇళ్ల పట్టాల పంపిణీకి మద్దతుగా ర్యాలీ చేస్తామని ప్రకటించారు. దీంతో లా అండ్ ఆర్డర్ సమస్యలు రాకుండా తుళ్లూరు మండల వ్యాప్తంగా 144 సెక్షన్ అమలు చేశారు. శనివారం ఉదయాన్నే వైఎస్సార్సీ నేతలు శృంగారపాటి సందీప్, తుమ్మూరు రమణారెడ్డిలను హౌస్ అరెస్టు చేశారు. తుళ్లూరులోని దీక్షా శిబిరం వద్దకు కూడా భారీగా పోలీసులను మోహరించి నిరసన చేస్తున్న రైతులను అడ్డుకున్నారు. కొంతమంది దీక్షా శిబిరం వెనుకవైపు ఉన్న పొలాల్లోకి వెళ్లి అక్కడ నుంచి స్మృతీవనం చేరుకున్నారు. అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేసి నినాదాలు చేస్తూ నిరసన తెలిపారు. 144 సెక్షన్ అమల్లో ఉందని పోలీసులు తమను ఆపారే తప్ప రైతులను ఎందుకు ఆపలేదని వైఎస్సార్సీ నేత శృంగారపాటి సందీప్ ప్రశ్నించారు. రోడ్లపైకి వచ్చి రెచ్చగొట్టే విధంగా ముఖ్యమంత్రిని దూషించారని, పోలీసులను సైతం తోసేసి శాంతిభద్రతలకు విఘాతం కలిగించారని మండిపడ్డారు.

బెంగాల్‌లో 36 వేలమంది

# టీచర్ల తొలగింపు

### జాబ్ ఫర్ క్యాష్ కేసులో కోల్‌కత్తా హైకోర్టు ఆదేశం

**కోల్‌కతా, మే 13:** ఉపాధ్యాయుల నియామకాల్లో కుంభకోణం కేసులో కలకత్తా హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. పశ్చిమబెంగాల్ ప్రభుత్వ ఎయిడెడ్ పాఠశాలల్లో గతంలో నియమితులైన 36వేలమంది ఉపాధ్యాయుల నియామకాలను రద్దు చేసింది. నియామక ప్రక్రియలో విధివిధానాలు పాటించనందున ఆ నియామకాలు చెల్లవని ప్రకటించింది. ఈమేరకు రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ అభిజిత్ గంగోపాధ్యాయ ఆదేశాలు జారీ చేశారు. 'పశ్చిమబెంగాల్‌లో 2016లో నియమితులైన 36వేలమంది ఎలాంటి శిక్షణ తీసుకోకుండా నియమితులయ్యారు. కాబట్టి ఈ నియామకాలు చెల్లవు అని సింగిల్ జడ్జి తీర్పు చెప్పారు. 17 పేజీల తీర్పును వెల్లడించారు. ఖాళీ ఏర్పడిన పోస్టులను మూడు నెలల్లో భర్తీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించారు. తొలగించిన ఉపాధ్యాయులు 4 నెలలపాటు పని చేయొచ్చని..అయితే, వారికి పారాటీచర్లకు ≫2

14-05Pg2exHMNWJQE:Layout 1 5/14/23 12:42 AM Page 1



## వారం - వర్జ్యం

14-5-2023 ఆదివారం

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం ఉత్తరాయనం
వైశాఖ మాసం, కృష్ణ పక్షం, కార్తి కృత్తిక
దశమి తె.03-24; శతభిషం ఉ.11-20
వర్జ్యం సా.05-20 ల 06-50
రా.కా.సా.4-30 - 6-00 వ
యమగండం మ.12-00 ల 1-30 వ
దుర్ముహూర్తం సా.4-24 ల 5-12

## వార్తాఫలం

**మేషం:** భాగస్వామ్య వ్యాపారులకు యథాతథం. కుటుంబ సమస్యలు పరిష్కారం.

**వృషభం:** ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తారు. సమస్యలు తీరుతాయి.

**మిథునం:** వృత్తి రంగాల్లో వున్నవారికి శుభ యోగం. వాహన యోగం.

**కర్కాటకం:** క్రయ-విక్రయాలు సామాన్యం. వివాదాలకు దూరంగా వుండడం మంచిది.

**సింహం:** వృత్తి వ్యాపారులకు ధన లాభం. శుభ వార్తలు వింటారు.

**కన్య:** ప్రయాణం లాభిస్తుంది. గృహం/భూమి కొనుగోలు చేస్తారు.

**తుల:** ప్రతికూలతలు వున్నా పనులు పూర్తి చేస్తారు. శుభ వార్తలు వింటారు.

**వృశ్చికం:** అనుకోని సంఘటనలు జరిగినా ధైర్యంతో ఎదుర్కొంటారు.

**ధనుస్సు:** రుణాలు చేతికందివస్తాయి. కుటుంబంలో స్వల్ప మనస్పర్థలు.

**మకరం:** వ్యాపారులకు యథాతథం. చాకచక్యంతో పనులు పూర్తి చేస్తారు.

**కుంభం:** ఉద్యోగులకు పదోన్నతి లభిస్తుంది. స్వల్ప ధన నష్ట సూచన.

**మీనం:** కుటుంబంలో సమస్యలుంటాయి. ఆర్థికంగా బాగుంటుంది.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్



శనివారం న్యూఢిల్లీలో హజ్ యాత్రికులకు అవగాహన సందర్భంగా మీడియాతో మాట్లాడుతున్న కేంద్ర శిశు సంక్షేమశాఖ మంత్రి స్మృతి ఇరాని

# పరిశుభ్రతకు కృషి

≫సాయి 2వేలమంది టిటిడి,జిల్లా యంత్రాంగం,తిరుపతి నగరపాలకసంస్థ అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది, పోలీసులు భాగస్వామ్యంతో ఘాట్‌రోడ్లు, కాలినడక మార్గాల్లో పేరుకుపోయిన,నిల్వవున్న ప్లాస్టిక్ వ్యర్థాలను ఏరివేసి తొలగించారు. ఈ కార్యక్రమం శనివారం ఉదయం 7గంటల నుంచి 11.30గంటల వరకు దాదాపు నాలుగన్నరగంటలకుపైగా సాగింది. అధికారులే పారిశుధ్యకార్మికులుగా ప్లాస్టిక్ వ్యర్థాల తొలగింపు చేయడంతో మొదటిఘాట్‌రోడ్డు (డౌన్‌రోడ్డు)లో 582 సంచులు, రెండోఘాట్‌రోడ్డు (అప్‌రోడ్డు)686 సంచులు, అలిపిరి నడకమార్గంలో 296సంచులు, శ్రీవారిమెట్టు నడకమార్గంలో 66 సంచులు మొత్తం 1590 సంచులలో వ్యర్థాలను తొలగించారు. తిరుమలకు వచ్చే భక్తులు కూడా పరిశుభ్రతను పరిరక్షించడం తమ బాధ్యతగా భావించాలని, నిర్దేశించిన ప్రదేశాల్లోనే ప్లాస్టిక్, ఇతర వ్యర్థాలను పారవేయాలని జస్టిస్ రమణ సూచించారు. తిరుమలనుంచి తిరుపతికి వెళ్లే మొదటిఘాట్‌లో 7వమైలు ఆంజనేయస్వామి విగ్రహం వద్ద జస్టిస్ రమణ, టిటిడిఇఒ ధర్మారెడ్డి పారిశుధ్య కార్యక్రమం చేపట్టారు. టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి మాట్లాడుతూ పారిశుధ్య కార్మికులు ఉన్నఫళంగా 25రోజుల క్రిందట సమ్మెలోకి వెళ్లినా భక్తులకు ఇబ్బంది కలగకుండా తిరుపతితో బాటు చుట్టుపక్కల ఉన్న మున్సిపల్‌కార్పొరేషన్లు, పంచాయతీల నుంచి పారిశుధ్యకార్మికులను రప్పించి టిటిడి అధికారులు,ఉద్యోగులతో పారిశుధ్య పనులు చేశామన్నారు. ఇదే స్ఫూర్తితో రెండు ఘాట్‌రోడ్లు, రెండు నడకమార్గాల్లో ప్లాస్టిక్ వ్యర్థాలను శుభ్రం చేయడానికి శనివారం సామూహిక పారిశుధ్య కార్యక్రమం చేపట్టామని తెలిపారు. ఇకపై ప్రతినెలా రెండో శనివారం సుందర తిరుమల శుద్ధ తిరుమల కార్యక్రమం నిర్వహిస్తామని చెప్పారు. తిరుమలకు భక్తులు ఎవరూ ప్లాస్టిక్ ఉత్పత్తులను తీసుకురావద్దని కోరారు. తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామివారికి సేవచేయడానికి వచ్చిన అవకాశంగా అన్ని విభాగాల అధికారులు భావించి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఘాట్ రోడ్లు, నడకమార్గాల్లో పక్కన పడేసిన ప్లాస్టిక్ సంచులు, ప్లాస్టిక్ సీసాలు సంబంధిత వస్తువుల చెత్త విరివిగా ఉన్నాయని, వాటిలో శనివారం ప్లాస్టిక్ సీసాలు నాన్ డీగ్రేడబుల్ ప్లాస్టిక్ సంచులు తదితర చెత్తను వేరుచేసి సేకరించి వాటిని టిటిడి వాహనాల్లో తరలించారు. తిరుమల కొండలను పరిశుభ్రంగా ఉంచుకునేందుకు తామంతా ఎప్పుడూ సిద్ధంగా ఉంటామని పోలీసు, రెవెన్యూ, వైద్యఆరోగ్య,టిటిడివిభాగాల అధికారులు, ఉద్యోగులు సేవా స్ఫూర్తితో వెల్లడించారు.

# టీచర్ల తొలగింపు

≫ ఇచ్చే జీతాలు మాత్రమే చెల్లించాలని ఆదేశించారు. పశ్చిమబెంగాల్‌లో ఇంతటి అవినీతిని గతంలో ఎన్నడూ చూడలేదని జస్టిస్ అభిజిత్ గంగోపాధ్యాయ వ్యాఖ్యానించారు. స్కూల్‌జాబ్ ఫర్ క్యాష్ స్కామ్‌గా పేరున్న ఈ కేసులో ఇప్పటికే మాజీమంత్రి పార్థాఛటర్జీ, ప్రైమరీ ఎడ్యుకేషన్ మాజీచైర్మన్ మాణిక్‌భట్టాచార్య అరెస్టయ్యారు. కాగా, హైకోర్టు తీర్పుపై బెంగాల్ ప్రభుత్వం స్పందించింది. సింగిల్ జడ్జి ఇచ్చిన తీర్పుపై న్యాయ నిపుణుల సలహా తీసుకుంటామని తెలిపింది.

# ఆరోగ్య పరిరక్షణ

≫ బాలింతలు, చూలింతల విషయంలోగాని,నవజాత శిశువుల ఆరోగ్య విషయంలోగాని ఎటువంటి ప్రమాణాలు పాటించలేదన్నారు.ఆ ప్రభుత్వాలు అనుసరించిన విధానాలు కారణంగా బాలింతలు,చూలింతలు,నవజాత శిశువుల ఆరోగ్యం దెబ్బతినడమే కాకుండా,ప్రాణాంతక పరిస్థితులు ఏర్పడ్డాయన్నారు.తమ ప్రభుత్వం పిల్లలకు,తల్లులకు పౌష్టికాహారాన్ని అందించడాన్ని కీలక లక్ష్యంగా తీసుకుందన్నారు..రక్తహీనత, పౌష్టికాహారలోపంతో బాధపడుతున్న గర్భిణీలు, బాలింతలు 6 నుండి 72 నెలలలోపు పిల్లలకు పౌష్టికాహారాం అందిస్తామని, చదువు, ఆలోచనల్లో బలహీనులుగా ఉండకూడదనే ఈ పథకాలు తీసుకువచ్చామన్నారు. గర్భిణీలు, బాలింతలకు నెలలో 25రోజులపాటు వేడిపాలు, అన్నం, పప్పు, కూరగాయలు, ఆకుకూరలు, గ్రుడ్డు అందజేస్తారు. టేక్‌హోమ్ న్యూట్రిషన్ కిట్ క్రింద నెలకు 2కిలోల మల్టీగ్రెయిన్ ఆటా, అరకిలో వేరుశెనగ చిక్కీ, అరకిలో రాగిపిండి, అరకిలో బెల్లం, అరకిలో ఎండు ఖర్జూరం పంపిణీ చేయనున్నారు. ఒక్కో లబ్దిదారురాలిపై నెలకు రు.1,100 చొప్పున మొత్తం రు.87.12కోట్లు ఖర్చుచేయనున్నామన్నారు. అంగన్‌వాడీల ద్వారా వారి కోసం నిర్దేశించిన సంపూర్ణ పోషణ్,పోషణ్+లను ద్వారా వారికి అందాల్సిన పోషకాహారం అందివ్వాలని ఈ విషయంలో అలసత్వం ఉండకూడదని తెలిపారు.రక్తహీనత(అనేమీయా) సమస్యను గుర్తించిన స్త్రీలకు కచ్చితంగా ఆరోగ్యకార్యకర్తల పర్యవేక్షణ ఉండాలని సూచించారు. 36 నుండి 72 నెలలలోపు ఉన్న చిన్నారులకు నెలలో 25రోజులపాటు వేడి అన్నం, పప్పు, కూరగాయలు, ఆకుకూరలతోపాటు 200 మిల్లీ లీటర్ల పాలు, కోడిగ్రుడ్డు, 50గ్రాముల బాలామృతం లడ్డు ఇస్తారు. ఒక్కొక్కరికి రు.553 చొప్పున ఖర్చు చేయనున్నారు. 6 నుండి 36 నెలలలోపు ఉన్న చిన్నారులకు టేక్‌హోమ్ న్యూట్రిషన్‌కిట్ క్రింద నెలకు 2.5కిలోల బాలామృతం, 30కోడిగ్రుడ్లు, 6లీటర్ల పాలు అందించనున్నారు.

ఒక్కొక్కరిపై నెలకు రు.620 చొప్పున ఖర్చుచేయనున్నారు. వైయస్ఆర్ సంపూర్ణ పోషణ్ పథకం క్రింద 26.36లక్షల మంది గర్భిణీలు, బాలింతలు, చిన్నారుల కొరకు రు.1555.56 కోట్లు ఖర్చు చేస్తున్నామన్నారు. 5.80లక్షలమంది గర్భిణీలు, బాలింతలకు నెలలో 25 రోజుల వేడిపాలు, అన్నం.పప్పు, కూరగాయలు లేదా ఆకుకూరలు, కోడిగ్రుడ్లు సరఫరా చేస్తారు. టేక్‌హోమ్ న్యూట్రిషన్ క్రింద నెలకు 250గ్రాముల వేరుశెనగ చిక్కీ, కిలో రాగిపిండి, 250 గ్రాముల బెల్లం, 250గ్రాముల ఎండుఖర్జూరం, కిలో సజ్జపిండి అందిస్తారు. దీనికొరకు ప్రభుత్వం ఒక్కొక్కరిపై నెలకు రు.850 చొప్పున మొత్తం రు.591.60కోట్లు ఖర్చుచేయనుంది.ఈ అంశాలన్నింటి సీఎం జగన్ తన ప్రసంగంలో వివరిస్తూ సంపూర్ణ పోషణ పథకంలో మెనుపరంగా ఇంకా ఏమైనా మార్పులు తీసుకుని రావాలంటే అధికారులు సూచించాలన్నారు.ఎకు 2వ ఖర్చయినా పర్వాలేదు,తినడానికి ఆసక్తికరంగా మెను ఉండాలన్నారు.ప్రతి లబ్ ్దారునికి గతంలో రూ.రెండువందలు కుడా ఖర్చుచేసిన పరిస్థితులేవన్నారు.అయితే తమ ప్రభుత్వం రూ.1100 ఖర్చు చేస్తోందన్నారు.ఆరోగ్యవంతమై సమాజం ఏర్పడాలంటే తల్లుల.పిల్లల ఆరోగ్యం బాగుండాలన్నారు.తల్లులకు,పిల్ ్లలకు పౌష్టికాహారం అందించే సంక్షేమ కార్యక్రమాల అలసత్వం ఉండకూడదన్నారు.గ్రామీణ ప్రాంతాల్లోని బాలింతలు,చూలింతలు,నవజాత శిశువుల్లో రక్తహీనత ప్రధాన సమస్యగా ఉందన్నారు.

ఈ నేపథ్యంలో వారికి మంచి పౌష్టికాహారం అందచేయాల్సిన బాధ్యతను అధికారులు కచ్చితంగా గుర్తించాలన్నారు.వైఎస్సార్ సంపూర్ణపోషణప్లస్, వైఎస్సార్ సంపూర్ణ పోషణ పథకాలను ద్వారా వారికి ప్రయోజనాన్ని కల్పించడంలో అలసత్వాన్ని సహించేది లేదన్నారు. ఈ పథకాల నిర్వాహణ విషయంలో జిల్లా కలెక్టరు,జాయింట్ కలెక్టర్లు,స్త్రీ.శిశుసంక్షేమ శాఖాధికారులు నిరంత పర్యవేక్షణను కలిగివుండాలన్నారు.గ్రామ సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్లు పథకం అమలు తీరుపై నిత్య నివేదికలను ఉన్నతాధికారులకు ఎప్పటికప్పుడు పంపించాలన్నారు. రాష్ట్రంలో శిశుమరణాలను తగ్గించే దిశలో ప్రభుత్వం చిత్తశుద్దితో పనిచేస్తుం దన్నారు. సంపూర్ణపోషణ్ పథకాల ద్వారా అంగన్‌వాడీ కేంద్రాలను బలోపేతం చేయడంతోపాటు గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు బలవర్ధకమైన పౌష్టికాహారాన్ని అందజేసేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేసింది. గ్రామీణ స్త్రీల్లో అత్యధికంగా కన్పిస్తున్న సర్వైకల్ క్యాన్సర్‌పై దృష్టి పెట్టాలని సీఎం జగన్ ఆదేశించారు.ఈ విషయంలో ఆరోగ్య కార్యకర్తల నుంచి ఉన్నత వైద్యాధికారులు దృష్టి పెట్టాలన్నారు.

## కాంగ్రెస్‌కు అభినందనలు: ప్రధాని మోడీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి , హైదరాబాద్,మే13:** కర్నాటక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు నేపథ్యంలో ఆ పార్టీ నేతలకు ప్రధాని నరేంద్రమోడి శుభాకాంక్షలు తెలిపారు. కర్నాటక అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించిన కాంగ్రెస్ పార్టీకి అభినందనలు. ప్రజల ఆకాంక్షలను నెరవేర్చాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని మోడీ ట్వీట్ చేశారు. ఇదే సమయంలో బిజెపి కోసం కష్టపడి పనిచేసిన పార్టీ కార్యకర్తలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అకుంఠిత దీక్షతో పనిచేసిన ప్రతి ఒక్క బిజెపి కార్యకర్తను అభినందిస్తున్నానని, రానున్న కాలంలో శక్తివంచన లేకుండా కర్ణాటకకు సేవ చేద్దామని కార్యకర్తలను ఉత్సాహపరుస్తూ మరో ట్వీట్ చేశారు. కర్ణాటక ఎన్నికల్లో ప్రధాని మోడీ విస్తృతంగా ప్రచారం నిర్వహించిన సంగతి తెలిసిందే. దాదాపు 20 సమావేశాలు, రోడ్‌షోల్లో ఆయన పాల్గొన్నారు. ప్రధాని రాకతో బిజెపి శ్రేణుల్లో నూతన ఉత్సాహం వెల్లివిరిసింది.ఈసారి కూడా బిజెపి విజయం తథ్యమని ధీమా వ్యక్తం చేసింది. కానీ ఫలితాలు భిన్నంగా వచ్చాయి. మరోవైపు కర్ణాటకలో బిజెపి పరాజయానికి పూర్తి బాధ్యత వహిస్తున్నట్లు ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి బవసరాజ్ బొమ్మై తెలిపారు. ఓటమికి గల కారణాలను విశ్లేషించుకుని 2024 లోక్‌సభ ఎన్నికలకు సిద్ధమవుతామని ఆయన అన్నారు.

కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల ఫలితాలపై కేంద్ర హోమ్ మంత్రి అమిత్‌షా స్పందించారు. బిజెపికి ఇన్నాళ్లు సేవ చేసే అవకాశం ఇచ్చినందుకు కర్ణాటక ప్రజలకు నా హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు. ప్రధాన మంత్రి మోడీ నాయకత్వంలోని బిజెపి కర్ణాటక ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం మరింత కృషి చేస్తుందని తెలిపారు.

## బలవంతులపై బలహీనుల విజయం: రాహుల్

**బెంగళూరు, మే 13:** కర్ణాటక ఎన్నికల ఫలితాలపై కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ స్పందించారు. ఇది బలవంతులపై బలహీనులు సాధించిన విజయమని అన్నారు. పార్టీ విజయంలో కీలక పాత్ర పోషించిన నాయకులు, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు. కర్ణాటక ప్రజలకు అభినందనలు తెలిపారు. ఢిల్లీలోని కాంగ్రెస్ కార్యాలయం వద్ద ఆయన మీడియాతో మాట్లాడుతూ ద్వేషంతో నడిచే మార్కెట్ మూతబడింది. ప్రేమ దుకాణాలు తెరుచుకున్నాయి అని అన్నారు. పేద ప్రజల శక్తి గెలిచిందనిచెప్పారు. తాము నిజాయతీతో, ప్రేమతో పోరాటం చేశామనిని, దాన్ని ప్రజలు స్వీకరించి ఇంత పెద్ద విజయం అందించారని పేర్కొన్నారు. పేదల కోసం కాంగ్రెస్ పోరాడిందని అన్నారు. ప్రేమతో కన్నడ ప్రజల మనసులు గెలుచుకున్నామని అన్నారు. ఈ ఫలితాలే అన్ని రాష్ట్రాల్లో రిపీట్ అవుతాయని రాహుల్ ధీమా వ్యక్తం చేశారు.

## హైకమాండ్‌దే సిఎం అభ్యర్థి నిర్ణయం: ఖర్గే

**బెంగళూరు, మే 13:** కర్ణాటకలోకాంగ్రెస్ వెల్లువలాంటి విజయం నమోదుచేసిననేపథ్యంలో ఇపుడు రాష్ట్రముఖ్యమంత్రి పదవిపైనే చర్చ సాగుతోంది. సిఎంగా ఎవరికి బాధ్యతలు అప్పగించాలనే విషయాన్ని కాంగ్రెస్‌నేతలు సోనియా గాంధీ రాహులన గాంధీలునిర్ణయిస్తారని ఆపార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లిఖార్జున్‌ఖర్గే అన్నారు. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అద్భుత పనితీరు చూపించిందని, రాష్ట్రంలో బిజెపి దుష్టపాలనకు ప్రజలు ముగింపుపలికారన్నారు. కొత్తగా గెలిచిన సభ్యులందరూ సాయంత్రంలోగా బెంగళూరుకు రావాలని ఆదేశించామని, ప్రభుత్వ ఏర్పాటుకు తగిన విధానాలను పార్టీ అనుసరిస్తుందన్నారు. ఈ సాయంత్రం లోగా గెలిచిన తమ పార్టీ ఎమ్మెల్యేలు అందరూ రావాలని ఆదేశాలు ఇచ్చామన్నారు. హైకమాండ్ పరిశీలకులను పంపిస్తుందని, తర్వాత ప్రభుత్వ ఏర్పాటుకోసం తగిన ప్రక్రియ కొనసాగుతుందన్నారు. కాంగ్రెస్ విజయం జనతా జనార్ధన విజయమని ప్రత్యర్థి బిజెపికంటే స్పష్టమైన ఆధిక్యం ప్రజల ఘనతవల్లనే వచ్చిందన్నారు. దుర్మార్గపుపాలనకు వ్యతిరేకంగాప్రజల ఆగ్రహం చూపించారని, అందుకే మాకు ఓటువేసారన్నారు. కర్ణాటక ఓటర్లు జాగ్రుతమయ్యా రనేందుకు ఇదే నిదర్శనం అన్నారు. ప్రధాని నరేంద్రమోడీ, హోంమంత్రి అమిత్‌షా, డజన్లకొద్దీమంత్రులు, ముఖ్యమంత్రి ఇతరారాష్ట్రాలముఖ్యమంత్రులు ఇక్కడే మకాంవేసి అంగబలం, ధనబలం, కండబలం ఉపయోగించిన ఆప్రజలు కలిసికట్టుగా కాంగ్రెస్‌కే పట్టంకట్టారన్నారు.

## గెలిపించి తీరుతానని సోనియాకు మాటిచ్చా: డికెఎస్

**న్యూఢిల్లీ, మే 13:** కర్ణాటకలో కాంగ్రెస్‌పార్టీ వెల్లువలా విజయం సాధించడంపై కర్ణాటక పిసిసి అధ్యక్షుడు డికెశివకుమార్ ఉద్వేగభరితంగా స్పందించారు. సోనియా గాంధీకి తాను కర్ణాటకను గెలిపించి ఇస్తానని మాట ఇచ్చానని, మాటనిలబెట్టుకున్నానన్నారు. సోనియా రాహుల్, ప్రియాంకగాంధీ, మల్లిఖార్జున్‌ఖర్గేలకు తాను స్పష్టమైన హామీ ఇచ్చానని, కర్ణాటకను గెలిపించి తీరుతానని చెప్పానని అన్నారు. తాను జైలులో ఉన్న సమయంలో సోనియాగాంధీ స్వయంగా వచ్చిన తనను పరామర్శించిన సందర్భం జీవితంలో ఎప్పటికీ మరిచిపోలేనని 61 ఏళ్ల శివకుమార్ చెప్పారు. ముఖ్యమంత్రి పదవికి ప్రధాన అభ్యర్థిగా రేసులో ఉన్న శివకుమార్ తమ భవిష్యత్తు కార్యాచరణ హైకమాండ్‌నిర్ణయిస్తుందని చెప్పారు. మూడేళ్లుగా తన కంటికి నిద్ర కరువయిందని, తనపై ఎంతో నమ్మకం ఉంచిన సోనియాకు తాను కృతజ్ఞతలు చెపుతున్నట్లు తెలిపారు. ఆరోజునుంచి ఇప్పటికీ తాను నిద్రపోలేదన్నారు. మాజీ సిఎం సిద్దరామయ్యతోసహా అందరూ పార్టీ విజయానికి విశేషకృషిచేసారని అందరికీ ధన్యవాదాలు తెలిపారు. ప్రస్తుతం డికెఎస్‌తోపాటు సిఎం పదవికి 75 ఏళ్ల సిద్ధరామయ్యకూడా రేసులో ఉన్న సంగతి తెలిసిందే. కర్ణాటక ప్రజలు మార్పు కోరుకున్నారని, ప్రధాని మోడీకి వ్యతిరేకంగా ప్రజలు ఇచ్చిన తీర్పు అని సిద్ధరామయ్య పేర్కొన్నారు. కౌంటింగ్‌ప్రారంభించిన రెండు గంటల్లోపే కాంగ్రెస్‌పార్టీ సగానికిపైగా సీట్లలో ఆధిక్యం చూపించింది.

### SINGAM KUIL WHITE SATURDAY
DrawDate on:13/05/23

DAY - SINGAM SERIES Dr No:186
1st Prize Rs.100000/- 348620
2nd Prize Rs.7000/- 53579
3rd Prize Rs.3500/-
00240 06153 07959 16024 17049
25096 57679 82109 85039 90504
4th Prize Rs.200/-
0372 1288 4927 5433 5623 5991 6281
7383 8262 9408
5th Prize Rs.100/-
1032 1651 1825 1946 2485 3974 8527
8923 9544 9892
6th Prize Rs.50/-
0017 2106 3436 5036 6427 7779 9676
0099 2117 3495 5043 6694 7983 9706
0142 2178 4006 5171 6726 8102 9728
0178 2196 4083 5185 6779 8420 9738
0550 2290 4180 5237 7071 8483 9819
0574 2346 4323 5249 7187 8524 9873
0600 2613 4360 5290 7223 8708 9882
0959 2622 4484 5295 7354 8838 9907
1257 2657 4519 5570 7391 8841 9941
1316 2945 4581 5676 7507 8934 9999
1474 3007 4691 5870 7565 9055
1543 3088 4826 6112 7609 9175
1892 3179 4829 6158 7639 9223
1979 3263 4849 6216 7754 9239
2007 3323 5017 6282 7755 9412

DAY - KUIL SERIES Dr No:186
1st Prize Rs.100000/- 537661
2nd Prize Rs.7000/- 75156
3rd Prize Rs.3500/-
17160 20743 41875 43586 49360
51651 54127 68712 69090 84525
4th Prize Rs.200/-
0390 0740 0971 0996 3814 5442 5901
6172 7360 9333
5th Prize Rs.100/-
0042 0627 2131 2132 2410 3090 5691
6469 9610 9680
6th Prize Rs.50/-
0053 1928 2947 4514 5695 6614 8726
0094 2041 3016 4585 5763 6977 8807
0189 2140 3025 4968 5781 7065 9150
0451 2172 3042 4994 5808 7432 9299
0460 2278 3200 5016 5815 7469 9324
0582 2280 3279 5130 5820 7479 9591
0883 2281 3285 5215 5962 7594 9632
0924 2291 3462 5296 6254 7677 9735
1041 2540 3515 5303 6394 7687 9918
1169 2562 3548 5372 6463 7781 9960
1332 2615 3641 5391 6472 8512
1407 2670 4026 5429 6486 8574
1638 2794 4246 5478 6492 8644
1656 2862 4334 5493 6527 8664
1879 2866 4417 5538 6591 8669

### ROSA DEAR DIAMOND SATURDAY
DrawDate on:13/05/23

DAY - ROSA SERIES Dr No:186
1st Prize Rs.100000/- 797872
2nd Prize Rs.7000/- 49245
3rd Prize Rs.3500/-
35353 36156 38301 58714 70151
73538 76495 83453 84722 89590
4th Prize Rs.200/-
0318 0876 3094 3312 4747 7197 7220
7434 7586 9618
5th Prize Rs.100/-
0611 1328 1701 1954 2822 6164 6657
6675 7656 8534
6th Prize Rs.50/-
0185 1705 3035 4180 6361 7767 8764
0200 1719 3073 4181 6527 7852 8784
0204 1740 3174 4349 6564 7985 8984
0212 1755 3272 4412 6647 8039 9213
0363 1766 3309 4694 6689 8050 9289
0411 1864 3450 4738 6702 8117 9433
0470 1914 3564 4782 6729 8146 9471
0566 2049 3629 5045 6737 8150 9564
0698 2092 3685 5252 6846 8354 9677
0734 2262 3789 5438 6854 8355 9991
0788 2342 3867 5559 7169 8389
0842 2473 3970 5877 7660 8491
1195 2700 4051 5915 7677 8572
1208 2701 4110 5947 7747 8734
1679 2905 4156 5975 7756 8752

DAY - DEAR SERIES Dr No:186
1st Prize Rs.100000/- 958313
2nd Prize Rs.7000/- 28351
3rd Prize Rs.3500/-
00430 06990 07042 08341 10923
39507 72265 76878 86387 95492
4th Prize Rs.200/-
1473 2491 3991 5324 5347 6622 6960
7238 7523 9557
5th Prize Rs.100/-
0389 2713 3409 6503 6599 6665 7036
8690 9522 9568
6th Prize Rs.50/-
0065 1395 2812 4330 6400 7850 8917
0083 1449 2904 4453 6539 8024 9069
0234 1548 2935 4573 6550 8066 9141
0319 1629 3115 4743 6660 8080 9191
0585 1648 3438 4802 6755 8165 9334
0712 1885 3457 4814 6782 8246 9498
0775 1907 3462 5264 6927 8307 9640
0892 2050 3464 5687 6945 8385 9651
0981 2150 3574 5720 7152 8400 9729
1079 2319 3617 5736 7153 8417 9887
1098 2463 3642 5906 7168 8523
1149 2522 3792 6012 7178 8771
1282 2566 3941 6058 7365 8775
1336 2594 4007 6140 7525 8836
1343 2597 4238 6242 7672 8893

### THANGAM VAIRAM SKILL SATURDAY
DrawDate on:13/05/23

DAY - THANGAM SERIES Dr No:186
1st Prize Rs.100000/- 646524
2nd Prize Rs.7000/- 67175
3rd Prize Rs.3500/-
01911 02808 07151 16592 18991
48467 55940 68719 91836 95742
4th Prize Rs.200/-
0726 1588 2463 4128 5491 6680 6799
7865 7982 8488
5th Prize Rs.100/-
0966 1552 2010 2086 2766 3051 6146
7323 7367 9316
6th Prize Rs.50/-
0076 0945 2870 4750 6606 8023 9097
0158 1011 2894 4889 6619 8056 9385
0216 1151 3220 4904 6812 8119 9533
0289 1164 3233 4970 6814 8149 9544
0339 1230 3265 5008 6846 8257 9578
0498 1350 3426 5114 6899 8314 9688
0513 1360 3452 5176 6918 8508 9724
0563 1421 3683 5206 7081 8656 9736
0656 1618 3766 5588 7176 8668 9854
0758 1649 3847 5823 7377 8703 9952
0776 1908 3951 5931 7409 8714
0812 2089 4103 6221 7545 8733
0815 2148 4192 6288 7612 8784
0842 2331 4438 6314 7699 8840
0909 2765 4625 6520 7962 9084

DAY - VAIRAM SERIES Dr No:45
1st Prize Rs.50000/- 718195
2nd Prize Rs.7000/- 68291
3rd Prize Rs.3500/-
01506 11708 17144 39827 46753
48750 78402 79627 86969 88127
4th Prize Rs.200/-
1422 3293 3793 4357 4612 5343 5579
6380 6595 7992
5th Prize Rs.100/-
1235 3309 3840 5211 5283 5727 7105
8131 8244 8492
6th Prize Rs.50/-
0028 1469 2943 4252 5854 7572 8932
0114 1860 2963 4271 6336 7577 9032
0202 1941 3058 4305 6484 7656 9153
0290 2006 3067 4315 6561 7809 9185
0291 2396 3076 4471 6677 8033 9544
0507 2406 3216 4474 6778 8181 9574
0529 2455 3450 4490 6843 8258 9869
0725 2490 3833 4494 6899 8272 9879
0803 2507 3878 4535 6994 8475 9895
0875 2566 3914 4958 7032 8687 9934
1049 2648 3934 5305 7041 8692
1067 2711 3937 5326 7098 8705
1127 2812 3952 5336 7322 8752
1220 2866 4075 5541 7323 8771
1418 2898 4136 5846 7450 8803

### NALLANERAM MANI SKILL SATURDAY
DrawDate on:13/05/23

DAY - NALLANERAM SERIES Dr No:186
1st Prize Rs.50000/- 824945
2nd Prize Rs.7000/- 85238
3rd Prize Rs.3500/-
00831 10749 13825 31820 41514
56877 57239 67113 80431 86285
4th Prize Rs.200/-
1706 2933 4164 4346 4933 5458 6181
6261 8465 9363
5th Prize Rs.100/-
0299 1775 2826 3537 6143 7450 7661
8057 8945 9414
6th Prize Rs.50/-
0114 1279 2588 4045 6159 7930 9330
0129 1361 2630 4270 6163 8029 9409
0134 1499 3040 4368 6197 8086 9440
0190 1539 3149 4586 6223 8279 9479
0390 1848 3153 4798 6669 8290 9523
0434 2008 3195 4826 6875 8405 9569
0442 2053 3278 4969 6914 8486 9572
0474 2101 3289 4999 6986 8532 9608
0961 2105 3291 5038 7062 8722 9801
0967 2131 3344 5055 7088 8813 9884
1030 2156 3525 5156 7242 8988
1102 2282 3539 5359 7244 9026
1107 2338 3563 5545 7309 9075
1171 2371 3784 5844 7342 9144
1242 2449 3934 6131 7900 9235

DAY - MANI SERIES Dr No:45
1st Prize Rs.50000/- 334890
2nd Prize Rs.7000/- 00951
3rd Prize Rs.3500/-
01697 02226 08752 14038 18612
30706 31306 48818 63301 80540
4th Prize Rs.200/-
0523 2019 2786 5251 6276 6862 7578
8845 9105 9759
5th Prize Rs.100/-
1814 2421 3240 3903 4715 4797 7164
7430 7928 8269
6th Prize Rs.50/-
0050 1285 3416 4679 6196 7873 8951
0139 1333 3503 4844 6262 8001 9007
0205 1505 3523 4880 6352 8004 9403
0240 1758 3712 5061 6393 8074 9440
0293 1803 3766 5066 6731 8172 9675
0431 2177 3861 5243 6820 8186 9680
0477 2184 3913 5444 6909 8187 9714
0566 2240 3942 5481 7208 8217 9754
0573 2296 4113 5589 7213 8288 9908
0729 2336 4179 5597 7222 8340 9990
0894 2369 4249 5629 7270 8383
0930 2412 4286 5873 7285 8425
0977 2550 4363 6048 7528 8528
1077 2998 4500 6107 7724 8744
1272 3070 4543 6186 7848 8755

### KUMARAN VISHNU WAVE SATURDAY
DrawDate on:13/05/23

DAY - KUMARAN SERIES Dr No:186
1st Prize Rs.50000/- 235223
2nd Prize Rs.7000/- 27549
3rd Prize Rs.3500/-
14135 27351 46984 57944 59290
63446 64704 75621 77313 85981
4th Prize Rs.200/-
0353 1194 1454 4016 6163 7028 7103
8642 9288 9895
5th Prize Rs.100/-
1067 2588 3084 3658 5318 5381 5660
6383 7510 7651
6th Prize Rs.50/-
0036 1620 3324 4733 5724 7284 8899
0037 1859 3704 4760 5845 7612 8976
0169 1901 3989 4794 6010 7752 9222
0352 1914 3991 4811 6165 7785 9299
0455 1927 4045 4829 6276 7806 9516
0488 1982 4052 4888 6296 7857 9544
0672 2031 4332 4903 6299 7862 9613
0759 2062 4334 4929 6451 7967 9725
0778 2143 4379 4943 6477 8056 9736
1156 2156 4394 4969 6520 8139 9767
1185 2649 4447 5311 6800 8254
1379 2827 4547 5500 6805 8362
1383 2904 4575 5579 6902 8584
1447 3209 4690 5580 6955 8736
1606 3234 4693 5671 7116 8867

DAY - VISHNU SERIES Dr No:186
1st Prize Rs.50000/- 154588
2nd Prize Rs.7000/- 52709
3rd Prize Rs.3500/-
16956 24081 53513 64293 71576
75582 79366 86140 89559 91736
4th Prize Rs.200/-
0817 1773 3579 3748 4492 6924 7776
8319 8927 9894
5th Prize Rs.100/-
5783 7005 7134 7576 8082 8275 8335
8491 9281 9674
6th Prize Rs.50/-
0157 1688 3658 5467 6918 7946 9383
0207 1690 3875 5490 7043 7950 9427
0437 1995 3894 5530 7065 8170 9458
0655 2063 3924 5567 7100 8203 9488
0775 2112 4002 5763 7144 8339 9530
0858 2437 4043 5768 7466 8618 9572
0899 2449 4181 5813 7496 8681 9590
1032 2702 4286 6002 7509 8749 9660
1188 2748 4332 6021 7558 8818 9678
1301 3139 4451 6374 7564 8850 9748
1329 3260 4467 6510 7662 8866
1489 3288 4567 6605 7694 8985
1622 3337 4630 6626 7741 9022
1661 3366 4917 6684 7756 9196
1672 3545 4922 6777 7892 9228

### SWARNALAXMI LION GOLD SATURDAY
DrawDate on:13/05/23

SWARNALAXMI SERIES Dr No:186
1st Prize Rs.50000/- 685226
2nd Prize Rs.7000/- 63848
3rd Prize Rs.3500/-
17603 28504 39317 41210 52136
63343 74535 85736 96344 96821
4th Prize Rs.200/-
1114 1746 1761 1965 2302 2316 3691
4348 5291 5843
5th Prize Rs.100/-
0882 1771 2880 3042 4121 4691 6818
7064 7706 8040
6th Prize Rs.50/-
0047 1716 2870 3722 5301 7098 8687
0129 1772 2919 3849 5399 7155 8731
0140 1830 3005 3934 5434 7171 8790
0165 1842 3169 3958 5439 7222 8837
0389 1876 3200 4064 5630 7414 9115
0648 1971 3217 4219 5732 7965 9167
0682 2000 3248 4259 5902 7987 9223
0827 2090 3255 4287 5933 8138 9306
0892 2249 3356 4329 5998 8259 9535
0904 2267 3374 4483 6265 8274 9661
0936 2374 3392 4624 6564 8312
1011 2389 3456 4990 6768 8370
1128 2731 3510 4993 6808 8407
1283 2802 3566 5136 6951 8416
1413 2863 3684 5242 6958 8576

DAY - LION SERIES Dr No:45
1st Prize Rs.50000/- 527931
2nd Prize Rs.7000/- 73933
3rd Prize Rs.3500/-
16726 27302 38727 49355 51269
62192 62960 73434 84461 95439
4th Prize Rs.200/-
0575 1572 2853 3437 4175 5406 7710
8257 8777 9177
5th Prize Rs.100/-
0940 2499 5508 6507 7835 8047 8269
9111 9438 9465
6th Prize Rs.50/-
0048 2189 3649 4475 6534 7922 9250
0088 2217 3663 4558 6557 7955 9259
0270 2280 3669 4705 6770 8131 9384
0284 2289 3670 4815 6801 8448 9462
0503 2448 3715 4917 6805 8488 9547
0519 2458 3777 4918 6905 8506 9628
0599 2558 3864 4922 6935 8513 9717
0879 2884 3940 4947 7009 8528 9847
1102 2954 4021 4969 7022 8555 9875
1111 2961 4188 5723 7250 8665 9987
1169 2998 4220 5757 7463 8709
1300 3287 4310 5779 7507 8780
1302 3321 4332 5846 7593 9115
1455 3323 4421 6108 7826 9147
2090 3441 4470 6163 7888 9188



శనివారం ఆత్మకూరు బహిరంగసభలో మాట్లాడుతున్న నారా లోకేష్

# చక్రపాణి చీటింగ్ బయటపెడతా

## ఎన్నికేసులు పెట్టుకుంటావో...పెట్టుకో...తగ్గేదేలే

## యువగళం పాదయాత్రలో నారా లోకేష్

**నంద్యాల, మే 13, ప్రభాతవార్త:** టిడిపి కార్యకర్తల పార్టీ అని జగన్‌రెడ్డిది దొంగలు, డకాయిట్‌ల పార్టీ అని శ్రీశైలం ఎమ్మెల్యే చీటింగ్ చక్రపాణిరెడ్డి ఎన్నో అన్యాయాలు, అక్రమాలు, అవినీతి చేశారని మా ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఏవరికి ఇవ్వాల్సింది వారికి అందజేస్తామని నారా లోకేష్ హెచ్చరించారు. శనివారం శ్రీశైలం నియోజకవర్గంలోని ఆత్మకూరు బహిరంగ సభలో మాట్లాడారు. నియోజకవర్గ ఇంచార్జీ మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి, పార్లమెంటు నియోజకవర్గ ఇంచార్జీ గౌరు వెంకటరెడ్డి సమక్షంలో బహిరంగ సభ నిర్వహించారు. శ్రీశైలం నియోజకవర్గం అధ్యాత్మిక, పర్యాటక కేంద్రమని వృదాగా పోతున్న కృష్ణ జలాలను రాయలసీమకు తరలించాలని మొదట అలోచించి తెలుగుగంగ ప్రాజెక్టు వెలుగోడు జలాశయం నిర్మించింది స్వర్గీయ నందమూరి తారకరామారావు అని గుర్తుచేశారు. జగన్ ఓ పిరికోడని అందుకే మీ లోకేష్ పాదయా త్రను అడ్డుకోవడానికి జిఓనం.1 తెచ్చారన్నారు అంబేద్కర్ రాజ్యాంగం గెలిచింది. రాజారెడ్డి రాజ్యాంగం చెత్త బుట్టలో పడింది. ఎన్ని కేసులు పెట్టుకుంటావో పెట్టుకో తగ్గేదేలే అంటూ పేర్కొన్నారు. బ్రదర్ బీకేర్‌ఫుల్, భయం మా బయోడెటాలో లేదు. సాగనిస్తే పాదయాత్ర అడ్డు కుంటే దండయాత్ర ఏవడైనా అడ్డుకుంటారో వారి తోలుతీస్తామని హెచ్చరించారు. శ్రీశైలం నియోజకవర్గంలో అడుగడుగునా పాదయాత్రకు ప్రజలు బ్రహ్మారథం పట్టారు. కరివేన గ్రామస్థులు తాగునీరు లేక ఇబ్బంది పడుతున్నామని వైద్య సౌకర్యాలు లేవని పేర్కొన్నారు. శ్రీశైలం ఎమ్మెల్యే పేరుచెప్పి చీటింగ్ చక్రపాణి అంటూ సంబోదిస్తు అవినీతి చిట్టాను విప్పుతానని తెలుపుతూ రేపు వచ్చేది తెలుగుదేశం ప్రభుత్వమే మా కార్యకర్తలపై తప్పుడు కేసులు నమోదుచేశారు. ఇంతకింతకు తీర్చుకుంటామని హెచ్చరించారు.

శ్రీశైలం గడ్డపై తిరిగి పసుపు జెండా ఎగురవేసేందుకు కార్యకర్తలందరు ఐక్యమత్యంతో పోరాడి టిడిపిని అధికారంలోకి తేవాలని ఆయన సభికులకు తెలిపారు. ఉసరవెల్లి జగన్ అధికారం పోయే రోజులు దగ్గరకు వచ్చాయని రాయలసీమకు బిడ్డను అంటారు కానీ ఆయన రాయలసీమకు పట్టిన క్యాన్సర్ గడ్డ అని అరోపించారు. రాయలసీమలో ఎత్తిపోతల పథకం ఏఒక్కటైనా చేశారా అంటూ ప్రశ్నించారు. ఆత్మకూరులో వైసీపీ కార్యకర్తల దందా కొనసాగుతుందని అవినీతి, అక్రమాలతో రాజ్యమేలుతున్నారని ప్రజల సొమ్ముతో బ్యాంకు ఎత్తిపోతే అందులో వైసీపీ వారికి వాట ఉందని అరోపించారు. రాయలసీమలో 1000 అడుగుల వరకు బోర్లు వేస్తే కానీ నీరు రావు కరెంటు బిల్లు వస్తుందో రైతులు ఎలా కట్టకుంటారు అని అరోపించారు. మా ప్రభుత్వం వచ్చిన వెంటనే రైతులకు, పేద ప్రజలకు అండగా ఉండి అందరికి సంక్షేమ పథకాలు అందిస్తామని తెలిపారు. శ్రీశైలం ఏమైనా అభివృద్ధి చెందిదా, ఏవరిజీవితాలైన మారాయా? ఎమ్మెల్యే, ఆయన తమ్ముడు, బంధువులు, అనుచరులు కలిసి దోచుకుంటున్నారు. భూ కబ్జాలు, ఇసుక, ఎర్రమట్టి అక్రమంగా తరలిస్తున్నారు. అందుకే ఆయన పేరు శిల్పా చక్రపాణి కాదు చీటింగ్ చక్రపాణి అని అరోపించారు. రూ.5 లక్షల పనికి కూడ 10 శాతం కమిషను తీసుకుంటున్నారంటే డబ్బు పిచ్చి ఎంత ఉందో అర్థం చేసుకోవాలన్నారు. వర్ధన్ బ్యాంకు అంటే శిల్పా బ్యాంకు అన్నారు. ఆ బ్యాంకు వంద కోట్లు సేకరించి దుకాణం సర్దేసిందని బ్యాంకు పెట్టిన బీనామీని పార్టీ నుంచి సస్పెండ్ చేయించి డబ్బు మొత్తం చీటింగ్ చక్రపాణి కొట్టేశారని అరోపించారు. చివరకు శ్రీశైలం దేవస్థానాన్ని ఏటిఎం లా మార్చుకున్నారని తన ఏజేన్సీ ద్వారా కాంట్రాక్టు ఉద్యోగాల నియమాకాల్లో భారీ అక్రమాలకు పాల్పడ్డారని అరోపించారు. వ్యాపారుల నుంచి అక్రమ వసూళ్లు, అక్రమ షాపుల ఏర్పాటు, లడ్డు తయారీలో అక్రమాలకు పాల్పడి దేవుడి సొమ్ము కాజేస్తున్నారని పేర్కొన్నారు. కృష్ణాపురం గ్రామంలో దేవాలయానికి చెందిన 40 ఎకరాల భూమిని ఆయన అనుచరుడు పుల్లారెడ్డి కబ్జాచేసి అమ్మేసుకున్నారని అరోపించారు. రియల్ ఏస్టేట్ వెంచర్‌లో తమ్ముడికి 10 శాతం కప్పం కట్టాల్సిందే అన్నారు. ఆయన అనుచరుడు అంజాద్ అలీ రూ.10 కోట్ల విలువచేసే అసైన్డ్ భూములు కబ్జాచేశారని అరోపించారు. ఇచ్చిన హామిలు ఏఒక్కటి నిలబెట్టుకోలేదని పేర్కొన్నారు.

14-05Pg3exHMNWJQE:Layout 1 5/14/23 12:44 AM Page 1





# 29న షార్ నుంచి జిఎస్ఎల్వి ఎఫ్12 ద్వారా ప్రయోగం

**శ్రీహరికోట (తడ), మే 13 ప్రభాతవార్త:** శ్రీహరికోటలోని సతీష్‌ధవన్ అంతరిక్ష కేంద్రం నుంచి ఈ నెల 29న నావిగేషన్ ఉపగ్రహ ప్రయోగం చేపట్టనున్నారు. భూ, జల మార్గాలలో మార్గ దర్శిగా ఉపయోగపడనున్న ఎన్‌విఎస్-01 ఉపగ్రహాన్ని ఈ రాకెట్ ద్వారా ఇస్రో శాస్త్రవేత్తలు అంతరిక్షంలోకి చేర్చనున్నారు. నావిక్ శాటిలైట్ సిరీస్‌లో భాగంగా ఈ ఉపగ్రహాన్ని ఇస్రో రూపొందించింది. 2016లో ప్రయోగించిన ఐఆర్ఎన్ఎస్ఎస్-1జి శాటిలైట్‌కు రీప్లేస్‌గా ప్రస్తుతం ఎన్‌విఎస్-01 ఉపగ్రహాన్ని తయారు చేశారు. శ్రీహరికోటలోని సెకండ్ లాంచ్ ప్యాడ్ నుంచి ఈ నెల 29న ఉదయం ఈప్రయోగం ఉంటుందని ఇస్రో పేర్కొంది. ఇప్పటికే నావిక్ సిరీస్‌లో కొన్ని ఉపగ్రహాలు అంతరిక్షంలోకి ప్రవేశించి భారత్‌కు నావిగేషన్ సేవలను అందిస్తున్నాయి. ఈ తాజా ప్రయోగం కూడా సక్సెస్ సాధించి గూగుల్ వంటి సమాచార సేవలను ఖచ్చితమైన రీతిలో అందిస్తాయని దేశ ప్రజలు ఎదురు చూస్తున్నారు.

# విజయవాడలో నిర్విఘ్నంగా సాగుతున్న మహాయజ్ఞం

## ప్రజా సంక్షేమం కోసమేనని స్పష్టం చేసిన ఉపముఖ్యమంత్రి కొట్టు

**విజయవాడ.మే13, ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడనగరంలోని ఇందిరా గాంధీ క్రీడామైదానంలో జరుగుతున్న చండీ. రుద్ర, రాజశ్యామల. సుదర్శన సహిత శ్రీలక్ష్మీ మహాయజ్ఞం నిర్విఘ్నంగా జరుగుతుంది.యాగశాలల్లో సంప్రదాయక క్రతువులన్నీ శుభోజ్యంగా జరుగుతున్నాయి.రుత్వికుల వేద ఘోషతో యాగశాల ప్రాంతం వేద ఘోషతో ప్రతిధ్వనిస్తుంది.మంగళదాయక శోభ మైదానంలో వర్ధిల్లుతుంది.భక్తజనం ఈ యాగాన్ని సందర్శించేందుకు భారీగా భక్తజనం భారీగా వివిధ ప్రాంతాలనుంచి తరలివస్తున్నారు.శనివారం రెండవ రోజుకు చేరుకున్న ఈ యజ్ఞశాల సమీపంలో ఏర్పాటు చేసిన మీడియా పాయింట్ దగ్గర దేవాదాయశాఖను నిర్వహిస్తున్న ఉపముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ మాట్లాడుతూ మహాయజ్ఞం రెండవ రోజుకు చేరుకుందన్నారు.ప్రజా సంక్షేమం, రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధి కోసం ఈ మహాయాగాన్ని నిర్వహిస్తున్నామన్నారు. శాస్త్రోక్తంగా, శాస్త్రీయంగా ఇటువంటి యజ్ఞం ఎక్కడా జరుగలేదన్నారు.ఇది మహాద్భుత కార్యక్రమం అన్నారు.ఎవరు ఊహించని విధంగా పురాతన, ఇతిహాసాలలో మునులు ఆలనాటి మహారాజులు నిర్వహించే మహాయజ్ఞ కార్యక్రమాన్ని దేవాదాయశాఖ ద్వారా నిర్వహిస్తున్నా మన్నారు.ఇందుకు సీఎం జగన్ అండగా నిలిచి ప్రోత్సహిస్తున్నారన్నారు.ఈ కార్యక్రమాన్ని నిరాటకంగా నిర్వహించడానికి రెవెన్యూ,పోలీసు, నగరపాలక సంస్థ,విద్యుత్తు, అగ్నిమాపక శాఖ అన్ని శాఖలకు చెందిన వారు సహకారం అందిస్తున్నార న్నారు.ఇది వారు అదృష్టంగా భావిస్తున్నారన్నారు. మహా యాగాన్ని,ఇక్కడి పవిత్ర కృతులను చూసిన ప్రతి భక్తుడు తమ జన్మ తరించిందని ఇటువంటి మహాభాగ్యాన్ని చేసే



శనివారం మీడియాతో మాట్లాడుతున్న ఉప ముఖ్యమంత్రి కొట్టుసత్యనారాయణ

అదృష్టాన్ని కల్పించిన సీఎం జగన్‌కు కృతజ్ఞతలు తెలుపు తున్నారన్నారు. ప్రతిరోజు చదురాగమ యాగశాలల యందు,108 కుండముల తో అగ్నిస్థాపన హోమాలు జరుగుతున్నాయన్నారు.తమిళనాడు నుండి వచ్చిన రుత్వికులతో వారిఆచారం మేరకు కార్యక్రమాన్ని నిర్వహి స్తున్నామన్నారు. 550మందికిపైగా రుత్వికులు,వారికి సహాయంగా 300మంది యజ్ఞయాగ కార్యక్రమాల్లో పాల్గొంటారన్నారు.32మంది సన్నాయి,డోలు వాయిద్య కళాకారులు శాస్త్రోక్తంగా యాగశాలలకు అనుసంధానం చేస్తూ సహకారం అందిస్తు న్నామన్నారు.యాగశాలకు భక్తులు వేలాదిగా తరలివస్తున్నారన్నారు. దేవాదాయ,ధర్మాదాయ శాఖ కమిషనర్ ఆర్.సత్యనారాయణ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# నేటి నుండి అంజనాద్రిలో హనుమత్ జయంతి

## 16న ధర్మగిరిలో సంపూర్ణ సుందరకాండ అఖండ పారాయణం

**తిరుమల,మే 13ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండలపైన మరోదివ్యక్షేత్రం ఆకాశగంగ సమీపంలోని "అంజనాద్రి"లోనే అంజనీదేవి హనుమంతునికి జన్మనిచ్చిందని పురాణాలు,శాస్త్రాలు ఆధారంగా టిటిడి పండితుల కమిటీ ధృవీకరించిన నేపథ్యంలో తిరుమల అంజనాద్రిలో హనుమజ్జయంతి ఉత్సవాలను తిరుమల తిరుపతి దేవస్థానం ఘనంగా నిర్వహిస్తోంది.ఈ ఏడాది ఆదివారం నుంచి గురువారం వరకు ఐదురోజులపాటు అంజనాద్రిలోనే హనుమజ్జయంతి వేడుకలను వైభవంగా జరిపిస్తున్నారు. ఇందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు టిటిడి చేపట్టింది. ఆదివారం హనుమజ్జయంతి వేడుకలను ఘనంగా నిర్వహిస్తోంది. హనుమజ్జయంతి వేడుకల్లో భాగంగా అంజనాద్రి ఆకాశగంగ, జపాలి, నాదనీరాజన వేదిక,ధర్మగిరి విజ్ఞాన పీఠం, బేడి ఆంజనేయస్వామి ఆలయం వద్ద ఐదురోజులు ఉత్సవాలు నిర్వహించనుంది. ఈనెల 16వతేదీ మంగళవారం దాదాపు 16గంటల పాటు 67మంది ప్రముఖ పండితులతో తిరుమల ధర్మగిరి వేదపాఠశాలలో సంపూర్ణ సుందరకాండ అఖండ పారాయణం చేపడుతున్నారు. 16వతేదీ



మంగళవారం ఉదయం 5.50గంటల నుంచి రాత్రి 10.30గంటల వరకు నిరాటంకంగా అఖండపారాయణంలో 2,900శ్లోకాలను పండితులు పారాయణం చేయనున్నారు. హనుమంతుడు సీతాన్వేషణ కోసం లంకకు వెళ్ళి సీతమ్మజాడ తెలుసుకుని శ్రీరామచంద్రునికి తెలియజేసే పూర్తి ఘట్టంలోని ఈ శ్లోకాలు విశ్రాంతి లేకుండా రామకార్యం కోసం వెళ్ళిన విధంగా పండితులు నిరంతరాయంగా సంపూర్ణ సుందరకాండను పారాయణం చేస్తారు.

# పాత్రికేయులకు అండగా ప్రభుత్వం

### రాష్ట్ర సమాచారశాఖా మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ

### జర్నలిస్టులకు అన్ని ఆరోగ్యసేవలు అందిస్తాం: మంత్రి విడదల రజిని

### పాత్రికేయుల కోసం నాలుగు నగరాల్లో హెల్త్ క్యాంపులు

**విజయవాడ,మే13,ప్రభాతవార్తప్రతినిధి:** వృత్తి నిర్వహణలో అత్యంత వత్తిడికి గురవుతూ తీవ్ర ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటున్న పాత్రికేయులకు ఏపీ ప్రభుత్వం అండగా నిలబడుతుందని రాష్ట్ర సమాచార,పౌరసంబంధాల శాఖా మంత్రి చెల్లుబోయిన శ్రీనివాసవేణగోపాలకృష్ణ( వేణు) తెలిపారు.మహిళా పాత్రికేయుల ఆరోగ్యవిషయంలోను ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని తెలిపారు.విజయవాడతో సహా నాలుగు ప్రధాన నగరాలైన విశాఖ, రాజమండ్రి, తిరుపతిలతో ఆరోగ్య శిబిరాలు నిర్వహిస్తామని తెలిపారు.విజయవాడ నగరంలోని లయోలా కళాశాల ప్రాంగణంలో శనివారం నుంచి రెండు రోజుల పాటు అందుబాటులో ఉండే విధంగా సమాచార పౌరసంబంధాల శాఖ వైద్య ఆరోగ్య సహకారంతో ఉచిత వైద్యఆరోగ్య శిబిరాన్ని ఏర్పాటు చేసింది.ఉచిత మాస్టర్ హెల్త్ చెకప్ కార్యక్రమంలో భాగంగా గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్,మణిపాల్ హాస్పిటల్ మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ సదుపాయాన్ని ఏర్పాటు చేసారు.17 వైద్యపరీక్షలను అందుబాటులో ఉంచిన ఈ శిబిరాన్ని వైద్యఆరోగ్యశాఖా మంత్రి విడదల రజినితో కలిసి రాష్ట్ర సమాచార,పౌరసంబంధాల శాఖా మంత్రి చెల్లుబోయిన శ్రీనివాసవేణగోపాలకృష్ణ ప్రారంభించారు.ఈ సందర్భంగా జరిగిన సభలో మంత్రి చెల్లుబోయిన శ్రీనివాసవేణగోపాలకృష్ణమాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమంపై సీఎం జగన్ ప్రత్యేక శ్రద్ధపెట్టాలని ఆదేశించారన్నారు.వారి సమస్యల పరిష్కారం కోసం అక్రిడిటేషన్‌లు,నాలుగు ఆరోగ్యశిబిరాలను నిర్వహించాలని నిర్ణయించామన్నారు .భవిష్యత్తులో గ్రామీణ విలేకరులకు అందుబాటులో వైద్యసేవలు తెచ్చామన్నారు.వారందరికి హెల్త్ కార్డులు ఇస్తున్నామన్నారు. ఆరోగ్యశాఖా మంత్రి విడదల రజని మాట్లాడుతూ మహిళా దినోత్సవం రోజున చాలా మంది జర్నలిస్టుల హెల్త్ క్యాంప్‌ను పెట్టాలని కోరారన్నారు.ఆ విషయాన్ని దృష్టిలో ఉంచుకుని క్యాంపు ఏర్పాటుకు చర్యలు చేపట్టామన్నారు.హెల్త్ క్యాంపులో ఒక్కొక్కరికి రూ.10వేల ఖర్చుతో మొత్తం టెస్టులు చేస్తారన్నారు. జర్నలిస్టులకు ఏ వైద్య సహాయం అవసరమైనా తమ కార్యాలయానికి వచ్చి సంప్రదించవచ్చునన్నారు.సీఎం జగన్ పాత్రికేయ సంక్షేమ కార్యక్రమాలు,వైద్య ఆరోగ్మ సేవలరు అందించేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు.సంస్కరణలు, సంక్షేమ పథకాలను ప్రజలకు చేర్చేది జర్నలిస్టులన్నారు.ఎన్నికష్టాలు ఉన్నా జర్నలిస్టులు విలువ కోసం పని చేస్తున్నారన్నారు. జర్నలిస్టులు నిజాన్ని మంచి చూపిస్తారని నమ్ముతున్నానన్నారు.వైద్య శిబిరంలో వైద్య పరీక్షలు, కన్సల్టెన్సీ అనంతరం తదుపరి వైద్యం కుడా చేయిస్తామన్నారు.గ్రామ స్థాయిలోనే వారి ముంగిటలోనే వైద్యం అందేలా ఫ్యామిలి డాక్టర్ స్కీం ఏర్పాటు చేసామన్నారు.17 మెడికల్ కాలేజీల్లో 5 మెడికల్ కాలేజీలకు క్లియరెన్స్ వచ్చిందని మంత్రి తెలిపారు.రాష్ట్ర సమాచార పౌరసంబంధాల శాఖ కమిషనర్ తుమ్మా విజయకుమార్‌రెడ్డి మాట్లాడుతూ పాత్రికేయుల సమస్యలు,ఇబ్బందులపై ప్రభుత్వానికి అవగాహన ఉందన్నారు.వారి ఆరోగ్య సంక్షేమంపై ప్రభుత్వానికి శ్రద్ధ ఉందన్నారు.జర్నలిస్టులు అనేక ఒత్తిడుల మధ్య పనిచేస్తారన్నారు.వారి ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ హెల్త్ క్యాంపు నిర్వహిస్తున్నట్లు చెప్పారు.జర్నలిస్టు హెల్త్ స్కీంలో రూ.1250తో హెల్త్‌కార్డు అందుబాటులోకి తీసుకుని వచ్చామన్నారు.జర్నలిస్టులు అందరు ఈ ఆరోగ్య శిబిరాన్ని సద్వినియోగం చేయించుకోవాలన్నారు.11 ప్రధాన ఆస ప్రతులు నుంచి వచ్చిన వారు ఇక్కడ 17 టెస్టులు నిర్వహిస్తున్నారు.మెమోగ్రఫీ చికిత్స కుడా అందు బాటులో ఉందన్నారు.తప్పని సరిగా అన్ని వైద్యచికిత్సలు చేయించుకోవాలన్నారు. శిబిరంలో మొదటి రోజు వైద్యపరీక్షలు,రెండవ రోజు చికిత్సలు, గుర్తించిన వైద్యసమస్యలకు సంబంధించి తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించడం జరుగుతుందన్నారు.వైద్య ఆరోగ్య శాఖ కమిషనర్ ఎం తిరుమల కృష్ణబాబు మాట్లాడుతూ శిబిరంలో క్యాన్సర్ గుర్తింపు సదుపాయాలు అందుబాటులో ఉన్నాయన్నారు.మహిళా జర్నలిస్టులతో సహా పాత్రికేయ మిత్రులు ఈ సదుపాయాన్ని వినియోగించుకోవాలన్నారు.క్యాన్సర్‌పైఅవగాహన కలిగించాలన్నారు. ఆరోగ్యశ్రీ సీఇవో ఎం.ఎన్ హరీందరప్రసాద్, ఆరోగ్యశ్రీ జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ సుమన్ తదితరులు ఈ శిబిర ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్నారు.



పాత్రికేయుల వైద్యశిబిరం ప్రారంభం సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతున్న మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ



# ప్రజలందరినీ గంగమ్మతల్లి చల్లగా ఆశీర్వదిస్తుంది

## సిద్దేశ్వరానందభారతిస్వామి, రమ్యానందభారతిస్వామి

**తిరుపతి,మే 13ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతి పుణ్యక్షేత్రంలో,మహానగరంలో వెలసిన తాతయ్యగుంట గంగమ్మతల్లి ఆశీస్సులతో దేశంలోని ప్రజలందరూ చల్లంగా ఉండాలని కోరినట్లు కుర్తాళం పీఠాధిపతి సిద్దేశ్వరానందభారతిస్వామి, రమ్యానందభారతిస్వామి తెలిపారు. తిరుపతినగరానికి గంగమ్మతల్లి గ్రామదేవతగా ప్రజలను కాపాడుతోందని అన్నారు. అమ్మవారికి ఆలయం పునర్నిర్మాణం చేపట్టి, విగ్రహప్రతిష్టాపన చేయడం, మహాకుంభాభిషేకం, గంగమ్మజాతర ఉత్సవాలు వేడుకగా జరిపించడంలో తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర్‌రెడ్డి కృషి అభినందనీయమన్నారు. శ్రీకృష్ణదేవరాయులు అనేక యుద్ధ సమయాల్లో ఎల్లమ్మఅమ్మవారిని పూజించి విజయాలు అందుకున్నారన్నారు. ఆధ్యాత్మిక యుద్ధాల్లో భూమన కరుణాకర్‌రెడ్డి తప్పకుండా విజ యం సాధించాలని ఆశీర్వదించారు. శనివారం ఉద యం తిరుపతి తాతయ్యగుంట గంగమ్మ ఆలయం వద్దకు విచ్చేసిన సిద్దేశ్వరానందభారతిస్వామి, రమ్యానందభారతి స్వామిలకు తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర్‌రెడ్డి,నగరపాలక సంస్థ మేయర్ డాక్టర్ శిరీష, ఉపమేయర్లు, ఆలయ ఛైర్మన్ గోపీయాదవ్, ఆలయ ఇఒ ఎం.మునికృష్ణయ్య పూర్ణకుంభ స్వాగతం పలికారు. ఆలయంలోనికి తీసుకెళ్లి గంగమ్మ దర్శనం చేయించారు. అమ్మవారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# గోవిందుని దర్శన కోటా క్యాలండర్ విడుదల

## ప్రతినెలా ఇదే తేదీల్లో ఆన్‌లైన్‌లో భక్తులకు జారీ

**తిరుమల,మే 13ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనార్థం దేశవిదేశాల నుంచి తిరుమలకు విచ్చేసే భక్తుల సౌకర్యార్థం 90రోజులకు ముందుగానే విడుదల చేస్తున్న ఆర్జితసేవల టిక్కెట్లు, ప్రతినెలా ప్రత్యేక ప్రవేశ దర్శనం 300 రూపాయలు టిక్కెట్లు, వృద్ధులు,దివ్యాంగులు, ప్రత్యేక దర్శనాల టోకెన్లు,అంగప్రదక్షిణ టోకెన్లు,శ్రీవాణి బ్రేక్ దర్శనాల టిక్కెట్లు విడుదల తేదీలను తిరుమల తిరుపతి దేవస్థానం వెల్లడించింది. ఇకనుంచి భక్తులకు అసౌకర్యం కలగకుండా ప్రతినెలా నిర్ణీతేదీల్లో ఆన్‌లైన్‌లో విడుదల చేసేవిధంగా టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి చర్యలు తీసుకున్నారు. తదనుగుణంగా టిటిడి ఐటి విభాగం సిబ్బందికి సూచనలు చేశారు. ఇందులో భాగంగా ప్రతినెలా 18వతేదీ నుంచి 20వ తేదీ వరకు ఆనందనిలయుడికి జరిపించే ఆర్జితసేవలు సుప్రభాతం, తోమాలసేవ,అర్చన, అష్టదళపాద పద్మారాధన వంటి సేవలకు సంబంధించి ఎలక్ట్రానిక్ డిప్ రిజిస్ట్రేషన్ ఆన్‌లైన్‌లో నమోదవు తుంది. ప్రతినెలా 21వతేదీ ఆలయంలో ప్రత్య క్షంగా పాల్గొనే సేవలు కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం,సహస్రదీపాలంకారసేవలను 500 రూపాయలు ఆన్‌లైన్‌లో పాల్గొనే సేవకు కనెక్ట్‌చేయబడిన ప్రత్యేక ప్రవేశ దర్శనం టిక్కెట్లు జారీ అవుతాయి. ప్రతినెలా 23వతేదీ శ్రీవాణి ట్రస్ట్ దాతలకు సంబంధించిన బ్రేక్ దర్శనం టిక్కెట్లు, గోవిందుని అంగప్రదక్షిణం, వయోవృద్ధులు, దివ్యాంగులు, దీర్ఘకాలిక వ్యాధులుతో బాధపడే ప్రత్యేక భక్తులకు టోకెన్లు, ప్రతినెలా 24వతేదీ 300 రూపాయలు ఎస్ఇడి టిక్కెట్లు, ఇక 25వతేదీ వసతికి సంబంధించి ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంటాయి. ఈ వివరాలు, తేదీలను గుర్తుంచుకుని భక్తులు తమకు అనుకూలమైన దర్శన టిక్కెట్లు, గదులను బుక్‌చేసుకోవాలని టిటిడి ఇఒ ధర్మారెడ్డి కోరారు.



# జైభీమ్ పార్టీ అధ్యక్షుడు, హైకోర్టు న్యాయవాది జడ శ్రావణ్‌కుమార్ అరెస్ట్

**విజయవాడ,మే13, ప్రభాతవార్తప్రతినిధి:** ఆర్-5 జోన్‌కు వ్యతిరేకంగా పాదయాత్రను తలపెట్టిన జైభీమ్ పార్టీ అధ్యక్షుడు,ఏపీ హైకోర్టు న్యాయవాది జడ శ్రావణ్‌కుమార్‌ను శనివారం పోలీసులు అరెస్ట్ చేసారు. 'న్యాయం కోసం నేను సైతం' కీలక నినాదంతో శనివారం విజయవాడ నుంచి అమరావతి ప్రాంతంలోని అంబేద్కర్ స్మృతివనం వరకు పాదయాత్ర చేయాలని జడ శ్రావణ్‌కుమార్ నిర్ణయించుకున్నారు.ఆ మేరకు ఆయన మీడియాకు వెల్లడించారు.ప్రకటించినట్లుగానే శనివారం ఉదయం విజయవాడ నుంచి జడ శ్రావణ్‌కుమార్ పాదయాత్రకు సిద్ధమవుతుండగానే ఆయన బసచేసిన హోటల్ ముందు పోలీసులు భారీగా మోహరించారు.బయటకు రాగానే ఆయన్ను పోలీసులు అరెస్ట్‌చేసి భవానిపురం పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. తనను పోలీసులు అరెస్ట్ చేయడాన్ని జడ శ్రావణ్‌కుమార్ తీవ్రంగా ఖండించారు.తనను పోలీస్ స్టేషన్‌లో ఉంచినా, జైల్లో పెట్టినా,ఎక్కడికి తీసు కుని వెళ్ళినా దీక్ష కొనసాగుతుందన్నారు.

# జొన్నాడలో హిజ్రా దారుణ హత్య

**ఆలమూరు, మే 13, ప్రభా తవార్త:** అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆలమూరు మండలం జొన్నాడ గ్రామంలో 216(ఏ) జాతీయ రహదారిపై కాలువ డ్యామ్ వద్ద హిజ్రాను గుర్తు తెలియని వ్యక్తులు దారుణ హత్య



చేసి పంట కాలువలో విసిరి వేశారు. స్థానికులు తెలియజేసిన వివరాల ప్రకారం... పశ్చిమగోదావరి జిల్లా మాధవరం మండలం ఉప్పరగూడెం గ్రామానికి చెందిన మరిపట్ల ఆనంద్ (33) అనే వ్యక్తి (హిజ్రాను) గుర్తు తెలియని వ్యక్తులు శుక్రవారం రాత్రి తీవ్రంగా గాయపరిచి హత్య చేసి పంట కాలువలో విసిరి వేశారు. ఈ మేరకు శనివారం ఉదయం కొత్తపేట డిఎస్పి కె.వెంకటరమణ, రావులపాలెం సర్కిల్ సిఐ రజిని కుమార్, రావులపాలెం ఎస్సై వెంకటరమణ కలిసి హుటాహుటీన సంఘటనా స్థలానికి చేరుకుని పూర్తి ఆధారాలు కొరకు వేలిముద్ర నిపుణులను, డాగ్ స్క్వాడ్ బృందాన్ని పిలిపించి స్థానిక ఎస్సై ఎస్. శివప్రసాద్ తమ సిబ్బంది సహకారంతో మరిన్ని ఆధారాలు సేకరించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం స్థానిక ఏరియా ఆసుపత్రికి తరలించారు. దీనిపై స్థానిక ఎస్సై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలియజేశారు.

# రైల్వే ఆసుపత్రి వైద్యుల నిర్లక్ష్యంతో మహిళ మృతి

### ధర్నాలో బంధువుల ఆరోపణ

### త్రిసభ్య కమిటీ నివేదిక మేరకు కఠిన చర్యలు

**గుంతకల్లు రైల్వే, మే 13 ప్రభాతవార్త:** మా ఇంటి దేవతను రైల్వే ఆసుపత్రి వైద్యులు చంపేశారు బాబూ.. అంటూ బాధిత కుటుంబ సభ్యులు రోధిస్తూ ఆరోపించారు. రైల్వే ఆసుపత్రి వైద్యుల నిర్లక్ష్యంతో పరిమళ మృతిచెందిందని ఆరోపించారు. వీళ్ల వైద్యులా.. యమకింకరులా అంటూ గుండెలు బాదుకుంటూ మృతురాలి చిన్నారుల గోడ, ఉరుసు ఊరికేపోదని మృతురాలి బంధువులు పేర్కొనడం బాధాకరం. రైల్వే ఆసుపత్రి వైద్యుల పర్యవేక్షణలోపం.. నిర్లక్ష్యంల కారణంగా నిత్యం పరిమళం వెదజల్లాల్సిన సుగంధం మట్టిలో విలీనం అయిపోయింది.. స్థానిక రైల్వే ఆసుపత్రి వైద్యుల పర్యవేక్షణ లోపం.. నిర్లక్ష్యం.. నిర్వాకాల వెరసి పరిమళ (26) అనే మహిళ మృతి చెందిన సంఘటనపై శుక్రవారం స్థానిక డివిజనల్ రైల్వే సుపత్రి ప్రాంగణంలో బాధిత కుటుంబాల రోదనలు నిరనసనలు ధర్నాలతో ఆసుపత్రి ప్రాంగణం విషాద వలయంగా మారింది. వివరాల్లోకి వెళితే.. నైరుతి రైల్వే బెంగుళూరు డివిజన్, యశ్వంతపూర్ సి అండ్ డబ్ల్యూ డిపోలో హెల్పర్‌గా పని చేస్తున్న శివకుమార్‌ది అనంతపురం జిల్లా, గుంతకల్లు నియజకవర్గంలోని పామిడి మండలం దేవరపల్లి గ్రామం, శివకుమార్‌కు భార్య పరిమళ, మూడేళ్ల కుమారుడు నిరుపం, నాలుగేళ్లకుమార్తె గీతికలు ఉన్నారు. సొంత ఊరికి దగ్గరలో ఉంటుందన్న ఉద్దేశ్యంతో శివకుమార్ తన భార్య పరిమళకు స్థానిక రైల్వే డివిజనల్ ఆసుపత్రిలో కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేయించాలని నిర్ణయించి మంగళవారం ఉదయం పరిమళ తల్లి అరుణమ్మ, అత్త సావిత్రలతో కలిసి రైల్వే ఆసుపత్రికి వచ్చారు. అయితే స్థానిక రైల్వే ఆసుపత్రిలో గైనకాలజిస్ట్, జనరల్ సర్జన్, కార్డియాలజిస్ట్ వంటి సీనియర్ వైద్య నిపుణులు లేకపోవడంతో ఒప్పందం వైద్యురాలితోపాటు మరోవైద్యుడితో కలిసి పరిమళకు కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేశారు. అనంతరం పరిమళ ఆరోగ్యం క్షీణించడంతోపాటు క్రమేణా విషమించి మృతి చెందింది. దీంతో బాధిత కుటుంబాల వారు శుక్రవారం స్థానిక డివిజనల్ రైల్వే ఆసుపత్రిలో నిరసనకు దిగారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. రైల్వే ఆసుపత్రి వైద్యుల నిర్లక్ష్యంతోనే పరిమళ మృతిచెందిందని ఆరోపించారు. ఈ అంశాన్ని వైద్యులు, వైద్యాధికారుల దృష్టికి తీసుకెళ్లిన సకాలంలో మెరుగైన వైద్యం, చికిత్స అందకపోవడంతోనే పరిమళ మరణించిందన్నారు. విచారణ కమిటీ కేవలం ఒక పక్షం వాదనలు మాత్రమే వినకుండా, ఇరుపక్షాల వాదనలను వినాలని వారు డిమాండ్ చేశారు. విచారణకు తాము పూర్తిగా సహకరిస్తామని పేర్కొంటూ, అవసరమైతే పరిమళ మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించాలని గట్టిగా కోరారు. ఇదిలా ఉండగా తమ తల్లి, ఈలోకం విడిచి వెళ్లిపోయిందన్న విషయం తెలియని ఆ పసికందులు తమ తల్లి రాక కోసం ఆతృతగా ఎదురు చూస్తున్న ఆ ఎదురు చూపులు, చూపరుల హృదయాలను ద్రవింప చేశాయి. బరువెక్కిన వేదన భరిత హృదయాలతో కళ్లలో నీళ్లు తెప్పించాయి. ఈ సందర్భంగా చీఫ్ మెడికల్ సూపరిటెండెంట్ డాక్టర్ గజలక్ష్మి ప్రభావతి, మాట్లాడుతూ.. మహిళా మృతిపై జోనల్ ఉన్నతాధికారులు త్రి సభ్య కమిటీ వేశ్యారని, వాటి నివేదిక ఆధారంగా బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. పలు దఫాలుగా జరిగిన చర్చల్లో ఐపిఎఫ్ రమేష్‌గౌడ్, ఎఎన్ఓ ఈశ్వరమ్మ, చీఫ్ ఆఫీసర్ సూపరింటెండెంట్ జహంగీర్ బాషా, చీఫ్ మాట్రన్ సుదర్శణమ్మ, రైల్వే, రాష్ట్ర ప్రభుత్వాలకు చెందిన ఇంటెలిజెన్స్ బృందాలు, బాధిత కుటుంబాలకు చెందిన సంబంధిత బంధువులు తదితరులు పాల్గొన్నారు.



మహిళ మృతికి నిరసనగా ధర్నా నిర్వహిస్తున్న బంధువులు ఇన్‌సెట్‌లో మృతురాలు (ఫైల్)

# తెలుగుప్రజలు సంతోషంగా ఉండాలి

## శ్రీవారిసేవలో సుప్రీంకోర్టు మాజీ సిజెఐ జస్టిస్ రమణ

**తిరుమల,మే 13ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో తెలుగుప్రజలు సంతోషంగా ఉండాలని, అంతా శుభాలు కలగాలని ప్రార్థించినట్లు సుప్రీం కోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్‌వి రమణ తెలిపారు. శనివారం ఉదయం సుందర తిరుమల శుద్ధ తిరుమల కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం జస్టిస్ రమణ తిరుమలకు చేరుకున్నారు. ఉదయం విఐపి బ్రేక్ దర్శనాల సమయంలో ఆలయంలోనికి చేరుకున్నారు. ఆలయం వద్ద టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, ఆలయ ప్రధాన అర్చకుడు వేణుగోపాలదీక్షితులు,ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం స్వాగతం పలికారు. ఆలయ ధ్వజ స్తంభానికి మొక్కిన అనంతరం ఆనందనిలయుడ్ని దర్శించుకుని కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. ఇఒ ఏవి ధర్మారెడ్డి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.



# వాయులింగేశ్వరుని సేవకు పోటెత్తిన భక్త జనం

### స్వల్ప తోపులాట: తెలంగాణ బాలునికి గాయాలు

**శ్రీకాళహస్తి,మే 13 ప్రభాతవార్త:** తిరుపతి జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీకాళహస్తీశ్వరాలయానికి రెండు రోజులుగా భక్తులు కదలి తరంగాల్లా కదలి వస్తున్నారు., రెండేళ్ల తరువాత వేసవి కాలంలో ఆలయానికి భక్తులు తండోపతతండాలుగా వస్తున్నారు.ఈ నేపథ్యంలో శనివారం ఆలయం భక్తులతో కిక్కిరిసింది. దాంతో వాయులింగేశ్వరుని దర్శనం కోసం భక్త జనులు సతమతమయ్యారు.అయితే భక్తుల రద్దీ అధికం కావటంతో తెలంగాణ రాష్ట్రం వికరాబాదు తాండూరు నుంచి ఓ కుటుంబం స్వామి దర్శనానికి వచ్చారు. అయితే రద్దీతో తోపులాట చోటు చేసుకోవటంతో ఆ కుటుంబానికి చెందిన సాయిప్రదీప్ అనే బాలుడు పడిపోయాడు. ఆతని తలకు గాయాలయ్యాయి.అతన్ని వెంటనే ఏరియా ఆసుపత్రికి తరలించి ప్రాథమిక చికిత్స ఇప్పించారు.

**భక్తుల బస గురించి పట్టించుకోరేం:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి భక్తి శ్రద్ధలతో వచ్చే భక్తులకు బస సదుపాయాలు ఓ సమస్యగా మారగా శని,ఆదివారాల్లో పొద్దుపోయాక వచ్చే భక్తులకు తిండికి తిప్పలు తప్పటం లేదు.గతంలో చోటు చేసుకున్న కొన్ని సంఘటనలతో ఇఒ వికెసాగర్‌బాబు వచ్చిన భక్తులకు ప్రసాదాల అందుబాటుకు సంబంధించి పరిశీలించుకున్నారు. అయితే శుక్రవారంరాత్రి నుంచి సునామిలా భక్త జనం శ్రీకాళహస్తి చేరుకున్నారు.



**సామాన్య భక్తుల తిప్పలు:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి వచ్చే సామాన్య భక్తులు బస కోసం పడుతున్న తిప్పలు వర్ణనాతీతంగా మారింది.ఇక్కడ రద్దీ రోజుల్లో గదులు వేలరూపాయలు పలుకుతుంటే వచ్చిన సామాన్య భక్తులు ఏం చేయాలో దిక్కుతోచని స్థితి చోటు చేసుకుంటుంది.దేవస్థానంకు సంబంధించిన గదులు పరిమితంగా ఉన్నాయి.వాటికి సంబంధించి కూడా సమాచారం లేదు. దాంతో ఆటోల డ్రైవర్ల ఇష్టారాజ్యంగా మారింది.లాడ్జిల యజమానులతో కాంటాక్టు పెట్టుకొని నిలువునా దోచుకుంటున్నారు. భక్తుల నుంచి దోచుకుంటున్న సొమ్మును లాడ్జిల యజమానులు సగం,ఆటోల డ్రైవర్లు సగం అంటూ పంచుకుంటూ నిలువు దోపిడి చేస్తున్నారు. రాత్రి వచ్చిన భక్తులు తిండి కోసం ఉన్న కొన్ని ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లులో కనీసం అల్పాహారం కూడా దొరక్క తిప్పలు పడ్డారు.కనీసం టీ కూడా దొరకని స్థితి.ఆలయానికి వచ్చే భక్తులకు కృష్ణారెడ్డి మండపంలో సమాచారం అందించి అక్కడే సెంట్రల్ రిసెప్షెన్‌ను ఏర్పాటు చేస్తే కొంత వరకు ప్రైవేటు దోపిడి నుంచి భక్తుల్ని కాపాడిన వారౌతారు.


**సత్రాలు నిర్మించింది ఎవరి కోసం**

శ్రీకాళహస్తీశ్వ రాలయం రూ.12కోట్లు వెచ్చించి లోబావిలో 125గదులు నిర్మించారు.అయితే అక్క డకు వెళ్ళటానికి వచ్చిన భక్తులకు దారి తెలియదు.దేవస్థానంకు సంబంధించి కృష్ణారెడ్డి మండపంలో గతంలో సమాచార కేంద్రం ఉండేది ఏ కారణాల చేతనో దానిని మూసివేసారు.అక్కడ సమాచార కేంద్రం లేదా సెంట్రల్ రిసెప్షన్ ఏర్పాటు చేయటానికి దేవస్థానం అధికారులు ఎందుకుచొరవ చూపటం లేదన్నది చర్చనీయాంశంగా మారింది. ఇక్కడ రిసెప్షన్ ఏర్పాటు చేసి ఏ దేవస్థానం సత్రం ఎక్కడ ఉంది. అందులో బస వసతి ఏమిటి? అనేది వివరించవచ్చు.

# తనిఖీల పేరుతో కళాశాలలపై వేధింపులు..

## ఎపి ఒకేషనల్ జూనియర్ కళాశాలల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు శాంతికుమార్

**విజయవాడ, మే13, ప్రభాతవార్త:** తనిఖీల పేరుతో రాష్ట్రంలో ఉన్న ఒకేషనల్ కళాశాలల యాజమాన్యాలను ప్రభుత్వ వేధింపులకు గురిచేస్తోందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఒకేషనల్ జూనియర్ కళాశాలల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు దేవరపల్లి శాంతి కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం నగరంలోని ఒక హోటల్లో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నిబంధనలకు విరుద్ధంగా లక్షలాది రూపాయలు వసూలు చేస్తూ కనీస సౌకర్యాలు కల్పించని కార్పోరేట్ కళాశాలలకు ఇంటర్ బోర్డు కొమ్ము కాస్తోందన్నారు. ఎక్కువ మొత్తాల్లో ఫీజులు చెల్లించలేని గ్రామీణ ప్రాంతాల్లోని బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్న ఒకేషనల్ కళాశాలలపై తరచుగా ఇన్‌స్పెక్షన్ పేరుతో దాడులు చేయడం దారుణమని అన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి తనిఖీలు రద్దు చేసి కళాశాలల ఉనికిని కాపాడాలని కోరారు. అదే విధంగా కళాశాలలకు బోధనా రుసుమును పాత విధానంలోనే కొనసాగించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో అసోసియేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ బొంతు బాలరాజు, కార్యదర్శి అయితా బత్తుల బుజ్జి దొర, కోశాధికారి నక్కా నాగేంద్రప్రసాద్, డాక్టర్ రామకృష్ణ, శ్రీనివాసరావు, లింకన్, దేవదానం, మోజెస్, జెవి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.




సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర అధ్యక్షులు శాంతికుమార్

14-5Pg4 :Layout 1 5/14/23 12:45 AM Page 1



ఐసిస్ ఉగ్రవాదం నుంచి ప్రపంచ దేశాలు బయటపడుతున్న తరుణంలో భారత్‌లో హెచ్‌యుటి పేరిట మరో ఉగ్రవాదసంస్థ పుట్టుకువచ్చింది. పొరుగుదేశాలైన పాకిస్థాన్, బంగ్లాదేశ్‌లలో హెచ్‌యుటి బలంగానే వుండగా ఇప్పుడు భారత్‌లోనూ బలపడేందుకు ఈ సంస్థ వ్యూహాలు రచించసాగింది. ఇందులో భాగంగా మధ్యప్రదేశ్‌లోని భోపాల్‌తోపాటు హైదరాబాద్‌ను ముందుగా ఈ సంస్థ టార్గెట్ చేసినట్లుగా తేలింది. ఈసంస్థపై కొంతకాలంగా నిఘా వుంచిన కేంద్ర నిఘావర్గాలు మధ్యప్రదేశ్, తెలంగాణా పోలీసులను హెచ్చరించడంతో గత మంగళవారం నాడు ఈ సంస్థకు చెందిన 16 మంది ఉగ్రవాదులను అరెస్టు చేశారు. మరుసటి రోజు మరొకడు దొరికిపోయాడు. మొత్తం 17 మంది పట్టుబడగా ఇందులో హైదరాబాద్‌లోఆరుగురు వున్నారు. వీరిలో ముగ్గురు ఉగ్రవాదులుహిందూ మతం నుంచి ముస్లిం మతంలోకి మారినట్లు తాజాగా వెలుగు చూసింది. పట్టుబడ్డ వారిని మధ్యప్రదేశ్‌కు తరలించి విచారణచేయసాగారు. వీరిలో భోపాల్‌కు చెందిన మహమ్మద్ సలీం ఇతను నగరంలోని ఓ వైద్య కళాశాలలో ఓ కీలక విభాగానికి హెచ్ఓడిగా వున్నాడు. ఇతగాడి అసలు పేరు సౌరబ్ రాజ్ వైద్య. ఇతనితోపాటు ఒడిషాకు చెందిన అబ్దుల్ రెహమాన్ ఇతను నగరంలోని ఓ బడా కంపెనీలో క్లౌడ్ ఇంజనీర్‌గా వున్నాడు, పాతబస్తీకి చెందిన ఆటో డ్రైవర్ మహమ్మద్ అబ్బాస్‌లు జన్మతా హిందువులు అయినప్పటికీ మతం మార్చుకునిముస్లిం మతంలోకి మారినట్లుగా పోలీసుల విచారణలో తేలింది. వీరు ఎందుకు మతం మారారు? కేవలం ఉగ్రవాద సంస్థలో చేరేందుకే వీరు మతం మారారా? మరేదైనా కారణాలున్నాయా? అనే విషయమై మధ్యప్రదేశ్ పోలీసులతోపాటుతెలంగాణ కౌంటర్ ఇంటెలి జెన్స్ పోలీసులు ఆరాతీస్తున్నారు. ఇదే విషయమై కేంద్ర ఇంటెలిజెన్స్ బ్యూరో అధికారులుసైతం హైదరాబాద్ వచ్చి దీనిపై రెండురాష్ట్రాల పోలీసులతోమాట్లాడి వివరాలను సేకరించారు. కాగాహైదరాబాద్‌లో పట్టుబడ్డఆరుగురు ఉగ్రవాదులతోపాటు ఇంకా ఎవరైనావున్నారా? అనేకోణంలోవిచారణసాగుతోంది.

# ఆగని ఉగ్రమూకల ఆగడాలు

**డి.మురళీధర్ అమర్‌నాథ్**

సర్వమత సమభావానికి చిహ్నంగా వున్న హైదరాబాద్ మహా నగరంలో ఉగ్రమూకల కదలికలు, ఆగడాలు ఆగడం లేదు. దేశంలో ఎక్కడ ఉగ్రవాద కార్యకలాపాలు జరిగినా దాని మూలాలు ఇక్కడే రట్టవుతుండడం హైదరాబాద్‌కువున్న పేరు ప్రతిష్టలను మంటగలుపుతున్నాయి. 1992 డిసెంబర్‌లో యుపిలోని బాబరీ మసీదు విధ్వంసం తరువాత జంట నగరాలలో వెలుగు చూసిన ఉగ్రవాదం అనంతర కాలంలో పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్రవాద సంస్థలనుంచి తాజాగా యూరప్‌లోని కొన్ని దేశాలు, మధ్య ఆసియా దేశాలతోపాటు దాయాది దేశం పాకిస్థాన్, భారత్‌కు మిత్రదేశంగా వున్న బంగ్లాదేశ్‌లోనూ బలంగావున్న హిజ్బ్ ఉత్ తహ రీర్ (హెచ్‌యుటి) అనే ఉగ్రవాద సంస్థ దేశంలో వేళ్లూనుకునేందుకు చేసిన కుట్ర భగ్నమవడం సంచలనం రేపింది. ఈ క్రమంలో 17 మంది ఉగ్రవాదులు పట్టుబడగా ఇందులో 11మంది మధ్యప్రదేశ్‌లోని భోపాల్‌లో ఆరుగురు హైదరాబాద్‌లో దొరికిపోయారు. హైదరాబాద్‌లో పట్టుబడ్డ ఆరుగురు ఉగ్రవాదుల్లో ముగ్గురుజన్మతా హిందువులు అయినా మత మార్పిడితో ముస్లింలుగా మారి ఉగ్రవాదులుగా రూపాంతరం చెందడం పోలీసులను షాక్‌కు గురిచేసింది. హెచ్‌యుటి అనే ఉగ్రవాద సంస్థ భారత్‌లో రావడం కొత్తగానే వున్నా ఇది కొన్నేళ్ల క్రితం ప్రపంచ దేశాలను వణికించిన ఐసిస్ తరహాలో తానుకూడా రెచ్చిపోవాలనుకునే సంస్థగా చెప్పుకుంటోంది. నిన్నటివరకు జంట నగరాలలో పాకిస్థాన్ ప్రేరేపిత ఐఎస్ఐ ఉగ్రవాద సంస్థలే హింసకు పాల్పడగా ఆ తరువాత ఐసిస్‌కూడా ఇందులో చేరి కుట్రలకు తెరలేపింది. దీంతో ఉగ్రవాదం అనేకరూపాలు సంతరించుకుని31ఏళ్ల కాలంలో అనేక విధ్వంసాలకు నిలయంగా మారింది. ఈ క్రమంలోనే ఒక ఆత్మాహుతి ఘటనతోపాటు నాలుగు బాంబు పేలుళ్ల ఘటనలు జరగగా ఆత్మాహుతికి పాల్పడ్డ ఉగ్రవాదితో కలిపి 63మంది చనిపోయారు. ఇదే సమయంలో పలువురు రాజకీయ నాయకులతోపాటు కొందరు పోలీసు అధికారులు కూడా హత్యకు గురయ్యారు. ఇదంతా ఒక ఎత్తు కాగా మక్కా మసీదులో జరిగిన బాంబు దాడిలో ఏడుగురు, అనంతరం జరిగిన పోలీసు కాల్పుల్లో 11మంది మరణించడం మరో సంచలన ఘటనగా చెప్పాలి. ఈ పేలుడుకు మొదట పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్రవాద సంస్థలు కారణంగా భావించినా ఆ తరువాత మరో సంస్థగా తేలడంతో ఈ సంస్థకు చెందిన వారిని అరెస్టు చేశారు. మొదట్లో హైదరాబాద్ వరకే పరిమితమైన ఉగ్రవాద కార్యకలాపాలు ఆ తరువాత తెలంగాణలోని పలు ప్రాంతాలకు విస్తరించడంతో ఆయా ప్రాంతాలలో కూడా ప్రజలకు కంటిమీద కునుకు లేకుండాపోతోంది. ఈ నేపథ్యంలో జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఎ) తరహాలో రాష్ట్రంలో ఉగ్రవాద కదలికలను శాశ్వతంగా అణచి వేసేందుకు ప్రత్యేక



విభాగం వుండాలని నిపుణులు కోరుతున్నారు. హైదరాబాద్ మహా నగరం నాలుగు వందల శతాబ్దాలకు పైగా చరిత్ర కలిగిన నగరంగా అంతర్జాతీయ గుర్తింపు వున్నా ఇక్కడ తరచూ వెలుగు చూస్తున్న ఉగ్రమూకల కదలికలు అన్నివర్గాల వారిని అశాంతికి గురిచేస్తున్నాయి. 1992లో బాబ్రీ మసీదు విధ్వంసానికి ముందు నగరంలో ఎలాంటి ఉగ్రవాద కదలికలు లేవని చెప్పాలి. అంతకు ముందు నగరంలో మత కలహాలు జరిగిన ఘటనలు వున్నా ఇవన్నీ రాజకీయ నేపథ్యంలోనే జరగడం గమనార్హం. అయితే 1992 తరువాత నగరంలో ఉగ్రవాద కదలికలు మొదలయ్యాయి. 1992లో మొదట అబిడ్స్, హుమాయూన్ నగర్ పోలీస్ స్టేషన్‌పై బాంబు దాడులు జరగగా ఆ తరువాత బిజెపి నాయకులు వరుసగా హత్యకు గురయ్యారు. దీని తరువాత ఈహత్యలకు కారకులైన ఉగ్రవాదులు తిరుమల్‌గిరిలో పోలీసు ఎన్‌కౌంటర్‌లో హతమయ్యారు. దీనితరువాత ఉగ్రవాద కార్యకలాపాలు మరింత పెరిగాయి. ప్రతియేటా డిసెంబర్ ఆరవ తేదీన జరిగే బ్లాక్ డే పాతబస్తీలో పదేళ్లకుపైగా హింసకు దారితీసి ఏటా చాలామంది అమాయకులు బలవడం వరకువెళ్లింది. ఈ క్రమంలోనే పాకిస్థాన్ ప్రేరేపిత జెకెఎల్ఎఫ్ సంస్థ నగరంలో రంగప్రవేశం చేసింది. ఈ సంస్థ ఉగ్రవాదులను పట్టుకునేందుకు టోలిచౌకిలోని బృందావన్ నగర్‌కు వెళ్లిన అప్పటి ఇంటెలిజెన్స్ అదనపు ఎస్పీ కృష్ణ ప్రసాద్‌తో పాటు గన్‌మెన్ వెంకటేశ్వరరావు ఉగ్రవాదులకాల్పుల్లో చనిపోయారు. దీని తరువాత జరిగిన పోలీసు ఎన్‌కౌంటర్‌లో లాయక్అహ్మద్ అనే ఉగ్రవాది హతమయ్యాడు. అనంతరం మరో ఉగ్రవాది ముజీబ్ అహ్మద్‌ను అరెస్టు చేసి అతనికి జీవితఖైదు పడేలా చేయడంలో పోలీసులు విజయం సాధించారు. అయితే జీవితఖైదు శిక్ష పూర్తిచేసుకుని విడుదలైన ముజీబ్ మరోమారు ఉగ్రవాదిగా మారి పట్టుబడడం సంచలనం రేపింది. దీని తరువాత నగరంలో పాకిస్థాన్ ప్రేరేపిత లష్కర్ ఏ తోయిబా, హుజీతో పాటు మరికొన్ని ఉగ్రవాదసంస్థలు హైదరాబాద్‌ను అనేక మార్లు టార్గెట్‌చేయగా ఈ సంస్థల కుట్రలను పోలీసులు నిర్వీర్యం చేశారు. ఇదే సమయంలో పాక్ ప్రేరేపిత ఉగ్రవాదసంస్థలు నగరంలో రెండుచోట్ల బాంబు పేలుళ్లకు పాల్పడి ఇద్దరిని బలిగొన్నారు. దీని తరువాత 2006 లో బేగంపేట్‌లోని అప్పటి టాస్క్‌ఫోర్స్ కార్యాలయంపై బంగ్లాదేశ్‌కు చెందిన దాలిన్ అనే ఉగ్రవాదితో పాక్ ఉగ్రవాద సంస్థలు ఆత్మాహుతి దాడిచేయించగా సత్యనారాయణ అనే హోంగార్డుతోపాటు ఉగ్రవాదిదాలిన్ కూడా చనిపోయాడు. ఈ ఘటన తరువాత సికింద్రాబాద్‌లోని ప్రసిద్ధ గణేష్ దేవాలయాన్ని పేల్చడానికి కుట్రపన్నడం, ఇదే సమయంలో నగరంలోని పలుచోట్ల పైపుబాంబులు పేల్చేం దుకు కుట్ర చేయడం. వీటిని పోలీసులు భగ్నం చేయడంతోపాటు పలువురు ఉగ్రవాదులను అరెస్టుచేశారు. ఈ క్రమంలోనే నగరంలోనిమలక్‌పేట్‌కు చెందిన బిలాల్‌అనే ఉగ్రవాది తన సోదరులతో కలిసి నగరంలో బాంబులుపేల్చడానికి కుట్రపన్నగా దీనిని కూడాపోలీసులు భగ్నంచేయగా అనంతరం బిలాల్ పాకిస్థాన్‌కు పారిపోయాడు. అనంతర కాలంలో బిలా ల్ పాక్‌లో పోలీసుకాల్పుల్లో హతమయ్యాడు. ఇక ఇదంతా ఒక ఎత్తుకాగా 2007 మే నెలలో మక్కామసీదులో జరిగిన బాంబుపేలుడులో ఏడుగురు, అనంతరం చెలరేగిన అల్లర్లను నివారించేందుకు జరిగిన పోలీసుకాల్పుల్లో మరో 11మంది మరణించడం దేశవ్యాప్తంగా కలకలంరేపింది. దీని తరువాత అదే ఏడాది ఆగస్టునెలలో లుంబినీపార్క్, గోకుల్ ఛాట్‌లో జరిగిన జంటపేలుళ్లలో 42మంది బలికాగా వంద మందికి పైగా క్షతగ్రాతులయ్యారు. మక్కామసీదు బాంబు పేలుడు, పోలీసు కాల్పులకు ప్రతీకారంగానే ఈ జంట పేలుళ్లకు పాల్పడినట్లు పాక్ ప్రేరేపిత ఇండియన్ ముజహిదీన్ సంస్థ ఉగ్రవాదులు లేఖ వదలడం సంచలనంరేపింది. ఇదే సమయంలో మలక్‌పేట్‌లో పేలకుండా వున్న మరోబాంబును పోలీసులునిర్వీర్యం చేయడంతో పెద్ద ప్రమాదం తప్పింది. ఈ కుట్రకు కారకుడైన కర్ణాటకు చెందిన రియాజ్ భత్కల్ పాకిస్థాన్‌కు పారిపోగా మిగతావారిలో పదిమంది పట్టుబడ్డారు. ఈ కేసుపై ఆరేళ్లక్రితం ఎన్ఐఎ ప్రత్యేకకోర్టు తీర్పును వెలువరించి నిందితులకు ఉరి శిక్షను విధించింది. దీని తరువాత 2013 ఫిబ్రవరి 21వతేదీన దిల్‌సుక్‌నగర్‌లో సంభవించిన జంటబాంబు పేలుళ్ల మరోసారి దేశవ్యాప్తంగా కలకలం రేపాయి. ఈ జంట పేలుళ్లలో 18మంది మరణించగా 150 మందికిపైగా గాయపడ్డారు. ఈ ఘటనకు కూడా ఇండియన్ ముజహిదీన్ సంస్థ కారణంగా తేలింది. దిల్‌సుక్‌నగర్ జంట పేలుళ్లకు ముందు 2002 నవంబర్ నెలలో దిల్‌సుక్‌నగర్‌లోని సాయిబాబాదేవా లయం వద్దజరిగిన బాంబుపేలుడులో ఇద్దరు మరణించగా మరోపదిమంది గాయపడ్డారు. ఉగ్రవాదులు భక్తులు ఎక్కువగా వుండే సమయంలో పేలేవిధంగా టైమర్‌ను అమర్చగా ఆశ్చర్యకరంగా భక్తులందరు వెళ్లిపోయిన తరువాత ఈ బాంబు పేలి పోలీసులను సైతం ఆశ్చర్యానికి గురిచేసింది. ఒకవేళ ఇది భక్తులుఎక్కువగావున్న సమయంలో పేలివుంటే మృతులసంఖ్య భారీగా వుండేదనడంలో ఎలాంటి సందేహంలేదు. సిమి ఉగ్రవాదుల కుట్రను పోలీసులు భగ్నం చేయగా దీనికి ప్రతీకారంగా సిమి కార్యకర్తలు అప్పటి బషీర్‌బాగ్‌లోని పోలీసు కమిషనర్ కార్యాలయంపై ఆకస్మికంగా దాడిచేశారు. సిమి కార్యకర్తలుపక్కాగా వ్యవహారించి ఆదివారం నాడు అప్పటిపోలీసు కమిషనర్ ఆర్‌పిసింగ్ మీడియా సమావేశం నిర్వహించే సమయంలోదాడికిపాల్పడి కమిషనరేట్‌లో బీభత్సం సృష్టించారు. అయితే పోలీసులు ఎదురుదాడిచేసి వారిని అరెస్టుచేయడంతో పెద్ద ముప్పుతప్పింది. ●

---

విశ్లేషణ

మహారాష్ట్ర

# గడిచిన గండం!

**ఎ.వి.వి ప్రసాద్**

సర్వోన్నత న్యాయస్థానం వెలువరించిన తీర్పు తర్వాత ఒక సందేహం కలుగుతుంది. ఏక్‌నాథ్ షిండే ముఖ్యమంత్రిగా బలపడ్డాడా? లేక బలహీనపడ్డాడా? అని. షిండేసహా 16మంది ఎమ్మెల్యేలపై సుప్రీంకోర్టు అనర్హత వేటు వేస్తుందనీ, ఆ వెంటనే ప్రభుత్వం పతనమవుతుంది గనుకవెంటనే కొత్త సంకీర్ణంతో, కొత్తప్రభుత్వం ఏర్పడుతుందనీ చాలా మంది భావించారు. ముఖ్యంగా ఎన్సీపి అగ్రనేత అయిన అజిత్‌పవార్ తాను మరికొందరు ఎమ్మెల్యేలతో కలిసి బిజెపితో సంకీర్ణంగా ఏర్పడి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు కూడా వ్యూహం రూపొందించారు. అయితే గత గురువారం (11,మే) సుప్రీంకోర్టు ధర్మాసనం ఇచ్చిన తీర్పులో గవర్నర్ నిర్ణయాన్ని తప్పుపట్టింది గాని, దిగిపొమ్మని షిండేకు చెప్పలేదు. ఉద్ధవ్‌ధాకరేను తిరిగి ముఖ్యమంత్రిగా నియమించే అవకాశం లేదని స్పష్టంగా చెప్పింది. ఈ రెండు కోణాల నుంచి చూస్తే షిండే ప్రస్తుతానికి గండంగడిచి గట్టెక్కినట్లే. సభ్యుల అనర్హత విషయంలో తాము జోక్యంచేసుకొనబోమనీ, ఆ వ్యవహారాన్ని పరిష్కరించవలసింది స్పీకరేనని స్పష్టంచేయడం వల్ల ఈ విషయం కూడా ఇప్పట్లో తేలవచ్చు. తేలకనూపోవచ్చు. అంటే ఆ కోణం నుంచి కూడా షిండే ప్రస్తుతానికి బయటపడినట్లే భావించాలి. పదవి ఊడిపోయి ఒడ్డున పడతాడనుకొన్న షిండే నిక్షేపంగా అదే ముఖ్యమంత్రి పదవిలో మరి కొంతకాలం కొనసాగనున్నాడని కూడా ఈ తీర్పు తర్వాత స్పష్టమైంది. రాజకీయ నాయకులకు ఓ గంట గడువిస్తే చాలు. ఎన్ని వ్యూహాలైనా అల్లగలుగుతారు. ఎంతైనా బలపడగలుగుతారు. ఇప్పుడు షిండేకు చాలా వ్యవధే దొరికింది. అందువల్ల శివసేన కథ ముందు ముందు మరి కొన్ని మలుపులు కూడా తిరుగుతుంది. ముఖ్యమంత్రిగా ఉన్న ఉద్ధవ్ థాకరే 2022 జూన్ 29న రాజీనామా చేయడంతో ఆ పదవి ఖాళీ అయింది. దానితో షిండే నేతృత్వంలో ప్రభుత్వం ఏర్పాటు చేస్తామని అత్యధిక ఎమ్మెల్యేల మద్దతుతో బిజెపి ముందుకు వచ్చింది. ఆ పార్టీలో అగ్రనేత అయిన దేవేంద్ర ఫడ్నవిస్ గతంలో ముఖ్యమంత్రిగా చేసిన అనుభవం ఉన్నది గనుక ఆయనే తిరిగి సిఎం అవుతారని షిండేకు డిప్యూటీ సిఎం ఇస్తారనీ అంచనాలువెలువడ్డాయి. అయితే వాటిని తారుమారు చేస్తూ బిజెపి అధిష్ఠానం నిర్ణయం తీసుకొంది. శివసేనలో చీలికతెచ్చి, ఉద్ధవ్ నాయకత్వంలోని మహావికాస్ అఘాడీ ప్రభుత్వాన్ని కూలగొట్టి బిజెపి అధికారంలోకి రావడానికి కారణమయ్యారనే 'అభిమానం'తో ముఖ్యమంత్రి పదవిని షిండేకే ఇచ్చి ఫడ్నవిస్‌ను వెనుక నిలబెట్టారు. అదొక వ్యూహం. మొత్తానికి ప్రభుత్వం మారింది, కొత్త నాయకత్వం వచ్చింది గాని, దానిలో షిండేవర్గం 'అనర్హత' చట్రంలో ఇరుక్కుంది. ఉద్ధవ్ శివసేన సహజంగానే సుప్రీంకోర్టును ఆశ్రయించడం, దానిపై వాదోపవాదాలు జరిగిన తర్వాత ఎట్టకేలకు కోర్టు తీర్పు వెల్లడించడం జరిగాయి కానీ,



ఏక్‌నాథ్ షిండే

ఎక్కడిగొంగళి అక్కడేఉంది. తీర్పు ముందు ఏ పరిస్థితి ఉన్నదో, తీర్పు తర్వాత కూడా అదే పరిస్థితి ఉంది. గవర్నర్ కోశ్యారి నిర్ణయాలను సుప్రీంకోర్టు తప్పుపట్టడం మామూలే. 2022 జూన్ 21న చేసిన తీర్మానంలో ఎమ్మెల్యేలెవరూ ఎంవిఎ ప్రభుత్వానికి మద్దతు ఉపసంహరించుకొన్నట్లుగా బహిరంగ ప్రకటన ఏదీ చేయలేదు. శివసేన పార్టీలో అంతర్గతంగా ఒక సంక్షోభం తలెత్తిందనే విషయం అప్పటికే అందరికి తెలిసిందే. అయినా, సాంకేతికంగా అటువంటి ప్రకటనలేవీ నాయకత్వం నుంచి వెలువడలేదు. అటువంటప్పుడు విశ్వాస పరీక్షకు ఎలా ఆదేశాలిస్తారని సుప్రీంకోర్టు గవర్నర్‌ను ప్రశ్నించింది. కానీ ఆ క్షణానికి గవర్నర్ తన విచక్షణాధికారాలను ఉపయోగించి నిర్ణయం తీసుకొని ఉండవచ్చు దాని వెనుక రాజకీయ శక్తుల ప్రభావం పడినాపడవచ్చు. గవర్నర్ల నిర్ణయాల మీద వారి పార్టీ అధిష్ఠానం ఆలోచనల ప్రభావం ఉండదని చెప్పలేం కదా! నిజానికి ఉండకూడదు. కానీ మారిన కాలమాన పరిస్థితుల్లో ఎన్నో జరిగిపోతున్నాయి. అలాగే అదికూడా జరిగి ఉంటుంది. షిండే వర్గానికి చెందిన భరత్ గోగ్వాలేను విప్‌గా స్పీకర్‌నియమించడం కూడా చట్టవిరుద్ధమే. అయినా నియమించేశారు. దానినికూడా సుప్రీంకోర్టు తప్పుపట్టింది. థాకరే విశ్వాస పరీక్షను ఎదుర్కొనకుండానే రాజీనామా చేయడం వల్ల యథాతథస్థితిని పునరుద్ధరించలేమని సుప్రీంకోర్టు చెప్పింది. సాంకేతికంగా అది వాస్తవమే. దానివల్ల షిండేకు బలం చేకూరినట్లయింది. అసెంబ్లీలో ముందుగా అసలైన శివసేన ఏదో తేలుస్తాననీ, అన్నివర్గాల వాదనలు విన్న తర్వాతే అనర్హత విషయంపై నిర్ణయం తీసుకొంటాననీ ప్రస్తుతస్పీకర్ రాహుల్ నర్వేకర్అంటున్నారు. మంచిదే. కానీ ఇప్పట్లో తేలుతుందా? సుప్రీంకోర్టులోనే తేలని విషయం స్పీకర్ కోర్టులో ఎప్పటికి తేలుతుంది? అనే అనుమానం సహజంగానే కలుగుతుంది. అటు ఉద్ధవ్ వర్గం, ఇటు షిండేవర్గాల వాదనలు మళ్లీ మొదటినుంచి వినాలంటే అందుకు ఎంతైనా వ్యవధి అవసరమవుతుంది. అంటే అప్పటిదాకా షిండే పదవికి ఢోకా లేనట్లే అనుకోవాలి. ఇక చాలా అవకాశం దొరికింది గనుక మంత్రి మండలిని విస్తరించడం వంటివి చేసి షిండే మరింత బలపడే సూచనలున్నాయి. గత ఆగస్టులో 18 మంది కేబినెట్ మంత్రులతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు. పదవులు ఎరవేస్తే ఉద్ధవ్ శిబిరం నుంచి మరికొందరు రావచ్చుకూడా. మరో 20, 25 మంత్రి పదవులు ఇచ్చే అవకాశంఉంది. గనుక వలసలు మరింతగా పెరుగుతాయి. ఇలా పదవి ఊడుతుందనుకున్న షిండే మరింత బలపడే సూచనలే ఎక్కువగా ఉన్నాయి. బిజెపి అధిష్టానం తన వ్యూహం మార్చుకుంటే తప్ప షిండే పదవికి ముప్పులేనట్లే భావించాలి. సుప్రీం తీర్పు చాలా వాస్తవాలు చెప్పినా పరిస్థితిలో మార్పు వచ్చే ఆదేశాలేవీ ఇవ్వకపోవడం గమనించవలసిన అంశం. ఉద్ధవ్ ప్రస్తుతానికి ఏవో ప్రకటనలు చేయడం మినహా నిశ్శబ్దంగా ఉండవలసిందే. ●

---

విశ్లేషణ

పాకిస్థాన్

# ఇమ్రాన్ పార్టీలో 'డర్టీహ్యారీ' ప్రకంపనలు!

**గన్ని మోహన్**

దాయాది దేశంలో నెలకొన్న రాజకీయ అస్థిరత మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ అరెస్టుతో మరింతపెరిగిపోయింది. దేశంమొత్తం ఇపుడు అరెస్టులు, అల్లర్లు, ఘర్షణలు, ఉద్రిక్తతలతో అట్టుడికిపోతోంది. ఇమ్రాన్‌ఖాన్ అరెస్టు అక్రమమని రెండు వారాలపాటు బెయిల్ మంజూరు చేసినా ఇపుడుదేశంలో చల్లారని మంటలు రాజకీయ అనిశ్చితిని మరింత పెంచేసాయి. తనను హత్య చేసేందుకు పాకిస్థాన్ మిలిటరీ మేజర్ కుట్రలు పన్నారని, రెండు పర్యాయాలు తనపై హత్యాయత్నం జరిగిందంటూ సాక్షాత్తూ ఇంటర్‌సర్వీస్ ఇంటెలిజెన్స్ సంస్థ చీఫ్‌పైనే పాక్‌మాజీ ప్రధాని విమర్శలు ఎక్కు పెట్టారు. పాకిస్థాన్ గూఢాచర్య సంస్థ ఐఎస్ఐ చీఫ్‌గా వ్యవహరిస్తున్న ఫైసల్ నసీర్‌పైనే ఇమ్రాన్ ఈ వ్యాఖ్యలు చేసారన్నది నిర్వివాదాంశం. ఇటీవలి కాలంలో ఇమ్రాన్ తరచూ 'డర్టీహ్యారీ' పదం ఎక్కువ వినియోగించారు. ఈ పదానికి విస్తృతఅర్థం కూడా తెలుసుకోవాల్సి ఉంటుంది. వాస్తవానికి డర్టీహ్యారీ అనేది ఒక హాలివుడ్ సినిమా క్లింట్ ఈస్ట్‌వుడ్ ఈసినిమాలో ప్రధానపాత్ర పోషించాడు. ఇన్‌స్పెక్టర్ హెరాల్డ్ ఫ్రాన్సిస్ పాలన్ అనేపేరుతో అత్యంత కఠినవైఖరితో నడిచే అధికారిగా క్లింట్ ఈస్ట్‌వుడ్ కనిపిస్తాడు. నేరస్తులను పట్టుకోవడం కోసం వృత్తిపరమై, చట్టపరమైన పరిమితులు కూడా దాటేసేపాత్రలో క్లింట్ ఈస్ట్‌వుడ్ కనిపిస్తాడు. ఈడర్టీహ్యారీ పదం అమెరికాలో విస్తృత ప్రాచుర్యం పొందింది. ఒక ఐకాన్‌గా మారిపోయింది. కర్కశంగా, అత్యంత కఠినంగా వ్యవహరించే పోలీస్ అధికారులను డర్టీహ్యారీ అని పిలవడం ఇపుడు పరిపాటిగా మారిపోయింది. ప్రస్తుతం ఐఎస్ఐ మేజర్ జనరల్ ఫైసల్ నసీర్‌ను ఇమ్రాన్ డర్టీ హ్యారీపేరుతో సంబోధిస్తున్నారు. తనను హత్యచేసేందుకు డర్టీహ్యారీని ప్రయోగించారని ఒక ర్యాలీలో సైతం ఆరోపించారు. అంతేకాకుండా జైలులోనే తన హత్యకు కుట్రలు చేసారని వీటన్నింటిలోనూ డర్టీ హ్యారీ పాత్ర ఉందని చెపుతూ వస్తున్న ఇమ్రాన్ ప్రత్యేకించి తన ఫోకస్ మొత్తం ఫైసల్‌నసీర్‌పైనే పెట్టారు. తనపార్టీకి చెందిన జర్నలిస్టు అర్షద్ షరీఫ్‌ను కూడా మేజర్‌జనరల్ నసీర్ హత్యచేయించారని, విదేశాల్లో తలదాచుకున్న తన మద్దతుదారుడిని విషవలయాన్ని ప్రయోగించి మట్టుబెట్టారని ఇమ్రాన్ ఆరోపించారు. అరెస్టు అయ్యేముందు కూడా తన కారులో కూర్చుని ఒక విడియోను రికార్డు చేసి మరీ తన సోషల్‌మీడియా ఖాతాలోపోస్టుచేసారు. తనను ఈ డర్టీహ్యారీ అతని మిత్రబృందం హత్య చేసేందుకు కుట్రలుచేసారని, నాజీవితం డర్టీహ్యారీ చేతుల్లో అంతంకావడమే అల్లా కోరికఅయితే అందుకు సిద్ధంగానే ఉన్నానని, మీరుకూడా సిద్ధంగా ఉన్నారా అంటూ ప్రజలనుద్దేశించి ప్రశ్నిస్తున్న విడియోను ప్రచారంలోకి వదిలారు. రానున్న రోజుల్లో పాకిస్థాన్ శ్రీలంక కంటే దారుణ పరిస్థితులు ఎదుర్కొనేప్రమాదం పొంచి ఉందంటూ ఇమ్రాన్ హెచ్చరికలు చేసారు. ప్రస్తుతం గూఢాచర్యసంస్థకు ఫైసల్ నసీర్ డైరెక్టర్ జనరల్‌గా ఉన్నారు. అంతేకాకుండా కౌంటర్ ఇంటెలిజెన్స్, కౌంటర్ ఆపరేషన్స్ కూడా ఆయనే పర్యవేక్షిస్తారు. వివిధ అత్యున్నత అవార్డులను సైతం పొందిన వ్యక్తి. పాక్‌లో అత్యున్నత పురస్కారాలు తంగా ఇ బసాలత్, హిలాల్ ఇ షుజాత్ వంటివాటిని అందుకున్న మేజర్ జనరల్‌గా నసీర్‌కు పేరుంది. మిలిటరీ సర్కిళ్లలో సూపర్‌స్పైగా ఆయనకు పేరుంది. ఐఎస్ఐ రాజకీయ విభాగం, దేశభద్రత విభాగాలుపర్యవేక్షిస్తారు. ప్రముఖ రచయిత చరిత్రకారుడు షమ్మా ఖాలిద్ కుమారుడే ఈ ఫైసల్‌నసీర్. ఇపుడు ఫైసల్‌పైనే ఇమ్రాన్ తనవిమర్శలు ఎక్కుపెట్టారు. గత ఏడాది నవంబరునుంచి రెండు పర్యాయాలు తన హత్యకు కుట్రలుచేసారని, త్రుటిలో తప్పించుకున్నానన్నారు. అలాగే అరెస్టుచేసిన తర్వాత జైలులో తనకు ఎలాంటి వసతులు కల్పించలేదని, కనీసం మంచినీరు కూడా ఇవ్వలేదని, గుండెపోటును ప్రేరేపించే ఉత్పత్తులు ఇంజెక్షన్లు ఇచ్చారని ఇమ్రాన్ వాపోయారు. అల్ ఖదీర్‌ట్రస్ట్ అవినీతికేసులో ఇస్లామాబాద్ హైకోర్టు ఆవ రణలోనే ఇమ్రాన్‌ను అరెస్టుచేసి నేషనల్ అకౌంటబిలిటీ బ్యూరో తీసుకెళ్లిన సంగతి తెలిసిందే. కేవలం ఈ ఒక్క కేసు మాత్రమే కాకుండా మాజీ ప్రధానిపై మొత్తం 121కేసులు విచారణ పెండింగ్‌లో ఉన్నాయి. వీటన్నింటిని విచారిస్తే ఇమ్రాన్ ఇక భవిష్యత్తు జీవితం మొత్తం కారాగారవాసమే అవుతుందనడంలో ఎలాంటి సందేహంలేదు. ఈలోపు తనపై హత్యకు కుట్రలు జరిగాయని వాటికి ప్రధాన బాధ్యత ప్రణాళిక అంతా కూడా 'డర్టీహ్యారీ' పనేనని ఇమ్రాన్ ఆరోపించారు. పాక్‌సైన్యంపై ఇటీవలి కాలంలో ఇలాంటి ఆరోపణలు ఎక్కువయ్యాయని, శృతిమించడం మంచి పరిణామంకాదని మొట్టమొదటిసారి సైన్యం, ఐఎస్ఐ తరపున ప్రకటన విడుదలైంది. గతంలో నవాజ్ షరీఫ్, ఆయన కుమార్తె మరియంనవాజ్, పిపిపినేతలు, చాలా మంది సైన్యంపై బహిరంగఆరోపణలు చేసారు. ఇపుడు ఇమ్రాన్‌సైతం అందుకు తక్కువేమీ తినకుండా నేరుగా ఐఎస్ఐ చీఫ్‌పైనే తనఆరోపణలు ఎక్కుపెట్టారు. విమర్శల్లో ఎంతనిజం ఉందన్నది పక్కనపెడితే గతఏడాది నవంబరు 22వ తేదీ కరాచిర్యాలీలో ఆయనపై దాడులు జరిగాయి. ఈదాడిలో స్వల్పగాయాలతో బయటపడిన ఇమ్రాన్ ఆ తర్వాతకూడా తనపై మరోసారి కుట్రలు జరిగాయని చెపుతూ వస్తున్నారు. ఇదంతా ఒకప్పుడు తానుప్రధానిగా ఉన్న కాలంలోకూడా పనిచేసిన సైనికగూఢాచర్యం అధికారిపైనే కావడం గమనార్హం. గతంలోకూడా ఇమ్రాన్ తన సన్నిహితుల హత్యోదాంతాల్లో ఈ సైనకాధికారి పేరునే ఉదహరించారు. సరిహద్దుల్లో చొరబాట్లను ప్రేరేపించడం, ఉగ్రకుట్రలకు ప్రణాళికలు వేయడం వంటివి ఈ ఫైసల్ నసీర్‌కు వెన్నతో పెట్టినవిద్య. అవి ఆయన దినచర్యలో భాగంగానే మారిపోయాయి ఇపుడు ఈ ఆరోపణలు సంగతి అటుంచితే ఇమ్రాన్ పుణ్యమాఅని పాకిస్థాన్‌లో కూడా ఒక డర్టీహ్యారీ ఉన్నట్లు ఆయన విసురుతున్న విమర్శలవల్ల బాహ్యాప్రపంచానికి తెలిసింది. ●



ఫైసల్‌నసీర్

---

# అవనిలో వెలసిన ప్రత్యక్ష దైవం 'అమ్మ'



సుంకవల్లి సత్తిరాజు

నేటి సమాజంలో కని పెంచిన వారినికాటికి పంపే కాఠిన్యం ప్రబలమైపోయింది. ఎక్కడ చూసినా తల్లి దండ్రులను అత్యంత ఘోరంగా అనాధాశ్రమాల్లో వదిలేస్తున్నారు. కొంతమంది ఆ పుణ్యానికి కూడా నోచుకోవడం లేదు. భిక్షమెత్తుకుని బతుకుతూ ఎండకు ఎండి, వానకు తడిచి అనాథల్లా ఎక్కడో ప్రాణం వదిలేస్తున్నారు. కర్మకాండలకు కూడా నోచుకోలేక, శవాలను కుక్కలు, నక్కలు పీక్కుతినే అత్యంత దారుణమైన అమానుషత్వం నేటి ఆధునిక వ్యవస్థలో నెలకొంది. మనకు చదువులు నేర్పిన సంస్కారం ఎక్కడకుపోతున్నది. మనిషి గమ్యం ఎటువైపు పయనిస్తున్నది. మనుషులకు జంతువులకుతేడా ఏమిటి? అనే ప్రశ్న తీవ్రంగా వేధిస్తున్నది? ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడేవారికి భవిష్యత్తులో తమకూ ఇదే దుర్గతి ప్రాపిస్తుందన్న జ్ఞానం కరవైనది. మన భవిష్యత్తుకోసం జీవితమంతా వెచ్చించిన వారికి జరుగుతున్న ఈ దురన్యాయం సమాజానికి శాపం. పేగు బంధం కడువిచిత్రమైనది. ఈ బంధం కారణంగానే ఎంతో మంది తమ జీవితాలను తమ బిడ్డల కోసం ధారవోసి, చివరి దశలో చూసే దిక్కులేక ఆవేదనతో క్రుంగికృశించిపోయి, మానసికంగా నలిగిపోయి మరణించిన వారెందరో నేటి సమాజంలో జరుగుతున్న అమానుషత్వానికి బలైపోతున్న వారి చరిత్రకు సాక్ష్యంగా చరిత్రలో మిగిలిపోతున్నారు. అమ్మ స్థానం అడుగంటిపోతున్నది. విలువకట్టలేని అమ్మస్థానానికి విలువనివ్వని కృతఘ్నుల లోకంలో విలువలు అధఃపాతాళంలోకి జారిపోతున్నాయి. అమ్మ అవనిలో వెలసిన దైవం. కనిపెంచిన దైవం అమ్మ కనిపించని దైవం కంటే మిన్న. నాస్తి మాతృ సమం దైవం' అన్నమాట అక్షరసత్యం. అవనికి అందం అమ్మ. 'బొమ్మలాంటి మనల్ని మనిషిగా మార్చిన అమ్మను తృణీకరించి తూలనాడడం తగునా? అమ్మలేనిదే మానవ జన్మశూన్యం. నవమాసాలు మోయడమే కాదు, నడకనేర్పి, నడత నేర్పి, అలనా పాలనా చూసి, లాలించి, గోరు ముద్దలు తినిపించి మన బతుకుకొక అర్థంచెప్పి, బతుకు తెరువుకు మార్గం చూపించి మరబొమ్మలాంటి మనల్ని మనిషిగా తీర్చిదిద్దే మహిమాన్విత శక్తి కేవలం అమ్మకే సొంతం. బాల్యంలో తప్పటడుగులను సరిచేసిన అమ్మ తనబిడ్డ యవ్వనదశలో వేసే తప్పటడుగులను సరిదిద్దలేదు కదా! అడ్డాలనాడే బిడ్డలు గాని గడ్డాలొచ్చాక బిడ్డలు కారు కదా! పెంచి, పెద్దవారిని చేసి, విద్యాధికులను చేసి, తన బిడ్డ గొప్పవాడైతే చూడాలని తపించే తల్లిని నడిరోడ్డుపాలు చేసి, నగుబాటు చేయడం తగునా? పెరిగి పెద్దయ్యాక, సమాజంలో మనకంటూ ఒకస్థానం కల్పించిన అమ్మ తమ స్తోమతకు సరితూగదని త్యజించడం అత్యంత అమానవీయం. తృణమోపణమో చెల్లించిఅమ్మను వదిలించుకోవాలని చూసే ప్రబుద్ధులు మానవత్వానికే మాయని మచ్చ. వార్థక్యంలో వృద్ధాశ్రమాలకు అంకితమిచ్చి తామూ మనుషులమేనంటూ ఏడాదికోసారి మాతృదినోత్సవం అంటూ హడావిడి చేస్తే చేసిన పాపంపోతుందా? వైతరణి వదిలి పెడుతుందా? తల్లిని హింసించి బతికినవారంతా హీన్మాతులు. మాతృహృదయ ఘోష మానవాళికి శాపం. మాతృమూర్తిని వేధించకూడదు. మానవత్వంతో మెలగాలి. మాతృదినోత్సవం ఒక పాశ్చాత్య సంస్కృతి. ఇది అనాదిగా వస్తున్న మన మానవీయ విలువలను ధ్వంసం చేసే ఆధునిక ప్రక్రియ. బతికుండగానే 'అమ్మ'ను అప్యాయతతో బతికించుకోవాలి. బతికుండగానే మానసికంగా చంపేసి, చనిపోయాక గొప్పలకోసం శిలావిగ్రహాలు పెట్టి అమ్మను కృత్రిమంగా ఆరాధిస్తూ అమ్మ ఆత్మను చంపేయడం అనాగరికం. తల్లిదండ్రుల మీద మమకారం లేని వారినిపుట్టలోని చెదలతో పోల్చిన వేమన శతకపద్యం నేటియువతకు శిరోధార్యం. పొలంలోని కలుపుమొక్కలు పంటకు నష్టం. పెద్దలకు విలువ నీయని యువతరం ధరిత్రికే భారం. సమాజంలో మానవత్వం నశించింది. కుటుంబ వ్యవస్థలో దానవత్వం ప్రబలింది. అడుగడుగునా అమానవీయ కోణం ఆవిష్కరించబడింది. ఇలాంటి పరిణామాల ఫలితమే మనుషుల మనసులు శిలాసదృశంలా ఘనీభవించడానికి మూలకారణం. కుటుంబవ్యవస్థలో మమకారాలు నశించాయి. రక్తసంబంధాలు గాడి తప్పాయి. పెద్దల పట్ల గౌరవం సన్నగిల్లింది. మనలో మానవత్వపు ఛాయలు మటుమాయమైన ఫలితమే వృద్ధాశ్రమాల ఆవిర్భావానికి మూలకారణం. మానవీయ విలువలు నేర్పని చదు



వులు నిరర్థకం. విదేశీ వ్యామోహంలో పరిపక్వత లేని ప్రేమల మాయామోహంలో పడి తల్లిదండ్రులను, పెద్దలను అగౌరవపరిచే ప్రబుద్ధులు తయారైనారు. తమకోసం అహర్నిశలూ శ్రమించిన పెద్దలను పూచిక పుల్లల్లా తీసిపారేసే నైజం ప్రబలింది. విదేశీ సంస్కృతిని అలవరుచుకుని, మాతృదినోత్సవం, పితృదినోత్సవం అనే పేర్లతో సంవత్సరానికొకసారి మొక్కుబడిగా వారిని పరామర్శించడం అనాగరిక పోకడలకు నిదర్శనం. అవసానదశలో అవయవాలు పనిచేయక, దిక్కూమొక్కూ లేని దౌర్భాగ్య పరిస్థితుల్లో దారితెన్నూ దొరకని నైరాశ్యంలో అనాథలై ఆత్మహత్యల పాలవుతున్న అభాగ్యులకు వృద్ధాశ్రమాలే దిక్కవడం కడు శోచనీయం. వృద్ధాశ్రమాలు తిండి పెట్టగలవేమో కానీ తమ సొంత ఇంట్లో ఉన్న సంతృప్తి వృద్ధాశ్రమాల్లో లభిస్తుందా? తమకోసం సర్వం త్యాగం చేసి, చివరకు మెడబట్టి గెంటించుకునే దుస్థితి హృదయశల్యమే కదా! ఇకనైనా మనం మేల్కొని రేపు మన గతి కూడా ఇంతేనన్న స్పృహతో మెలగవలసిన అవసరం ఎంతైనా ఉంది. నేటి యువతరమే రేపటి వృద్ధతరమన్న కనీస పరిణితి నెలకొనాలి. విద్యార్థిదశలోనే పెద్దలను ఎలా గౌరవించాలో తల్లిదండ్రులను అవసాన దశలో ఎలా సంరక్షించాలో పాఠ్యాంశాలలో చేర్చాలి, నేర్పాలి. మాతృదినోత్సవాల పేరిట జరిగే సభలు, సమావేశాలు, మాతృవేదనకు పరిష్కారమార్గాలు కావు. బిడ్డల భవిష్యత్తు కోసం తపించి, శ్రమించిన తొలి గురువు జన్మప్రదాత అమ్మ. అలాంటి మాతృమూర్తికి ముదిమి వయసులో జరుగుతున్న పరాభవాలు, ఈసడింపులు, నీతిబాహ్యమైనవి. మనిషిని మనిషిగా గౌరవించని అవివేకం వ్రేళ్లూనుకోవడం దురదృష్టకరం. మనిషి మరణించినా మనిషి ఆశయాలు సజీవంగా బతకాలి. బతుకుతూ మరణించడం కంటే మరణించి జీవించడం మేలు. భావితరాలకు వెలుగునిచ్చే అనుభవ పాఠాలు పెద్దల వద్దనున్న నిగూఢమైన అస్తిపాస్తులు. భావితరాలకు ప్రతినిధులైన నేటి విద్యార్థులను సరైన దారిలో తీర్చిదిద్దే విద్యాధనం ఉపాధ్యాయుల చెంతఉంది. మనం చెప్పే విషయాలేవీ విద్యార్థుల చెవికెక్కకపోవచ్చు. అయినప్పటికీ పట్టువదలని విక్రమార్కుల్లా మనవంతు ప్రయత్నంచేయాలి. మన ప్రయత్నంకాలక్రమంలో సుమధుర ఫలాలనివ్వడం తథ్యం. ఆనాడే మాతృదినోత్సవాల పేరిట జరుగుతున్న మనసులేని మనుషులు జరిపే కృత్రిమమైన ప్రచార ఆర్భాటాలకు స్వస్తివాక్యం చెప్పగలం. గతించిన అమ్మను కలలో స్మరించడం కాదు ఇలలో పూజించాలి. చిన్నప్పటి నుంచి పిల్లలను గారాబంగా పెంచుతూ, ప్రయోజకులను చేయాలనే తపనతో విరిసీ విరయని ప్రాయంలో విద్యాలయాలకు బంధీ చేస్తున్నాం. చదువుల పేరుతో వారిని నిజమైన మానసిక ఎదుగుదలకు దూరంచేస్తున్నాం. ఉన్నత చదువులను చదివించి డబ్బు సంపాదనవైపు వారిదృష్టిని మళ్లిస్తున్నాం. ఉన్నత చదువులు చదివినా ఉన్నతంగా ఎదగని వారు పెద్దలను ఎలా గౌరవిస్తారు? తమ పిల్లలు గొప్పగొప్ప ఉద్యోగాలు చేయా లని తపన తప్ప వేరేలక్ష్యం తల్లిదండ్రులకు ఉండడం లేదు. ఇంట్లో అందరితో కలిసి అప్యాయతలతో గడపవలసిన బాల్యాన్ని చదు వుల పేరుతో బలిచేస్తున్నాం. అమ్మచేతిలో గోరుముద్దలు తిని పెరగాల్సిన పసిప్రాయాన్ని హాస్టళ్లకు అంకితం చేస్తున్నాం. చిన్న తనంలో నేర్పని మంచిచెడుల విచక్షణా జ్ఞానం పెద్ద వయ సులో అలవడునా? చదువుల్లో, సమాజంలో లేని విలువలు యువతలో అలవడునా? పిల్లల పెంపకంలో తల్లిదండ్రుల పాత్ర సమానమే అయిన ప్పటికీ అమ్మ ప్రేమలోనే బిడ్డలమానసిక ఎదుగుదల సాధ్యపడు తుంది. మాతృప్రేమ వెలకట్టలేనిది. ఈ ప్రపంచంలో కృతఘ్నతకు మించినపాపం లేదు. ఎన్నో త్యాగాలు చేసి, కొవ్వొత్తిలా జీవితాన్ని కరిగించి, అన్నీ సమకూర్చి, తమ కొక స్థాయిని సమకూర్చి పెట్టిన వారిని మరచిపోయి కృతజ్ఞత మరచి, కృతఘ్నులుగా మారడం అత్యంత శోచనీయం. ఇలాంటి ఘోరాలు ఇక ముందు జరగకూ డదంటే మన విద్యావ్యవస్థను విలువలతో నింపాలి. తమ బిడ్డల కోసం ఎన్నో త్యాగాలు చేసి సృష్టికి అందం సమకూర్చిన 'అమ్మ'ను దేవతగా పూజించాలనే నర్మగర్భిత సందేశంతో అంతర్జాతీయ మాతృదినోత్సవం జరగడం ఒక ప్రత్యేక తను సంతరించుకుంది. గ్రీస్ దేశంలో రియా అనే దేవతను మదర్ ఆఫ్ గాడ్స్‌గా పిలుస్తారు. ఆమెను పూజించే క్రమంలో గ్రీస్ దేశంలో మొట్టమొదటిసారిగా మాతృదినోత్సవం జరిగింది. తర్వాత కాలంలో జూలియా వర్డ్‌హోవే, మేరీ జెర్విస్‌లు తల్లి ప్రాధాన్యత చాటి చెప్పేందుకు విభిన్న పద్ధతుల్లో మాతృదినోత్సవాలను జరపడం జరిగింది. గ్రీస్ దేశంలో ప్రారంభమై అమెరికా లాంటి దేశాలకుపాకి కాలక్రమంలో ప్రపంచ మంతటికి విస్తరించిన మాతృదినోత్సవ వేడుకలు అంతర్జాతీయ శోభను సంతరించుకు న్నాయి. ప్రతియేటా మే రెండో ఆదివారం జరిగే అంతర్జాతీయ మాతృదినోత్సవం కేవలం ప్రచారానికి పరిమితం కారాదు. ●

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
26
వార్త







# కాంగ్రెస్ నేపథ్యం లేని కాంగ్రెసేతర ప్రధానులు ఇద్దరేనంటున్న రాజకీయ పండితులు

విశాఖపట్నం, మే 13 ప్రభాతవార్త

దేశ ప్రధానమంత్రిగా నరేంద్ర మోదీ జీ 2023 మే 30న 9 సంవత్సరాలు పూర్తిచేసుకుంటున్న సందర్భంగా ఇప్పటి వరకూ ఈ పదవిలో ఉన్న ప్రముఖులు ప్రత్యేకతల గురించి రాజకీయ పండితులు ప్రస్తావిస్తున్నారు. భారతదేశంలో అత్యంత శక్తిమంతమైన కార్యనిర్వాహక అధికారం ఉన్న ప్రధాని పదవిని 1947 ఆగష్టు 15 నుంచి ఇప్పటి వరకూ 15 మంది నాయకులు చేపట్టారు. ఈ పదిహేను మందిలో ఒకరైన కాంగ్రెప్ నేత గుల్జారీలాల్ నందా దేశ తొలిప్రధాని పండిత జవహర్లాల్ నెహ్రూ, మరో కాంగ్రెస్ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రీ మరణానంతరం 13 రోజులు చొప్పున రెండుసార్లు ప్రధానిగా బాధ్యతలు నిర్వర్తించారు. కాంగ్రెస్ పార్టీ కొత్త పార్లమెంటరీ పార్టీ నేతను ఎన్నుకునే వరకూ ఆయన ప్రధాని పదవిలో ఇలా దాదాపు రెండేసి వారాల చొప్పున రెండుసార్లు ఉన్నారు. భారత రాజ్యాంగంలో 'తాత్కాలిక ప్రధాని' అనే పదవి లేకున్నా నందా జీ ని రాజకీయ పరిశీలకులు, పాత్రికేయులు తాత్కాలిక ప్రధాని అనే ప్రస్తావిస్తారు. నందాను ప్రధాని పదవి చేపట్టిన వారి జాబితా నుంచి తొలగించి చూస్తే మొత్త 14 మందిని ఈ ఉన్నత పదవి వరించిందని భావించాలి. అనేక పార్టీలకు చెందిన ఈ పద్నాలుగు మందిలో ఆరుగురు జవహర్లాల్ నెహ్రూ, లాల్ బహదూర్ శాస్త్రీ, ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ, పి.వి.నరసింహారావు, డా.మన్మోహన్ సింగ్ కాంగ్రెస్ పార్టీకి చెందినవారు. మిగిలిన ఎనిమిది మందిలో ఆరుగురు వరుసగా (మొరార్జీ దేశాయి, చరణ్ సింగ్, వి.పి.సింగ్, చంద్రశేఖర్, హెచ్.డి.దేవెగౌడ, ఐ.కె.గుజ్రాల్) జనతా అనే పేరుతో ఉన్న జనతా పార్టీ, జనతా ఎస్, జనతాదళ్, మిగతా 7లో

### రైల్వే టికెట్ మోసాలకు పాల్పడుతున్న

# దళారులను జైలుకు పంపాలి

## ఎంపీ విజయసాయిరెడ్డి



విశాఖపట్నం, మే 13, ప్రభాతవార్త

రైల్వే స్టేషన్ల వద్ద టికెట్లకు సంబంధించి చట్ట విరుద్ధంగా సాఫ్ట్‌వేర్‌లు తయారు చేసి నిర్వహిస్తున్న దళారులను జైల్లో పెట్టాలని ఈమేరకు నిరంతర ప్రచారం చేపట్టాలని రాజ్యసభ సభ్యులు వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి అన్నారు. ట్విట్టర్ వేదికగా శనివారం ఆయన పలు అంశాలపై స్పందించారు స్కూళ్లు కాలేజీలకు వేసవి సెలవులు కావడంతో విద్యార్థులు తల్లిదండ్రులు కలిసి తమ ఇష్టమైన ప్రదేశాలు సందర్శించేందుకు ప్రయాణాలు చేస్తున్నారని ఫలితంగా రైల్వే టికెట్లకు గిరాకీ విపరీతంగా పెరిగిందని అన్నారు. దీని నుంచి తప్పుడు మార్గంలో లాభం పొందాలని దళారులు మోసాలకు పాల్పడతూ చురుకుగా వ్యవహరిస్తున్నారని అన్నారు. రైల్వే టికెట్లకు సంబంధించి అన్ని రకాల చట్టవ్యతిరేక మిగతా 7లో

# గ్రామీణ ప్రజల కలలు సాకారం చేయడమే ప్రభుత్వ లక్ష్యం

## డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు





13లో

# గాంధీజీ కలలు కన్న స్వరాజ్యం జగనన్నతోనే సాధ్యం అంటున్న ముత్తంశెట్టి





7లో

### వైఎస్సార్సీపీ జోనల్ ఇన్‌చార్జ్‌లుగా

# సునీల్‌కుమార్, గౌరి







విశాఖపట్నం, మే 13, ప్రభాతవార్త

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు పార్టీ అనుబంధ విభాగాల జోనల్ (విశాఖపట్నం, విజయనగరం, అనకాపల్లి) ఇన్చార్జులను నియమించినట్టు ఆ పార్టీ మిగతా 7లో

# పీవీ సురేష్‌పై వైసీపీ సస్పెన్షన్ వేటు

## 89వ వార్డు అధ్యక్షుడు దొడ్డి కిరణ్‌పై కూడా వేటు



విశాఖపట్నం, మే 13, ప్రభాతవార్త

వైసీపీ పార్టీకి వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్న వారిని అధికార వైసీపీ అధిష్టానం క్షమించడం లేదు. పార్టీ ప్రతిష్టకు భంగం కలిగించే వారిని ఎవరిని ఉపేక్షించేదీ లేదని సంకేతాలు అందుతున్నాయి. ఈ నేపథ్యంలో 60వ వార్డు అధ్యక్షుడు కార్పొరేటర్ పీవీ సురేష్‌తో పాటు 89వ వార్డు అధ్యక్షుడు దొడ్డి కిరణ్‌లపై పార్టీ క్రమశిక్షణ విభాగం సిఫారుసుల మేరకు వారిద్దర్నీ సస్పెండ్ చేసింది. ముఖ్యంగా కార్పొరేటర్ పీవీ సురేష్ వ్యహార శైలిపై పార్టీ పెద్దలకు అనేక ఫిర్యాదులు వెళ్ళాయి. ఆయన కార్పొరేటర్ అయ్యాక దుందుడుకుగా అక్రమాలకు పాల్పడుతున్నారనే ఆరోపణలున్నాయి. వైసీపీని భుజాలపై మోస్తున్న మిగతా 7లో

### కర్ణాటక రాష్ట్ర ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ

# విజయం సాధించినందుకు విజయసాయిరెడ్డి శుభాకాంక్షలు



విశాఖపట్నం, మే13,ప్రభాతవార్త

కర్ణాటక రాష్ట్ర ఎన్నికలలో విజయం సాధించినందుకు కాంగ్రెస్ పార్టీని నేను అభినందిస్తున్నానని రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భం గా ప్రభుత్వం వారికి నా శుభాకాంక్షలు తెలిపారు. కరాన్ణటక ప్రజలకు ఇచ్చినవాగ్ధా నాలను నెరవేర్చే దిశగా ఏర్పాటవుతోంది. మే 13, 1952లో రాజ్యసభ యొక్క ఒకటో సమావేశంను సూచిస్తుంది. రాష్ట్రాలకు ప్రాతినిధ్యం వహించడానికి, జనాకర్షక లోక్‌సభ ఆమోదించిన ఏదైనా తొందరపాటు చట్టాన్ని నిరోధించడానికి రూపొందించబడింది. రాజ్యసభ అప్పటి ఉండి అసంఖ్యాక ప్రముఖ సభ్యులచే అత్యధిక నాణ్యత గల చర్చలతో కూడిన ఒక చాంబర్‌గా పనిచేస్తుంది.

# నేరాల నియంత్రణ అందరి బాధ్యత

## ఆటో కార్మిక సంఘాల సమావేశంలో క్రైమ్స్ డీసీపీ నాగన్న



13లో

# విశాఖ తీరంలో విషాదం

## సముద్ర అలలకు చిక్కి ఇద్దరు బాలురు మృతి





13లో

# ఆంధ్రప్రదేశ్ సర్పంచుల సంఘం

## ఆంధ్రప్రదేశ్ పంచాయితీరాజ్ ఛాంబర్ -ఉమ్మడి విశాఖ జిల్లా సర్పంచుల సదస్సు -సర్పంచులకు, ఎంపీటీసీలకు గౌరవ వేతనం ఇవ్వాలి

విశాఖపట్నం, మే 13, ప్రభాతవార్త

సర్పంచులకు ఎంపీటీసీలకు రూ. 15 వేలు, ఎంపీపీలకు జడ్పిటిసిలకు రూ. 30వేలు గౌరవ వేతనం ఇవ్వాలి. ఏపీ పంచాయితీరాజ్ ఛాంబర్ అధ్యక్షులు వైవిబి రాజేంద్రప్రసాద్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం దారి మళ్లించిన సర్పంచుల నిధులు రూ. 8660 కోట్లను వెంటనే తిరిగి ఇవ్వాలి అని లక్ష్మీ ముత్యాలరావు అన్నారు. ఏపీ సర్పంచుల సంఘం, ఏపీ పంచాయితీరాజ్ ఛాంబర్ ఆదేశానుసారం ఉమ్మడి విశాఖ జిల్లా సర్పంచుల సంఘం ఆధ్వర్యంలో అనకాపల్లిలోని కన్యకాపరమేశ్వరి గుడి దగ్గర వైఎంవిఏ కమ్యూనిటీ హాల్ నందు ఉమ్మడి విశాఖ జిల్లా సర్పంచుల సదస్సు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సదస్సులో ముఖ్య అతిధులుగా పాల్గొని వైవిబి రాజేంద్రప్రసాద్, వానపల్లి లక్ష్మీ ముత్యాలరావులు ప్రసంగించారు. ఉమ్మడి విశాఖ జిల్లా సర్పంచుల సంఘం ఆధ్వర్యంలో అనకాపల్లిలోని కన్యకాపరమేశ్వరి గుడి దగ్గర వైఎంవిఏ కమ్యూనిటీ హాల్ నందు సదస్సు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైవిబి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ ప్రస్తుతం రాష్ట్రంలో గ్రామానికి సేవ మిగతా 7లో



# డ్రగ్స్ విక్రయాలపై టాస్క్‌ఫోర్స్ కొరడా

## మత్తు ఇంజెక్షన్లు, గంజాయి విక్రయిస్తున్న ముగ్గురు అరెస్ట్



(విశాఖ క్రైమ్, ప్రభాతవార్త)

విశాఖ నగరంలో డ్రగ్స్ విక్రయాలు రవాణాపై టాస్క్‌ఫోర్స్ పోలీసులు దృష్టి సారించారు. మత్తు ఇంజెక్షన్లు, గంజాయి విక్రయిస్తున్న వారిపై నిఘా పెట్టి అదుపులోకి తీసుకొన్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు అల్లిపురానికి చెందిన ఇద్దరు భీమిలి చెందిన మరో వ్యక్తి కలిసి అల్లిపురం అడ్డాగా మత్తు ఇంజెక్షను , గంజాయి విక్రయాలు సాగిస్తున్నారు. సమాచారం అందుకొన్న టాస్క్‌ఫోర్స్ పోలీసులు నిఘా వేసి శనివారం ఆ ప్రాంతంలో దాడి నిర్వహించారు. ఈ మేరకు డ్రగ్స్ విక్రయాలు జరుపుతున్న ముగ్గురిని అదుపులోకి తీసుకొని వారి నుండి 2100 మత్తు ఇంజెక్షన్లు, 21 కేజీల గంజాయినా స్వాధీనం చేసుకొన్నారు. నిందితులను అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు.

# శ్రీమోదకొండమ్మ తల్లీ.. అందుకో కోటిదండాలు..

## అమ్మవారి జాతర చూద్దాం రండీ.. -నేటి నుంచి పాడేరు శ్రీమోదకొండమ్మ జాతర మహోత్సవాలు





6లో

# అనుమానం.... ఆ ఇంటి దీపం.. ఆర్పింది

## చీడికలో వివాహిత దారుణ హత్య -పోలీసులు ఎదుట లొంగిపోయి భర్త -తల్లి ఫిర్యాదు... కేసు నమోదు






13లో

# గాలిగోపురం కలశస్థాపన కరపత్రం ఆవిష్కరణ

చోడవరం, మే 13, ప్రభాతవార్త



స్వయంభూ శ్రీ విఘ్నేశ్వర స్వామి సన్నిధిలో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ ఆధ్వర్యంలో తూర్పు రాజగోపురం పశ్చిమ గాలి గోపురాలు జూన్ 4వ తేదీ ఆదివారం నుంచి 7వ తేదీ బుధవారం వరకు నిర్వహించే కలసస్థాపన గోపురములు ప్రారంభోత్సవం కార్యక్రమం కరపత్రం విడుదల చేశారు. ఈ కరపత్రాన్ని ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ పీ.జయదేవ్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ నున్న నాగేశ్వరరావు అర్చకులు కొడమంచిలి వెంకటరావు, చలపతిరావు కార్యనిర్వహణాధికారి ఎస్వీవీసత్యనారాయణమూర్తి ధర్మకర్తలు సువ్వాడ వెంకట విజయలక్ష్మి, జ్యోతుల శ్రీనివాస్, కొణతాల జయలక్ష్మి, కొండల గణపతి మెడికల్ మూర్తి పూసర్ల సుబ్బలక్ష్మి, మరియు బొడ్డు శ్రీరామ్మూర్తి వడ్డాది నరసింమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# మేధావి మౌనం.. సమాజానికి హానికరం

## యువగళం సంఘీభావ పాదయాత్రలో అందరూ భాగస్వామం కావాలి : మాజీ ఎమ్మెల్యే రాజు



చోడవరం, మే 13, ప్రభాతవార్త

టీడీపీ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ 15వ తేదీ సోమవారం నాటికి యువగళం పాదయాత్ర వంద రోజులు పూర్తవుతున్న సందర్భంగా యువగళం సంఘీభావ పాదయాత్రలో మేధావులు మౌనం వీడి సంఘీభావ యాత్రలో పాల్గొనాలని అలాగే ఫ్రంట్ లైన్ పోరాటంలో అన్ని రాజకీయ పార్టీలు ప్రజలు యువకులు సంఘీభావ యాత్రలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. శనివారం 11గంటలకు టీడీపీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే కేఎస్ఎన్ఎస్‌రాజు చోడవరం నియోజకవర్గ ఇన్‌చార్జి బత్తుల తాతయ్యబాబు, టీడీపీ రైతు రాష్ట్ర ఉపాధ్యక్షుడు గునూరు మల్లునాయుడు, మాట్లాడుతూ యువగళం పాదయాత్రలో జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ప్రజల కోసం అలుపెరుగని పోరాటం చేస్తున్నారని తెలిపారు. టీడీపీ అధ్యక్షులు చంద్రబాబునాయుడు పిలుపుమేరకు 175 నియోజకవర్గాలలో యువగళం సంఘీభావ పాదయాత్ర దిగ్విజయంగా వంద రోజులు పూర్తవుతున్న సందర్భంగా ప్రతి నియోజకవర్గంలో మా సంఘీభావ పాదయాత్రలు నిర్వహిస్తున్నారని అందులో భాగంగా చోడవరం నియోజకవర్గంలో చోడవరం పార్టీ ఆఫీసు నుంచి గజపతినగరం, అంబేరుపురం, గోవాడ మీదుగా వెంకన్నపాలెం వరకు ఆరు కిలోమీటర్ల పాదయాత్ర నిర్వహిస్తున్నామని మధ్యాహ్నం మూడు గంటలకు చోడవరం పార్టీ ఆఫీసుకు మేధావులు, ప్రజలు, యువకులు తెలుగుదేశం పార్టీ నాయకులు అనుబంధ సంఘాలు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని సంఘీభావ యాత్ర విజయవంతం చేయాలని తెలియజేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గునూరు వెంకట సత్యనారాయణ, (పెదబాబు) మాజీ జెడ్పీటీసీ కనిశెట్టి మచ్చిరాజు, అనకాపల్లి పార్లమెంట్ ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎలకా మల్లిబాబు, కండిపల్లి మాజీ సర్పంచ్ సత్యారావు, పట్నాల సంతోష్ పాల్గొన్నారు.

# వస్తుంద్రు...చూస్తుంద్రు...పోతుంద్రు

## ఉపమాక క్షేత్రంలో సమస్యల పరిష్కారమేదీ...

నక్కపల్లి పారిశ్రామికం, మే 13 (ప్రభాతవార్త)



ఉత్తరాంధ్ర జిల్లాల ఆరాధ్యదైవం ఉపమాక శ్రీవేంకటేశ్వర స్వామివారిని ఎంతో మంది ప్రముఖులు దర్శించుకుంటున్నారు. ఆలయంలో సమస్యలు పరిష్కరిస్తామంటూ హామీలు గుప్పిస్తున్నారు. ఎమ్మెల్యే, ఎంపీలదగ్గర నుంచి తిరుమల తిరుపతి దేవస్థానం ఉన్నతాధికారులు ఆలయాన్ని సందర్శించి త్వరలో ఆలయ రూపురేఖలు మారిపోతాయంటూ చెప్పారు. ఇటీవల టీటీడీ చైర్మన్ సుబ్బారెడ్డి నక్కపల్లి పర్యటనలో ఉపమాక వెంకన్నకు పలు అభివృద్ధి పనులను ప్రకటించారు. ప్రస్తుతం ఆలయంలో భక్తులకు కనీస సౌకర్యాలు కరువయ్యాయి. ప్రసిద్ధిగాంచిన ఈ పుణ్యక్షేత్రంలో బంధుర సరస్సుఎంతో ప్రాధాన్యతను సంతరించుకుంది. ఉపమాక వెంకన్న భక్తులుతిరుమల పుష్కరిణితో ఈ బంధుర సరస్సును పోలుస్తారు. దూరప్రాంతాలనుంచి ప్రతి శని వారం రా త్రి బస చేసి దేవుడిగుడి స్వామిదర్శనానికి వచ్చే భక్తులకు కనీసం కాళ్లు కడుక్కోడానికి కూడా అవకాశం లేకుండా పోయింది. ఆలయం వద్ద మరుగుదొడ్లు లేకపోవడంతో మహిళలు ఇబ్బందులు పడుతున్నారు. గత పదేళ్లలో ఉపమాక వెంకటేశ్వరస్వామివారిని దర్శించుకునే భక్తుల సంఖ్య గణనీయంగా పెరిగింది. ఒక్క శనివారం మాత్రమే రద్దీ ఉండే ఆలయం సాధారణ రోజుల్లో స్వామివారిని ఎక్కువమంది భక్తులు దర్శించుకుంటున్నారు.

### బంధుర సరస్సులో మురికి స్నానం...

బంధుర సరస్సులో స్నానమాచరించి ఉపమాక వెంకటేశ్వరస్వామివారిని దర్శించుకోవడం ఆనవాయితీగా వస్తోంది. గరుడాద్రిపై పర్వతంపై స్వయంవ్యక్తమైన శ్రీ వేంకటేశ్వరస్వామివారికి అభిషేకంలో బంధురసరస్సు నీటినే వినియోగించేవారు. ఈ సరస్సులో పెద్ద యెత్తున చెత్తచెదారం పేరుకుపోవడంవల్ల చెరువు మురికిమయమయింది. పేరుతో శ్రీ లక్ష్మీవేంకటేశ్వరస్వామివారి ఆలయానికి వచ్చే భక్తులు ఈ సరస్సులో స్నానమాచరిస్తుంటారు. బంధుర సరస్సులో స్నానమాచరించిన భక్తులు పెద్దయెత్తున మాలధారణ దుస్తులను కూడా విడిచిపెడుతుంటారు. దీంతో ఈ చెరువులో ఏళ్లతరబడి పెద్దయెత్తున చెత్తచెదారం, మురికి పేరుకుపోయింది. గతంలోకూ సరస్సులో పూడికతీసే పనులను అధికారులు అర్ధాంతరంగా నిలిపివేశారు. అప్పటినుంచి భక్తులు ఆలయానికి వచ్చే అధికారులు, ప్రజాప్రతినిధులను సమస్యల గురించి అడుగుతూనే ఉన్నారు. ప్రస్తుతం పలువురు భక్తులు మురికినీటిలో కూడా స్నానం చేసి స్వామివద్ద తమ భక్తిని చాటుకుంటున్నారు.

# చినదొడ్డిగల్లులో చిన్నారుల పేపర్ క్రాఫ్టు

నక్కపల్లి, మే 13 ప్రభాతవార్త



నక్కపల్లి మండలం చినదొడ్డిగల్లు శాఖాగ్రంథాలయంలో శనివారం వేసవివిజ్ఞానశిక్షణాశిబిరంలో భాగంగా విద్యార్థులచే నిర్వహించిన పేపర్‌క్రాఫ్టు ప్రదర్శన పలువురిని ఆకట్టుకుంది. గ్రంథాలయ అధికారి కెజార్జ్ ఆధ్వర్యంలో ప్రతిరోజూ నిర్వహిస్తున్న ఈవేసవి శిబిరంలో చిన్నారులు వివిధపోటీలలో పాల్గొని తమప్రతిభను చాటుకుంటున్నారు. రిసోర్సు పర్సన్ జోగేశ్వరరావు ముందుగా చిన్నారులకు పేపర్‌క్రాఫ్టుపై అవగాహన కల్పించి వారితో పేపర్‌క్రాఫ్టులను తయారుచేయించారు. పేపర్‌తో తయారుచేసిన పక్షులు, బాల్సు ఫోటోఫ్రేమ్, పువ్వుల స్టాండులను ప్రదర్శించారు. ఈ ప్రదర్శన విద్యార్థులను ఎంతగానో ఆకట్టుకుంది. ప్రథమస్థానం రేష్మాంటిక, ద్వితీయస్థానం గట్టెంపూజిత, ఎంపికయ్యారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అభివృద్ధికమిటీచైర్మన్ అప్పలరాజు, సచివాలయం వార్డుకార్యదర్శి నూకరాజు, సిబ్బంది రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.

# కళాత్మకంగా చెక్కపై మాతృదినోత్సవ చిత్రాలు

## శిల్పి దార్ల రవి కళానైపుణ్యం పట్ల ప్రశంసలు



నక్కపల్లి, మే 13 ప్రభాతవార్త

మాతృదినోత్సవాన్ని పురస్కరించుకుని తల్లిచేతుల్లో బిడ్డఉన్న రూపకాన్ని నక్కపల్లి మండలం చినదొడ్డిగల్లుగ్రామానికి చెందిన శిల్పకళాకారుడు దార్లరవి అపురూపంగా చెక్కపై మలిచారు. తల్లిచేతుల్లో బిడ్డ ఆడుతూ ఉన్నట్లుగా అలాగే తల్లిఒడిలో బిడ్డఉన్నట్లుగా అమ్మ గొప్పతనాన్ని ఈ రూపకాల ద్వారా దార్లరవి కళాత్మకంగా చూపించారు. 4గంటల సమయం హెచ్చించి చెక్కపై గీసిన ఈ చిత్రాలు అందరికీ ఆకట్టుకున్నాయి. శిల్పిదార్ల రవి కళానైపుణ్యం పట్ల అంతా ప్రశంసించారు.

# ప్రభుత్వ పాఠశాలల పిల్లలకు లంచ్ బాక్సులు

నక్కపల్లి, మే 13 ప్రభాతవార్త



సారిపల్లి గ్రామంలో కాశింశెట్టిసత్యనారాయణ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల పిల్లలకు ఆయన కుమారుడు కాశింశెట్టి కామేశ్వరరావు తనతాత నానమ్మ రారారావు, సత్యవతిల జ్ఞాపకార్థం లంచ్‌బాక్సులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అడ్డూరిశ్రీను. బాబులు, వెంకటఅప్పారావు, నంది రామకృష్ణ, సీరం నరసింహమూర్తి, కాశింశెట్టి జోగినాధస్వామి, భాస్కరరావు, తదితరులు పాల్గొన్నారు.

# కర్నాటకలో కాంగ్రెస్ విజయం పట్ల

## పేటలో నాయకుల హర్షం

పాయకరావుపేట, మే 13 ప్రభాతవార్త



కర్నాటకలో కాంగ్రెస్ అన్యూహ్యంగా విజయం సాధించిందిని ఈవిజయం బీజేపి పతనానికి నాందిగా కాంగ్రెస్‌పార్టీ డెలిగేట్ జగతాశ్రీనివాస్ తెలియచేసారు. కర్నాటక రాష్ట్రంలో కాంగ్రెస్ గెలుపుపట్ల హర్షం వ్యక్తంచేస్తూ శనివారం పేటమంగవరం రోడ్ కాంగ్రెస్‌పార్టీ కార్యాలయం వద్ద స్వీట్సు పంచారు. ఈ సంధర్భంగా శ్రీనివాస్ తెలియచేస్తూ కర్నాటక రాష్ట్రంలో 224 అసెంబ్లీస్థానాలకు గాను అత్యదికస్థానాలు కాంగ్రెస్‌పార్టీ కైవసం చేసుకున్నట్లు తెలిపారు. ఏఐసిసి ఉపనేత రాహుల్‌గాంధీ చేపట్టిన పాదయాత్రను ప్రజలు స్వాగతించారని తెలిపారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ప్రజావ్యతిరేక విధానాలే కాంగ్రెస్‌పార్టీని కేంద్రంలో అధికారంలో ఉంచుతాయని ఆశాభావం వ్యక్తంచేసారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కోఆర్డినేషన్ కమిటీ సభ్యులు మోర్తసింహాచలం, పట్టణ అధ్యక్షులు పోలవరపు అప్పలరాజు, కర్రిసత్యనారాయణ, రాజు, సతీష్, కుమార్, జనక తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధిహామీలో పొలాలకు వెళ్ళేందుకు రహదారి నిర్మాణ పనులు



రాజవొమ్మంగి, మే 13, ప్రభాతవార్త

అల్లూరిసీతారామరాజు జిల్లా రంప చోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం గడుఒకుర్తి పంచాయతీ దోనెలపాలెం గ్రామంలో ఉపాధిహామీ పథకం ద్వారా 20 మంది గిరిజన రైతులకు చెందిన 50 ఎకరాల పొలాలకు వెళ్ళేందుకు జరుగుతున్న రహదారి నిర్మాణ పనులను సర్పంచ్ సవిరాల చంద్రుడు శనివారం పరిశీలించారు. ఇదే గ్రామానికి చెందిన ఈకా సీతారత్నం పొలం నుండి మైలబోయిన అమ్మాజీ పొలం వరకూ సుమారు 3 కి.మీ. దూరం, 3మీటర్ల వెడల్పుతో పనులు చేస్తున్నారని సర్పంచ్ అన్నారు. పొలాల్లో పండిన పంటలకు సకాలంలో ఇళ్ళకు తెచ్చుకునేందుకు ఈరహదారి ఉపయోగకరమని రైతులు సంతృప్తిని వ్యక్తం చేసారన్నారు. ఇదే పంచాయతీ ఉపాధిహామీ ద్వారా చీడిపాలెంలో స్మశానవాటిక పనులు, బోనంగిపాలెం గ్రామంలో పొలం అభివృద్ధి పనులు, గొబ్బిలమడుగులో జీడిమామిడితోటల్లో జలసంరక్షణ పనులు చేస్తున్నారన్నారు. ఈకార్యక్రమంలో ఫీల్డ్అసిస్టెంట్ గుమ్మడి చిన్నబ్బాయి, వేతనదారులు, మేట్లు పాల్గొన్నారు.

# కాశీ విశ్వేశ్వరస్వామి దేవాలయం ప్రారంభం

## ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ

ఆరిలోవ, మే 13, ప్రభాతవార్త



జీవీయంసీ 13వ వార్డు పరిధిలోగల జెన్ఎన్ఎన్‌యుఆర్ఎం కాలనీలో కాశీ విశ్వేశ్వర సాయి దేవాలయం ఘనంగా ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా స్థానిక ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు హాజరయ్యారు. ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించి పూలమాలలతో ఘనస్వాగతం పలికారు. అనంతరం ఆయన ప్రత్యేక పూజకార్యక్రమంలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో 13వ వార్డు క్లస్టర్ ఇంచార్జు తురకపూడి బాలస్వామి, యూనిట్ 4 ఇంచార్జు వడిసేలు శ్రీనివాస్, గుంజ శ్రీనివాసరావు, డోలా బైరవుడు, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పాడేరు శ్రీమోదకొండమ్మ జాతర మహోత్సవాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి

## కనివినీ ఎరుగనిరీతిలో అత్యంత వైభవంగా అమ్మవారి ఉత్సవాలకు భారీ ఏర్పాట్లు, పాడేరు పట్టణం..పురవీధుల్లో భారీ విద్యుత్ కటౌట్లు ఎల్ఈడి బోర్డులు.. సీరియల్ విద్యుత్ లైటింగ్: ప్రభాతవార్త ప్రతినిధితో ఉత్సవ కమిటీ అధ్యక్షులు పిన్నయ్యదొర, గౌరవ అధ్యక్షులు కొట్టగుల్లి సుబ్బారావు



పాడేరు, మే 13,ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర జిల్లాల ఆరాధ్యదేవత,మన్య ప్రజల ఇలవేల్పు పాడేరు శ్రీ మోదకొండమ్మఅమ్మవారి జాతర మహోత్సవాలు ఈనెల 14,15,16 తేదీల్లో ఎన్నడూలేని విధంగా ఈ ఏడాది కనివినీ ఎరుగని రీతిలో అత్యంత వైభవంగా నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్టు ఉత్సవ కమిటీ గౌరవ అధ్యక్షులు కొట్టగుల్లి సుబ్బారావు పేర్కొన్నారు.ప్రభాతవార్త ప్రతినిధితో ఉత్సవ కమిటీ గౌరవ అధ్యక్షులు సుబ్బారావు మాట్లాడుతూ పాడేరు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి,డాక్టర్ నరసింగరావు ఆలయ కమిటీ సింహాచలంనాయుడు సహకారంతో రాష్ట్ర మంత్రులు పీడిక రాజన్నదొర,ఐటి మంత్రి గుడివాడ అమర్‌నాథ్,ఎంపి మాధవి,జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర,జీసిసి చైర్‌పర్సన్ శోభా స్వాతిరాణి,స్థానిక సర్పంచ్ కొట్టగుల్లి ఉషారాణి,జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్,ఐటిడిఎ పిఒ అభిషేక్,జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా,ఎఎస్పీ ధీరజ్,స్థానిక సిఐ సుధాకర్,పోలీస్ శాఖ.విద్యుత్ శాఖ పాడేరు ఐటిడిఎ పిఒ ప్రోత్సాహంతో ఈ ఏడాది అమ్మవారి ఉత్సవాలు అత్యంత ఘనంగా నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు కమిటీ సభ్యుల సమన్వయంతో ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసామన్నారు.ఈ ఏడాది అమ్మవారి ఉత్సవాల్లో ఎన్నడూ చూడలేని విధంగా విద్యుత్ భారీ కటౌట్లు,ఎల్ఈడి బోర్డులు పాడేరు పట్టణంలో అన్న రహదారులకు ఇరువైపులా విద్యుత్ దీపాలు అలంకరణ చేసమని అలాగే తలారిసింగి నుంచి కాంప్లెక్సు, సినిమాహాలు,అంబేద్కర్ జంక్షన్ మీదుగా అమ్మవారి ఆలయం నుంచి గొందూరు చర్చి వరకూ అలాగే కాన్వెంట్ నుంచి కొత్తపాడేరు మామిడి చెట్టు వరకూ విద్యుత్ దీపాలతో అలంకరణ చేసామన్నారు.అలాగే అంబేద్కర్ జంక్షన్ నుంచి మెయిన్ రోడ్డు,సతకంపట్టు నుంచి పెట్రోల్ బంక్ వరకూ అలాగే సుంద్రుపుట్టు భారతమాత గుడివరకూ అక్కడ నుంచి డిగ్రీకళాశాల మీదుగా మోదమాంబ పాఠశాల మీదుగా సినిమా హాలు సెంటర్ వరకూ అలాగే సతకం పట్టు నుంచి బంగారం షాపుల మీదుగా కోపరేటీవ్ బ్యాంకు వరకూ కాఫీ హౌస్ వరకూ చాకలిపేట, లోచలిపుట్టు, గడ్డికాలనీ,సిల్వర్‌నగర్,పిఎంఆర్‌సి పట్టణంలో ఉన్ని వీధుల్లో విద్యుత్ లైటింగ్ ఏర్పాటు చేస్తున్నామని ఉత్సవ కమిటీ గౌరవ అధ్యక్షులు కొట్టగుల్లి సుబ్బారావు వివరించారు.ఉత్సవాలు ప్రారంభం రోజున(ఆదివారం 14వతేదీన) అమ్మవారి ఆలయంలో ఉన్న అమ్మవారి ఉత్సవ విగ్రహానికి,తల్లి ఘటానికి,పాదాలకు ప్రత్యేక పూజలు నిర్వహించి బయటకు తీసుకువచ్చి భారీ ఊరేగింపుగా అమ్మ వారి ఖటలయం వద్ద నుంచి మెయిన్ రోడ్డులో ఏర్పాటు చేసిన సతకంపట్టు వద్దకు తీసుకువచ్చి అక్కడ ప్రతిష్టిస్తామని దీంతో అమ్మవారి మూడు రోజులు జాతర ప్రారంభం అవుతుందన్నారు.ఈ ప్రతిష్ట కార్యక్రమంలో భాగంగా నేలవేషాలు,మందు గుండు సామాగ్రి కాల్చుతూ డప్పు వాయిద్యాలతో అత్యంత వైభవంగా నిర్వహించనున్నామన్నారు.రెండ వరోజూ కూడా అమ్మవారి ఘటాలు ఊరేగింపు,సతకంపట్టు వద్ద ప్రతిష్టించి ఉత్సవ విగ్రహానికి,పాదాలకు,ఘటాలకు ప్రత్యేక పూజలు నిర్వహించడం జరుగుతుందన్నారు.అనంతరం ఉత్సవాలు ముగింపు రోజు మంగళవారం ఘనంగా అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని,పాదాలకు.ఘటాలను సతకంపట్టు వద్ద ప్రతిష్టించిన వాటికి ప్రత్యేక పూజలు నిర్వహించి బయటకు తీసుకువచ్చి పాడేరు పట్టణం అంతా ఊరేగింపు నిర్వహించి అనంతరం అమ్మవారి ఆలయంలో ఉత్సవ విగ్రహాన్ని,పాదాలను,ఘటాలను ఉంచనున్నామని దీంతో అమ్మవారి మూడు రోజులు ఉత్సవాలు ముగియనున్నాయని కొట్టగుల్లి సుబ్బారావు తెలిపారు.

### అమ్మవారి ఉత్సవాల్లో సాంస్కృతిక కార్యక్రమాలు

పాడేరు శ్రీ మోదకొండమ్మ అమ్మవారి ఉత్సవాలు మూడురోజులూ పలు సాంస్కృతికి కార్యక్రమాలు ఏర్పాటు చేసామని ఉత్సవ కమిటీ గౌరవ అధ్యక్షులు కొట్టగుల్లి సుబ్బారావు తెలిపారు.ఉత్సవాల్లో అమ్మవారి ఆలయం వద్ద, అంబేద్కర్ జంక్షన్ వద్ద ,సినిమాహాలు వద్ద ,సతకంపట్టు వద్ద పాడేరు ప్రభుత్వ జూనియర్ కళాశాల గ్రౌండ్‌లో పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేసామన్నారు.ప్రతీ స్టేజ్ ప్రోగ్రామం వద్ద సెలబ్రేటీలను ఏర్పాటు చేసామన్నారు.వాటి వివరాలు ఈ విధంగా ఉన్నారు. 14వ తేదీ (ఆదివారం) సతకంపట్టువద్ద ఏర్పాటు చేయనున్న స్టేజ్ వద్ద డ్యాన్స్ హంగామా, సినిమాహాలు సెంటర్ వద్ద డ్యాన్స్ అంటే డ్యాన్స్ అంతే, పాతబస్టాండ్ వద్ద సాజన్ మ్యూజికల్ ఆర్కెస్ట్రా, అమ్మవారి గుడివద్ద నాతో డ్యాన్స్ చేయ్, 15వ తేదీ (సోమవారం) సతకంపట్టు వద్ద డ్యాన్స్‌లో తగ్గేదేలే, సినిమా హాలు సెంటర్ వద్ద నాటునాటు డ్యాన్స్ షో,పాతబస్టాండ్ సినీడూప్స్ హంగామా, సినీమనోరంజని అర్కెస్ట్రా, అమ్మవారి గుడివద్ద మైమరచిపొండీ,26 మిస్టర్ ఆంధ్రా బాడీబిల్డింగ్ చాంపియన్ షిప్ షో, 16వ తేదీ (ముగింపు రోజు మంగళవారం) సతకంపట్టు వద్ద డ్యాన్స్ బేబీ డ్యాన్స్, సినిమాహాలు సెంటర్ వద్ద పండగ చేస్కో, పాతబస్టాండ్ వద్ద డ్యాన్స్ ధమాకా, నామాంజనేయ యుద్ధం నిర్వహించనున్నామని అలాగే పాడేరు ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో మెగా సినీమ్యూజికల్ నైట్, కట్టప్ప కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నామని కొట్టగుల్లి సుబ్బారావు వివరించారు.అమ్మవారి ముగింపు ఘటాలు,ఉత్సవ విగ్రహం,పాదాలు గుడి వద్ద ఉంచిన తర్వాత భారీ మందుగుండు సామాగ్రిని కాల్చనున్నామని ఆయన తెలిపారు.అమ్మవారి ఉత్సవాలు విజయవంతానికి ప్రజా ప్రతినిధులు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, వర్తకులు,అన్ని శాఖ అధికారులు,పోలీస్ రెవెన్యూ, ఆర్‌డబ్ల్యుఎస్, పంచాయితీ అధికారులు,వివిధ పార్టీల నాయకులు అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని ఉత్సవ కమిటీ గౌరవ అధ్యక్షులు కొట్టగుల్లి సుబ్బారావు విజ్ఞప్తి చేసారు. ఈ సమావేశంలో ఉత్సవ కమిటీ అధ్యక్షులు వర్తన పిన్నయ్యదొర, ఉత్సవ కమిటీ ప్రధానకార్యదర్శులు నవరమోద కొండబాబు,తమర్బ ప్రసాదనాయుడు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీమోదకొండమ్మ తల్లీ.. అందుకో కోటిదండాలు..

## అమ్మవారి జాతర చూద్దాం రండీ..!! నేటి నుంచి పాడేరు శ్రీమోదకొండమ్మ జాతర మహోత్సవాలు



పాడేరు, మే 13, ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర జిల్లాల ఆరాధ్య దేవత..మన్య ప్రజల ఇలవేల్పు పాడేరు శ్రీమోదకొండమ్మ తల్లి అమ్మవారి ఉత్సవాలు ఆదివారం నుండి అత్యంత వైభవంగా ప్రారంభం కానున్నాయి. భక్తుల కోర్కెలు తీర్చే ఆశ్రిత కల్పవల్లిగా, మన్యవాసులు ఆరాధ్య దేవతగా పిలువబడే శ్రీ మోదకొండమ్మ జాతర మహోత్సవాలను మూడు రోజుల పాటు వైభవంగా ఈ ఏడాది భారీగా నిర్వహించ డానికి పాడేరు శ్రీ మోదమాంబ ఉత్సవ కమిటీ– ఆటలయ కమిటీ అన్ని ఏర్పాట్లను పూర్తి చేసింది.



పాడేరు ప్రాంతానికే కాకుండా ఉత్తరాంధ్ర జిల్లాల ఆరాధ్య దైవంగా నిలుస్తున్న శ్రీ మోదకొండమ్మ జాతర మహోత్సవాలను ఈ ఏడాది భారీ ఎత్తున నిర్వహించడానికి ఉత్సవ కమిటీ సన్నధమైంది. అశేష జనవాహినిచే 'మోదకొండమ్మా కోటి దండాలమ్మా'... అని ప్రస్తుతింప చేసే అమ్మవారి ఉత్సవాలకు మూడు రోజుల పాటు లక్షలాది మంది భక్తులు తరలివస్తారని ఉత్సవ కమిటీ అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.కరోనా మహ్మమ్మారి కారణంగా రెండేళ్ల పాటు నిర్వహించని అమ్మవారి ఉత్సవాలు ఈ ఏడాది ఉత్సవాలకు అనుకూలంగా ఉండటంతో ఉత్సవాలకు రెట్టింపు ప్రజలు హాజరయ్యే అవకాశాలు ఉన్నాయి.అంతేకాకుండా వైసిపి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మొదటి సారిగా అమ్మవారి ఉత్సవాలు జరుగుతున్నాయి.అలాగే శ్రీ మోదకొండమ్మ అమ్మవారి జాతరను రాష్ట్ర గిరిజన జాతరగా ప్రభుత్వం ప్రకటించడమే కాకుండా అమ్మవారి జాతర నిమిత్తం వైసిపి ప్రభుత్వం రూ/- 1 కోటి రూపాయలను మంజూరు చేయడంతో అత్యంత వైభవంగా నిర్వహించడానికి అధికారులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు.ఈ ఏడాది జరుగుతున్న అమ్మవారి ఉత్సవాలు రాష్ట్ర గిరిజన జాతరకు పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి కమిటీ చైర్‌పర్సన్‌గా వ్యవహారిస్తూ ఉత్సవ కమిటీ అధ్యక్షులుగా వర్తన పిన్నయ్యదొర,గౌరవ అధ్యక్షులుగా కొట్టగుల్లి ఆలయకమిటీ ప్రధానకార్యదర్శి కొట్టగుల్లి సింహాచలనంనాముడు,కమిటీ సభ్యులు సహకారంతో ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు అన్నిఏర్పాట్లు పూర్తి చేసారు.అల్లూరి సీతారామరాజు జిల్లా ఏజెన్సీలోని అనేక ప్రాంతాలలో శ్రీ మోదకొండమ్మ ఆలయాలు వెలిసి ఉన్నప్పటికీ పాడేరులో మోదకొండమ్మ జాతరకు రాష్ట్రవ్యాప్తంగా రెండున్నర దశాబ్దాలుగా విశిష్టత సంతరించుకుంది.లక్షలాది భక్తజన హృదయాలలో చెరగని ముద్ర వేసుకొని అందరికి ప్రీతిపాత్రమైన శ్రీ మోదకొండమ్మ అమ్మవారి మహిమలు గురించి తెలియని వారుండరు.తెలియని భక్తులు అమ్మవారి జీవిత విశేషాలు..చరిత్ర తెలుసుకోవల్సిందే..

### శ్రీశ్రీశ్రీమోదకొండమ్మ అమ్మవారి చరిత్ర:



శ్రీ మోదకొండమ్మ అమ్మవారి మహిమల గురించి,ఈ ప్రాంత పూర్వీకులు చెప్పే కథ వివరాలు ఇలా ఉన్నాయి. పూర్వం మహిషాసురుడనే రాక్షసుడు నరజాతి వినాసనాన్ని కోరుకుంటూ భీభత్సాన్ని సృష్టించేవాడు. రాక్షసుడు సృష్టించే భీభత్సానికి లోకంలో అశాంతి ఎక్కువయింది. ఈ పరిస్థితులలో భక్తుల ఆక్రందనలు విన్న సమస్త మహిమలు కలిగిన ఆదిపరా శక్తి దుష్ట శిక్షణ, శిష్ట రక్షణ చెయ్యాలని భూలోకంలో అవతరించింది. ఆదిపరాశక్తికి మహిషాసురునికి మధ్య భీకర యుద్ద జరిగిందని పూర్వీకులు చెపుతారు. అయితే రాక్షసుని మాయా యుద్ధానికి ఆదిపరాశక్తి చాలా కాలం మహిషాసురునితో యుద్ధ చేయవలసి వచ్చిందని చెబుతారు. ఆదిపరాశక్తికి రాక్షసునికి మధ్య జరిగే యుద్ధంలో రాక్షసుని శరీరం నుంచి నేలరాలిన ప్రతి రక్తపు బొట్టు నుంచి ఒక్కొక్క రాక్షసుడు పునర్జన్మించడంతో ఆది పరాశక్తి తన మహిమలతో నూట ఒక్క స్త్రీ మూర్తులను అవతరింపచేసిందని చెబుతుంటారు. ఈ స్త్రీ మూర్తులకు తన శక్తి మహిమలను ఇచ్చి రాక్షసుని చుట్టు వలయాకారంలో చుట్టుముట్టి మహిషారుని రక్తపు బొట్టులను నేలపడ కుండా ఈ స్త్రీ మూర్తులు సేవించడం ద్వారా రాక్షసుని మాయలను అంతరింపచేసి చివరికి మహిషారుని సంహరించడంలో ఆది పరాశక్తి విజయం సాధించిందని పూర్వీకులు చెప్పే కథను బట్టి ప్రచారంలో ఉంది. రాక్షసుని సంహరించడంతో తనకు సహకరించిన నూటొక్క స్త్రీ మూర్తులకు ఆది పరాశక్తి తన సమస్త మహిమలను ప్రసాదించి లోకంలో వివిధ ప్రాంతాలకు పంపినట్లు చెబుతుంటారు. ఈ విధంగా పలు ప్రాంతాలలో వెలసివున్న అమ్మవార్లలో శ్రీ మోదకొండమ్మ అమ్మవారు కూడా ఒకరని చెడుతారు. శ్రీశ్రీశ్రీ మోదకొండమ్మ అమ్మవారు పాడేరు మండలం గిరిజన ప్రాంతంమైన మోదాపల్లి గ్రామంలో వెలసి వున్నట్టు మొట్టమెదటి సారిగా 1968లో గుర్తించినట్టు చెబుతారు. విశాఖ సముద్ర మట్టానికి 3,600 అడుగుల ఎత్తున వున్న భయంకర అరణ్య ప్రాంతమైన మోదాపల్లి గ్రామంలో వెలసిన అమ్మవారు గిరిజనులను ఆపదల నుండి ఆదుకునేదని చెబుతారు. గిరిజనుల వెన్నంటి వుండి వారి శ్రేయోభివృద్ధిని కోర్కెలు తీర్చగలే కార్యాలను నెరవేర్చే తల్లి మోదకొండమ్మ తల్లి. ఆనాటి నుంచి మన్య ప్రాంత ఇలవేల్పు అయినట్లు మోదాపల్లి గ్రామంతో పాటు ఏజెన్సీలో ఉన్న అన్ని గ్రామాల గిరిజనులు చెబుతారు. అరణ్య ప్రాంతంలో తమ చెంతనే నివశిస్తున్న శ్రీ మోదకొండమ్మను అప్పట్లో గిరిజనులు కొండదేవతగా, కొండమ్మ తల్లిగా పిలుస్తు ఒడేవారు. కాలక్రమేణ అమ్మవారి పేరు మార్పు చేసినట్లు చెబుతారు. మోదకొండమ్మగా పేరుగాంచిన అమ్మవారి పేరులో మోద, కొండ, అమ్మ అనే పదాల కలయికే మోదకొండమ్మగా సార్థక మయిందని చెబుతుంటారు. అరణ్య ప్రాంతవాసుల కష్టాలను తీరుస్తూ అందరికి ఆమోదంగా అమ్మవారు ఉండటంతో 'మోదదా'ను, కొండపై వెలసినందున 'కొండ'గాను, అందరితో అమ్మగా పిలువబడుతున్నందున అమ్మవారికి శ్రీమోదకొండమ్మగా నామకరణం సార్థయమయింది. అమ్మవారు ఇప్పటికీ ఈ ప్రాంతంలో 'పులి' రూపంలో సంచరిస్తుందని గిరిజనులు విశ్వసిస్తున్నారు. మన్యప్రాంతంలో నిజమయిన పులులు తిరుగుతుండడంతో అమ్మవారిని ఎవ్వరూ గుర్తించలేదని అప్పట్లో పూర్వీకుల ప్రచారంలో ఉండేది. ఒక వేళ అమ్మవారు పులి రూపంలో తిరుగుతున్నప్పుడు ఏ వ్యక్తికి ఎదురైన ఎటువంటి హాని తల పెట్టదని నమ్మకంతో ఉంటారు. ఇటువంటి సందర్భాలుకూడా ఎన్నో సార్లు ఈ ప్రాంతంలో ఎదురయ్యాయని అనుభవజ్ఞులు చెబుతుంటారు. సముద్ర మట్టానికి 3,600 అడుగుల ఎత్తున ఉన్న పాడేరు ప్రాంతానికి ఘాట్ రోడ్డు నిర్మించడంలో శ్రీమోదకొండమ్మ అమ్మవారి దయా దాక్షణ్యాలే కారణమని ఈ ప్రాంతీయుల ప్రగాఢ విశ్వాసం. ఎంతో చరిత్ర కలిగిన శ్రీ మోదకొండమ్మ ఉత్సవాలను 1984 సంవత్సరం నుంచి ప్రతి ఏటా వైభవంగా నిర్వహిస్తున్నారు. ప్రతి సంవత్సరం ఏప్రిల్, మే నెలలో మూడు రోజుల పాటు నిర్వహించే ఉత్సవాలు ఈ ఏడాది మే 14,15,16 తేదీల్లో ఘనంగా నిర్వహించేందుకు పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి,ఉత్సవ కమిటీ అన్ని ఏర్పాట్లు పూర్తి చేసారు. మొదటి రోజు ఆదివారం అమ్మవారి ఆలయం నుంచి తల్లి ఘటాన్ని,ఉత్సవ విగ్రహాన్ని,పాదాలను,డప్పు వాయిద్యాలతో మందుగుండు సామాగ్రి కాల్చుతూ భారీ ఊరేగింపుగా మెయిన్ రోడ్డు వద్ద ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన సతకం పట్టు వద్దకు తీసుకు వచ్చి ప్రతిష్టించడంతో అమ్మవారి ఉత్సవాలు ప్రారంభమవుతాయి. ఈ మూడు రోజులపాటు ఘటాలను మాదిక డప్పులతో గ్రామంలో ఊరేగింపు నిర్వహిస్తారు.చివరి రోజు(మంగళవారం) ఘటాలను, ఉత్సవ విగ్రహాన్ని,అమ్మవారి పాదాలను ఊరేగింపుగా ఆలయానికి తీసుకు వచ్చి యథాస్థానంలో వుంచుతారు. అమ్మవారి జాతర మహోత్సవానికి తెలుగురాష్ట్రాల నలుమూలల నుంచే కాకుండా ఉత్తరాంధ్ర జిల్లాల ప్రజలతో పాటు ఒరిస్సాలోని కోరాపుట్, మల్కన్‌గిరి డివిజన్‌ల నుండి కూడా పెద్ద ఎత్తున ప్రజలు హాజరై అమ్మవారి దర్శనం చేసుకుంటారు. మన్య సంరక్షిణి శ్రీమోదకొండమ్మ తల్లీ నీకు నీరాజనాలు..అందుకో కోటి దండాలు అంటూ భక్తులు ప్రస్తుతించే తీరు అందరినీ ఆకర్షిస్తుంది.చివరి రోజైన అమ్మవారి అనుపు ఉత్సవాల్లో భారీ ఊరేగింపుతో పాటు నేలవేషాలు,భారీ మందుగుండు సామాగ్రి కాలు ్చతూ అమ్మవారి ఆలయంలో ఘటాలను ఉంచి ఉత్సవాలకు ముగింపు పలుకుతారు.ఇదిలా ఉండగా పాడేరు శ్రీ మోదకొండమ్మ అమ్మవారి జాతర మహోత ్సవాలకు వైసిపి ప్రభుత్వం ఉత్సవాలకు రూ/- 1కోటి రూపాయలు మంజూరు చేసిసింది.వారి తరుపున ఖర్చు చేస్తూ పలు సాంస్కృతిక సంప్రదాయ కార్యక్రమాలు నిర్వహించడంతో పాడేరు శ్రీ మోదకొండమ్మ అమ్మవారి ఉత్సవాలకు రాష్ట్ర వ్యాప్తంగా మరింత ఖ్యాతితో పాటు ప్రచారంలోకి వచ్చింది.దీంతో పాడేరు శ్రీ మోదకొండమ్మ ఉత్సవాలకు ఖ్యాతి రావడమే కాకుండా లక్షలాది మంది భక్తులు మూడు రోజుల పాటు జరిగే ఉత్సవాలకు హాజరై విజయవంతం చేస్తారు.

# 150 రూపాయలతో ప్రారంభమైన పండుగ

## నేడు కోటి రూపాయల వరకూ పెరిగిన ఉత్సవాల ఖర్చు



పాడేరు, మే 14,ప్రభాతవార్త

పాడేరు శ్రీ మోదకొ ండమ్మ అమ్మవారి ఉత్సవాలను మొట్టమొదట 1970 సంవత్సరంలో ప్రారంభించారు. అంతకు ముందు భక్తులు పాడేరు ఘాట్‌లో ఉన్న పాదాల వద్దకు వచ్చి అమ్మవారికి మొక్కులను చెల్లించుకునే వారు. పాడేరు నుంచి సుమారు ఎనిమిది కిలోమీటర్ల దూరంలో ఉన్న ఘాట్‌లో ఉన్న పాదాల గుడి వద్దకు పాడేరు ప్రజలు ఘటాలను శిరస్సుపైపెట్టుకొని డప్పు వాయిద్యాలతో, మందుగుండు సామాగ్రి కాల్చూతూ పాదాల వద్దకు వెళ్లి అమ్మవారి పండగను నిర్వహించే వారు. పూర్వం పాడేరులో ఉండి చిన్నచితక వ్యాపారాలు చేసుకునే వారు వ్యాపారులు.ప్రతీ సంవత్సరం సంక్రాంతి పండుగ ముగిసిన తర్వాత వ్యాపారులు గ్రామంలో సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేసుకునే వారు.ఆవిధంగా 1970 సంవత్సరంలో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఖర్చులన్నీ పోగా అందులో రూ/150 కూపాయలు మిగిలింది.ఈ మిగిలిన డబ్బులతో ఏం చేద్దామని గ్రామస్తులందరినీ అడగ్గా అమ్మవారి పండుగ చేద్దామని కీ.శే.వెయ్యాకులు వెంకటరావు సంకల్పించారు.రూ/- 150 నూటయాభై రూపాయలతో కీ.శే.వెయ్యాకులు వెంకటరమణ అమ్మవారి పండుగను మొదలు పెట్టారు.ఈ విధంగా పాడేరు శ్రీ మోదకొండమ్మ అమ్మవారి ఉత్సవాలు పండుగను ప్రారంభించారు.దీంతో పాడేరు అమ్మవారి ఉత్సవాలకు కీ.శే.వెయ్యాకులు వెంకటరమణ ఆధ్యుడుగా గ్రామస్తులంతా పిలుస్తారు.అప్పటి నుంచి 1985 సంవత్సరం నుంచి కీ.శే.వెయ్యాకులు వెంకటరమణ ఆధ్వర్యంలో ఉత్సవాలు జరిగేవి.1985 సంవత్సరం పాడేరు గ్రామంలో అమ్మవారి ఆలయం నిర్మించిన తర్వాత గ్రామస్తులు కమిటీగా ఏర్పడి ఉత్సవాలు నిర్వహిస్తూ వస్తున్నారు.

## లచ్చన్నపాలెం అభయాంజనేయ అలయంలో హనుమాన్ జయింతి వేడుకలు

మాకవరపాలెం మే 13 ప్రభాతవార్త



లచ్చన్నపాలెం అభయాంజనేయ అలయంలో హనుమాన్ జయింతి ఉత్సవాలు అత్యంత వైభవేపేతంగా ఘణంగా ప్రారంభమయ్యాయి. ఈమేరకు శనివారం మండలంలోని లచ్చన్నపాలెం గ్రామంలో వే ంచేసిన అభయాంజనేయ స్వామి అలయంలో హనుమాన్ జయింతి వేడుకలు శుక్రవారం ప్రారంభయి మూడు రోజులుపాటు కొనసాగుతున్నారు. రెండవ రోజు శనివారం హనుమాన్ అలయ ప్రాంగణంలో ప్రత్యేక హోమ మండపాలు ఏర్పాటుచేసి అంజనేయునుకి ప్రత్యేక పూజలు చేసారు. వేధపండితుల మంత్రోచ్ఛారణలు నడుమ భక్తులు సతీ సమేత సంతానంతో హోమకార్యక్రమంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేధపండితులు ముందుగా ప్రత్యేకంగ ఏర్పాటుచేసిన మండపాల వద్ద గణపతిహోమము లక్ష్మిగణపతి-హోమము మహోర్రుద్ర-హోమం ముత్యంజయ-హోమము నవగ్రహహోమము వంటి ఇత్యాధి హోమాలు వేధపండితులు భక్తులచేత చేయించారు. ఈసందర్భంగా అభయానేయ అలయ నిర్వహుకులు మాట్లాడుతూ అభయాంజనేయ అయలయంలో హనుమాన్ జయింతి ఉత్సవాలు మూడురోజు జరుగుతున్నట్లు తెలిపారు. మూడవరోజు అధివారం జయింతి రోజున ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అదే విధంగా అదివారం మధ్యాహ్నం 11గంటల నుంచి భారీ అన్నధాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతు ందని అభయాంజనేయ అయల కమిటి నిర్వహుకులు తెలిజేసారు.

## లారీ క్లీనర్ అదృశ్యం



పరవాడ,మే13, ప్రభాతవార్త

లారీలో లోడుతో నరసరావుపేట నుండి సబ్బవరం వచ్చి అక్కడి నుండి లంకెలపాలెం ట్రాన్సు పోర్టు కార్యాలయం వద్ద ఉన్న లారీలో క్లీనర్ అదృశ్యమైన సంఘటన పరవాడ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఈసంఘటనపై శనివారం పోలీసులు తెలిపిన వివరాల మేరకు గుంటూరు జిల్లా నరసరావుపేట నుండి గేదెల దానా లోడ్‌తో సబ్బవరం వచ్చిన లారీ డ్రైవర్ క్లీనర్‌లు తిరిగి వెళుతు లంకెలపాలెం ట్రాన్సు పోర్టు కార్యాలయం వద్ద లారీ పార్కు చేసారని తెలిపారు. తరువాత లారీ డ్రైవర్ శాంతరాజు కార్యాలయంలో పడుకోగా క్లీనర్ మాత్రం లారీలో పడుకున్నాడని ఉదయం లారీ డ్రైవర్ లారీలో చూడగా క్లీనర్ మున్నము విజయ్‌కుమార్ కనిపించలేదని దింతో డ్రైవర్, ట్రాన్సు పోర్టు కార్యాలయ సిబ్బంది సమీప ప్రాంతాల్లో వెతకగా కనిపించకపోవడంతో తమకు ఫిర్యాదు చేసారని తెలిపారు. తప్పిపోయిన క్లీనర్ విజయకుమార్ స్వస్ధలం ప్రసాద్‌నగర్,చీరాల,బాపట్ల జిల్లాకు చెందిన వ్యక్తి అని తెలిపారు. విజయ్‌కుమార్ అచూకి తెలిసిన వారు పరవాడ పోలీస స్టేషన్‌కు కాని సమీపంలో ఉన్న పోలీస్ స్టేషన్‌కు కాని సమాచారం అందించాలని కోరారు.

## మలేషియాలో యాక్మి ప్రతాప్‌కు ఘన సత్కారం

జగదాంబ,మే13,ప్రభాతవార్త



మలేషియా ఐటిసి గ్లోల్ కమ్యూనిటీ, ఆర్ఆర్ టీంఫ్రీడమ్ (ఇండియా) సంయుక్తంగా కౌలాలంపూర్‌లో జరిగిన ఆసియా మీట్‌లో నగరానికిచెందిన సాంస్కృతిక స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు పొలమరశెట్టి ప్రతాప్‌కుమార్‌ను ఘనంగా సత్కరించారు. యాక్మి గత కొద్ది సంవత్సరాలుగా నిర్వహిస్తున్న జాతీయసమైఖ్య చాటిచెప్పే సాంస్కృతిక కార్యక్రమాలను గుర్తించి ఔట్‌స్టాండింగ్ ఈవెంట్ మేనేజర్ అవార్డు-2023తో ఘనంగా సత్కరించారు. సుమారు 300 మంది వివిధ దేశాల ప్రతినిధులు సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రతాప్‌కుమార్ ఈ సత్కారాన్ని అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిధులుగా మలేషియా ప్రభుత్వ ప్రతినిధులు టెంగుదాతో, టెంగుబేబీదరాహ అజమాన్‌షా అలిహాజ్, డాక్టర రతన్‌రాజు, ఐటిసి గ్లోబల్ ఇండియా ఫౌండర్ పాల్గొన్నారు.

## అయ్యాన్ ప్రణతికి మెగాస్టార్ అభినందనలు



**-విశాఖ కీర్తి ద్విగుణీకృతం చేయాలని ఆశీస్సులు -భార్య సురేఖతో ప్రణతి పాటల విందు ఆస్వాదన**

జగదాంబ,మే13,ప్రభాతవార్త

ఇండియన్ ఐడిల్ సీజన్-2లో విశాఖగాయనీ బేబీ అయ్యాన్ ప్రణతి ఫైనల్స్ విజేత కావాలని మెగా స్టార్ చిరంజీవి ఆకాంక్షించారు. ఆహా ఓటిటి (ఆహ టివి) నిర్వహిస్తున్న పాటల పోటీలు ఆహా ఓటిటి తెలుగు ఇండియన్ ఐడల్ సీజన్2లో వైజాగ్‌శివాజీపాలెంలోని డాక్టర్స్ కాలీకి చెంది అయ్యాన్ ప్రణతి టాప్ 6లో కొనసాగుతూ విజయం వైపు దూసుకెళ్తున్న సంగతి విశాఖ పాఠకులకు తెల్సిందే. ఈ సందర్భంగా మెగాస్టార్ చిరంజీవి అయ్యాన్‌ప్రణతిని స్వయంగా అభినందించారు. అయ్యాన్ ప్రణతిని కుటుంబ సమేతంగా చిరంజీవి తన నివాసానికి ఆహ్వానించారు. బేబీ అయ్యాన్ ప్రణతి మధురగానాన్ని భార్యసమేతంగా ఆస్వాదించారు. బేబి అయ్యాన్‌ప్రణతిని ప్రశంసిస్తూ సత్కరించారు. అయ్యాన్ ప్రణతితో స్వయంగా మెగాస్టార్‌చిరంజీవి పాటలు పాడించుకున్నారు. చిరంజీవి తన భార్య సురేఖకి, ఆయన మనుమరాలికి ఇంత చిన్న వయస్సులోనే అసమాన ప్రతిభ కనబరుస్తున్న తీరుని వివరించి ప్రస్తుతించారు. అయ్యాన్ ప్రణతి అన్నా, ఆమె పాటలన్నా చాలా ఇష్టమని పేర్కొన్న చిరంజీవి సతీమణి సురేఖా కూడా అయ్యాన్ ప్రణతితో ముచ్చటించి ప్రణతి పాటలు విందుని ఆస్వాదించి ఆనందంతో మురిసిపోయారు. ఎగాస్టార్‌దంపతులు అయ్యాన్ ప్రణతిని ఆహా ఓటిటి తెలుగు ఇండియన్ ఐడల్‌సీజన్-2లో విజేతగా నిలవాలని అభిలసిస్తూ ఆశీర్వదించారు. మెగాస్టార్ చిరంజీవి దంపతులు సామాన్యలమైన తమ పట్ల ఇంత అభిమానం ప్రణతిపాట మధురిమకు త్మయులై ఆదరణ అభిమానం చూపించి అతిధి మర్యాదలు ఇచ్చిన ఆతిత్యం అభిమాన ఆశీర్వాదం అద్భుతమని, ఇది వారి గొప్ప సంస్కారానికి, అత్యున్నత శిఖరం వంటి వారివ్యక్తిత్వానికి నిదర్శనమని కొనియాడుతూ అయ్యాన్‌ప్రణతి తల్లిదండ్రులు ఆర్.ఉదయ్‌కుమార్, భారతిదేవీలు పేర్కొన్నారు. చిరంజీవి దంపతులకు బేబి అయ్యాన్ ప్రణతి తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు.

## విద్యార్థులు సృజనశీలురు

ఏయూ మే 13, ప్రభాతవార్త

ఆంధ్రవిశ్వవిద్యాలయం విద్యార్థులు సృజనశీలురని ఏయూ ఉపకులపతి ఆచార్య పివిజిడి ప్రసాదరెడ్డి అన్నారు. శనివారం ఉదయం ఏయూ చిత్రకళ విభాగంలో బిఎఫ్ఏ ఎంఎఫ్ఏ విద్యార్థుల వార్షిక చిత్ర శిల్పకళా ప్రదర్శనను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తయారు చేసిన శిల్పాలు, వర్ణచిత్రాలను ఎంతో ఆసక్తిగా తిలకించారు. ప్రతీ చిత్ర వెనుక ఉన్న ఆలోచనలు విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. శ్లే బ్రాస్ విటిన్న మాధ్యమాలతో తీర్చిదిద్దిన చిత్రాలు శిల్పాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి అనంతరం వీసీ ఆచార్య పివిజిడి ప్రసాదరెడ్డి మాట్లాడుతూ వర్సిటీ చిత్రకళ విభాగం విద్యార్థులు ఎంతో ప్రతిభావంతులు. విశ్వవిద్యాలయాన్ని మరింత కళాత్మకంగా తీర్చిదిద్దడంలో వీరి ప్రతిభను ప్రోత్సహిస్తున్నారు. ఈ ప్రదర్శనను వర్సిటీలోని విభిన్న విభాగాల విద్యార్థులు ఈ ప్రదర్శనను తిలకించాలని ప్రోత్సహించారు. ఈ ప్రదర్శనను వర్సిటీలోని విభిన్న విభాగాల విద్యార్థుల ఈ ప్రదర్శనను ప్రోత్సహిస్తామన్నారు. విద్యార్థుల మానసిక ప్రశాంతతను ఒత్తిడి నుంచి ఉపశమనం అందించే విధంగా చిత్రలేఖనం నిలుస్తుందన్నారు. విద్యార్థులు ఎంతో ప్రతిభతో తీర్చిదిద్దిన కళారూపాలు అందరి మనసులను దోచుకుంటున్నాయన్నారు. ఈకార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య కె సమత, ప్రిన్సిపాల్ ఆచార్య ఎ నరసింహారావు. విభాగాధిపతి సింహాచలం ఆచార్య వి రమేష్, విశ్రాంత ఆచార్యులు పరిశోధకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో మృతిచెందిన హెడ్‌కానిస్టేబుల్ అప్పన్న భార్యకు ఆర్థిక సహాయం

అనకాపల్లి ,మే13,ప్రభాతవార్త



ఉమ్మడి విశాఖపటనం జిల్లాలో హెడ్‌కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న పి.అప్పన్న అనారోగ్య సమస్యతో మరణించిన కారణంగావారి భార్యను పరామర్శించి, 1990 సంవత్సరం బ్యాచ్‌మేట్స్ ఆర్థిక సహాయం అందచేసారు. జి.అప్పన్న స్పెషల్ బ్రాంచ్ హెడ్‌కానిస్టేబుల్ గా పనిచేస్తు ఈనెల 3వ తేదీన రణించారు. అతను ఉమ్మడి విశాఖపట్నం రూరల్ జిల్లా పాడేరు సర్కిల్, అనకాపల్లి సర్కిల్ ఆఫ్ రైటర్‌గా పనిచేసి స్పెషల్ బ్రాంచ్‌లో పనిచేస్తూ అత్యుత్తమ పనితీరుతో అధికారుల మన్నలు పొందారు. 1990 సంవత్సరం బ్యాచ్‌మేట్స్ తరుపున శ్రీకాకుంజిల్లా,పోలాకి స్వగ్రామానికి వెళ్లి ప్రగాఢ సంతాపం తెలిపి, రూ75000 రూపాయలు నగదు ఆర్థిక సహాయంగా వారి జీవిత భాగస్వామి ధనలక్ష్మికి అందచేసారు.బ్యాచ్‌మేట్స్ ఆయిన హెడ్‌కానిస్టేబుల్స్ వెంకటేశ్వరరావు, పూర్ణచంద్ర, అనిల్, నాయుడు, రమేష్‌లు అప్పన్న కుటుంబ సభ్యులను ఓదార్పునంతాపం వ్యక్తం చేసారు.

## వేడుకగా హనుమజ్జయంతి ఉత్సవాలు

జగదాంబ,మే13,ప్రభాతవార్త



జాతీయరహదారి సూర్యనగర్లో వేంచేసి ఉన్న శ్రీయోగసిద్ధాంజనేయస్వామి వారి ఆలయంలో ఉత్సవ వ్యవస్థాపకులు పెనుమత్స సుబ్బరాజు, ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఆలయంలో వేడుకగా హనుమజ్జయంతి ఉత్సవాలు వేడుకగా నిర్వహిస్తున్నారు. ఆలయ అర్చకులు శ్రీపాంచరాత్ర ఆగమ సాంప్రదాయంలో రెండోరోజైన శనివారం ఆలయ అర్చకులు శ్రీకాంత్ ఆచార్యులు వారి బృందం శ్రీపాంచరాత్ర ఆగమ సాంప్రదాయంలో హనుమంతునికి వేడుకలుగాను ప్రత్యేక పూజలతో శతకలశ స్నప నపనం, అర్చన, తీర్థగోష్ఠి,ప్రసాదవితరణ అనంతరంస్వామివారికి భక్తులచే సామూహిక సుందరకాండ పారాయణం, విశేష హోమాలు, తమలపాకులతో అర్చన ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయాన్ని విద్యుద్దీపకాంతులతో శోభ సంతరించుకుంది. ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపకులు పెనుమత్స సుబ్బరాజు, అర్చకులు శ్రీకాంత్ ఆచార్యులు, ఆలయకమిటీ సభ్యులు, పరిసరప్రాంతభక్తులు, అధికసంఖ్యలో భక్తులుపాల్గొన్నారు. విచ్చేసిన వారందరికి స్వామి వారి దివ్య దర్శన భాగ్యం కల్పించి తీర్థప్రసాదాలు అందచేసారు.

**14వ తేదీ ఆదివారం శ్రీసీతారామ కళ్యాణం**

హనుమజ్జయంతి సందర్భంగా ఆదివారం ఉదయం 9 గంటలకు ఆలయ సన్నిధానంలో లోకకళ్యాణార్థం శ్రీసీతారామ కళ్యాణమహోత్సవం జరుగుతుందని, అనంతరం మధ్యాహ్నం 12 గంటలకు విచ్చేసే భక్తులందరికి మహాఅన్నసమారాధన, అన్నప్రాద వితణ,నాయారణసేవ నిర్వహిస్తున్న ఆలయ అర్చకులు తెలిపారు. భక్తమహాశయులు ఎల్లరూ పాల్గొని భగవద్భక్త అనుగ్రహాన్ని పొందాలని కోరారు.

## నేడు బాలబాలికల మనోవికాస శిక్షణా శిబిరం ముగింపు

**-ముఖ్య అతిధి ఏసిపి నరసింహమూర్తి**

జగదాంబ,మే13,ప్రభాతవార్త

నేటి బాలబాలికలే రేపటి భావిభారత ఆదర్శపౌరులు కనుక వారిని ఉత ఉమ పథంలో నడిపించడాఇకి వారాలో సమయపాలన,క్రమశిక్షణ అలవరచుకోవడానికి శ్రీగీతాప్రచారసమితి వారు ప్రి సంవత్సరం మాదిరిగానే ఈ ఏడాది కూడా శిక్షణా శిబిరం నిర్వహించారు. వారికి యోగా, భగవద్గీత,వేదగణితం, డ్రాయింగ్‌భక్తిపాటలు, ఆదర్శవంతుల జీవితకథలు, శతకపద్యాలు తదితరాల్లో పరిచయం చేసారు. వీటిలో విజేతలుగా నిలిచిన వారికి ఈనెల 14వ తేదీతో ముగియనున్న ఈ శిక్షణా శిబిరంలో అభినందించడానికి బహుమతి ప్రదానకార్యక్రమాన్ని ఏర్పాటుచేసారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా ఏసిపి నరసింహామూర్తి హాజరుకానున్నారు. ఈ కార్యక్రమం ఆదివారం ఉదయం 9.30 గంటలకునిర్వహిస్తామని శ్రీగీతాప్రచారసమితి కార్యవర్గం తెలిపింది. గీతా సభ్యులంతా వచ్చి కార్యక్రమాన్నిజయప్రదం చేయాలని కోరారు.

## అభిషేకంతో అనుసరణీయమైనది వదలకుండా అనుసరించాలి

జగదాంబ,మే13,ప్రభాతవార్త



అభిషేకంతో మరింత భాధ్యతలు పెరుగుతాయని, భాధ్యతల స్వీకరణ అభిషేకం అనుసరణీయమైనదని తెలుగుదేశంపార్టీ పార్లమెంట్ క్రిస్టియన్ మైనార్టీ అధ్యక్షు ఉరుకూటి డేవిడ్‌పేర్కొన్నారు. సువార్త భారంతో లోకపు మంచి చెడుల విచక్షణను గమనించాలని, అనుసరణీయమైన దానిని వదలకుండా అనుసరించాలన్నారు. 11 వసంతాలు పూర్తిచేసుకున్న బైబిల్‌స్టడీస్, ఐఐబిఎస్ ఆధ్వర్యంలో జరిగినకార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. ద్వారకానగర్ పౌరగ్రంధాలయం కాన్ఫరెన్స్ హాల్లో జరిగిన ఆర్డినేషన్ కార్యక్రమంలో ఆయన ప్రధాన ప్రసంగం చేసారు. పాస్టర్లుగా అభిషేకించబడిన వారు పాటించే అంశాలను,వారు నిర్వహించే పనులను ఆయన కొనియాడారు. సంస్థ వ్యవస్థాపకుడు హేమంత్‌కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన కార్యక్రమంలో ఇతర వక్తలు మాట్లాడుతూ ఏదైతే భాధ్యతలతోఅభిషేకించబడ్డారో వారిపై సువార్త భారంతోపాటు ఈ లోకపు మంచి,చెడులను వివరించే భాధ్యత వారిపై ఉందన్నారు.ఈకార్యక్రమంలో అతిధులుగా క్రిస్టియన్ మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్‌జాన్‌వెస్లీ,బిషప్‌జాన్, బిషప్ జార్జి, పాల్,మనికుమార్పఆల్ తదితరులు పాల్గొన్నారు.

## బిసిల ద్రోహి జగన్‌రెడ్డి బిసిల సత్తా చాటుదాం-జగన్‌రెడ్డిని గద్ది దింపుదాం

అనకాపల్లి, మే 13,ప్రభాతవార్త



పార్లమెంట్ కార్యాలయంలో బిసి సాధికార కమిటి బిసి సెల్ కమిటి సభ్యులతో జరిగిన సమావేశంలో తెలుగుదేశంపార్టీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు మాజీ శాసన మండలి సభ్యులు బుద్ద నాగజగదీశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్‌రెడ్డిపాలనలో అత్యంత నష్టపోయింది అణచివేతకు గురైంది బిసీలేనన్నారు. ఎంతో మహోన్నత లక్ష్యం కలిగినబిసిసబ్‌ప్లాన్ వ్యవస్థను నిర్వీర్యం చేసారని,బిసిల కోసం ఖర్చుచేయాల్సిన 75 వేల కోట్లను దారి మల్లించి, ఆర్థికంగా బిసిలను అణగదొక్కిన బిసిద్రోహి నయవంచకుడు జగన్‌రెడ్డేనని, స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసిలు కూడా రాజకీయంగా ఎదగాలన్న లక్ష్యంతో ఉన్న ఎన్టీఆర్ తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబునాయుడు బిసిలకు 34 శాతం రిజర్వేషన్ కల్పిస్తే జగన్‌రెడ్డి ప్రభుత్వం రిజర్వేషన్ 24 శాతానికి కుదించి 16,800 పదువులు బిసిలకు రాకుండా చేసారని, అన్యాయం చేసిన జగన్మోహన్‌రెడ్డిని గద్దెదించే వరకు బిసిలు అంతా ఏకతాటిపై పోరాటం చేయాలని నాగజగదీష్ పిలుపునిచ్చారు. జోన్‌వన్‌ఇన్‌చార్జి పూతి కోటేశ్వరరావు మాట్లాడుతూ బిసిలు ఆర్థికంగా ఎదగాలని, ఆదరణ పథకం ద్వారా చంద్రబాబునాయుడు ప్రవేశపెట్టిన పథకాలన్నీ నిలుపుదల చేసి బిసిలకు తీవ్ర అన్యాయం చేసారని ప్రభుత్వ సలహాదారులుగా బిసిలు ఆ పదవులకు అర్హులు కారని అసెంబ్లీ సాక్షిగా వ్యాఖ్యాఇంచి బిసిలను అవమానించారని కోటేశ్వరరావు అన్నారు. రాష్ట్రబిసిసెల్ ప్రధానకార్యదర్శి భీమరశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ బిసిలపై ముఖ్యమంత్రి జగన్‌మోహరెడ్డికక్షగట్టి 650 మందిపై తప్పుడు కేసులు బనాయించి 2500 మందికిపైగా బిసిలపై దాడులు దౌర్జన్యాలు చేయించి తెలుగుదేశంపార్టీ బిసి నేతలపై అక్రమంగా తప్పుడుకేసులు పెట్టి దాడులు చేస్తు బిసిలను జగన్‌రెడ్డి అనగదొక్కారని శ్రీనివాసరావు అన్నారు. అనకాపల్లి పార్లమెంట్ అధ్యక్షులు గిరిజాల లక్ష్మణరావు మాట్లాడుతూ ప్రశ్నించే వారిపైకేసులు, బెదిరిస్తే దాడులు, మా బిసి నాయకులను వైసిపి రౌడీమూకలు 26 మంది బిసికుటుంబ సభ్యులను హత్యచేయించిన ఘనత జగన్‌ఉడ్డిదేనని లక్ష్మణరావు అన్నారు. పార్లమెంట్ ప్రధానకార్యదర్శి రేసుపూడి రమణ మాట్లాడుతూ చంద్రబాబునాయుడు హయాంలో వేలాది మందికి విదేశీ విద్య పథకం ద్వారా పది లక్షల రూపాయలు చొప్పున విదేశాల్లో చదివించి బిసిలను గౌరప్రదంగా చూసిన ప్రభుత్వం చంద్రబాబునాయుడు 13 బిసి భవనాలు, 11,800 బిసి కమ్యూనిటీ హాల్స్ నిర్మించారని, ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆ భవనాలనీ న్ని నిలుపుదల చేసారని రమణ అన్నారు. పార్లమెంట్‌కార్యదర్శి గుర్రం నాగరాజు మాట్లాడుతూ జగన్‌రెడ్డి నవ్వులు నవ్వుతూ బిసిలను నట్టేట ముంచిన ద్రోమి ముఖ్యమంత్రి జగన్‌రెడ్డిపై అలుపెరిగిన పోరాటం చేయాలని అన్నారు. ఈ సమావేశంలో పచ్చిశ్రీనివాసరావు మల్లు అప్పలరాజు నక్కరాంబాబు దాడి జగన తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ సర్పంచుల సంఘం

5వ పేజీ తరువాయి

చేద్దామని ఎన్నో ఆశలతో ఆశయాలతో సుమారు రెండుసంవత్సరాల క్రితం ఎన్నికై వచ్చిన సర్పంచులు పలు ఇబ్బందులు పడుతున్నారని 73, 74వ రాజ్యాంగ సవరణ చట్టాల ద్వారా సర్పంచులకు రాజ్యాంగబద్ధంగా చట్టబద్ధంగా న్యాయ బద్ధంగా రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వవలసిన నిధులు, విధులు అధికారులను ఇవ్వకపోగా కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన 14, 15వ ఆర్థిక సంఘం నిధులు రూ. 8660 కోట్లను దారి మళ్లించేసుకుని తన సొంత అవసరాలకు రాష్ట్ర ప్రభుత్వం వాడేసుకోవడంతో గ్రామాలు నిర్వీర్యమై పోతున్నాయని ప్రభుత్వంపై మండిపడ్డారు. అలాగే కొత్తగా కేంద్రం నుంచి రావాల్సిన రూ.2020 కోట్ల రూపాయలు రాష్ట్రానికి వచ్చినాయా? ఒకవేళ వస్తే గతంలో రూ. 8660 కోట్లను దారి మళ్లించి వేసినట్లే ఈ డబ్బులను కూడా దారి మళ్లించి మీ సొంత అవసరాలకు వాడుకున్నారా చెప్పాలని డిమాండ్ చేశారు. దారి మళ్లించిన డబ్బును మా సర్పంచులకు తిరిగి ఇవ్వాల్సిందే అని వానపల్లి లక్ష్మీ డిమాండ్ చేశారు.రాష్ట్రంలోని గ్రామ పంచాయితీల విద్యుత్ బిల్లులు క్లాప్ మిత్రాల జీతాలు సర్పంచులు ఏవరూ కట్టవద్దని ఏపీ పంచాయతీరాజ్, ఛాంబర్ రాష్ట్ర అధ్యక్షులు వైవిబి రాజేంద్రప్రసాద్ ఏపీ సర్పంచులు సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు వానలపల్లి ముత్యాలరావులు పిలుపునిచ్చారు. పాత పద్ధతిలోనే గ్రామ పంచాయితీల విద్యుత్ బిల్లులు క్లాప్ మిత్రాలు జీతాలు రాష్ట్ర ప్రభుత్వమే చెల్లించాలని కోరారు. 2.గ్రామ సచివాలయాల పేరుతో ఎమ్మెల్యేలకు ఇస్తున్న 20లక్షల రూపాయలు గ్రామపంచాయితీలోకి ఇచ్చి సర్పంచుల ద్వారానే అభివృద్ధి చేయాలని అన్నారు.గ్రామ పంచాయితీల సర్పంచుల ఆధీనంలోని సచివాలయాలన వాలంటీర్లను తీసుకురావాలి అని ప్రస్తుతం వారు స్వతంత్ర శాఖ ఉద్యోగులుగా గ్రామపంచాయితీలకు సర్పంచులకు సమాంతర వ్యవస్థగా పనిచేస్తున్నారు. ఇది రాజ్యాంగ విరుద్ధం. 73, 74వ రాజ్యాంగ సవరణ చట్టంలో ని ఆర్టికల్ 243జీ 11వ షెడ్యూల్లో గ్రామ సచివాలయాలు సెక్రటరీలు, గ్రామవాలంటీర్లను సర్పంచుల ఆధ్వర్యంలో పనిచేయాలని ఆ 29 శాఖలకు చెందిన సిబ్బందిని నిధులను అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను అమలుచేసే పర్యవేక్షణ అధికారులను మా గ్రామ ప్రభుత్వాలకు సర్పంచులకు ఇస్తూ గ్రామ పంచాయితీ సిబ్బంది గానే వారిని మార్పుచేసి వారికి జీతాలు సెలవులు ఇచ్చే అధికారం కూడా సర్పంచులకు ఇస్తూ ఈ సమాంతర వ్యవస్ధన శాఖ ను రద్దు చేస్తూ తగిన స్పష్టమైన ఆదేశాలను జీవోలను జారీ చేయాలని ఈరాష్ట్ర ప్రభుత్వం నిరంకుశత్వం పాలనతో, రాజ్యాంగ బద్ధంగా ఎన్నికైన సర్పంచుల కంటే తాత్కాలిక ఉద్యోగులయిన వాలంటీర్లకే ఎక్కువ అధికారులు ఉండటం సిగ్గుచేటైన విషయం పంచాయితీరాజ్ అధికారులను సచివాలయాల వాలంటీర్ల వ్యవస్థహైజాక్ చేస్తుంటే చూస్తూ ఊరుకునేది లేదని అన్నారు. 4.జాతీయ ఉపాధి హామీ పథకం కింద వచ్చే కేంద్రం నిధులను ఉపాధి హామీ చట్టం 2006ప్రకారం గతంలో మాదిరే గ్రామ పంచాయితీలకు సర్పంచులకు ఇవ్వాలని కోరారు. 5.సుమారు 1200మైనర్ గ్రామ పంచాయితీలకు గత ప్రభుత్వాలు ఇచ్చిన మాదిరే ఆఫీసులకు ఉచితంగా విద్యుత్ , వీధి దీపాలకు తాగునీటి పథకాలకు గ్రామ పంచాయితీ ఆఫీసులకు ఉచితంగా విద్యుత్ ఇవ్వాలి బిల్లుల కట్ చేసుకోకూడదని పాత బకాయిలుగా విద్యుత్ బిల్లుల్ని రద్దు చేయాలని 6. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంలో 12,918 గ్రామ పంచాయితీలకు పంపించిన 14వ ఆర్థిక సంఘం నిధులు మొత్తం కలిపి రూ. 8660 కోట్ల రూపాలయు మా గ్రామపంచాయితీల సీఎఫ్ఎం ఎస్ అకౌంట్లో కనిపించడం లేదు జీరో చూపిస్తున్నాయి అన్నారు. 7.సర్పంచ్ కన్నా గ్రామ వాలంటీర్లుకు అంగన్వాడి ఆయాలకే గౌరవ వేతనాలు ఎక్కువగా ఇస్తున్నారు. ప్రస్తుతం విపరీతంగా ధరలు నిర్వహణ ఖర్చులు పెరిగిన నేపథ్యంలో గౌరవ వేతనాలు ఇవ్వాలని కోరారు. తదుపరి మొత్తం 12 డిమాండ్లు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరారు. డిమాండ్ల సాధన కోసం రాష్ట్రంలోని సర్పంచులు అందర్నీ రాజకీయాలకుతీతంగా కలుసుకుని ఉద్యమాలు పోరాటాలు ఉదృతం చేస్తామని అన్నారు. ఈ సమావేశంలో చింతకాయల సుజాత ముత్యాలు, ఉమ్మడి విశాఖ జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు దాడి ఎరుకనాయుడు, ఉమ్మడి విశాఖ జిల్లా పంచాయితీ రాజ్ ఛాంబర్ కన్వీనర్ బిర్రు ప్రతాపరెడ్డి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏపీ పంచాయితీరాజ్ ఛాంబర్ బొర్రా నాగరాజు రాజ్ ఛాంబర్ సన్యాసినాయుడు ఉపాధ్యక్షులు ఏపీ సర్పంచుల సంఘం వానపల్లి ముత్యాలరావు, కార్యదర్శి ఏపీ పంచాయితీ రాజ్ ఛాంబర్ చింతకాయల ముత్యాల ఉపాధ్యక్షులు అనెపు రామకృష్ణ నాయుడు, సింగంశెట్టి సుబ్బరామయ్య ఉపాధ్యక్షులు ఏపీ పంచాయితీరాజ్ ఛాంబర్ చుక్కా ధనుంజయ యాదవ్ అధ్యక్షులు చిత్తూరు జిల్లా పంచాయితీరాజ్ చాపల మాసేన రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏపీ సర్పంచ్‌ల సంఘం తదితరులు పాల్గొన్నారు.

## కంచరపాలెం ఓల్డ్ ఐటీఐలో 16న జాబ్ మేళా

ఆరిలోవ, మే 13, ప్రభాతవార్త

కంచరపాలెంలో ఉన్న ఓల్డ్ ఐటీఐ కాలేజీలో ఈ నెల 16 మంగళవారం జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు ఏపీ నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి సాయి కృష్ణ చైతన్య, ఐటీఐ కాలేజీ ప్రిన్సిపాల్ డా. శ్రీకాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. 16వ తేది ఉదయం 9 గంటలకు 3 ప్రముఖ కంపెనీలుతో 150 పోస్టుల భర్తీ కోసం ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నామని నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి తెలిపారు. ఈ జాబ్ మేళాలో ఐటీ కంపెనీలు విన్స్. ఫిన్‌షోల్ తో పాటు యాక్ట్ సైబర్ నెట్ కంపెనీలు పాల్గొంటాయని తెలియజేశారు. విశాఖతో పాటు ఉత్తరాంధ్ర జిల్లాల్లో అర్హులైన నిరుద్యోగ యువతీయువకులు దరఖాస్తు చేసుకోవచ్చని, ట్రైన్, ఇంటర్, డిగ్రీ, బీటెక్, ఐటీఐ పూర్తి చేసిన వారంతా ఇంటర్వ్యూలకు హాజరుకావచ్చునని తెలిపారు. ఎంపికైన అభ్యర్థులకు అర్హతల ఆధారంగా రూ. 10వేల నుండి 20వేల వరకు జీత భత్యాలుంటాయని, విశాఖపట్నం, సెజ్ దువ్వాడలో ఉద్యోగం చేయాల్సి ఉంటుందన్నారు. 18 నుంచి 35 ఏళ్ళ మధ్య వయస్సున్నవారంతా హాజరుకావచ్చనని, మరిన్ని వివరాలకు 9292553352 ఫోన్ నెంబర్‌కు సంప్రదించాలని కోరారు. ఈ క్రింది క్యూఆర్ కోడ్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చునని తెలిపారు.

## ఉత్సవాల్లో అమ్మవారి ఘటాల ప్రాముఖ్యత



**ఘటంలేనిదే అమ్మవారి పండగలేదు**

పాడేరు,మే 13, ప్రభాతవార్త

అశేష భక్తజనకోటి ఆరాధ్య దేవత,మన్య ప్రజల ఇలవేల్పు శ్రీమోదకొండమ్మ అమ్మవారి జాతరలో ఘటాలకు ఒక ప్రత్యేకస్థానం వుంది. ఈ ఘటాలు లేనిదే అమ్మవారి పండగలేదనే చెప్పవచ్చు. అమ్మవారి జాతర మొత్తం ఈ ఘటాలపైనే ఆధార పడి వుంది. ఈ ఘటాలకు ఒక ప్రత్యేక చరిత్ర ఉంది. ఉత్సవాలు జరిగే మూడు రోజులు ఘటాలను ఊరంతా ఊరేగిస్తుంటారు. మంగళవారం జరిగే ఊరేగింపులో ఈ ఘటాలు అత్యంత ప్రాధాన్యత వహిస్తాయి. ఎంతో విశిష్టత కలిగిన ఈ ఘటాలుకు మట్టికుండలనే ఉపయోగిస్తారు. ఈ మట్టికుండలనే ఘటాలుగా తయారు చేసేటప్పుడు కొన్ని నియమాలు పాటిస్తారు. ఈ నియమాల ప్రకారం ఈ మట్టికుండలను మాదిగ డప్పుల శబ్దాల మధ్య మంగళస్నానం చేయిస్తారు. స్నానం అనంతరం మట్టికుండల చుట్టూ పసుపు రాసి వరుస క్రమంలో కుంకుమబొట్టులు పెడతారు. కుండల చుట్టూ వేప, మామిడి ఆకులను తోరణాలుగా కడతారు. ఈ కార్యక్రమం జరుగుతున్నంత సేపు మాదిగ డప్పులు శబ్దాలు తప్పనిసరిగా వుండాలి. ఈ విధంగా జరిగిన తరువాతనే మట్టికుండలు ఘటాలుగా రూపాంతం చెందుతున్నాయి. ఈ ఘటాలను రెండు రకాలుగా విభజించారు. ఒక రకం ఘటాలను తెల్ల ఘటాలుగా, రెండో రకం ఘటాలను నల్ల ఘటాలుగా వ్యవహరిస్తారు. తెల్లఘటంలో బియ్యం, పప్పు, అరటిపండు దక్షణ వేస్తారు. నల్ల ఘటంలో అన్నం మాత్రమే వేస్తారు. వీటిపై మూతలు పెట్టి పసుపు ముద్దను వినాయక ఆకారంలో తయారు చేసి వుంచుతారు. ఈ ఘటాలకు ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. ఈ ఘటాల ఊరేగింపుతో పాటు అమ్మవారి 'ఇత్తడి లోహపు' పాదాలను కూడా ఊరేగిస్తారు. అమ్మవారి ఘటాలు కేవలం మహిళలు మాత్రమే తలపై పెట్టుకొని ఊరేగిస్తారు. ఈ ఘటాలు స్త్రీ మూర్తులకు ప్రతిరూపాలుగా భక్తులు భావిస్తారు. అందుచేతనే వీటిని మహిళలు మాత్రమే తలపై పెట్టుకొని ఊరేగిస్తారు. ఈ ఘటాలను తలపై పెట్టుకొని కొంతమంది స్త్రీల పరిస్థితి ఆశ్చర్యకరంగా ఉంటుంది. ఘటాలను తలపై పెట్టుకునే స్త్రీలు నియమ, నిష్టలు పాటించినట్లయితే మాదిగ డప్పుల శబ్దాలకు వారిపై అమ్మవారు ఆవహిస్తారని చెబుతారు. అటువంటి స్త్రీలను ఎంతమంది పట్టుకున్న వారు ఊగుతునే ఉంటారు.అలాంటి స్త్రీలపై పసుపు నీళ్ల తలపై పోసి గుగ్గిలంతో పొగ వేసి మోఖంపై పెడతారు. దీంతో కొంత వరకూ అమ్మవారి ఆభక్తు రాలినుంచి క్రమేపి తొలగిపోతారని చెబుతారు. అలాగే వీరికి ఎంత పెద్ద శబ్దాలతో డప్పులు వాయించిన సరిపోదు. ఆ శబ్దాలకు లయబద్ధంగా వీరు అడుగు వేస్తారు. అయినప్పటికి తలపై ఉన్న ఘటాలుకు ఎటువంటి నష్టం వాటిల్లకపోవడం ఆశ్చర్యకరమైన విషయం. అందుకే ఈ ఘటాలకు ఈ ఉత్సవాల్లో ఒక ప్రత్యేకతో పాటు ఉత్సవాల్లో ఘటాలను ఎంతో ప్రాముఖ్యత ఉంది.

## కాంగ్రెస్ నేపథ్యం లేని కాంగ్రెసేతర ప్రధానులు ఇద్దరేనంటున్న రాజకీయ పండితులు

5వ పేజీ తరువాయి

సమాజ్ వాదీ జనతీ (ఎస్) అనే పార్టీకు చెందిన నేతలు.

**పేరుకు కాంగ్రెసేతర ప్రధానులేగాని ఈ ఆరుగురూ కాంగ్రెస్ మూలాలున్న నేతలే...**

భారత తొలి కాంగ్రెసేతర ప్రధానమంత్రిగా చరిత్రకెక్కిన తొలి గుజరాతీ ప్రధాని మొరార్జీదేశాయి వాస్తవానికి తన రాజకీయ జీవితంలో అత్యధిక కాలం కాంగ్రెస్ పార్టీలోనే గడిపారు. మొరార్జీ రాజీనామా తర్వాత ప్రధాని పీఠమెక్కిన చరణ్‌సింగ్ రాజకీయాలు కూడా సుదీర్ఘకాలంలో కాంగ్రెస్‌తో ముడిపడి ఉన్నాయి. వీపీ సింగ్ తర్వాత ప్రధాని అయిన మరో ఉత్తర్ ప్రదేశ్ నేత చంద్ర శేఖర్ కూడా తొలుత ప్రజా సోషలిస్టు పార్టీ (పీఎస్పీ)తో రాజకీయ జీవితం ప్రారంభించినా 1964 నుంచి 1975 వరకూ కాంగ్రెస్ పార్టీ రాజ్యసభ సభ్యునిగానే కొనసాగారు. వయసులో చంద్రశేఖర్ కన్నా చిన్న వాడైన వీపి సింగ్ కాంగ్రెస్ తరపున ప్రధానులు ఇందిర, రాజీవ్‌గాంధీ కేబినెట్లలో మంత్రిగా పనిచేయడమేగాక యూపీ కాంగ్రెస్ సీఎంగా కూడా పనిచేశారు. 1996-98 మధ్య కేంద్రంలో రెండేళ్లు జనతాదళ్ నేతలుగా సంకీర్ణ ప్రభుత్వాలకు ప్రధాని హోదాలో నాయకత్వం వహించిన దేవెగౌడ, గుజ్రాల్ కూడా కాంగ్రెస్ పార్టీలో 1960లు, 70 ల్లో కొనసాగిన నాయకులే ఇలా తాజా పరిభాషలో 'జనతా పరివార్' తరపున ఇలా ఆరుగురు తక్కువ కాలం ప్రధాని పదవిలో కొనసాగారు. మళ్లీ ప్రస్తుత బీజేపి ప్రధాని నరేంద్రమోదీ విషయానికి వస్తే కాంగ్రెసేతర పార్టీ ప్రధానిగా అత్యధిక కాలం (ఆరేళ్ల 64 రోజులు) పదవిలో కొనసాగిన అటల్ బిహారీ వాజపేయి రికార్డును మోదీ జీ 2021లో అధిగమించిన విషయం తెలిసిందే. ఈ మే 30న దేశ ప్రధానిగా 9ఏళ్లు పూర్తిచేసుకుని వచ్చే ఏడాది మే నెలాఖరుకు పది సంవత్సరాలు కొనసాగిన ప్రధానమంత్రిగా మన్మోహన్ సింగ్ జీ రికార్డును సమం చేస్తారు. దేశ ప్రధానిగా 9 ఏళ్లు పూర్తిచేసుకుని వచ్చే ఏడాది మే నెలాఖరుకు పది సంవత్సరాలు కొనసాగిన ప్రధాన మంత్రిగా మన్మోహన్ సింగ్ జీ రికార్డును సమం చేస్తారు. దేశంలో ఇప్పటి వరకూ ఆరుగురు కాంగ్రెస్ ప్రధానులు, మరో ఆరుగురు కాంగ్రెస్ నేపథ్యం ఉన్న కాంగ్రెసేతర పార్టీల ప్రదానమంత్రులు ఉంటే, అసలు కాంగ్రెస్ పార్టీతో సంబంధం లేని కాంగ్రెసేతర ప్రధానులు బీజేపీ నేతలైన అటల్ బిహారీ వాజపేయి, నరేంద్రమోదీలు మాత్రమేననేది పైన చెప్పిన రాజకీయ పండితుల అభిప్రాయం.

## రైల్వే టికెట్ మోసాలకు పాల్పడుతున్న దళారులను జైలుకు పంపాలి

5వ పేజీ తరువాయి

కార్యకలాపాలకకు శాశ్వతంగా కట్టడి చేయాలని ఆయన కోరారు.

### మే 13న మొట్టమొదటి రాజ్యసభ సమావేశం

రాజ్యసభ మొట్టమొదటి సమావేశం 1952 సంవత్సరం మే 13న జరిగిందని ఈ తేదీ ప్రత్యేకతను విజయసాయిరెడ్డి గుర్తుచేశారు. రాష్ట్రాలకు ప్రాతినిధ్యం వహించడానికి మరియు జనాదరణ పొందిన లోక్‌సభ ఆమోదించిన ఏదైనా తొందరపాటు చట్టాన్ని నిరోధించడానికి రూపొందించబడిందని అన్నారు. రాజ్యసభ అప్పటినుంచి అసంఖ్యాక ప్రముఖ సభ్యులచే అత్యధిక నాణ్యత గల చర్చలతో కూడిన ఒక ఛాంబర్‌గా పనిచేస్తుందని అన్నారు. కర్ణాటకలో విజయం సాధించిన కాంగ్రెస్ పార్టీకి అభినందనలు తెలిపారు. కర్ణాటక రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించిన కాంగ్రెస్ పార్టీకి అభినందనులు తెలియజేస్తున్నానని విజయసాయిరెడ్డి అన్నారు. ఎన్నికల్లో భాగంగా ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు కృషి చేయాలని ఆయన సూచించారు.

## గాంధీజీ కలలు కన్న స్వరాజ్యం జగనన్నతోనే సాధ్యం అంటున్న ముత్తంశెట్టి

విశాఖపట్నం, మే 13, ప్రభాతవార్త

మొదటిరోజు గడప గడపకు మన కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు పర్యటనలో భాగంగా ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఆర్‌జికె కాలనీలో 03లో (10క్లస్టర్) 480ఇళ్లు గడపగడపకు వెళ్లి ప్రజలకు ఈ నాలుగు ఏళ్లలో వైసీపీ ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు అమలు పాలనపై ప్రజలకు వివరించి ప్రచారం చేయడం జరిగింది. జగన్ మోహన్‌రెడ్డి పరిపాలనపై ప్రజలు అభిప్రాయం అడగగా వాలంటీర్లు సచివాలయం సిబ్బంది ద్వారా లంచం లేకుండా నేరుగా పథకాలు అందించడం ప్రభుత్వ అధికారులు మా వద్దకే రావడం చాలా బాగుందని మరల ముఖ్యమంత్రిగా జగన్ నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా మీరే రావాలని సంతోషంతో వారి అభిప్రాయం చెప్పడం జరిగింది. దుర్గానగర్-1 2లలో దీర్ఘకాలిక సమస్యలు ఏమైనా ఉన్నాయా అని అడగగా ముత్తంశెట్టి దృష్టిలో పెట్టిన దీర్ఘకాలిక సమస్యలు విద్యుత్ స్తంబాలు నిర్మాణం చేపట్టాలని, బ్లాక్ టాప్ రోడ్డు నిర్మాణం చేపట్టాలని, డ్రైనేజీ వ్యవస్థ నిర్మాణం చేపట్టాలని సమస్యలు విన్న త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు అవంతి ఆదేశాలు జారీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ వైసీపీ శ్రేణులు సచివాలయం కన్వీనర్లు గృహ సారథులు ప్రభుత్వ అధికారులు సచివాలయం సిబ్బంది వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్సార్సీపీ జోనల్ ఇన్‌చార్జ్‌లుగా సునీల్‌కుమార్, గౌరి

5వ పేజీ తరువాయి

అనుబంధ విభాగాల సమన్వయకర్త ఎంపీ విజయసాయిరెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. యువజన విభాగం జోనల్ ఇన్చార్జ్ ముత్తంశెట్టి వెంకటశివసాయి సందీప్, మహిళా విభాగం జోనల్ ఇన్చార్జి పీలా వెంకటలక్ష్మిని నియమిస్తూ బుధవారం జారీ చేసిన ఉత్తర్వులను రద్దు చేశామని చెప్పారు.

## పీవీ సురేష్‌పై వైసీపీ సస్పెన్షన్ వేటు

5వ పేజీ తరువాయి

కార్యకర్తల్ని కాదని హెచ్‌పీసీఎల్ వంటి చోట పార్టీకి సంబంధంలేని వారికి లబ్ధి చేకూర్చేలా చేయడంపై ఎప్పటి నుంచో సొంత పార్టీ మనుషులే పార్టీ అధిష్టానానికి ఫిర్యాదు చేశారు. పేద దళితులపై కక్షపూరితంగా వ్యహరించడం పార్టీ కార్యకర్తల్ని హీనంగా చూస్తుందడంపై నేతలు కూడా పీవీ సురేష్ పై ఎప్పటి నుంచో గుర్రుగా ఉన్నారు. ఇటీవల కాలంలో సురేష్ పార్టీకి వ్యతిరేకంగా వ్యవహరిస్తుండడంతో పాటు పార్టీ అధికారిక కార్యరకమాలకు హాజరు కాకపోవడం, పోటీగా సొంత కార్యక్రమాలు నిర్వహించడంపైనా కార్యకర్తల్లోనూ అసంతృప్తి నెలకొంది. దీంతో సురేష్ వ్యవహారాలపై పార్టీ దృష్టి సారించింది. ఇది తీవ్ర చర్చకు దారి తీసింది. ఫలితంగా కార్పొరేటర్ పీవీ సురేష్‌పై వైసీపీ అధిష్టానం సస్పెన్షన్ వేటు వేసింది.

## ఆటోమేటిక్ ఫిట్నెస్ సెంటర్ పనులను త్వరగా పూర్తి చేయాలి

### కమీషనర్ మనీష్ కుమార్ సిన్హా



మాధవధార, మే 13, ప్రభాతవార్త

ఆటోమేటిక్ ఫిట్నెస్ సెంటర్‌ను త్వరతిగాతిన పూర్తీ చేయాలని రవాణా కమీషనర్ మనీష్ కుమార్ సిన్హా తెలిపారు. కమీషనర్ గంభీరంలో నిర్మించబడుచున్న ఆటోమేటిక్ ఫిట్నెస్ సెంటర్‌ను, ఆటోమేటిక్ డ్రైవింగ్ ట్రాక్‌ను సందర్శించారు. ఆటోమేటిక్ ఫిట్నెస్ సెంటర్‌ను పనులను నిర్దేసించిన సమయంలోనే అనగా జూన్ నెలాఖరులోగా పూర్తీ చేయాలని ఆయన తెలిపారు. అలాగే ఆటోమేటిక్ డ్రైవింగ్ ట్రాక్ పనులను కూడా త్వరగా పూర్తీ చేయాలని కాంట్రాక్టర్లకు తెలియజేశారు. అనంతరం సిబ్బందితో మాట్లాడుతూ ఆర్థిక లక్ష్యాలను సాధించాలని, ప్రజలకు పారదర్శికంగా నేరుగా మెరుగైన సేవలు అందించాలని తెలియ జేశారు. అనంతరం మాధవధార ఉప రవాణా కమీషనర్, విశాఖపట్నం వారి కార్యాలయం కూడా సం దర్శించారు. ఈ సందర్శనలో భాగంగా రీజినల్ జాయింట్ ట్రాన్స్‌పోర్టు కమీషనర్ డాక్టర్ వి.సుందర్, ఉపరవాణా కమీషనర్ డాక్టర్ జి.సి.రాజ రత్నం, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు చిత్రలేఖనంపై శిక్షణ

చోడవరం, మే 13, ప్రభాతవార్త



వేసవి శిక్షణ శిబిరంలో విద్యార్థులకు మదర్ థెరిసా జీవిత చరిత్ర కోసం చెప్పడం జరి గింది. రంగులు ఉపయోగించకుండా ప్రకృతిలో దొరికే వస్తువులతో బొమ్మలు ఎలా వేయాలో, కాయగూరలతో బొమ్మలు ఎలా తయారు చేయాలో నేర్పించారు. అనంతరం విద్యార్థులకు ఇండోర్ గేమ్స్‌గా కేరం బోర్డ్ ఆడించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రకృతిలో దొరికే వస్తువులతో బొమ్మలు చేయడం చిత్రలేఖనం మాస్టర్ పేరపు శివ నేర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయం అధికారిణి జి.తిరుమలకుమారి ఆధ్వర్యంలో నిర్వహించారు.

## నగరాలు కులస్తులకు కళ్యాణ మండపం నిర్మాణానికి స్థలం కేటాయించాలి



పీఎం పాలెం, మే 13, ప్రభాతవార్త

విశాఖపట్నం మధురవాడ క్రికెట్ స్టేడియం వద్ద వైఎస్ఆర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి విశాఖపట్నం జిల్లా పరిధిలో నగరాలు కులస్తులు సుమారు రెండు లక్షల మంది ఉన్నారని మాకు ఎక్కడా వివాహాది శుభకార్యాలు చేయుటకు కళ్యాణ మండపాలు లేక అనేక ఇబ్బందులు పడుతున్నామని కావున విశాఖపట్నం జివిఎంసి పరిధిలో మా కులానికి ఒక ఎకరా స్థలం కేటాయించాలని భీమిలి శాసన సభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు సమక్షంలో సింహాచలం దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యులు పిళ్లా కృష్ణమూర్తి పాత్రుడు, వైఎస్సార్ కాంగ్రెసు పార్టీ నాయకులు పిళ్లా సూరిబాబు తదితరులు ముఖ్యమంత్రికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సానుకూలంగా స్పందించారు.

## సీ.బి.ఎస్.ఈ పరీక్షలలో రాణించిన నవోదయ విద్యార్థులు

పీఎం పాలెం, మే 13, ప్రభాతవార్త

సీ.బీ.ఎస్.ఈ బోర్డు ప్రకటించిన పది, పన్నెండో తరగతి ఫలితాలలో కొమ్మాది నవోదయ విద్యార్థులు ఉత్తమ ఫలితాలను సాధించినట్లు ప్రిన్సిపాల్ కె.సంజయ్ తెలిపారు. రెండు తరగతులలోనూ శతశాతం ఉత్తీర్ణత సాధించారని ప్రిన్సిపాల్ తెలిపారు. పన్నెండో తరగతిలో 67 మంది విద్యార్థులు హాజరు కాగా వారిలో 64 మంది విద్యార్థులు ప్రథమశ్రేణిలో ఉత్తీర్ణులయ్యారని, రొంగలి అలేఖ్య 476 మార్కులతో ప్రథమ స్థానాన్ని పొందగా, 474 మార్కులతో డి.సాయివర్షిత ద్వితీయ స్థానాన్ని పొందినట్టు ప్రిన్సిపాల్ చెప్పారు. పదవ తరగతిలో 76 మంది విద్యార్థులు హాజరు కాగా వీరిలో72 మంది ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణులయ్యారు. బి.పూజిత, బి.డి.తేజస్వినిలు 475 మార్కులతో ప్రథమ స్థానాన్ని పొందగా నవ్యగీతిక, దివ్యశ్రీలు 473 మార్కులతో ద్వితీయ స్థానాన్ని పొందినట్టు ప్రిన్సిపాల్ చెప్పారు. ఉత్తమ ఫలితాలను సాధించినందుకు విద్యార్థులను, ఉపాధ్యాయులను ప్రిన్సిపాల్ అభినందించారు.

## నవోదయలో పదకొండో తరగతిలో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం : ప్రిన్సిపాల్ కె.సంజయ్

పీఎం పాలెం, మే 13, ప్రభాతవార్త

కొమ్మాది జవహర్ నవోదయ విద్యాలయలో 2023-24 విద్యా సంవత్సరానికి పదకొండో తరగతిలో ప్రవేశానికి మొదటిసారిగా ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ కే.సంజయ్ తెలిపారు. 2022-23 విద్యాసంవత్సరంలో జిల్లా నుండి ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాల నుండి పదవ తరగతి ఉత్తీ ర్ణులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చునని, అభ్యర్థులు 1-6-2006 నుండి 31-7-2008 మధ్యన జన్మించి ఉండాలని అన్నారు. దరఖాస్తు చేసుకోవడానికి మే 31 చివరి తేదీ కాగా ప్రవేశ పరీక్షను జూలై 22న నిర్వహిస్తారని ప్రిన్సిపాల్ తెలిపారు. పరీక్ష పదవతరగతి స్థాయిలో మెంటల్ ఎబిలిటీ, ఆంగ్లం, గణితం, సైన్సు, సోషల్ స్టడీస్ విభాగంలలో ఆబ్జెక్టివ్ పద్ధతిలో ఓ.ఎంఆర్ విధానంలో నిర్వహిస్తారని, ఆసక్తి కలిగిన అభ్యర్థులు దరఖాస్తులు చేసుకోవాలన్నారు. నవోదయ.జీవి.ఇన్ వెబ్‌సైట్ నుండి వివరాలు పొందవచ్చని ప్రిన్సిపాల్ చెప్పారు.

## ఘనంగా రవిశంకర్ గురూజీ జన్మదినోత్సవం

### ఉచిత వైద్య శిబిరం, పలు సేవా కార్యక్రమాలు

యలమంచిలి, మే 13, ప్రభాతవార్త



ఆర్ట్ ఆఫ్ లివింగ్ వ్యవస్థాపకులు పండిత్ రవిశంకర్ గురూజీ 67వ జన్మదిన ఉత్సవాలు యలమంచిలిలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యల మంచిలి మున్సిపాలిటీ పరిధిలో కొక్కిరాపల్లి రామాలయంలో ఉచిత శ్రీశ్రీ ఆయుర్వేద వైద్య శిబిరం యోగా టీచర్ ఆదారి గంగాధర ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ మజ్జి రామకృష్ణ రవిశంకర్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఆయుర్వేద మెడికల్ క్యాంప్‌ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్ట్ ఆఫ్ లివింగ్ ద్వారా రవిశంకర్ గురూజీ సమాజంలో యువతలో మార్పు తెచ్చేందుకు యోగ మెడిటేషన్ చెడు అలవాట్లకు బానిసలు కాకుండా ప్రపంచవ్యాప్తంగా గల యువకులను తయారు చేయడం లో ముందున్నారని దేశ విదేశాల్లో మంచి మార్పు తీసుకొచ్చారని అన్నారు. గొర్ల వెంకట్ మాట్లాడుతూ మా గ్రామాల్లో కూడా యోగా చెప్పి యువకుల్లో చైతన్యం తీసుకురావాలని, చిన్న వయసులోనే మద్యాని కి బానిసలై జీవితాలు పాడు చేసుకుంటున్నారని అన్నారు. అనంతరం గ్రామంలో శ్రీ శ్రీ ఆయుర్వేదిక్ మందులు పంపిణీ చేశారు. టిడిపి పట్టణ పార్టీ అధ్యక్షులు గొర్లె నానాజీ, మాజీ సర్పంచ్ పారలవతా నర్సింగరావు, మండల మహిళా సహ కన్వీనర్ గొర్లె వరలక్ష్మి, పాముల శ్రీనివాస్ పాల్గొన్నారు.

## నేడు హనుమాన్ జయంతి



యలమంచిలి, మే 13, ప్రభాతవార్త

యలమంచిలి మున్సిపాలిటీ పరిధిలో నేడు హనుమాన్ జయంతి సందర్భంగా తులసి నగర్ సమీపంలో పంటకాలువ దగ్గర గల పంచముఖ ఆంజనేయస్వామి పట్టణంలో సన్యాసమ్మ చెరువు ప్రాంతంలో గల ఆంజనేయస్వామి గుడిలో బస్టాండ్ వద్ద గల ఆంజ నేయస్వామి గుడి వద్ద హనుమాన్ జయంతి సందర్భంగా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. బస్టాండ్ సమీపంలో గల ఆంజనేయ స్వామి గుడి ఆవరణలో హనుమాన్ జయంతి సందర్భంగా భారీ స్థాయిలో అన్న ప్రసాదన కార్యక్రమాలు నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. భక్తులు అత్యధిక సంఖ్యలో ఆంజనేయస్వామి దర్శనం చేసుకునేందుకు వీలుగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని ఆలయ నిర్వాహకులు తెలియజేశారు.

## ది ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగ సెంటర్ ఆధ్వర్యంలో రవిశంకర్ గురూజీ జన్మదిన వేడుకలు

యలమంచిలి, మే 13, ప్రభాతవార్త



యలమంచిలి పట్టణంలో వేద పాఠశాలలో శనివారం రవిశంకర్ గురూజీ జన్మదినం సందర్భంగా ది ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగ సెంటర్ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా యోగ మాస్టర్ మజ్జ రాము మాట్లాడుతూ రవి శంకర్ గురూజీ 67వ జన్మదినం జరుపు కోవడం ఎంతో ఆనందదాయకమని అన్నారు. గురూజీ జన్మదినం పురస్కరించుకొని ఏర్పాటుచేసిన వేసవి యోగ క్లాసుల్లో పాల్గొన్న వారిని, వాళ్లకి కలిగిన అనుభవాలు అడిగి తెలుసుకున్నారు. తద్వారా జీవితాన్ని ఆరోగ్యవంతంగా తయారు చేసుకోవాలని అన్నారు. సుమారు యోగ శిష్య బృందం 50 మందికి పైగా పుట్టినరోజు వేడుకలు జరిపారు. గురూజీ జీవితాన్ని వేల కోట్ల మందికి అంకితం చేశారని, ప్రతి ఒక్కరిలో చిరునవ్వు చూడాలని ఆర్ట్ ఆఫ్ లివింగ్ సంస్థను ప్రారంభించి ఎన్నో వేల మందికి మంచి జీవితాన్ని కలిగించారన్నారు. ఈ వేద పాఠశాల యందు యోగా సెంటర్ ప్రారంభించి 20సం.లు పూర్తి అయ్యాయని గుర్తు చేశారు. అనంతరం గవర్నమెంట్ హాస్పిటల్ యందు రోగులకు బ్రెడ్ పళ్ళు అందజేశారు. ఈ కార్యక్రమంలో రామలింగం, మురళి, సత్య రావు, సుబ్బారెడ్డి, సుబ్బరాజు, సత్యనారాయణ, శ్రీనివాసరావు, రమేష్, మూర్తి, సూరిబాబు, కొండలరావు, లక్ష్మీనారాయణ, ప్రసాదు, మహిళలు, స్కూల్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కోర్టు సముదాయంలో జాతీయ లోక్ అదాలత్



యలమంచిలి, మే 13, ప్రభాతవార్త

యలమంచిలి పట్టణంలో స్థానిక కోర్టు సముదా యంలో యలమంచిలి సీనియర్ సివిల్ జడ్జ్ ఏ.సాయికుమారి సెకండ్ ఏజిఏఫ్ సీఎం ఇన్‌చార్జ్ విజయలక్ష్మి ఆధ్వర్యంలో జాతీయ లోక్ అదాలత్ శనివారం నిర్వహించారు. దీనిలో భాగంగా 1244 కేసులు పరిష్కరించారు. ఈ కార్యక్రమంలో లోక్ అదాలత్ సభ్యులు న్యాయవాదులు కోర్టు సిబ్బంది కక్షిదారులు పాల్గొన్నారు.

## వలస కూలి మృతికి నైతిక బాధ్యత వైసిపిదే

### కుటుంబాన్ని న్యాయం చేస్తానని జిల్లా కలెక్టర్ హామీ -పాడే మోస్తున్న సర్పంచ్ పాండురంగ స్వామి

ముంచంగిపుట్టు, మే 13, ప్రభాతవార్త



ముంచంగిపుట్టు మండలం దారెల పంచాయితీ కోడప్పుడ్ గ్రామానికి చెందిన సింహాద్రి విజయ వాడ ప్రాంతానికి వెళ్లి మొక్కజొన్నకై రోజువారి కూలి కోసం వెళ్లి హఠాత్తుగా మరణించడంతో స్వగ్రామమైన దారెల పంచాయతీ కోడపుట్ గ్రామానికి మృతదేహాన్ని తరలించారు. విషయం తెలుసుకున్న దారేలా సర్పంచ్ పాండురంగ స్వామి కొడాపుట్టు చేరుకొని మృతదేహాన్ని నివాళులర్పించిన అనంతరం సింహాద్రి భౌతికకాన్ని పాడే మోశారు. అనంతరం సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి మాట్లాడుతూ ప్రభుత్వం ఉపాధి కల్పిం చకపోవడంతో గిరిజనులు వలస వెళ్లి కూలి కోసం ప్రాణాలు పోగొట్టుకుంటున్నారని కూలి కోసం వెళ్లి చనిపోయిన వారి పాపం ఈ ప్రభుత్వానికి తగులుతుందని ఈ విషంపై జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్‌తో ఫోన్లో మాట్లాడగా కుటుంబాన్ని ఆదుకునే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని ఏది ఏమైనా రాష్ట్ర ప్రభుత్వ అసమర్ధ పాలన వల్లే ఇటువంటి మరణాలు జరుగుతున్నాయని సింహాద్రి మరణంపై సుమోటోగా కేసు నమోదు చేయాలని సింహాద్రి కుటుంబాన్ని న్యాయం చేసే విధంగా కలెక్టర్ చర్యలు తీసుకోవాలని సింహాద్రి మరణం ప్రభుత్వ అచ్చగానే పరిగణలోకి తీసుకోవాలని కుటుంబాన్ని న్యాయం చేయాలని దారిన సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ లలిత్ గ్రామ పెద్దలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

మానసిక ప్రశాంతత కోసం ఆధ్యాత్మిక చింతన అవసరం

### మేబా గ్రామంలో పంచముఖ ఆంజనేయస్వామి

## విగ్రహ ప్రతిష్ఠోత్సవంలో జెడ్పీ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర



ముంచంగిపుట్టు, మే 13, ప్రభాతవార్త

మానసిక ప్రశాంతత కోసం ఆధ్యాత్మిక చింతన అవసరమని ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర అన్నారు. ముంచంగిపుట్టు మండలం మాకవరం పంచాయితీ మేబా గ్రామంలో శనివారం పంచముఖ ఆంజనేయస్వామి నూతన విగ్రహ ప్రతిష్ఠోత్సవం వేడుకగా నిర్వహించారు. తిరుమల తిరుపతి దేవస్థానం అందించిన విగ్రహ ప్రతిష్ఠోత్సవంలో జల్లిపల్లి సుభద్ర, మూర్తి దంపతులు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ముందుగా విగ్రహ ప్రతిష్ట అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా సుభద్ర మూర్తి దంపతులను ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు సంయుక్తంగా ఘనంగా సత్కరిం చారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ సుభద్ర మాట్లాడుతూ ఈ ఆధ్యాత్మిక కార్యక్రమానికి తనని ఆహ్వానిం చినందుకు గ్రామస్తులందరికీ ముందుగా ధన్యవాదాలు తెలిపారు. పంచముఖ ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠోత్సవంలో తాను పాల్గొనడం ఓ దైవ నిర్ణయంగా పేర్కొన్నారు. ఆధ్యాత్మిక చింతన మనలోనూ, సమాజంలోనూ నూతన మార్పులను తీసుకొస్తుందని, సత్ప్రవర్తనకు మార్గం చూపుతుందని తెలిపారు. సనాతన ధర్మాల సంస్కృతి సాంప్రదాయాలు తెలుసుకోవడం వల్ల చారిత్రక అంశాలు, కుటుంబ విలువలు పెంపొందించేలా ఆధ్యాత్మికత ఉపయోగపడుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సి పి సీనియర్ నాయకులు అరబీరు జగబంధు, సుజన కోట ఎంపీటీసీ సుబ్బలక్ష్మి, వైసిపి నాయకులు దామోదరం, పద్మారావు, సన్యాసి, తిరుపతిరావు, దోడుపుట్టు ఎంపీటీసీ, రఘు, గ్రామ పెద్దలు ఐతన్న, సుగనో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## త్రాగునీటి సౌకర్యం లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న గిరిజన మహిళలు

ముంచంగిపుట్టు, మే 13, ప్రభాతవార్త



మండలంలో గల బంగారు మెట్ట పంచాయితీ కిం చోల్డా గ్రామంలో గత రెండు నెలలుగా త్రాగునీటి సౌకర్యం లేక గిరిజన మహిళలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆరు ఆరు నెలలుగా మంచి నీటి బావి మరమ్మత్తులకు గురి అవ్వడంతో బోరు వేసి హెడ్ బిగించడంలో అసంపూర్తిగా విడిచి పెట్టడంతో గ్రామంలో త్రాగునీటి కష్టాలు తప్పడం లేదని, మహిళలు మఠం భవాని, వంతల, దన్ మొత్తి, సబడా లక్ష్మి, రామాతల్లి, చిలకమ్మాలు తెలిపారు. ఈ విషయంపై శుక్రవారం పాడేరులో స్పందన కార్యక్రమంలో ఫిర్యాదు చేసినట్లు మహిళలు తెలిపారు.

## విద్యుత్‌ఘాతానికి ఇద్దరు చిన్నారులకు గాయాలు



ముంచంగిపుట్టు, మే 13, ప్రభాతవార్త

ముంచంగిపుట్టు మండలం పెద్దగూడ పంచాయితీ జర్రి పడ గ్రామానికి చెందిన కుర్తాడి ప్రసాద్ నాగలక్ష్మి దంపతుల కుమారుడు కుర్తాడి హేమంత్ (7) అదే గ్రామానికి చెందిన గబుడు రామారావు కుమారుడు గబుడు యశ్వంతేజ్ (6) అనే వీరిద్దరూ స్నేహితులతో కలిసి గ్రామంలో గల పండ్ల చెట్టు ఎక్కి పళ్ళు కోస్తున్న క్రమంలో చెట్టు పైన ఉన్న విద్యుత్ తీగలు వీరి చేతికి తాకడంతో వీరిద్దరూ తీవ్ర గాయాలు పాలు కావడంతో చెట్టుపై నుండి కింద పడిపోయారు. ఇది గమనించిన కింద ఉన్న స్నేహితులు కేకలు వేయడంతో గ్రామస్తులు తల్లిదండ్రులు హుటాహుటిన అక్కడికి చేరుకుని తీవ్ర గాయాల పాలన వీరిద్దరిని గ్రామంలోకి తీసుకువచ్చి 108 వాహనానికి ఫోన్ చేశారు. అయితే 108 వాహనం వచ్చేలోపు ఎలాగైనా ఆసుపత్రికి తీసుకువెళ్లాలని ఆత్రుతతో ఆటోలో కొంత దూరం తీసుకురాగా అప్పటికే అక్కడికి చేరుకున్న 108 వాహనంలో బాధితులిద్దరిని స్థానిక సిహెచ్‌సీలో ప్రథమ చికిత్స చేసి మెరుగైన వైద్యం కోసం పాడేరు జిల్లా ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న పెదకూడా పంచాయితీ సర్పంచ్ మండి బాబురావు ఆసుపత్రికి చేరుకొని బాధితులను పరామర్శించి మెరుగైన వైద్యం అందేలా చూడాలని వైద్యులను ఆయన కోరారు. అనంతరం బాధితులని పాడేరు తరలించేందుకు ఏర్పాటు చేయించారు.

## పాలకవర్గ సమావేశం వెంటనే నిర్వహించాలి

### చింతపల్లి, కొయ్యూరు జడ్పిటిసిలు బాలయ్య, నూకరాజు

చింతపల్లి, మే 13, ప్రభాతవార్త



పాడేరు ఐటిడిఏ పాలకవర్గ సమావేశం వెంటనే నిర్వహించాలని చింతపల్లి కొయ్యూరు జడ్పిటిసి సభ్యులు పోతురాజు బాలయ్య, వార నూకరాజులు అన్నారు. సమావేశం నిర్వహించి ఎనిమిది నెలలు కావస్తున్నా నేటికీ పాల కవర్గ సమావేశం నిర్వహించకపోవడం అత్యంత బాధాకరమైన విషయ మన్నారు. మన్య ప్రాంతంలో నెలకొన్న బోయ వాల్మీకులు, బెంతి ఒరియా లను గిరిజన తెగ జాబితాలో చేర్చుతూ ఆంధ్ర ప్రదేశ్ శాసనసభలో తీర్మానం చేయడం, అదేవిధంగా చింతపల్లి, కొయ్యూరు మండలాల సరిహద్దు ప్రాంత మైన సమగిరి, ఎర్రవరం గ్రామాలలో హైడ్రోపవర్ ప్రాజెక్టు నిర్మాణం వంటి సమస్యలపై గిరిజనులలో ఆందోళనలు రేకెత్తిన నేపథ్యంలో పాడేరు ఐటిడిఏ పాలకవర్గంలో చర్చించేందుకు పాలకవర్గ సమావేశం వెంటనే నిర్వహించాలని వారు డిమాండ్ చేశారు. గిరిజనులకు ముప్పు వాటిల్లే హైడ్రోపవర్ ప్రాజెక్టు, బోయ వాల్మీకులు, బెంతి ఒరియలను గిరిజన జాబితాలో చేర్చాలని చేసిన తీర్మానాలకు వ్యతిరేకంగా మన్యంలో జరుగుతున్న ఆందోళనల నేపథ్యంలో ఈ ప్రాంత ప్రజా ప్రతినిధులుగా తాము గిరిజన గ్రామాలలో తిరగలేని పరిస్థితి నెలకొందన్నారు. అదేవిధంగా గిరిజన ప్రాంతంలో పండించే పసుపు పంటకు గిట్టుబాటు ధర కల్పన లేకపోవడంతో పసుపు రైతులు ఆందోళనకు గురవుతున్నారన్నారు. చింతపల్లి మండలంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులు గోల్‌మాల్‌కు కారకులైన ఆ శాఖ అధికారులపై చర్యలపై చర్చించేందుకు పాలకవర్గ సమావేశం కీలకమన్నారు. జిల్లా కలెక్టర్, పాడేరు ఐటిడిఏ అధికారులు చొరవ తీసుకొని వెంటనే పాలకవర్గ సమావేశం ఏర్పాటు చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.

## మోదమాంబ కాలనీలో నేడు హనుమాన్ జయంతి



మాడుగుల, మే 13, ప్రభాతవార్త

మాడుగుల మొదమాంబ కాలనీలో వెంచేసియున్న శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి వారి ఆలయంలో హనుమాన్ జయంతి పురస్కరించుకొని ఈ నెల 14న ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా ఉదయం ప్రత్యేక పూజలు ,సింధూర పూజలు, పాలాభిషేకాలు ఇతర కార్యక్రమాలు నిర్వహించబడునని కాబట్టి పుర ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసా దాలు స్వీకరించవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నారు. అలాగే జగ్గన్న చావిడి వద్ద గల ఆంజనేయ స్వామి వారి ఆలయంలో కూడా హనుమాన్ జయంతి వేడుకలు నిర్వహిస్తున్నట్టు ఆలయ కమిటీ తెలిపింది. వేణుగోపాల స్వామి వారి ఆలయంలో హనుమాన్ చాలీసా పఠనం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు.

## జూన్ 4 నుంచి రాజగోపురం ప్రారంభోత్సవ వేడుకలు



చోడవరం, మే 13, ప్రభాతవార్త

చోడవరం స్వయంభూ శ్రీ విఘ్నేశ్వర స్వామి సన్నిధిలో తూర్పు రాజగోపురం పశ్చిమ గాలి గోపురములు ప్రారంభో త్సవ కార్యక్రమాలు జూన్ 4వ తేదీ నుంచి ఏడవ తేది వరకు నిర్వహించ నున్నారు. మేరకు స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ ఆధ్వర్యం లో జరుగు కలసస్థాపన గోపురములు ప్రారంభోత్సవం కార్యక్రమ కరపత్రాన్ని శనివారం అభివృద్ధి కమిటీ ఛైర్మన్ పి.జయదేవ్‌చే ఆవిష్కరిం చారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఛైర్మన్ నున్న నాగేశ్వరరావు అర్చకులు కొడమంచిలి వెంకట్రావు చలపతిరావు కార్యనిర్వహణాధికారి ఎస్‌వీవి సత్యనారాయణ మూర్తి, ధర్మకర్తలు సువ్వాడ వెంకట విజయలక్ష్మి, జ్యోతుల శ్రీనివాస్ కొణతాల జయలక్ష్మి కొండల, గణపతి మెడికల్ మూర్తి, పూసర్ల సుబ్బ లక్ష్మి, బొడ్డు శ్రీరామూర్తి, వడ్డాది నరసింహమూర్తి పంతులు, ప్రధాన అర్చకులు కొడమంచిలి చలపతి తదితరులు పాల్గొన్నారు. ఈ ఉత్సవాలు జయప్రదం చేయాలని భక్తులకు విజ్ఞప్తి చేశారు.

## బాలికల వసతి గృహంలోనే ఈ ఏడాది నుంచి డిగ్రీ తరగతులు

మాడుగుల, మే 13, ప్రభాతవార్త



మాడుగుల ప్రభుత్వ డిగ్రీ కళాశాల తరగతులు ఈ విద్యా సంవత్సరం నుంచి కొత్తగా నిర్మిం చిన బాలికల వసతి గృహంలో తాత్కాలికంగా నిర్వహించనున్నారు. ఇప్పటివరకు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో షిఫ్ట్ సిస్టంలో ఈ కళాశాల నిర్వహిస్తున్నారు. అయితే వసతి సమస్య కారణంగా విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో కళాశాలకు పక్క భవనాలు నిర్మాణానికి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల ఆధ్వర్యంలో ఇప్పటికే స్థల సేకరణ చేపట్టారు. ప్రస్తుతం జూనియర్ కళాశాల నిర్వహిస్తున్న భవనాలు వెనుకవైపే డిగ్రీ కళాశాల భవనాలు నిర్మాణానికి స్థల సేకరణ చేపట్టారు. అయితే భవనాల నిర్మాణానికి కాస్త సమయం పడుతుంది కాబట్టి అప్పటివరకు వేరే భవనంలో తరగతులు నిర్వహిం చాలని ఉపముఖ్యమంత్రి భావించారు. ప్రస్తుతం బాలికల వసతి గృహం కోసం నిర్మించిన భవనం కలిగి ఉన్న నేపథ్యంలో ఇటీవల భవనాన్ని మంత్రి పరిశీలించి కళా శాల నిర్వహణకు అనుకూలంగా ఉండడంతో ఇక్కడ తాత్కాలికంగా కళాశాల తరగతులు నిర్వహిం చాలని భావించి ఉన్నతాధికారులకు సూచించారు. అలాగే డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ కూడా ఇటీవలే జిల్లా కలెక్టర్కు లేఖ రాశారు. ప్రస్తుతం నిర్వహిస్తున్న జూనియర్ కళాశాల భవనాలు చాలడం లేదని, వరండాలులో తరగతులు నిర్వహిస్తున్నామని, ప్రతికూల వాతావరణంలో ఇబ్బందులు పడుతున్నామని కాబట్టి డిగ్రీ కళాశాలకు ప్రత్యామ్నాయం చూపించాలని కోరారు. దీంతో కలెక్టర్ స్థానిక తహశీల్దార్ రత్నంకు ఆదేశాలు జారీ చేశారు. మరోపక్క ఉప ముఖ్యమంత్రి కూడా తగు సూచనలు చేయడంతో మాడుగుల హైస్కూల్ ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన రెండు ఫ్లోర్లతో వున్న బాలికల వసతి గృహాన్ని తాత్కాల్సిందిగా వినియోగించుకోవాలని నిర్ణయించారు. అయితే ఈ భవనంలో మొదటి ఫ్లోర్ కళాశాలకు వినియోగించుకోవాలని సూచించారు. డిగ్రీ కళాశాలకు పక్కా భవనాలు నిర్మించే వరకు గాని, బాలికల వసతి గృహం నిర్వహణ ప్రారంభమైన వరకు గాని ఈ కళాశాల ఇక్కడే నిర్వహించాలని భావిస్తున్నారు. ఈ మేరకు మాడుగుల ఎంపిపి వి రామదార్మజ శనివారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి డిగ్రీ కళాశాల తరగతులు ఈ విద్యా సంవత్సరం నుంచి తాత్కాలిక భవనంలో నిర్వహించనున్నట్టు తెలిపారు. ఈ భవనంలో ఇటీవలే కోవిడ్ సెంటర్లు కూడా నిర్వహించారు. 2023 24సం. నుంచి నూతన అడ్మిషన్లు ఈ భవనం నుంచే ప్రారంభమవుతాయని కాబట్టి డిగ్రీలు చేరే విద్యార్థులు ఇక్కడ నుంచే అడ్మిషన్లు పొందాలని చెప్పారు. డిగ్రీ కళాశాలకు పక్క భవనాల నిర్మాణానికి ఉపముఖ్యమంత్రి తగు చర్యలు చేపట్టారని ఆయన అన్నారు. ఈ విషయంలో ఎప్పటికప్పుడు ఒక చొరవ చూపిస్తున్న మంత్రికి ఆయన ధన్యవాదాలు తెలిపారు.

## సంక్షేమానికి మారుపేరు ముఖ్యమంత్రి జగన్ : ప్రభుత్వ విప్ ధర్మశ్రీ



చోడవరం, మే 13, ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సంక్షేమానికి మారుపేరని రాష్ట్ర ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ అన్నారు. నిరంతరం ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి గురించే ఆయన ఆలోచన చేస్తూ ఉంటారని ఆ దిశగా పాలన ముందుకు సాగుతుందని చెప్పారు. శని వారం చోడవరం నియోజక వర్గ పరిధిలో గల బుచ్చయ్యపేట మండలం దిబ్బిడి సచివాలయ పరిధిలో గల చిన్నప్పనపాలెం గ్రామంలో నిర్వహిం చిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రజల సమస్యలను అడిగి తెలుసు కుని వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని అధికారులను కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ముఖ్యమంత్రి పాలన సంక్షేమ బాటలో పయనిస్తూ అర్హులైన ప్రతి ఒక్కరికి సహకారం అందిస్తు న్నారని కాబట్టి ప్రతి ఒక్కరు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన లబ్ధిదారులందరూ సద్వినియో గపరు చుకోవాలని కోరారు. అలాగే అర్హులైన వారు ఎవరైనా ఉంటే వారికి కూడా సంక్షేమ పథకాలు అందజేయడం జరుగుతుందని చెప్పారు. ఈ సందర్భంగా ప్రభుత్వ అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు వివరిస్తూ రానున్న రోజుల్లో మరిన్ని సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు అందు బాటులోకి రావాలంటే మరల జగనన్న ముఖ్యమంత్రి కావాలని అందుకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి ప్రతి ఒక్కరూ అండగా నిలవాలని కోరారు. అలాగే గ్రామాలలో మంచినీరు విద్యుత్తు రహదారులు వంటి కనీస మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కృషి జరుగుతుందని అవసరమైన చోట్ల నిధులు మంజూరు చేయడం జరుగుతుందని ఆయన చెప్పారు. బుచ్చయ్యపేట జడ్పిటిసి దొండ రాంబాబు ఇతర ప్రజాప్రతి నిధులు, పార్టీ నాయకులు, అధికారులు పాల్గొన్నారు. సందర్భంగా ఎమ్మెల్యేను సత్కరించారు.

## విజయఆంజనేయ స్వామి దర్శించుకున్న మంత్రి బూడి



మాడుగుల, మే 13, ప్రభాతవార్త

మాడుగుల గాంధీ పార్క్ వద్ద గల శ్రీ విజయ ఆంజనేయ స్వామి వారిని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు శని వారం దర్శించుకున్నారు. ఈనెల 14న ఈ ఆలయంలో హను మాన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించనున్న నేపథ్యంలో నిర్వాహక ప్రతినిధి నాగోజి శ్రీనివాసరావు ఆహ్వానం మేరకు మంత్రి ముందుగా స్వామివారిని దర్శించుకున్నారు ఈ సందర్భం గా హనుమాన్ జయంతి వేడుకలు ఏర్పాట్ల గురించి చర్చించారు.

## నేడు వాడవాడలో హనుమాన్ జయంతి వేడుకలు



మాడుగుల, మే 13, ప్రభాతవార్త

శ్రీ హనుమాన్ జయంతి వేడుకలు ఆదివారం వాడవాడలో నిర్వ హించేందుకు ఏర్పాటు చేశారు. మాడుగులతో పాటు మండలంలో గల అనే గ్రామాల్లో ఈ వేడుకలు నిర్వహిస్తున్నారు. సుమారుగా అన్ని గ్రామాలలో కూడా హనుమాన్ దేవాలయాలు నిర్మించారు. ఆయచోట్ల జయంతి వేడుకలు నిర్వహించనున్నారు. దానిలో భాగంగా మాడుగుల గాంధీ పార్క్ వద్ద వేంచేసియున్న శ్రీ విజయ ఆంజనేయ స్వామి వారి ఆలయంలో కూడా జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఉదయం స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు సింధూర అర్చన వంటి కార్యక్రమాలు చేపడతారు. ఇదే సమయంలో గాజువాక మారుతి భక్తి రంజని బృందంచే 108 సార్లు హనుమాన్ చాలీసా సంకీర్తన కార్యక్రమం నిర్వహిస్తారు. ఈ సమయం లో భక్తులు తమలపాకులపై సింధూరం నువ్వుల నూనెతో కూడిన మిశ్రమంతో శ్రీరామ అని రాసి స్వామివారి పాదాలు వద్ద నివేదిస్తారు. ఈ అవకాశాన్ని భక్తులందరూ సద్వినియోగపరచుకోవాలని నిర్వా హక ప్రతినిధి నాగోజి శ్రీనివాసరావు కోరుతున్నారు. అలాగే సాయంత్రం శ్రీ మోదమాంబ బృందంచే కోలాటం ప్రదర్శన, రాత్రి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. కాబట్టి ఈ ఉత్సవాలు జయ ప్రదం చేయాలని కోరుతున్నారు. అలాగే మాడుగుల జగ్గన్న చావిడి, అర్బన్ కాలని, మొదమాంబ కాలనీ లలో కూడా హనుమాన్ జయంతి వేడుకలు నిర్వహిస్తున్నారు. మండలంలో ఎంకోడూరు, కాశీపురం, సురవరం, జంపేన, గాదిరాయి, ఒమ్మలి, కింతలి, జేడీపేట, ఎం కోటపాడు, కే జే పురం, ముకుం దపురం, వీరవిల్లి, వడ్డాది గ్రామంలో ఈ వేడుకలు నిర్వహించనున్నారు.

## జిల్లా స్థాయిలో టెన్త్ ఫస్ట్ వచ్చిన విద్యార్థినిని అభినందించిన డిప్యూటీ సీఎం

మాడుగుల, మే13, ప్రభాతవార్త

ఏపీ.ఆర్.ఎస్.అచ్యుతపురం రెసిడెన్షియల్ స్కూల్లో పదో తరగతి పరీక్ష ఫలితాల్లో జిల్లాలోనే ప్రథమ శ్రేణి ఉత్తీర్ణతతో కే.హేమశ్రీ(594) మార్కులు సాధించిన సందర్భంగా ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు శనివారం సాయంత్రం కే.హేమశ్రీని అభినందించి ఘనంగా సత్కరించారు. మరింత ఉన్నత చదువులు చదవాలని ఆశీర్వదించారు. ఈ మేరకు వారు శనివారం మంత్రిని మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థిని తల్లిదండ్రులు కామిరెడ్డి శ్రీనివాస్, గోవిందమ్మల ఆశలు నెరవేర్చాలని మంత్రి సూచించారు.



# ఆ గ్రామానికి వెళ్లాలంటే నరకమే..!

**– గతుకుల రోడ్డుతో ప్రజలకు ఇబ్బందులు**



**దత్తిరాజేరు, మే 13 ప్రభాతవార్త :** మండలంలోని పాచలవలస గ్రామానికి తారు రోడ్డు మరమ్మతులకు గురైంది. సుమారు 10 సంవత్సరాలు కావస్తున్న అధికారులు ఎవరూ పట్టించుకోక పోవడంతో గ్రామస్తులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వాహనదారులు రోడ్డు మీద ప్రయాణించాలంటే భయంగా ఉందని గోతులు వల్ల ఎప్పుడు ఏ ప్రమాదం సంభవిస్తోందన్న ఆందోళనకు గురవుతున్నారు పాదచారులు, వాహన చోదకులు. అధికారులు, ప్రజాప్రతినిధులు గాని కారు మీద ఎవరు వచ్చినా బోనెట్ ఇంజన్‌కు రోడ్డుతగలడంతో ప్రమాదం జరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని వాహన దారులు అంటున్నారు. గతంలో నాలుగు కార్లుకు బోనెట్ ఇంజన్‌కు రోడ్డుతగిలి దెబ్బతిన్నాదన్నారు. అలాగే నాలుగైదు ఆటో పడి దెబ్బతిన్నాయని గ్రామస్తులు తెలిపారు. వచ్చే వర్షాకాలంలో గతుకుల్లో నీరు ఎక్కువగా చేరడంతో ప్రజలు బయటకు వెళ్లాలన్నా, స్కూల్‌కి, కాలేజీలకి విద్యార్థులు చదువుకోడానికి వెళ్లాలంటే నరకయాతన పడుతున్నారని అక్కడ ప్రజలు అంటున్నారు. రైతులు పండించే సరుకులు బయటకు అమ్ముకోవాలన్న ఏ సరుకులు తీసుకురావాలన్న రోడ్డుమీద ఎప్పుడు ఏ ప్రమాదం సంభవిస్తుందిని.భయాందోళన గురవుతున్నారు ఆటోతో ప్రయాణించేటప్పుడు గతకలవల్ల ఆటో అటు ఇటు ఒరిగిపోవడంతో. ఆటోలు కూర్చున్న ప్రయాణికులు ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని ప్రయాణీస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించి మా గ్రామానికి తారురోడ్డు మంజూరు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# జీవో నెంబర్-1 కొట్టివేత ప్రజాస్వామ్య విజయం

**– హైకోర్టు తీర్పుపై బొబ్బిలి నియోజకవర్గం టీడీపీ ఇన్‌ఛార్జ్ బేబీనాయన హర్షం**



**రామభద్రపురం, మే 13 ప్రభాతవార్త :** ఆర్టికల్ 19కి జీవో నెంబర్ 1 విరుద్ధం అంటూ హైకోర్టు కొట్టి వేయడం ప్రజాస్వామ్య విజయంగా భావిస్తున్నామని బొబ్బిలి నియోజక వర్గ టీడీపీ ఇన్‌ఛార్జి బేబీ నాయన హర్షం వ్యక్తం చేశారు. వైస్సార్ పార్టీ జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయిన నాటి నుంచి నేటి వరకు వారు చేసిన తప్పులకు హైకోర్టు ఇప్పుడు చెంప దెబ్బ కొట్టిందన్నారు. ప్రభుత్వ కాలమంతా రైతులకు నిట్టూర్పు యువతకు నిరాశ, ఉద్యోగస్తులకు ఇక్కట్లు నేటికీ పడుతున్నారన్నారు. బ్రిటిష్ వారి కాలంలో కూడా ఇలాంటి జీవోలు లేవు అందరికి అతి కష్టం, నిరంకుశతత్వంతో కూడిన పాలనతో ప్రజలను హింస పెడుతున్నారన్నారు. ఈ నేపథ్యంలో ప్రజలందరు తెలుగుదేశం పార్టీని అధికారం లోనికి తేవాలని రాష్ట్ర ముఖ్యమంత్రిగా చంద్రబాబుని చేయాలని కోరుతున్నారు. ఈరోజు రామభద్రపురం మండలం తెలుగుదేశం కార్యాలయంలో ఈ విషయాన్ని వెల్లడించారు. ఇతనితో రాష్ట్ర టీడీపీ కార్యదర్శి, శ్రీకాకుళం జిల్లా పరిశీలకులు చింతల రామకృష్ణ, మండల స్థాయి నాయకులు పాల్గొన్నారు.

# కార్మికులు ఉద్యోగులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి



**సాలూరు, మే 13 ప్రభాతవార్త :** రాష్ట్రంలో వైఎస్ఆర్ పార్టీ అధినేత వైయస్ జగన్ ఎన్నికల ముందు అధికారంలో రావడానికి అన్ని వర్గాల కార్మికులు, ఉద్యోగులకు ఇచ్చిన హామీలన్నీ వెంటనే నెరవేర్చాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు ఎన్.వై. నాయుడు డిమాండ్ చేశారు. శనివారం ఉదయం ఆయన ఆధ్వర్యంలో మండలంలో ఉన్న కురుకుట్టి గ్రామంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అంగన్వాడి, ఆశా, ఎం.డి.ఎం. స్కీం వర్కర్లందరీ పర్మినెంట్ చేయాలన్నారు. అంతేకాకుండా సుప్రీంకోర్టు తీర్పు అమలు చేసే విధంగా ప్రభుత్వం కనీస వేతనం 20 వేలు చేయాలని కోరారు. రిటైర్మెంట్ అమలు చేస్తున్నందున ఫెన్షన్ గా సగం జీవితం ఇవ్వాలని, అన్ని వర్గాల కార్మికులకు సంక్షేమ పథకాలు కత్తిరింపులు లేకుండా ఇవ్వాలని డిమాండ్ చేశారు. సిఐటియు మండల నాయకులు శశికళ, పుష్ప, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

# సిబిఎస్ఇ పదోతరగతి ఫలితాల్లో డిఏవి విద్యార్థుల ప్రతిభ



**రాజాం, మే 13, ప్రభాతవార్త :** సీబీఎస్ఈ 10వ తరగతి ఫలితాల్లో రాజాం జిఎంఆర్ డిఏవి పబ్లిక్ స్కూల్ విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించారు. శతశాతం ఉత్తీర్ణత సాధించడంతో పాఠశాల ప్రధానోపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు. పాఠశాలకు చెందిన పి. వైష్ణవి 500 మార్కులకు గాను 483 మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలిచింది. మొత్తం 75 మంది విద్యార్థుల పరీక్ష రాయగా అందరూ ఉత్తీర్ణత సాధించినట్లు తెలియ చేశారు. 90 శాతం నుండి 100 శాతం లోపు 20 మంది, 80 శాతం నుండి 90 శాతం 19 మంది, 70 నుండి 8 0శాతం 18 మంది, 60 నుండి 70 శాతం 13 మంది, 50 నుండి 60 శాతం నలుగురు, 50 శాతం లోపు ఒక్కరు ఉత్తీర్ణత సాధించినట్లు పాఠశాల యాజమాన్యం తెలియపరిచింది. విద్యార్థులు మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించినందుకు కృషి చేసిన ఉపాధ్యాయులకు, సిబ్బందికి పాఠశాల ప్రధానాచార్యులు జి.విజయ్ కుమార్ అభినందనలు తెలిపారు. ఈ విజయంపై విద్యార్థి తల్లిదండ్రులు పాఠశాల యాజమాన్యంపై హర్షం వ్యక్తం చేశారు.

# బాక్సింగ్ క్రీడాశిక్షణా శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**– డిఎస్‌డిఓ రామ్‌గోపాల్**



**నెల్లిమర్ల, మే 13 ప్రభాతవార్త :** వేసవి క్రీడా శిక్షణా శిబిరాల్లో భాగంగా నెల్లిమర్ల ఫుట్ బాల్ మైదానంలో ఏర్పాటు చేసిన బాక్సింగ్ క్రీడా శిక్షణా శిబిరాన్ని క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని ఇన్‌చార్జ్ డిఎస్‌డిఓ, సెట్విజ్ సిఇఓ రామ్‌గోపాల్ అన్నారు. ఫుట్‌బాల్ ఫుట్‌బాల్ మైదానంలో శనివారం బాక్సింగ్ క్రీడా శిక్షణా శిబిరాన్ని ఆయన లాంఛనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు వేసవి శలవులను సద్వినియోగం చేసుకునేందుకు ఆసక్తి ఉన్న ఆటలపై శిక్షణా శిబిరాలను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ప్రతి ఒక్కరు శిక్షణాశిబిరాలను సద్వినియోగం చేసుకుని నైపుణ్యాన్ని పెంచుకోవాలని ఆయన సూచించారు. నెల రోజుల పాటు ఈ శిబిరం కొనసాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాక్సింగ్ కోచ్ సీతారామాంజనేయులు, శిక్షణా శిబిరం కోచ్ టైగర్ మహేష్, క్రీడాకారులు పాల్గొన్నారు.

# జిల్లా నెహ్రూ యువ కేంద్ర వార్షిక తనిఖీ చేసిన రాష్ట్ర పథక సంచాలకులు




**విజయనగరం, మే13 (ప్రభాత వార్త) :** భారత ప్రభుత్వం యువజన వ్యవహారాలు, క్రీడలు మంత్రిత్వశాఖ నెహ్రూ యువ కేంద్ర సంఘటన్ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పథక సంచాలకులు ఎ.వి.విజయరావు విజయనగరం జిల్లా నెహ్రూ యువ కేంద్ర వార్షిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా క్యాచ్ ది రైన్ మూడవ విడత పోస్టర్స్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్త జీవకోటికి నీరే ప్రాణాధారమని, నీరు ఎక్కడ ఉంటే అక్కడ ఆహ్లాదం వెల్లివిరుస్తుందన్నారు. పల్లెకైనా, నగరానికైనా నీటి వనరులు ఎంతో అవసరమన్నారు. అభివృద్ధి విస్తరణకు కూడా నీరే ప్రధానమని పేర్కొన్నారు. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా నీటి అవసరం పెరుగుతోందని, ప్రపంచవ్యాప్తంగా జనాభా అనూహ్యంగా అధికమవుతోందన్నారు. రానున్న కాలంలో నీటి డిమాండ్ భారీగా ఉండే సూచనలున్నాయని ఎన్.వై.కె.ఎస్. రాష్ట్ర పథక సంచాలకులు ఎ.వి.విజయరావు అన్నారు. అనంతరం ఎన్.వై.కె విజయనగరం రికార్డులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కార్యాలయం ఘనంకాధికారి, కార్యక్రమ సహాయకులు, వి.పృథ్వి, ఎన్.వై.కె.వాలంటీర్లు పాల్గొన్నారు.

# జాతీయ లోక్ అదాలత్‌లో కేసులు పరిష్కారం



**పార్వతీపురం, మే 13 ప్రభాతవార్త :** జాతీయ లోక్ అదాలత్ నిర్వహించడం ద్వారా కేసుల సత్వర పరిష్కారానికి ఇరుపక్షాల అంగీకారంతో 1674 కేసులు పరిష్కరించినట్లు రెండవ అదనపు జిల్లా న్యాయమూర్తి ఎస్.దామోదరరావు తెలిపారు. శనివారం నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రాజీ మార్గం ఒక్కటే ఉందని, అందువల్ల కేసుల పరిష్కారం కోసం అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. చిన్న పాటి కేసులు సైతం రాజీ కావడం వల్ల కోర్టుల చుట్టూ తిరిగే వృధా, వ్యయ ప్రయాసల నుండి విముక్తి కలుగుతుందని తెలియచేశారు. జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమం నిర్వహణలో భాగంగా శనివారం పార్వతీపురం మన్యం జిల్లా కోర్టు ప్రాంగణంలో జాతీయ లోక్ అదాలత్ ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వాది, ప్రతివాదులతో చర్చలు జరిపి రాజీ చేసి 1674 కేసులు పరిష్కరించామని తెలిపారు. ఇందులో భాగంగా మోటార్ వాహనాల యాక్సిడెంట్ కేసులు 11, సివిల్ కేసులు 12, క్రిమినల్ కేసులు 1590 కేసులు పరిష్కారం చేశామని, మోటారు యాక్సిడెంట్ కేసుల్లో అపరాధ రుసుము 16 లక్షల రూపాయలు, సివిల్ కేసుల్లో అపరాధ రుసుం 25 లక్షల రూపాయలు, క్రిమినల్ కేసు లో అపరాధ రుసుం నాలుగు లక్షలు రూపాయలు వసూలు చేసినట్లు జిల్లా న్యాయమూర్తి తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి జి.యజ్ఞ నారాయణ, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి డి.సౌజన్య, బార్ కౌన్సిల్ ప్రెసిడెంట్ ఎన్.శ్రీనివాస రావు, సీనియర్ న్యాయవాదులు, బ్యాంకు అధికారులు, కచ్చిదారులు పాల్గొన్నారు.

# పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**– ఎమ్మెల్యే కడుబండి**



**వేపాడ, మే 13 ప్రభాతవార్త :** పేద ప్రజల సంక్షేమం కోసమే సీఎం జగన్మోహన్ రెడ్డి నిరంతరం శ్రమిస్తున్నారని దీనిలో భాగంగానే నవరత్నాలు వంటి మహోన్నత పథకాలను అమలు చేసి అందిస్తున్నారని శృంగవరపుకోట ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు తెలిపారు. శనివారం వల్లంపూడి సచివాలయం పరిధిలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రతి గడపకు వెళ్లి లబ్ధిదారుల తలుపు తట్టి మరీ వారినీ ఆప్యాయంగా పలకరించి మన ప్రభుత్వం ఈ మూడేళ్ల కాలంలో అందిస్తున్న సంక్షేమ ఫలాలను నేరుగా వారికి వివరించి వారు పొందుతున్న లబ్ధిని గుర్తుచేస్తూ మరొకసారి వైఎస్ఆర్‌సిపి పార్టీని గెలిపించాలని అభ్యర్థించారు. ఆనాడు ప్రజా సంకల్ప పాదయాత్రలో ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు గడిచిన మూడేళ్ల కాలంలో కరోనా వంటి విపత్కర పరిస్థితులను ఎదుర్కొంటూ సంక్షేమ పథకాలు అందజేసిన చరిత్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌కే దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి ఛైర్మన్ మూకల కస్తూరి, ఎంపిపి దొగ్గ సత్య వంతుడు, జెడ్పీటిసి శానపతి అప్పారావు, వేపాడ మండల పార్టీ అధ్యక్షులు మమ్ములూరి జగన్నాథం,వైస్ ఎంపీపీ అడపా ఈశ్వరరావు,స్థానిక సర్పంచ్ రుద్రజిలి,రుద్ర వెంకటరావు,ఎంపిటిసి సేనాపతి లక్ష్మి, ఈశ్వరరావు, వావిలపాడు బీల సతీష్, ఆకుల సీతంపేట కేదారి బంగారయ్య, ఎక్స్ కోపరేటివ్ ప్రెసిడెంట్ శ్రీరామమూర్తి, బానాది సర్పంచ్ కర్రి యశోద, బల్లంకి బొడ్డు శ్రీను, ముత్యాల నాయుడు సర్పంచులు, ఎం.పి.టి.సిలు, మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

# లోక్ అదాలత్‌తో సత్వర న్యాయం



**బొబ్బిలి, మే 13 ప్రభాతవార్త :** లోక్ ఆదాలత్‌తో సత్యర న్యాయం జరుగుతుందని బొబ్బిలి కోర్టు సీనియర్ సివిల్ జడ్జి టి.వాసుదేవ రావు, పి.మురళీకృష్ణ వెల్లడించారు. శనివారం జాతీయ లోక్‌ఆదాలత్ కార్యక్రమం నిర్వహించారు. నేడు మొత్తం కేసులు 1447 కేసులు పరిస్కరించామని తెలియజేసారు. లోక్‌అదాలత్‌తో సత్వరన్యాయమే గాక సమయం , ఆర్థికంగా వెసులుబాటు కలుగుతుందని అన్నారు.5,40,000రూపాయులు,3854900రూపాయులు కొన్ని కేసులలో జరిమాన విధించడం అయిందని తెలియజేసారు.ప్రిన్సిపల్‌జూనియర్ సివిల్ జడ్జి ఎం సరోజినమ్మ, పెంటజగన్నాదం ,న్యాయవ్యాది మెంబర్లుగా వ్యవహారించారు. మూడోబెంచికి అడిసినల్ జూనియర్ సివిల్ జడ్జి జే.సౌమ్య జోషఫ్‌ఫైన్, సిహెచ్‌ఎల్‌వి ప్రస్నకుమార్, న్యాయవాదులు పాల్గొన్నారు.

# గంజాయి అక్రమ రవాణాపై గట్టి నిఘా : ఎస్ఐ



**శృంగవరపుకోట, మే 13 ప్రభాతవార్త :** గంజాయి అక్రమ రవాణాపై గట్టి నిఘా ఉంచామని ఎస్.ఐ తారకేశ్వర రావు తెలిపారు. అరుకు ఏజెన్సీ ప్రాంతం నుంచి గంజాయి అక్రమ రవాణా జరగకుండా ఏజెన్సీ ముఖ ద్వారమైన బొడ్డవరలో ఏర్పాటు చేసిన పోలీసు చెక్‌పోస్టు వద్ద గట్టి నిఘా ఉంచామని విస్తృతంగా వాహనాలు తనిఖీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. మోటారు సైకిల్‌తో పాటు ఆఖరికి ఆర్టీసీ బస్సులలో కూడా విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నామన్నారు. రాత్రి వేళల్లో కూడా పెట్రింగ్ నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇటీవల అరుకు ఏజెన్సీ ప్రాంతం నుంచి వస్తున్న వాహనాల తనిఖీల్లో భారీగా గంజాయి పట్టుబడుతుందని అందువల్ల బొడ్డవర పోలీసు చెక్‌పోస్ట్ వద్ద సిబ్బందిని అప్రమత్తం చేశామని తెలిపారు. గంజాయి అక్రమ రవాణాను అడ్డుకుంటామని ఎస్.ఐ తారకేశ్వరరావు తెలిపారు.

**జగనన్న కాలనీ రోడ్ల బిల్లులు అందక**

# గగ్గోలు పెడుతున్న గుత్తేదారులు

**– ఉప ముఖ్యమంత్రి రాజన్న దొరకు ఫిర్యాదు**



**పాచిపెంట, మే 13 ప్రభాతవార్త :** జగనన్న కాలనీతో వందలాది మంది గూడు లేని పేదలు లబ్ధి పొందినప్పటికీ కాలనీ అభివృద్ధి చేసిన (చదును చేసి రోడ్డులు పనులు) గుత్తేదార్లుకు బిల్లులు అందక గగ్గోలు పెడుతున్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి గూడులేని పేదలకు నీడ కల్పించేందుకు వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసి ఇల్లులు నిర్మాణం చేపడుతున్నారు. ముందు కాలనీలో రోడ్ల వేసి చదును చేసి చుట్టూ రాళ్ల పాతి కాలువలు త్రవ్వి అభివృద్ధి చేసిన గుత్తేదారులకు రెండేళ్లు దాటినా ప్రభుత్వం బిల్లులు చెల్లించక పోవడంతో వారు కార్యాలయాలు చుట్టు తిరుగుతూ ఇబ్బందులకు గురవుతున్నారు. సంవత్సరాలు గడుస్తున్నా బిల్లులు చెల్లించక పోవడంతో గుత్తేదారులు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పీడిక రాజన్న దొరకు ఇటీవల పిర్యాదు చేసారు. ఆయన స్పందించి జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తానన్నారు.జాప్యం కావడంతో గుత్తేదారులు అప్పుల పాలవుతున్నామని తెలిపారు. ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి వెంటనే బిల్లులు చెల్లించాలని కోరారు.

**ఎల్.కోట శాఖా గ్రంథాలయంలో**

# వేసవి విజ్ఞాన తరగతులు నిర్వహణ



**లక్కవరపుకోట, మే 13 ప్రభాతవార్త :** మండల కేంద్రంలో గల ప్రభుత్వ శాఖ గ్రంథాలయంలో నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన తరగతులలో భాగంగా ఆదివారం విద్యార్థులచే నీతి కథలు చదివించడంతో పాటు నీతి కథలు చదవడం వల్ల పిల్లల్లో నైతిక విలువలు పెంచడం జరుగుతుందని గ్రంథాలయ అధికారి డి.శ్రీధర్ తెలిపారు. ఈ వేసవి విజ్ఞాన తరగతులలో నిపుణులచే విద్యార్థుల్లో సృజనాత్మకత శక్తి పెంచే శిక్షణలు ఇప్పించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.

పార్వతీపురం మన్యం
విజయనగరం
వార్త
25 Glorious years
ఆదివారం, 14 మే 2023

# విజయనగరం కోటలో యోగోత్సవం

**అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రత్యేక సాధన**





**విజయనగరం, మే13 (ప్రభాత వార్త) :** సామరస్య జీవన విధానంలో యోగా ప్రాముఖ్యతను, ఆవశ్యకతను తెలియజేస్తూ.. విస్తృత ప్రచారం కల్పించడమే లక్ష్యంగా ఆయుష్ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో మొరార్జీ దేశాయ్ నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ యోగా, గీతం విశ్వవిద్యాలయం సౌజన్యంతో శనివారం ఉదయం విజయనగరం కోటలో యోగోత్సవం నిర్వహించారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని 100 రోజుల కౌంట్ డౌన్ ప్రక్రియలో భాగంగా చారిత్రాత్మక కట్టడమైన విజయనగరం కోటలో చేపట్టిన ప్రత్యేక కార్యక్రమంలో జిల్లాలోని పలు సంస్థలు, ప్రభుత్వ విభాగాల నుంచి పాఠశాలల నుంచి సుమారు 1,000 మంది పాల్గొని యోగ గురువుల సమక్షంలో ప్రత్యేక సాధన చేశారు. ఇంకా 39 రోజులు ఉన్న నేపథ్యంలో యోగా ఫర్ హార్మోనియస్ లివింగ్ థీమ్‌తో చేపట్టిన కార్యక్రమానికి స్థానిక ప్రజల నుంచి మంచి స్పందన లభించింది. ఈ సందర్భంగా గీతం యూనివర్సిటీ అప్లైయిడ్ సైకాలజీ విభాగాధిపతి, ప్రొఫెసర్ కె.సునీత మాట్లాడుతూ యోగా ప్రాశస్త్యాన్ని, ప్రయోజనాలను వివరించారు. శారీరకంగా, మానసికంగా ధృడంగా తయారయ్యేందుకు యోగా ఎంతగానో దోహదపడుతోందని పేర్కొన్నారు. యోగాను ప్రజలకు మరింత చేరువ చేసేందుకు ఏటా జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని నిర్వహిస్తున్నామని గుర్తు చేశారు. ఆయుష్ మంత్రిత్వశాఖ, మొరార్జీ దేశాయ్ యోగ జాతీయ సంస్థ ఆధ్వర్యంలో యోగా ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించేందుకు దేశంలోని పలు విశ్వవిద్యాలయాలను ఎంపిక చేశారని చెప్పారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో విజయనగరం, విశాఖపట్నం నగరాలను మాత్రమే ఈ కార్యక్రమం నిర్వహించేందుకు ఎంపిక చేయడం గర్వకారణమని పేర్కొన్నారు. ప్రసిద్ధమైన ప్రదేశం కోటలో కార్యక్రమం నిర్వహించటం శుభపరిణామమన్నారు. యోగా కాన్షియస్‌నెస్ ట్రస్ట్ అధ్యక్షులు టిఎల్ నరసింహారావు, గీతం యూనివర్సిటీలో ప్రొఫెసర్ బి.నళిని, ఎం.ఆర్.డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ సూర్యకాంతి, పోలీసు శిక్షణ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆనందబాబు, సత్య గ్రూపు విద్యాసంస్థల డైరెక్టర్ డాక్టర్ ఎం.శశి భూషణరావు యోగా ప్రయోజనాలను వివరించారు. మానసిక, శారీరక ఆరోగ్యాన్ని కాపాడడంలో యోగా పాత్రను తెలుపుతూ సందేశం అందించారు. జిల్లాకు చెందిన అధికారులు, మాన్సాస్ ట్రస్ట్, యోగా కాన్షియస్‌నెస్ ట్రస్ట్, బుద్ధ యోగా ఫౌండేషన్, ఎంవీజీఆర్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్, సీతం, రఘు, లెండి ఇంజినీరింగ్ కాలేజీలు, రామా స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ విద్యార్థులు, పోలీస్ ట్రైనింగ్ కళాశాల శిక్షకులు, అధికారులు, స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# బొడ్డవర-తాటిపూడిల మధ్య ప్రయాణం డేంజర్

**– ప్రయాణికులును అడ్డుకుంటున్న రౌడీమూకలు**

**– భయాందోళనలో ప్రయాణికులు**



**శృంగవరపుకోట, మే 13 ప్రభాతవార్త :** మండలంలోని బొడ్డవరతాటిపూడి ప్రాంతాల మధ్య ప్రధాన రహదారిలో వాహన ప్రయాణాలు డేంజరస్‌గా మారాయి. మోటారు సైకిల్‌పై బొడ్డవర-తాటిపూడి ప్రాంతాల మధ్య రాకపోకలు సాగిస్తున్న ప్రయాణికులపై కొందరు రౌడీ మూకలు అడ్డుకుంటున్నట్లు సమాచారం. ప్రతీ రోజు ఉదయం 12 గంటల ప్రాంతంలో అలాగే రాత్రి 10 గంటల ప్రాంతంలో మోటారు సైకిల్ పై రాకపోకలు సాగిస్తున్న ప్రయాణికులను అడ్డగిస్తూ భయాందోళనకు గురిచేస్తున్నట్లు తెలుస్తుంది. కొందరు రౌడీమూకలు ఈరహదారిలో కార్లు, మోటారు సైకిల్‌తో కాపు కాస్తున్నట్లు సమాచారం. గతంలో ఈ రహదారిలో మోటారు సైకిల్‌పై ప్రయాణిస్తున్న ఇద్దరు వ్యక్తులను ఆపి వారి వద్ద సెల్ ఫోన్లు, నగదును అపహరించినట్లు విశ్వసనీయ సమాచారం. కర్రలు, ఇనుప రాడ్లుతో రౌడీ మూకలు ప్రయాణికులను బెదిరిస్తున్నట్లు తెలుస్తుంది. అదేవిధంగా గత వారం రోజులుగా ఈ రహదారిలో రౌడీమూకలు ప్రయాణికులను నానా భయాందోళనకు గురిచేస్తున్నారని, ఏ సమయంలో ఏం జరుగుతుందని పలువురు వాహన ప్రయాణికులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయాన్ని 'ప్రభాతవార్త' ఎస్.కోట ఎస్ఐ తారకేశ్వరరావు దృష్టికి తీసుకువెళ్ళగా ఈ రహదారిలో గట్టి నిఘా ఉంచుతామని పగలు, రాత్రి పెట్రోలింగ్ నిర్వహిస్తామని, ప్రయాణికుల రాకపోకలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.

# రెండు స్థానాలకు పోటీ చేసినా గెలుపు ఏది?

**– ఎమ్మెల్యే శంబంగి**



**బొబ్బిలి, మే 13 ప్రభాతవార్త :** జనసేన అధినేత పవన్ కళ్యాన్ రెండు స్థానాకులు పోటీ చేసినా గెలిచారాని అని ఎమ్మెల్యే శంబంగి వెంకటచినప్పలనాయుడు అన్నారు. శనివారం స్థానిక పార్టీ కార్యాలయంలో మాట్లాడుతూ పవన్ ఎందుకు పార్టీ పెట్టారంటే వైస్ జగన్‌మోహన్‌రెడ్డిని ఓడించాలని అంటున్నారన్నారు. స్వయంగా ఆయనే చెబుతున్నారని, స్వంతంగా పోటీ చేసి గెలవలేని వ్యక్తి ముఖ్యమంత్రి ఎలా అవుతారన్నారు. అందుకే నేను ముఖ్యమంత్రి రేసులో లేనని చెప్పడం విశేషమని, కాపులు కూడా చంద్ర బాబునాయుడుకు పార్టీని ఫణంగా పెడితే మేము అంతా వ్యతిరేకిస్తామని అంటున్న మాటలు గుర్తురాకుండా ఉన్నాయన్నారు. పొలాలకు వెళ్లి కంకిలిపట్టున్నాంత మాత్రాన నమ్మరన్నారు. రైతులకు వైఎస్ఆర్ ప్రభుత్వంలో జరిగినంత న్యాయం ఏ ప్రభుత్వం వల్ల జరగలేదన్నారు. మూడు పార్టీలు ఒక్కటైనా వై.ఎస్.జగన్ మోహనరెడ్డి ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు నూటికి నూరుశాతం గెలుపునకు దోహదపడుతుందన్నారు.

# 50 కుటుంబాలు టిడిపిలో చేరిక



**దత్తిరాజేరు, మే 13 ప్రభాతవార్త :** మండలంలోని పి లింగాలవలస గ్రామంలో 50 కుటుంబాలు వైసీపీ నుండి టిడిపిలో చేరారు గజపతి నగరం నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే కొండపల్లి అప్పల నాయుడు సమక్షంలో రాజుల రామ చంద్రపురం కొండబాబు ఇంటి వద్ద టిడిపి మండల నాయకులుసమావేశం ఏర్పాటు చేశారుఈ సమావేశానికి ఎమ్మెల్యే హాజరై పార్టీలో చేరిన వారికి పార్టీ కొండ వేసి ఆహ్వానించి కృతజ్ఞతలు తెలిపారు పార్టీ మీకు ఎప్పుడు అండగా ఉంటుందని భరోసా కల్పించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్థానిక విలేకరులు మాట్లాడుతూ. వైసీపీ ప్రభుత్వం చేసిన మోసాలకు విసిగిచెంది టిడిపి పార్టీలో కలుస్తున్నారని వచ్చే ఎన్నికల్లో టిడిపి ఘనవిజయం సాధిస్తుందని అన్నారు కనుక్కనే ఈ చేరికలు జోరుగా సాగుతాయని అన్నారు పార్టీని నమ్ముకున్న వారికి ఏ అవసరం వచ్చినా అందుబాటులో ఉంటానని పేదల పార్టీ తెలుగుదేశం పార్టీని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అవ్వాలని అప్పుడే రాష్ట్రం సుభిక్షంగా ఉంటాది అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు పెద్దింటి మోహన్ మహేష్ సత్యారావు. జగన్. చైతన్య ముకుంద వివిధ గ్రామాల నుండి వచ్చిన మాజీ సర్పంచులు ఎంపీటీసీలు పాల్గొన్నారు.

### రాజాం చౌదరి బార్ అండ్ రెస్టారెంట్‌లో

# అధిక ధరలకు బీర్లు విక్రయిస్తున్న వైనం?

### – చోద్యం చూస్తున్న ఎక్సైజ్ అధికారులు



**రాజాం, మే 13 ప్రభాతవార్త :** రాజాం మెయిన్ రోడ్‌లో ఉన్న చౌదరి బార్ అండ్ రెస్టారెంట్‌లో బీర్లు ధరలు ఎమ్మార్పీ ధరల కంటే అంతకుమించి ఎక్కువ ధరలకు విక్రయాలు సాగిస్తున్నారు. వేసవి కాలంలో మందుబాబులు ఎక్కువగా బీర్లను సేవిస్తారు కాబట్టి, బీర్లకు అధిక గిరాకీ ఏర్పడడంతో, అదే అదును చూసుకుని బార్లు యాజమాన్యం 250 కలిగిన బీరును, 280 రూపాయలకు విక్రయించడంతో, మందుబాబులు యాజమాన్యం వారితో గొడవలకు దిగుతున్నారు. ఎక్సైజ్ అధికారులు చేతివాటాలకు అలవాటు పడి ఇలాంటి బార్లపై ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం చేత యాజమాన్యం, వాళ్ళకి ఇష్టం వచ్చినట్లుగా ధరలను పెంచేస్తున్నారు. తక్షణమే ఎక్సైజ్ అధికారులు స్పందించి బార్లు యాజమాన్యంపై చర్యలు తీసుకుని పెంచిన ధరలను తగ్గించాల్సిందిగా మద్యం ప్రియులు డిమాండ్ చేస్తున్నారు.

# రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి





**రామభద్రపురం, మే 13 ప్రభాతవార్త :** శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందాడు. అందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. ఉదయం పెద్దింటి గణేష్ విజయనగరం నుండి తన సొంతం గ్రామం అయిన పాత రేగకు బైక్‌పై వస్తుండగా గుర్తు తెలియని వాహనం మరుపల్లి వద్ద ఢీకొట్టగా అక్కడికక్కడే మృతి చెందినట్లు గజపతినగరం పోలీసులు సమాచారం ఇచ్చారు. ఈ మేరకు కేసు దర్యాప్తు జరుగుతుంది.

# 17, 18న చాగంటి కోటేశ్వరరావు ప్రవచనాలు



**బొబ్బిలి, మే 13 ప్రభాతవార్త :** ఈనెల 17, 18 తేదీల్లో బొబ్బిలి సంస్థానం హైస్కూల్ గ్రౌండ్‌లో ప్రముఖ ఆద్యాత్మక వేత్త చాగంటి కోటేశ్వరరావు ప్రవచనాలు నిర్వహిస్థామని బొబ్బిలి రాజా ఆర్‌విఎస్‌కెకె రంగారావు (బేబినాయన) తెలియజేసారు. శ్రీకృష్ణ లీలలు, శ్రీకృష్ణ వైభవం ప్రవచనాలను తెలియజేస్తారన్నారు. 18వ తేదీ ఉదయం చిన్నపిల్లలతో ముఖాముఖీ ఉంటుందన్నారు. వేణుగోపాల స్వామి ఆలయం, దర్శించుకొంటారని తెలియజేసారు.

### వైకాపా సానుభూతి కుటుంబాన్ని

# పరామర్శించిన ఎమ్మెల్యే అలజంగి

**పార్వతీపురం, మే13 (ప్రభాత వార్త) :** పురపాలక సంఘం, 22వ వార్డు పరిధిలో గల నెల్లి చెరువు గట్టుపై నివాసం ఉంటున్న వైకాపా సానుభూతి కుటుంబ సభ్యులు గుంట దాలమ్మ అనారోగ్య కారణంగా తుది శ్వాస విడిచిన విషయం స్థానిక ప్రజల ద్వారా తెలుసుకున్న ఎమ్మెల్యే అలజంగి జోగారావు గట్టుపై గల దాలమ్మ కుటుంబాన్ని పరామర్శించారు. అప్పటికే కొద్ది నిమిషాల క్రితం ఆమె అత్యక్రియలు పూర్తి చేసుకున్న విషయం వారి ద్వారా తెలుసుకున్న ఎమ్మెల్యే ఆమె కుటుంభానికి తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. పరామరించిన వారిలో వైకాపా సీనియర్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు ఉన్నారు.

# ధర్మవరం వేసవి బ్యాడ్మింటన్ క్రీడాకారుల క్రాస్ కంట్రీ పరుగు



**శృంగవరపుకోట, మే 13 ప్రభాతవార్త :** ధర్మవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడామైదానంలో గత 13 రోజులుగా జరుగుతున్న వేసవి బ్యాడ్మింటన్ శిక్షణ శిబిరంలో భాగంగా శనివారం ఉదయం 6 గంటలకు రెండు కిలోమీటర్ల క్రాస్ కంట్రీ పరుగును ఫిజికల్ డైరెక్టర్ పొట్నూరు శ్రీరాములు ఆధ్వర్యంలో 75 మంది క్రీడాకారులు చేశారు. చిన్నారి క్రీడాకారులు చేస్తున్న ఈ క్రాస్ కంట్రీ పరుగు చూపరులను ఎంతగానో ఆకట్టుకుంది. ఈ క్రాస్ కంట్రీ పొరుగు వలన కళాకారులు స్టామినా పెరిగి కండరాలు అభివృద్ధి చెంది కోర్టులో చురుకుగా ప్రతి షటిల్‌కి పరిగెత్త డానికి వీలు పడుతుందని శారీరక దారుణ్యంతోపాటు చిరుకుదనం అలవడుతుందని శ్రీరాములు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల పిఎంసి చైర్మన్ తగనంపూడి రమణ రిటైర్డ్‌ఆర్మీ వెంకట్రావు, కోచ్‌లు బి.హారిక, పి.మౌనిక యోగ కోచ్ కళ్యాణిలు క్రీడాకారులు పాల్గొన్నారు.

# ఆరోగ్య కేంద్రంలో గర్భిణీ ప్రసవం



**దత్తిరాజేరు, మే 13 ప్రభాతవార్త :** మండల పరిధిలోగల ఎం.లింగాల వలస గ్రామానికి చెందిన. గర్భిణీ స్త్రీ పురిటి నొప్పులు రావడంతో దత్తిరాజేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి శనివారం మధ్యాహ్నం 3 గంటలకు ఆశావర్కర్ తీసుకొచ్చి జాయిన్ చేశారు. వైద్యులు డాక్టర్ ఆనంద్‌కుమార్ వైద్యం చేశారు. స్టాఫ్‌నర్స్ జయంతి డెలివరీ చేసి 3.5 కేజీల బరువు గల మగ బిడ్డకు జన్మనిచ్చారు. తల్లి బిడ్డ క్షేమంగా ఉన్నారని, బిడ్డకు కావలసిన వ్యాక్సిన్లు సకాలంలో వేయడం జరిగిందని వైద్యులు తెలిపారు. హాస్పిటల్ సిబ్బంది సకాలంలో స్పందించారని కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తం చేశారు.

# సమస్యల పరిష్కారానికి చర్యలు : జేసీ

**పార్వతీపురం, మే 13 (ప్రభాత వార్త) :** ఉద్యోగుల సమస్యలు పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని జాయింట్ కలెక్టర్ సి.విష్ణు మనోజ్ అన్నారు. ఉద్యోగ సంఘాల జెఏసీ సభ్యులతో శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సమావేశం జరిగింది. జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ స్థానికంగా తమ పరిధిలో ఉన్న సమస్యలు త్వరగా పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఉన్నతాధికారులు, ప్రభుత్వానికి పంపించాల్సిన ప్రతిపాదనలు అచ్చుటకు పంపిస్తామని ఆయన చెప్పారు. ప్రభుత్వం సమస్యల పరిష్కారానికి సానుకూలంగా ఉందని, చక్కగా పని చేసి ప్రజలకు మంచి సేవలు అందించాలని ఆయన కోరారు. వివిధ శాఖలకు చెందిన జెఏసీ సభ్యులు తమ సమస్యలను వివరించి, పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి జె.వెంకటరావు, ఉద్యోగ సంఘాల జెఏసీ సభ్యులు కిషోర్, శ్రీరామమూర్తి, జి.నాయుడు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన అవసరం

**పార్వతీపురం, మే13 (ప్రభాత వార్త) :** సీజనల్ వ్యాధులపై ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేసి తగు నివారణ చర్యలను వైద్య సిబ్బంది చేపట్టాలని జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి(డిఐఒ) డాక్టర్ టి.జగన్మోహనరావు సూచించారు. ఈమేరకు ఆయన గంగాపురం, కోరి, కవిటిభద్ర గ్రామాలను శుక్రవారం సందర్శించారు. హెల్త్ వెల్నెస్ కేంద్రాన్ని తనిఖీ చేసి మందులు, పరీక్షల కిట్లు, రికార్డులు పరిశీలించారు. ఓఆర్ఎస్ ప్యాకెట్లు, జ్వర నిర్ధారణ పరీక్షలు, మందులు గ్రామాల్లో అందుబాటులో ఉండేలా చూసుకోవాలని, వేసవి కాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమాలు చేపట్టి ఓఆరెస్, జింక్ కార్నర్‌లను ఏర్పాటు చేసి వాటి ఆవశ్యకతను ప్రజలకు తెలియజేయాలన్నారు. అదేవిధంగా సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించాలని, తదితర శాఖల సమన్వయంతో డ్రైడే కార్యక్రమాలు పక్కగా నిర్వహించాలని వైద్య సిబ్బందికి సూచించారు. అనంతరం ఆయన గర్భిణీలు, బాలింతల గృహ సందర్శనలు చేసి అందుతున్న వైద్య సేవలపై అడిగి తెలుసుకున్నారు. ఎంసిపి కార్డులను పరిశీలించి తగు ఆరోగ్య సూచనలు ఇచ్చారు.

# ముఖ్యమంత్రికి రైతులంటే అంత చులకనా?




**రేగిడి, మే 13 ప్రభాతవార్త :** మండలం సంకిలి గ్రామంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాజాం నియోజకవర్గం అధ్యక్షులు నారు జనార్ధనరావు ఆధ్వర్యంలో రైతు సమస్యల పట్ల సమావేశం ఏర్పాట్లు చేశారు. ఈ సమావేశానికి ఆంధ్రప్రదేశ్ రైతు సమస్యల పట్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ఆంధ్రప్రదేశ్ రైతు సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బుడితి అప్పలనాయుడు హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షుడు అప్పలనాయుడు రాజాం నియోజకవర్గం రైతు సంఘం అధ్యక్షులు జనార్ధనరావులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు వ్యవసాయ అనుబంధ పరిశ్రమ, పాడి పరిశ్రమను, పాడి పరిశ్రమకు మూలమైన అక్కాచెల్లెళ్లకు అన్నలా ఆదుకుంటానని, లీటరు పాలకు నాలుగు రూపాయలు ఇస్తానని పాదయాత్ర సందర్భంగా ఇచ్చిన హామీ అధికారంలోకి వచ్చి నాలుగు సంవత్సరాలు అవుతున్నా నేటికీ నెరవేర్చకపోవడం బాధాకరంగా ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మాట తప్పను మడమ తిప్పనన్న జగన్మోహన్‌రెడ్డి ఈ రాష్ట్రంలో 1964 సహకార చట్టం పరిధిలో ఏర్పడిన ఆయా జిల్లాల్లో పాల డెయిరీలకు అనుబంధంగా లక్షలాది కుటుంబాల ప్రధాన జీవనాధారంగా సాగిన సంస్థ కార్యకలాపాలు వల్ల వేలకోట్ల రూపాయల స్థిరాస్తులు కలిగి ఉన్న పాల డెయిరీలను1995 నాటి కంపెనీ చట్టంలోకి మారారని అదే సందర్భంలో హెరిటేజ్ సంస్థ కూడా ఆ విధంగా వచ్చిందేనని గుర్తు చేశారు. అమూల్ సంస్థ బిజెపి పాలనలో ఉన్న కర్ణాటక రాష్ట్రంలోకి ప్రవేశించడానికి తీవ్రంగా ప్రయత్నించగా ఆ రాష్ట్ర ప్రజలు సంఘాలు గుజరాత్ రాష్ట్రంలో నష్టాల ఊబిలో కూలిపోయిన అమూల్ సంస్థను కాపాడడానికి కోసం మన రాష్ట్రంలో ఉన్న సహకారంగా వ్యవస్థలను నష్టపెడుతూ తీసుకుంటున్న ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి వైఖరిని ప్రజలందరూ గుర్తించాలని కోరారు. సంస్థను మన రాష్ట్రంలోకి తీసుకొచ్చి ఈ సహకార రంగంలో ఉన్న ఆస్తులు పూనుకున్న జగన్మోహన్‌రెడ్డి దుర్మార్గపు ఆలోచనను ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఖండిస్తుందన్నారు. పాడి రైతుల పక్షాన ఉద్యమానికి సిద్ధం కావాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బుడితి అప్పలనాయుడు, నారు జనార్ధనరావులు పిలుపునిచ్చారు. ఆనాటి ప్రభుత్వం నాలుగేళ్ల కిందట పాడి పరిశ్రమను అభివృద్ధి పర్చడానికి గోశాల పేరుతో రైతులు డిపాజిట్ చేసిన మేరకు 50శాతం రాయితీతో గోశాలలు ఏర్పాటు చేయుటకు రైతులు పెట్టుబడులు పెట్టి కొంతమంది డిపాజిట్లు తీయగా, నేటికి గోశాల నిర్మానానికి డబ్బులు గానీ లేదా డిపాజిట్లు గాని రైతులకు చెల్లించకపోవడం ప్రభుత్వ బాధ్యతా రాహిత్యాన్ని తెలుపుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి గత పాదయాత్ర సందర్భంగా నేటి ముఖ్యమంత్రి ఇచ్చిన మాట ప్రకారం లీటర్ పాలుకు నాలుగు రూపాయల ప్రోత్సాహకం మరియు పశువుల పెంపకాన్ని ప్రోత్సహించడానికి దానా 70శాతం రాయితీతో ఇవ్వాలని, బ్రీడ్ సీడ్ ఉచితంగా పాడి రైతులకు సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాజాం నియోజకవర్గం రైతు సంఘ కార్యదర్శి రామినాయుడు, పలువురు రైతులు ఉన్నారు.

# శారదా పీఠాన్ని సందర్శించిన ఫేకర్ సిఎండి, జెడ్పీటీసీలు



**గరివిడి, మే 13 ప్రభాతవార్త :** శ్రీరాంనగర్ ఫేకర్ సిఎండి ఆర్.కె సరాఫ్ గరివిడి మండల జడ్పీటీసీ సభ్యుడు వాకాడ శ్రీనివాసరావు ఫేకర్ ఉన్నతాధి కారులు శనివారం విశాఖపటనంలోని శారదపీఠంని సందర్శించారు. రాజశ్యామ లాదేవి, శ్రీశారద మాతలను దర్శించుకు న్నారు. శారదాపీఠం స్వామిజీ స్వరూపా నంద్రేద్ర సరస్వతి ఆశీస్సులు అందుకున్నారు. స్వరూపా నంద్రేంద్ర సరస్వతికి పాదాలకు ప్రణమిల్లి ఆశీర్వాదాలు స్వీకరించిన ఆర్.కె.సరాఫ్, వాకడలు స్వామీజీ పుష్పమాల, దుశ్శాలువతో సత్కరించారు. ఫేకర్ సిఎండి ఆర్.కె.షరాఫ్, జడ్పీటీసీ వాకాడ శ్రీనివాసరావు స్వరూపానంద్రేంద్ర సరస్వతి మర్యాదపూర్వక కలయికలో ఫేకర్ సీఈ ఎం.ఎస్.ఎస్‌వర్మ, శ్రీరాం విద్యాపీఠ కార్యదర్శి టి.కమలకరరావు తదితరులు పాల్గొన్నారు.

# 130 కేసులు లోక్ అదాలత్‌లో పరిష్కారం



**కురుపాం, మే 13 ప్రభాతవార్త :** కురుపాం మేజిస్ట్రేట్ కోర్టులో నిర్వహించిన లోక్ అదాలత్ లో130 కేసులు పరిష్కారించారు. శనివారం నిర్వ హించిన ఈ కార్యక్రమంలో న్యాయమూర్తి సౌజన్య ఆధ్వర్యంలో నిర్వహించారు. కురుపాం కోర్టుకు సంభందించిన జాతీయ లోక్ అదాలత్‌లో 130 క్రిమినల్ కేసులు పరిస్కారమైనవి. లోక్ అదాలత్ సభ్యులు వెంకటరమణ, గంటా రాజ కుమార్‌లు పాల్గొన్నారు.

# పెద్దమేడపల్లిలో మన ప్రభుత్వం కార్యక్రమం

### – సంక్షేమ పథకాలను వివరించిన ఉప ముఖ్యమంత్రి



**మెంటాడ, మే18 (ప్రభాత వార్త) :** మెంటాడ మండలంలోని పెద్ద మేడపల్లిలో రెండో రోజు గ్రామాలలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఉప ముఖ్యమంత్రి, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి రాజన్న దొర నిర్వహించారు. ఇంటింటికీ వెల్లిన రాజన్న దొర ప్రభుత్వ సంక్షేమ పథకాలు ద్వారా ఇప్పటివరకు చేకూరిన లబ్ధిని లబ్ధిదారులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రెడ్డి సన్యాసినాయుడు, వైస్ ఎంపీపీ సారికి ఈశ్వరరావు, సర్పంచ్, వైయస్సార్ పార్టీ సీనియర్ నాయకులు రత్నాకర్, తహశీల్దార్ ఆదిబాబు, ఎంపీడీవో త్రివిక్రమ రావు, ఏపిఎం దేవుడుబాబు, హౌసింగ్ ఏఈ డేవిడ్, ఏపీవో, సీఐ లెంక అప్పలనాయుడు, ఎస్ఐ సిద్ధార్థ కుమార్, వివిధ గ్రామ సర్పంచులు, ఎంపీటీసీలు, తదితరులు పాల్గొన్నారు.

# గడప గడపకు పనులకు చెల్లింపులు

**పార్వతీపురం, మే13 (ప్రభాత వార్త) :** గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో చేపడుతున్న పనులకు బిల్లులు వెంటనే మంజూరు అవుతున్నాయని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ తెలిపారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంపై కలెక్టర్ కార్యాలయంలో శుక్రవారం జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బలిజిపేట మండలానికి చెందిన రూ.38 లక్షలు, సాలూరు మండలానికి చెందిన రూ.4 లక్షలు, పార్వతీపురం మండలానికి చెందిన రూ.4 లక్షలు చెల్లింపులు జరిగాయని చెప్పారు. రూ.1.42 కోట్ల విలువకు చెందిన బిల్లులు అప్ లోడ్ చేయడం జరిగిందని, త్వరలో జమ అవుతుందని ఆయన పేర్కొన్నారు. మరో 79 పనులకు చెందిన బిల్లులు అప్‌లోడ్ చేస్తున్నారని ఆయన వివరించారు. పనులు పూర్తి అయిన మరుక్షణమే బిల్లులు అప్ లోడ్ కావాలని ఆదేశించారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో చేపడుతున్న పనులకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇచ్చి చెల్లింపులు చేస్తుందని, పనులు పూర్తి చేసి అప్‌లోడ్ చేయడంలో జాప్యం చేయరాదని ఆయన చెప్పారు.

# వంగరలో ఆర్టీసీ పార్సిల్ సెంటర్




### ఆర్‌టీసీ డిపో అసిస్టెంట్ మేనేజర్

**వంగర మే13 (ప్రభాత వార్త) :** మండల కేంద్రం వంగరలో ఆర్‌టీసీ పార్సిల్ సెంటర్‌ను ఆర్‌టీసీ అధికారి సందర్శించారు. అనంతరం ఆయన విలేఖరు లతో మాట్లాడుతూ వంగర నుండి ఆర్టీసీ బస్సుల ద్వారా ఎక్కడికైనా పార్సిల్ తరలించడానికి సంబంధించి సెంటర్‌ను ఏర్పాటు చేశామని, దీనిని వినియోగించు కోవాలని పాలకొండ ఆర్‌టీసీ డిపో అసిస్టెంట్ మేనేజర్ లక్ష్మణరావు కోరారు. వంగర, పరిసర ప్రాంతంలో గల ప్రజలందరూ ఏపీఎస్ ఆర్‌టీసీ లాజిస్టిక్స్ సర్వీసులను వినియోగించుకోవాలని కోరారు. ఏపీఎస్‌ఆర్టీసీ ద్వారా మీ పార్సిల్స్‌ను, కొరియర్లను ఆంధ్రప్రదేశ్‌లో ఎక్కడికైనా సత్వరంగా తక్కువ ధరకు సురక్షితంగా చేర్చబడునని తెలిపారు. రాష్టంలో ఎక్కడనుండైనా వంగర కూడా పార్సిల్‌ను, కొరియర్స్‌ను బుక్ చేసుకోవచ్చునని వివరించారు. ఆయన వెంట డ్రైవర్లు తిరుపతి, మల్లేసు ఉన్నారు.

# ఆదాయ మార్గాలు ఫుల్.. అధికారుల అన్వేషణ నిల్..!

### – నగర పాలక సంస్థ అధికారుల నిర్వాకం




**విజయనగరం కార్పొరేషన్ (ప్రభాత వార్త) :** విజయనగరం మున్సిపల్ కార్పొరేషన్‌లో ఆదాయ మార్గాల అన్వేషణ, ఆర్థిక వనరుల సమీకరణ, పెంపుదలపై అధికారులు ఏమాత్రం దృష్టి సారించడం లేదు. కోట్లాది రూపాయల ఆదాయం వచ్చే మార్గాలు ఉన్నప్పటికీ అధికారులు పట్టించుకోవడం లేదు. మున్సిపాలిటీ నుంచి మున్సిపల్ కార్పొరేషన్‌గా స్థాయి పెరిగినప్పటికీ, ఆర్థికంగా ఏమాత్రం ప్రయోజనం కనిపించడం లేదు. మరోవైపు నగర విస్తీర్ణం పెరగడంతో పాటు భవన నిర్మాణాలు శరవేగంగా జరుగుతున్నా, అందుకు అనుగుణంగా ఆదాయం పెరగడం లేదు. నగర పాలక సంస్థకు ఆదాయాన్ని, ఆర్థిక వనరులను సమకూర్చే పట్టణ ప్రణాళిక విభాగం, రెవెన్యూ విభాగం అధికారుల మధ్య సమన్వయం లేకపోవడంతో అనుకున్న రీతిలో ఆదాయం రావడం లేదనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. నగరంలో జోరుగా కొత్త భవనాల నిర్మాణాలు జరుగుతున్నా పన్నులు వేయడంలో రెవెన్యూ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు. నగర శివారు ప్రాంతాల్లో వందలాది అపార్ట్‌మెంట్లు, గ్రూపు హౌస్‌లు, ఇళ్ల నిర్మాణాలు జరుగుతున్నాయి. అందుకు అనుగుణంగా ఇంటి పన్ను వేయడం లేదు. ఫలితంగా లక్షలాది రూపాయల ఆదాయాన్ని కోల్పోవాల్సి వస్తోంది. అన్ని విధాలా ఆదాయం వచ్చే అవకాశం ఉన్నప్పటికీ, అధికారులు దృష్టి సారించకపోవడం వల్ల ఎదుగుబొదుగు లేని ఆదాయంతో నగర పాలకసంస్థ సతమతమవుతోంది. ముఖ్యంగా పెరుగుతున్న నిర్వహణా ఖర్చులకు అనుగుణంగా ఆదాయం రాకపోవడంతో ఆర్థికంగా ఉక్కిరిబిక్కిరి అవుతోంది. మరోవైపు మున్సిపల్ ఖజానా ఖాళీ అవుతుండడంతో బిక్కుబిక్కుమంటోంది. ఇదే పరిస్థితి కొనసాగితే రానున్న రోజుల్లో విద్యుత్ ఛార్జీలు, కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల జీతభత్యాలు చెల్లించలేని దుస్థితికి చేరుకునే అవకాశం ఉందని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా ఖాళీగా ఉన్న మున్సిపల్ కార్పొరేషన్ షాపింగ్ కాంప్లెక్స్‌ల్లో షాపులను అద్దెకు ఇవ్వడం ద్వారా ఆదాయం పెంచుకునే అవకాశం ఉన్నప్పటికీ అధికారులు ఆదిశగా చర్యలు తీసుకోవడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు మేల్కొనకపోతే భవిష్యత్‌లో ఆర్థికంగా అనేక ఇబ్బందులు ఎదుర్కొనే ప్రమాదం ఉందని పలువురు హెచ్చరిస్తున్నారు.

# కొండపాలెం ఉత్సవానికి జడ్పీ చైర్మన్‌కు ఆహ్వానం



**గరివిడి, మే 13 ప్రభాతవార్త :** ఈ నెల 21,22,23 తేదీల్లో కొండపాలెంలో మరిడమ్మతల్లి, బంగారమ్మ తల్లి, పైడితల్లమ్మ ఉత్సవాలు నేపథ్యంలో కొండపాలెంకి చెందిన ఉత్సవ కమిటీ సభ్యులు ప్రజాప్రతినిధులు జడ్పీచైర్మన్ మజ్జి శ్రీనివాసరావుకి ఉత్సవాలకు ఆహ్వానించారు. ఈ మేరకు జడ్పీచైర్మన్ చిన్న శ్రీను కొండపాలెం ఉత్సవ కరపత్రం ఆవిష్కరించారు. ఉత్సవాలు నిర్వహణలో తాను బాగస్వామి నవుతానని ఆయన హామీ ఇచ్చారు. కాగా జడ్పీచైర్మన్‌ని కలిసి ఉత్సవాలకు ఆహ్వానం పలికిన వారిలో సర్పంచ్ పచ్చిపిల్లి ప్రమీలకమార్, ప్రాదేశికర సభ్యులు ్రతినిధులు బొంపల్లి వెంకటరావు, వలిరెడ్డి లక్ష్మణ, జమ్ము బంగారి, వాల్లె శ్రీను, శివుకు కాంతరావు తదితరులు ఉన్నారు.

# సచివాలయాన్ని సద్వినియోగం చేసుకోవాలి



**కురుపాం, మే13 (ప్రభాత వార్త) :** సచివాలయ వ్యవస్థను సద్విని యోగం చేసుకోవాలని మాజీ ఉప ముఖ్య మంత్రి కురుపాం శాసన సభ్యురాలు పాముల పుష్పశ్రీవాణి, పార్వతీపురం మన్యం జిల్లా వైయస్ఆర్ పార్టీ జిల్లా అధ్యక్షులు శత్రుచర్ల పరీక్ష రాజు ప్రజలను కోరారు. శనివారం భద్రపాడు పంచాయతీ సచివాలయాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉండేందుకు సచివాలయ వ్యవస్థను ప్రభుత్వం తీసుకొచ్చి అన్ని శాఖలు ఒకేచోట ఏర్పాటు చేయడం జరిగిందని, దీనివలన ప్రజలకు ఒకే చోట అవసరాలు తీరుతాయని వారన్నారు సచివాలయం సచివాలయ భవనాలు అన్ని పంచాయతీలకు చేయడం జరుగుతుందని వారన్నారు. ఈ కార్యక్ర మంలో సర్పంచ్ శ్రీను, గ్రామ ప్రజలు వైఎస్ఆర్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

### భారతీయ మహిళా రెజ్లర్లపై లైంగిక దాడికి పాల్పడిన

# బ్రిజ్ భూషణ్‌ను వెంటనే అరెస్టు చేయాలి

### – రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తల డిమాండ్

**బొబ్బిలి, మే13 (ప్రభాత వార్త) :** బొబ్బిలిలో స్థానిక ఇందిరాగాంధీ డిగ్రీ కళాశాలలో ఉద్యోగులు, ఉపాధ్యాయులు, యువజన, కార్మిక, విద్యార్థి సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం జరిగినట్లు నిర్వాహకులు కె.విజయగౌరి తెలియచేసారు. యుటిఎఫ్ జిల్లా సహాధ్యక్షులు ప్రసన్నకుమార్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో క్రీడాకారుల శిక్షకులు, ప్రముఖ కోచ్ రావు శ్రీనివాసరావు మాట్లాడుతూ క్రీడారంగాన్ని ప్రోత్సహించే పరిస్థితులు కనుమరుగవుతున్నాయన్నారు. లైంగిక వేధింపులకు పాల్పడిన బ్రిజ్ భూషణ్‌ను అరెస్టు చేసి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పరుగుల రాణి పి.టి.ఉష కూడా ఇటువంటి చర్యలను ఖండించకపోగా సపోర్ట్ చేయడాన్ని తీవ్రంగా తప్పు పట్టారు. ఎవరు ఈ పనులు చేసినా భారత పౌరునిగా ఖండిస్తున్నానన్నారు. క్రీడారంగ లక్ష్యాలను వదిలేసి వ్యాపార మాయం అవుతుందన్నారు. విజయగౌరి మాట్లాడుతూ భేటీ బచావో.. భేటీ పడావో అని చెప్పే ప్రధాన మంత్రి మాటలు ఒట్టి మాటలేనని వారి మంత్రి నిరూపించారన్నారు. అయినా క్రీడారంగంలో మహిళా క్రీడాకారిణిలకు ప్రత్యేక అకాడమీ ఏర్పాటు చేసి మహిళలనే గౌరవ అధ్యక్షుల స్థానాలలో నియమించాలన్నారు. అధికారంలో ఉన్నవారు ఎటువంటి పనులైనా చేయవచ్చునని గర్వంగా వ్యవహరిస్తుండడాన్ని ఏఐటియుసి నాయకులు ఎం.శ్రీనివాసరావు, పిసిసిఐ నాయకులు శ్రీనివాసరావు, ఎఐకెఎం నాయకులు లక్ష్మణరావు విమర్శించారు. సిఐటియు నాయకులు సురేష్ కుమార్ మాట్లాడుతూ మహిళా రెజ్లర్లపై లైంగిక వేధింపులకు పాల్పడిన బ్రిజ్ భూషణ్‌పై ఎందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవడం లేదన్నారు. ఢిల్లీలో మహిళా రెజర్లు చేస్తున్న పోరాటానికి సంపూర్ణ మద్దతును ప్రకటిస్తున్నామని ఎస్ఎఫ్ఐ నాయకులు మణికుమార్ తెలిపారు. తైక్వాండో శిక్షణా కోచ్ బంకురు ప్రసాద్ ఈ ఘటనను తీవ్రంగా ఖండించారు. క్రీడలకు ప్రోత్సాహం ఇవ్వాలన్నారు. సెటిల్ బాడ్మింటన్ కోచ్ బాబా మాట్లాడుతూ ఇటువంటి ఘటనలు ప్రజలందరికీ తెలియచేసి చైతన్య పరచాలన్నారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు రమేష్, రామకృష్ణ పలువురు విద్యార్థులు, టీచర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళా రెజ్లర్లపై లైంగిక వేధింపుల దాడిని ఖండిస్తూ ఈ నెల 16న 3కె వాక్ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని తీర్మానం చేసారు.

# ముమ్మరంగా వాహన తనిఖీలు



**ఎల్.కోట, మే13 (ప్రభాత వార్త) :** మండలంలోని సంతపేట జంక్షన్ వద్ద ఎల్.కోట ఎస్.కె.ముకుందరావు ఆధ్వర్యంలో పోలీసులు ముమ్మర వాహన తనిఖీలు నిర్వహిస్తున్నారు. అరకు నుంచి వాహనాలను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. గంజాయి అక్రమ మద్యం తరలించకుండా ఉన్నతాధి కారుల ఆదేశాల మేరకు తనిఖీలు ఎప్పటికప్పుడు నిర్వహిస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. హెల్మెట్స్ ధరించని వారిపై, సి.బుక్, లైసెన్స్ లేని వారికి ఫైన్స్ విధించినట్లు తెలిపారు. వాహనాలను నడిపేవారు అప్రమత్తంగా వుంటూ సురక్షిత ప్రయాణం చెయ్యాలని, అధిక వేగం మద్యం తాగి వాహనాలు నడపడం ప్రమాదమని వివరించారు. మనం బయటకు వెళ్లి తిరిగి ఇంటికి క్షేమంగా చేరుకునేందుకు ప్రయత్నించాలని, మనకోసం ఇంటి దగ్గర కుటంబ సభ్యులు ఎదురు చేస్తుంటారని గుర్తుపెట్టుకొని వాహనాలను నడపాలన్నారు. వేసవి కాలం దొంగతనాలు జరిగే ప్రమాదం ఉందని, తమవంతు రక్షణ కల్పించడం జరుగుతుందన్నారు. అయినా ఎవరికి వారు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన నగర మేయర్, ఎమ్మెల్యే వాసుపల్లి

గోపాలపట్నం, మే 13, ప్రభాతవార్త



నగరాభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్నట్టు నగర మేయర్ గొలగాని హరి వెంకటకుమారి పేర్కొన్నారు. శనివారం ఆమె దక్షిణ నియోజకవర్గం నందు 34, 38 వార్డుల పరిధిలోని బుక్కవీధి, మాత వెంకటప్పయ్యవీధి, భూపేష్‌నగర్, తదితర ప్రాంతాలలో సుమారు 75 లక్షల రూపాయలతో సిసి రోడ్లు సీసీ కాలువ నిర్మాణానికి దక్షిణ నియోజకవర్గం శాసనసభ్యులు వాసుపల్లి గణేష్‌కుమార్, కార్పొరేటర్లు గోడు విజయలక్ష్మి, తోట పద్మావతితో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సారథ్యంలో విశాఖ నగరాన్ని మరింత అభివృద్ధి పరిచేందుకు తగు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. 34, 38 వార్డుల పరిధిలో ఇప్పటికే పలు సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని నేడు 75 లక్షల రూపాయలతో ఈ వార్డులలో అభివృద్ధి పనులు చేసేందుకు శంకుస్థాపన చేస్తున్నామన్నారు. విశాఖ నగరాన్ని



మరింత సుందర నగరంగా తీర్చిదిద్దేందుకు జగనన్న ప్రభుత్వం అన్ని విధాల నిధులు కేటాయిస్తుందని ఇప్పటికే బీచ్ రోడ్డు తదితర ప్రాంతాలు ఎంతో అభివృద్ధి చేశామని అలాగే గ్రేటర్ విశాఖ పరిధిలో అన్ని వార్డులను అభివృద్ధి పరిష్కారం అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగనన్న ప్రజల కష్టాలు సమస్యలు తెలుసుకునేందుకు జగనన్నకు చెబుదాం అనే వినూతన కార్యక్రమాన్ని చేపట్టారని తద్వారా ప్రజల సమస్యలను ఆయన నేరుగా తెలుసుకునే వాటిని పరిష్కరించేందుకు చర్యలు చేపడతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ శివప్రసాద్, సహాయ ఇంజనీర్, సచివాలయ సెక్రటరీలు వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు, స్థానిక పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# సోమవారం విద్యుత్ వుండని ప్రాంతాలు

గోపాలపట్నం, మే 13, ప్రభాతవార్త

ఆర్ఆర్‌వి పురము 33/11 కేవి సబ్‌స్టేషన్లో నిర్వహణ పనులు చేపడుతున్నందున ఈ నెల 15న విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ఎపిఇపిడిసిఎల్ ఎక్జిక్యూటివ్ ఇంజనీర్ పోలాకి శ్రీనివాసరావు శనివారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు గోపాలపట్నం, ట్రైలర్స్ కాలనీ, నరసింహానగర్, ఇందిరానగర్, శ్రీరాంనగర్, వుడాకాలనీ తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోతుందని, వినియోగదారులు గమనించి సహకరించాలని ఆయన కోరారు.

# వైసిపి నుంచి దొడ్డి కిరణ్ సస్పెన్షన్

గోపాలపట్నం, మే 13, ప్రభాతవార్త



స్థానిక 89వ వార్డు వైఎస్‌కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దొడ్డి కిరణ్‌ను ఆ పార్టీ సస్పెండ్ చేసింది. క్రమశిక్షణా చర్యలలో భాగంగా తొలగిస్తున్నట్టు ప్రకటించింది. ఇటీవలి కాలంలో కిరణ్ పార్టీకి వ్యతిరేకంగా మాట్లాడడం, ఆయా సంబంధిత వాట్సాప్ గ్రూపుల నుంచి వైదొలగడం వంటి అంశాలను పార్టీ దృష్టిలోకి తీసుకుని చర్యలకు ఉపక్రమించినట్టు తెలుస్తుంది. దీనికి తోడు పలు రియల్ తగాదాలలో తలదూర్చడమే కాకుండా ప్రభుత్వ ఉద్యోగులపై దౌర్జన్యానికి దిగిన కేసులో తొలుత పరారయి ఆనక అరెస్ట్ అయిన విషయాన్ని కూడా పరిగణలోకి తీసుకున్నట్టు సమాచారం. స్థానిక నేతలతో పాటు కార్యకర్తలు కూడా కిరణ్ వ్యవహార శైలిపై గుర్రుగా వున్నట్టు వినికిడి. కిరణ్‌తో పాటు 60వ వార్డు కార్పొరేటర్ పివి.సురేష్‌ను కూడా సస్పెండ్ చేసారు. ఆది నుంచి సురేష్ వ్యవహార శైలిపై తీవ్ర ఆరోపణలు రావడం అలాగే పలు ప్రభుత్వ రంగ సంస్థలలో వైసిపి కార్యకర్తల్ని కాదని పార్టీకి సంబంధం లేని వారికి లబ్ధి చేకూర్చేలా పైరవీలు చేయడం వంటి అంశాలను ఎత్తి చూపుతూ పార్టీ నుంచి ఉద్వాసన చెప్పినట్టు సమాచారం.

# గాజువాకలో కాంగ్రెస్ పార్టీ సంబరాలు



గాజువాక, మే 13, ప్రభాతవార్త

కర్ణాటక రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ విజయానికి గాజువాక కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలతో కేక్ కట్ చేసి పెద్దఎత్తున సంబరాలు జరుపుకున్నారు. అనంతరం రాజీవ్‌గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు లక్కరాజు రామారావు, నాయకులు ఉరుకూటి బాబూరావు, నగర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గవర వెంకట రమణారావు, గాజువాక కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త ఉరుకూటి అచ్చిబాబు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకురాలు శ్రీమతి మాచిపాడు స్వర్ణ, ఉరుకూటి అప్పలనాయుడు, షేక్ అస్మత్ ఆలీ, కుమారి రంజితారెడ్డి, కోదండరావు, చట్టి సింహాచలం, కొవిరి దేముడు తదితరులు పాల్గొన్నారు.

# ఫ్యాషన్ డెస్టినేషన్‌గా అచ్యుతాపురంలో ట్రెండ్స్

అల్లిపురం, మే 13, ప్రభాతవార్త

భారతదేశంలో అతిపెద్ద వేగంగా అభివృద్ధి చెందుతున్న దుస్తులు, ఉపకరణాల స్పెషాలిటీ గొలుసు రిలయన్స్ రిటైల్ ట్రెండ్స్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అనకాపల్లి జిల్లాలోని అచ్చుతాపురం పట్టణంలో తన కొత్త స్టోర్‌ను ప్రారంభించనట్లు ప్రకటించింది. అత్యాధునికమైన మహిళల దుస్తులు పురుల దుస్తులు, కిడ్స్ వేర్ ఫ్యాషన్ ఉపకరణాలు అనందకరమైన ధరలకు షాపింగ్ చేసే ప్రత్యేకమైన అదు భ్రతమైన అనుభవం కోసం ఎదురుచూడవచ్చున ని ప్రతనిధులు చెప్పారు. పట్టణంలో మొదటి ట్రెండ్స్ స్టోర్స అయిన ఈ 6512 చ. అడుగుల దుకాణం దాని వినియోగదారుల కోసం ఆఫర్ కలిగింది. రూ. 3999కి షాపింగ్ కి రూ. 249వద్ద రూ. 399కి కొనుగోలు పై రూ. 2వేల విలువైన కూపన్ ను పూర్తిగా ఉచితంగా కూపన్‌ను పూర్తిగా ఉచితంగా పొందుతారని ఈ అవకాశం వినియోగించాల్సింది గా కోరారు.

**తహసీల్దార్ వారి కార్యాలయం, గాజువాక**

ఎస్.ఎల్.నెం 46/2023/జెప/యుఎల్‌సి/ తేది 27-03-2023

**పత్రికా ప్రకటన**

గాజువాక మండలం, తుంగలం గ్రామకాపరస్తులు శ్రీ జి.శ్రీనివాస్ కె.కె.యు తండ్రి క్రిష్ణమూర్తి గారు క్రింద పట్టికలో తెలిపిన భూమికి (NOC) నిరభ్యంతర ధృవీకరణ పత్రము మంజూరు చేయవలసినదిగా కోరుచున్నారు.

| గ్రామం పేరు | ప్లాట్ నెంబర్లు | సర్వే నెం. | విస్తీరణం |
|---|---|---|---|
| తుంగలం | 153, 154, 162 & 165 | 71/2D2 | 667 SQ. Yards |

పైన తెలిపిన భూమికి నిరభ్యంతర ధృవీకరణ పత్రము మంజూరు చేయుటకు ఎవరికైన ఎటువంటి అభ్యంతరంలు ఉన్నచో ఈ ప్రకటన అందిన 15 దినములలోగా శ్రీ తహసీల్దారు, గాజువాక వారికి లిఖిత పూర్వకముగా తెలియజేయవలసినదిగా కోరడమైనది.

**తహసీల్దారు, గాజువాక**

**పంజాబ్ నేషనల్ బ్యాంక్** [illegible]

సర్కిల్ శాస్త్ర సెంటర్, విశాఖపట్నం. [illegible] -530003

**స్వాధీనత ప్రకటన**

Annexure-13 (Revised SI-10 ) (స్థిరాస్తి కొరకు)

[illegible] పంజాబ్ నేషనల్ బ్యాంక్ [illegible] (048100) [illegible] 2002 [illegible] 13 [illegible] 3 [illegible] తేది. 31-01-2023 [illegible] 048100ND70000149 [illegible] రూ. 37,71,061/- [illegible] + తేది. 01-02-2023 [illegible] 60 [illegible] తేది. 03-02-2023న [illegible] (తేది. 17-04-2018న [illegible]).

[illegible] 13(4) [illegible] 8 [illegible] తేది. 12-05-2023న [illegible]

[illegible] 13 [illegible] (8) [illegible]

[illegible] తేది. 31-01-2023 [illegible] రూ. 37,71,061/- [illegible] + తేది. 01-02-2023 [illegible] పంజాబ్ నేషనల్ బ్యాంక్ [illegible]

స్థిరాస్తి వివరములు

[illegible] 84, [illegible] 11, [illegible] 46-57-12/4 [illegible] 202 [illegible] 10 [illegible] 12 [illegible] 201 [illegible]

తేది : 12-05-2023 సం/- [illegible] & అధీకృత అధికారి

ప్రదేశం : విశాఖపట్నం పంజాబ్ నేషనల్ బ్యాంక్

# విశాఖ నగరానికి ప్రపంచ స్థాయి గుర్తింపే జగనన్న లక్ష్యం

## మేయర్ చేతుల మీదుగా సీసీ రోడ్డుకు శంకుస్థాపన

గాజువాక, మే 13, ప్రభాతవార్త



విశాఖ నగరానికి ప్రపంచ స్థాయిలో అభివృద్ధి పరిచేందుకు జగనన్న ప్రభుత్వం కృషి చేస్తుందని నగర మేయర్ గొలగాని హరి వెంకటకుమారి పేర్కొన్నారు. శనివారం ఆమె 68, 72 వార్డులలోని బిహెచ్‌పివి, అక్కిరెడ్డి పాలెం, పాత గాజువాక, తదితర ప్రాంతాలలో సుమారు రూ. 91.40 లక్షల వ్యయంతో సీసీ రోడ్లు సీసీ కాలువలు రిటర్నింగ్ వాల్స్, బస్‌షెల్టర్ నిర్మాణానికి గాజువాక శాసనసభ్యులు తిప్పల నాగిరెడ్డి, కార్పొరేటర్లు గుడివాడ వెంకటసాయి అనూష, స్టాలిన్‌తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ ప్రపంచంలో విశాఖ నగరాన్ని అగ్రస్థానంలో నిలిపేందుకు జగనన్న సాయి శక్తుల కృషి చేస్తున్నారని విశాఖ పరిపాలన రాజధానిగా చేసి ఉత్తరాంధ్రను మరింత కోట్లాది రూపాయలు



చేపట్టామని అలాగే రూ. 91.40 లక్షల రూపాయలతో నేడు పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్నామన్నారు. ప్రజల కష్టాలు, సమస్యలు, తెలుసుకునేందుకు జగనన్నకు చెబుదామని వినూతన కార్యక్రమాన్ని చేపట్టి ప్రజల సమస్యలను పరిష్కరిస్తున్నారని రానున్న రోజుల్లో రాష్ట్రంలో ఎంతో పురోగతి చెందేందుకు ముఖ్యమంత్రి ఎంతో శ్రమిస్తున్నారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్‌పర్సన్ పల్లా చిన్నతల్లి వార్డు ఇంచార్జి గుడివాడ లతీష్, నాయకులు ఈటి శ్యామలరావు, సంగ్రాన నూకరాజు, వరదాడ చిట్టిబాబు, ఆలయ కమిటీ ప్రతినిధులు వాసు కార్యనిర్వాహన ఇంజనీర్ ప్రసాద్ బాబు, ఉప కార్యనిర్వహణ ఇంజనీర్ అప్పారావు, సచివాలయం సెక్రటరీలు వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బీసీల ద్రోహి జగన్‌రెడ్డి వైఎస్సార్ ప్రభుత్వానికి ఎక్స్పైర్ డేట్ దగ్గర పడింది

## బీసీ సాధికార గవర రాష్ట్ర ఇంచార్జి మల్ల సురేంద్ర

విశాఖపట్నం, మే 13, ప్రభాతవార్త



బీసీల ద్రోహి జగన్‌రెడ్డి వైఎస్సార్ ప్రభుత్వానికి ఎక్స్పైర్ డేట్ దగ్గర పడింది. బీసీ సాధికార గవర రాష్ట్ర ఇంచార్జి మల్ల సురేంద్ర శనివారం ఉదయం అనకాపల్లి జిల్లా ఎలమంచిలి నియోజకవర్గం మునగపాక గ్రామంలో కోపరేటివ్ బ్యాంక్ దగ్గర మండల పార్టీ అధ్యక్షులు దొడ్డి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జరిగిన పత్రికా సమావేశంలో ముఖ్య అతిధిగా తెలుగుదేశం పార్టీ బీసీ సాధికార సమితి గవర రాష్ట్ర ఇంచార్జి మల్ల సురేంద్ర మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పాలనలో బీసీలందరూ మోసపోయారని, ఎంతో మహోన్నత లక్ష్యమం కలిగిన బీసీ సబ్ ప్లాన్ వ్యవస్థను నిర్వీర్యం చేశారని బీసీల కోసం ఖర్చు చేయాల్సిన 75వేల కోట్లను దారి మల్లించి ఆర్థికంగా బీసీలను అణగదొక్కిన బీసీ ద్రోహి జగన్‌రెడ్డేనని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలు కూడా రాజకీయంగా ఎదగాలని లక్ష్యంతో అన్న ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబునాయుడు బీసీలకు 34శాతం రిజర్వేషన్ కల్పిస్తే జగన్‌రెడ్డి ప్రభుత్వం రిజర్వేషన్ 24 శాతానికి కుదించి 16,800 పదవులు బీసీలకు రాకుండా చేశారని అన్యాయం చేసిన జగన్మోహన్‌రెడ్డి గద్దె దించే వరకు బీసీలు అందరూ ఏకతాటిపై పోరాటం చేయాలని వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే బీసీల అందరికీ న్యాయం జరుగుతుందని మల్ల సురేంద్ర పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో దాడి ముసలినాయుడు, ఎల్లపు శ్రావణ్‌కుమార్, భీమారశెట్టి శ్రీనివాసరావు, మొల్లి అప్పలరాజు పొలమరిశెట్టి నాగు, వెల మురళి, కాండ్రేగుల నూక అప్పారావు, పెంటకోట గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# వీధి విక్రయదారుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ రవీంద్రకు వినతిపత్రం అందజేత



విశాఖపట్నం, మే 13, ప్రభాతవార్త

విశాఖపట్నం బీచ్ రోడ్డులో 50 సంవత్సరాలుగా తోపుడు బండ్లపై వ్యాపారాలు సాగించే వీధి విక్రయదారులను జీవీఎంసీ అధికారులు బీచ్ రోడ్డులో వ్యాపారాలు చేసుకొని వ్వకుండా ఇబ్బందుకు గురి చేస్తున్నారని బీచ్ వీధి వర్తకుల సంఘం ప్రతినిధి దుండి త్రినాధరావు వీధి విక్రయదారులతో భారతీయ జనతా పార్టీ విశాఖపట్నం పార్లమెంట్ జిల్లా అధ్యక్షులు రవీంద్ర మేడపాటిని కలిసి వినతిపత్రం అందజేశారు. 2012లో హాకర్స్ జోన్ ప్రకటించి గవ్వల దుకాణాలు నిర్మించి ఇచ్చి 2014లో బీచ్‌రోడ్డులో ఉన్న ఫుట్ పాత్‌లను విస్తరించే క్రమంలో ఫుట్ పాత్‌పై ఉన్న చెక్కబల్లలను తొలగించి తోపుడు బండ్లను తయారు చేసుకోమని చెప్పి ఇప్పుడు ఆ ప్రాంతాన్ని వైడింగ్‌జోన్‌గా మారుస్తామని చెప్పడంతో తమకు బతుకుతెరువు ప్రశ్నార్థకంగా అవుతుందని తెలిపారు. ఈ సందర్భంగా రవీంద్ర మాట్లాడుతూ జీవీఎంసీ అధికారులతో మాట్లాడి వారిసమస్యకు పరిష్కారం చూపే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

# నాతయ్యపాలెం ప్రజలకు న్యాయం చేస్తాం: ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి

గాజువాక, మే13, ప్రభాతవార్త.



నాతయ్యపాలెం గ్రామం నుండి కిమ్స్ ఐకాన్ ఆసుపత్రికి వెళ్లే బండి బాటను ఇటీవల ఈఎస్ఐ ఆసుపత్రి మూసివేయడంతో 69వ వార్డు వైసీపీ అధ్యక్షులు బోగాది సన్యాసిరావు ఆధ్వర్యంలో గ్రామ ప్రజలు స్థానిక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. దీంతో పలుమార్లు అధికారులకు ఎమ్మెల్యే సమస్యను వివరించారు. శనివారం గ్రామ ప్రజలుతో సహా ఎమ్మెల్యే నాగిరెడ్డి జేసీ కెస్ విశ్వనాధన్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. జేసీ మాట్లాడుతూ మంగళవారం పర్యటనకు వచ్చి స్వయంగా సమస్యను తెలుసుకుంటామన్నారు. ఔట్‌లేట్‌ను ఏర్పాటు చేసి గ్రామ ప్రజలకు బండి బాటను కల్పిస్తామని చెప్పారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగిరెడ్డి మాట్లాడుతూ నాతయ్యపాలెం గ్రామానికి న్యాయం జరిగే వరకూ తాను ఉంటానని అన్నారు. కార్యక్రమంలో బోగాది అప్పారావు, కనిమిరెడ్డి శ్రీను, బయ్యన్న శ్రీను, నరిపిల్లి బంగారయ్య, గోపిశెట్టి పరమేశ్, విరోతి చిన్నారావు తదితరులు పాల్గొన్నారు.

# మహనీయుల విగ్రహాలు ఏర్పాటు చేయాలంటూ వినతి



గాజువాక, మే13, ప్రభాతవార్త

గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి ఆధ్వర్యంలో విశాఖ జిల్లా జాయింట్ కలెక్టర్ కెఎస్ విశ్వనాధన్‌ను కలిసి బాబూ జగ్జీవన్‌రామ్ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ సభ్యులు పెదగంట్యాడ జంక్షన్ వద్ద డాక్టర్ బాబూ జగ్జీవన్‌రామ్, డాక్టర్ అంబేద్కర్ విగ్రహాల ఏర్పాటు చేయాలని వినతిపత్రం ఇచ్చారు. అనంతరం గత 20సంవత్సరాల నుండి పెండింగ్‌లో ఉన్న అంబేద్కర్, బాబూజగ్జీవన్‌రామ్ విగ్రహాలు పెదగంట్యాడ 75వ వార్డులో దళిత వర్గాలు ఎక్కువగా ఉన్న ప్రాంతం ఆ ప్రాంతంలో అంబేద్కర్, జగ్జీవన్‌రామ్ విగ్రహాలు పెట్టడానికి పర్మిషన్ ఇవ్వాలని కోరడం జరిగింది. కార్యక్రమంలో మార్టుపూడి పరదేశి, గంట్యాడ గురుమూర్తి, టేకేటి శ్రీను, గొందేశి వెంకటరమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సీతానగరంలో ట్రాన్స్‌ఫార్మర్ ప్రారంభం

గాజువాక, మే 13, ప్రభాతవార్త



జీవీఎంసీ 75వ వార్డు ఎస్సీ కాలనీలో సీతానగరం వద్ద ట్రాన్స్‌ఫార్మర్‌ను గాజువాక ఎమ్మెల్యే తిప్పల ఆనగిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీతానగరం ఎస్సీ కాలనీలో గత 12 సంవత్సరాల నుండి లోవోల్టేజీతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని సమస్యను పరిష్కరించాలని గడపగడపకు వైసీపీ కార్యక్రమంకు తాము వచ్చినప్పుడు ప్రజలు కోరారని వెంటనే 8లక్షల రుపాయలతో ట్రాన్స్‌ఫార్మర్‌ను వేయడం జరిగిందని చెప్పారు. కార్యక్రమంలో విద్యుత్ ఏఈ, నాయకులు మార్టుపూడి పరదేశి, గొందేశి శ్రీనివాసరెడ్డి, గంట్యాడ గురుమూర్తి, కొయ్య భారతి, కనితి వెంకటరావు, పిట్టారెడ్డి, టేకేటి పెంటయ్య, ములకలపల్లి వెంకటేశ్, టేకేటి రాజు, వెంకన్న, కనితి శివ, పెద్దాడ వెంకటరమణ, టేకేటి శ్రీను, మార్టుపూడి వెంటకేశ్, శంకర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# 14 నుంచి చాగంటి కోటేశ్వరరావు ప్రవచనాలు

విశాఖపట్నం మే 13, ప్రభాతవార్త



ప్రవచన సార్వభౌమ వాచస్పతి బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు ప్రవచమముగా నిర్వహిస్తున్న ధర్మ ప్రచార కార్యక్రమంలో భాగంగా గృహస్థాశ్రమ వైభవము ప్రవచన కార్యక్రమం ఈనెల 14, 15, 18 తేదీల్లో ప్రతిరోజు సాయంత్రం 6.30 గంటలకు విశాఖ వేదికగా సిరిపురం జంక్షన్ లో ఉన్న గురజాడ కళాక్షేత్రంలో నిర్వహిస్తున్నట్లు ధర్మవర్ధని ట్రస్ట్ నిర్వాహకులు చాగంటి షణ్ముఖ చరణ్ తెలియజేశారు. ఈ మేరకు శనివారం నగరంలోని ప్రముఖ హోటల్ నందు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కార్యక్రమాల వివరాలను వెల్లడించారు. తన పితృదేవులు డాక్టర్ చాగంటి కోటేశ్వరరావు రామాయణం, భారత భాగవతాలను (గ్రంథాలను) సారాంశాన్ని సమాజానికి పరిచయం చేసే విధంగా తెలుగు రాష్ట్రాల్లోనే కాక దేశమంతా ధర్మప్రచారం చేస్తున్నారని తెలిపారు. ఇతిహాసాలను నేటి సమాజానికి పరిచే వచ్చే విధంగా ప్రవచనాల రూపంలో బోధిస్తు సమాజంలో మార్పు ను తీసుకురావడానికి కాకుండా సమాజానికి మార్గదర్శకంగా పనిచేస్తున్నారని కొనియాడారు. ఆయన ప్రవచనాలు విని ఎందరో తమ జీవితాలను చక్కదిద్దుకున్నారని తెలిపారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలే కాకుండా సమాజ సేవలో భాగంగా అనేక విద్యాసంస్థల్లో విద్యార్థులకు నైతిక వ్యక్తిత్వ వికాసం వంటి విలువల బోధిస్తూ విద్యార్థుల్లో దేశభక్తిని భారతీయం కార్యక్రమం ద్వారా బలోపేతం చేస్తున్నారన్నారు. పేద గర్భిణీలకు సీమంతం చేసి పోషకాహారం అందించడం గో సంరక్షణ, అనాధ శిశువులకు ప్రతినెలా ఆటపాటలు, అందించడం దోమ, సన్యాసి, విద్యాంసుల వంటి కళాకారులకు చేయూతనిచ్చి ప్రోత్సహించడం వంటి అనేక సమాజ ఉపయోగకర కార్యక్రమాలు వివిధ సంస్థల సహకారంతో నిర్వహిస్తున్నారని తెలిపారు చాగంటి చే స్థాపించబడిన ధర్మవర్ధని ట్రస్ట్ ఆధ్వర్యంలో మరిన్ని ధార్మిక ఆధ్యాత్మిక, సాంస్కృతిక దేశభక్తి, కార్యక్రమాలను జరపడంలో భాగంగా విశాఖలో మూడు రోజులపాటు నిర్వహించే వైభవం

**గృహస్థాశ్రమ వైభవము:**

ప్రవచనామృత ధారావాహిక కార్యక్రమంలో గృహస్థాశ్రమ గొప్పదనం గృహస్తులు పాటించి వలసిన ధర్మాలు అనేక సమాజ హితకరమైన విషయాలను సమాహారంగా చాగంటి కోటేశ్వరరావు వినిపిస్తారని తెలిపారు. దీనికి ప్రవేశం ఉచితమన్నారు. ట్రస్టు సభ్యుడు సీఎంఆర్ సంస్థల అధినేత మావూరి వెంకటరమణ మాట్లాడుతూ విశాఖలో ఇటువంటి మంచి కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్న నిర్వాహకులను అభినందించారు. సమాజంలో వస్తున్న అనుగుణంగా కుటుంబ వ్యవస్థ చిన్నాభిన్నం మారు ్తలకు అవుతున్న ఈ తరుణంలో బ్రహ్మశ్రీ డాక్టర్ చాగంటి కోటేశ్వరరావు గురుపదేశం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఈ స్పీడ్ యుగంలో యువత తప్పుదారి పడుతున్నారని వారిని సరైన మార్గంలో వెళ్లడానికి ఆయన ప్రవచనాలు ప్రభావితం చేస్తామని భవిష్యత్తుకు మార్గదర్శకంగా ఉంటాయని అందువల్ల యువతీ యవకులు ముఖ్యంగా ఈ ప్రవచనాల కార్యక్రమంలో తప్పక పాలుపంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు ఇస్కమ్ టాక్స ఆఫీసర్ సూర్యారావు, రామ్మూర్తి నాయుడు, ఎంవివిఎన్‌ఎన్ మూర్తి పిఎస్ నారాయణ, భాష్కర రావు తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ మాతృదినోత్సవం సందర్భంగా పేద మహిళలకు చీరలు దుప్పట్లు పంపిణీ

విశాఖపట్నం, మే 13, ప్రభాతవార్త



శ్రీ గాయిత్రి వెల్ఫేర్ కల్చర్ యూత్ అకాడమీ రూపాకుల విశాలాక్షి చారిటబుల్ ట్రస్ట్ ప్రకృతి చికిత్సలయ మహారాణిపేట ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా రాజీవ్‌గాంధీ మానవసేవ జాతీయ అవార్డు గ్రహీత రూపాకుల రవికుమార్ పాల్గొని ముందుగా స్వాతంత్ర్య సమరయోధురాలు తామర పత్ర గ్రహీత రూపాకుల విశాలాక్షి చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లి ప్రేమకకు ఎల్లలు లేవని నిలువుటద్దమని అమృతము తేనె కన్నా తీయనిది అని అన్నారు. ఆదర్శ గృహిణీగా ఇంటిని దిద్దే ఇల్లాలుగా అనేక సంస్కరణలకు నాంది పలికినది మాతృదేవత అని అన్నారు. తల్లిదండ్రులను ప్రత్యేక దేవతలకు భావించి వీరిని పూజించి గౌరవించే పద్దతి భారతదేశ ప్రాచీన సంస్కృతిలోనే ఉన్నది ప్రపంచవ్యాప్తంగా మాతృదినోత్సవానిన పండగలాగా ఘనంగా నిర్వహిస్తారు చరిత్రలో తల్లికి ఉన్నత స్థానాన్ని కల్పించిన ఘనత భారతదేశానిదే నేటి సమాజంలో మహిళలు అన్ని రకాలుగా వివక్షకు గురుఅవుతున్నారు. సమాజాన్ని తీర్చిదిద్దవలసిన బాధ్యత మహిళదే ఇంటి ఇల్లాలు చదువు దేశానికి వెలుగు మహిళా అన్ని రంగాలలో ముందంజలో ఉండాలని మహిళా సాధికారత లక్ష్యంగా ప్రధాని మోడీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎస్ లక్ష్మీనారాయణ, డా.ఎస్ శ్రీలక్ష్మి, ఎస్ మహేష్, ఎస్ చాతుర్య, క్షీరాబ్ధి దుతి, గేదెల శ్రీహరి, సిహెచ్ విజయలక్ష్మి, మంగ రమణ, బంగారమ్మ, కొండమ్మ, గౌరీ శంకర్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం పేద మహిళలకు చీరలు, దుప్పట్లు పంచారు.

# తెలుగువారి గుండె చప్పుడు ఎన్టీఆర్

## ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు



విశాఖపట్నం, మే 13, ప్రభాతవార్త

తెలుగు చలన చిత్ర సీమలో వెలగడమే కాకుండా తెలుగుదేశం పార్టీ స్థాపకుడిగా తెలుగు బాషకు అత్యున్నతమైన ప్రాధాన్యతనిచ్చి విశ్వమంతటకు ఆదర్శంగా నిలిచిన ఏకైక వ్యక్తి నందమూరి తారక రామారావు అని విశాఖ తూర్పు ఎమ్మెల్యే వెలగపూడి రామ కృష్ణబాబు అన్నారు. నట రత్న డా.ఎన్టీఆర్ శత జయంతోత్సవాలను పురస్కరించుకొని స్వరాంజలి, స్వరార్చన సాంస్కృతిక సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం డాబాగార్డెన్స్ అల్లూరి విజ్ఞాన కేంద్రంలో జయమ్మ నిశ్చమమ్మురా శీర్షికన సినీ సంగీత విభావరి నిర్వహించారు. ఎమ్మెల్యే వెలగపూడి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించి ఉపకార్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కంచర్ల అచ్యుత్‌రావును ఎన్‌ఈఆర్ సేవా పురస్కారంతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కళాసంస్థల అధ్యక్షులు మహ్మద్ ఖాన్ తెదేపా నాయకుకలు బైరెడ్డి పోతన్న రెడ్డి ఘంటాసాల స్పోర్ట్స్ అండ్ కల్చరల్ అసోసియేషన్ కార్యదర్శి చెన్నా తిరుమలరావు సోషల్ మీడియా రాష్ట్ర చైర్మన్ సన్‌మూర్తి హైమర్ రైట్స్ కౌన్సిల్ కార్యదర్శి మంత్రి శ్యామ్‌సుందర్, అధ్యాత్మికవేత్తలు ఎంవీ రాజశేఖర్, ఫణిస్వామి, నిర్వాహకులు డి.భూపతిరావు, ఎం కృష్ణంరాజు తదితరులు పాల్గొని మాట్లాడారు. ఆకుట్టకున్న ఎన్టీఆర్ చిత్రగీతాలు అనేక గీతాలను ఆలపించారు. ఈ కార్యక్రమంలో కీబోర్డు పై సోమేశ్ తడలాల పై శివ, అప్పలరాజు, ప్యాడ్స్ పై బాబ్జి, జాజ్ పై పైడి రాజు చక్కని వాద్య సహకారాన్ని అందించారు.

# శ్రీశ్రీశ్రీ పెంటమాంబ అమ్మవారి ఉత్సవాలు



గాజువాక, మే 13, ప్రభాతవార్త

హిమాచల్‌నగర్ గ్రామ దేవత శ్రీశ్రీశ్రీ పెంటమాంభ అమ్మవారి ఉత్సవాలు ఈనెల 11వ తేదీన ప్రారంభమయి 15వ తేదీ సోమవారం ప్రధాన పండగ అమ్మవారి అనుపు మహోత్సవంతో ముగుస్తాయి. ఇందులో భాగంగా శనివారం ఆలయ ప్రాంగణంలో స్థానిక మహిళలచే పండిత ఎన్‌ఎస్‌వి ప్రసాద్‌శర్మ సారథ్యంలో సామూహిక లక్ష కుంకుమార్చన జరిగింది. గ్రామ ప్రజలు అమ్మవారిని ఆరాధించే భక్తులు సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్ధించారు. అనంతరం భక్తులు రాయగడ శ్రీశ్రీశ్రీ మజ్జిగౌరమ్మ తల్లిని, శ్రీశ్రీశ్రీ చింతాలమ్మ తల్లిని, ప్రధాన అమ్మవారు శ్రీశ్రీశ్రీ పెంటమాంభ అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారుదివారం కూడా అమ్మవార్లకు ప్రత్యేక పూజలు ఉంటాయని ప్రధాన పండగ సోమవారం ఉదయం 7గంటల నుండి అమ్మవారిని దర్శనం కల్పిస్తామని సాయింత్రం 4గంటల నుండి పరస, అమ్మవారి అనుపు కార్యక్రమంలో కాంతారా శక్తి వేషాలు, కోలాటాలు, కాంగోడాన్సులు, సేవ గరిడి, డప్పులతో డాన్సు బేబీ డాన్సు ప్రోగ్రాంతో బాణసంచాలతో కడు రమ్యంగా అంరగంగ వైభవంగా అమ్మవారి ఊరేగింపు జరుగుతుందని కావున భక్తులు పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులుకాగలరని ఆలయ చైర్మన్ నమ్మి గౌరీశ్వరరావు కోరారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త నమ్మి అచ్చియమ్మ, కమిటీ అధ్యక్షులు గండేపల్లి షణ్ముఖ గరునాధరావు, ఓయిబోయిన వెంకటలక్ష్మి, సిగటాపు విశాల్‌బాబు, సాలాపు రవి, కర్రి అజయ్, జి.లక్ష్మీనారాయణ, ఓ.గిరీష్‌యాదవ్ తదితర కమిటీ సభ్యులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## లోకేష్‌బాబు యువగళం పాదయాత్రకు సంఘీభావ పాదయాత్రను విజయవంతం చేయండి

### భీమిలి నియోజకవర్గం టిడిపి ఇన్‌చార్జ్ కోరాడ రాజబాబు



భీమునిపట్నం, మే 13, ప్రభాతవార్త

భీమిలి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శనివారం భీమిలి నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జ్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కోరాడ రాజబాబు అధ్యక్షతన నియోజకవర్గ సర్వ సభ్య సమావేశం నిర్వహించి తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి మాజీ మంత్రి యువనేత నారా లోకేష్‌బాబు చేపట్టిన యువగళం పాదయాత్ర 100 రోజులు పూర్తి అవుతున్న సందర్భంగా వారి పాదయాత్రకు సంఘీభావం తెలుపుతూ నియోజకవర్గంలో చేపడుతున్న సంఘీభావ పాదయాత్రకు రూపకల్పన చేసుకోవటం కోసం అత్యవసర సమావేశం నిర్వహించి తగు సలహాలు సూచనలతో పాదయాత్ర రూట్ మ్యాప్ నిర్ణయించి విజయవంతంగా పాదయాత్రను పూర్తి చేసే విధంగా దిశా నిర్దేశం చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు విశాఖ పార్లమెంట్ రైతు ప్రధాన కార్యదర్శి భీమిలి రూరల్ పార్టీ మండల ప్రెసిడెంట్ డి.ఏ.ఎన్.రాజు, రాష్ట్ర వాణిజ్య విభాగ ఉపాధ్యక్షులు కసిరెడ్డి దామోదర్ రావు, మూడో డివిజన్ కార్పొరేటర్ గంటా అప్పలకొండ, విశాఖ పార్లమెంట్ అధికార ప్రతినిధి దాసరి శ్రీనివాసరావు, రాష్ట్ర టిఎన్‌టియుసి ప్రధాన కార్యదర్శి నాగోతి శివాజీ, విశాఖ పార్లమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ పిట్ట సురేష్, సెక్రెటరీ బోడపూడి దొరబాబు, విశాఖ పార్లమెంట్ సెక్రటరీ సరగడ అప్పారావు, సెక్రెటరీ నాగోతి సూర్యప్రకాష్, విశాఖ పార్లమెంట్ యువత ఉపాధ్యక్షులు గన్రెడ్డి రమేష్, నియోజకవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలు బోయి రమాదేవి, ఉపాధ్యక్షురాలు వాసుపల్లి పోలమ్మ, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు పతివాడ రాంబాబు, నియోజకవర్గ వాణిజ్య విభాగ అధ్యక్షులు తాట్రాజ్ అప్పారావు, జనరల్ సెక్రెటరీ గుండు గోవిందరావు( చిన్నబాబు), ఉపాధ్యక్షులు కంటబోతు ఎర్రి నాయుడు, నియోజకవర్గ యువత అధ్యక్షులు షినగం రామకృష్ణ, ఉపాధ్యక్షులు పాసి త్రినాథ్‌కుమార్, జనరల్ సెక్రెటరీ దంతులూరి సిద్ధార్థ వర్మ, ఆనందపురం మండల పార్టీ ప్రెసిడెంట్ బొద్దాపు శ్రీనివాస, జీవీఎంసీ 1,4,5, వార్డు పార్టీ ప్రెసిడెంట్లు తమ్మిన సూరిబాబు, పాసి నర్సింగరావు, నాగోతి సత్యనారాయణ,గొట్టిపిల్లి ఎంపీటీసీ దొంతల కనకరాజు, సీనియర్ నాయకులు చిలకా నర్సింగరావు, ఎల్వి ప్రకాష్ ఒకటో వార్డు తెలుగు యువత అధ్యక్షులు గరే సదానంద, విశాఖ పార్లమెంట్ సెక్రెటరీ పిల్ల రాజేష్ తదితర నియోజకవర్గ ముఖ్య నాయకులు పాల్గొనడం జరిగింది.

### కేజీబీవీ విద్యార్థినినీ దుశ్శాలువాతో సత్కరించిన

## భీమిలి నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జ్ కోరాడ రాజబాబు



భీమునిపట్నం, మే 13, ప్రభాతవార్త

భీమిలి నియోజకవర్గ పరిధి ఆనందపురం మండలం కేజీబీవీ పాఠశాలలో పదో తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు 588/600 సాధించి కేజీబీవీ పాఠశాలల్లో ఆంధ్ర రాష్ట్రంలో రెండవ స్థానం సాధించిన లోడగలవాని పాలెం గ్రామానికి చెందిన చిరంజీవి నమ్మి భారతిని ప్రశంసిస్తూ భీమిలి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో దుస్సాలువాతో సత్కరించిన భీమిలి నియోజకవర్గం టిడిపి ఇన్‌చార్జి, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ కోరాడ రాజబాబు వారితోపాటు రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు, విశాఖ పార్లమెంట్ రైతు ప్రధాన కార్యదర్శి భీమిలి రూరల్ పార్టీ అధ్యక్షులు డిఏఎన్ రాజు, రాష్ట్ర వాణిజ్య విభాగ ఉపాధ్యక్షులు కసిరెడ్డి దామోదర్ రావు, సరగడ అప్పారావు, జీవీఎంసీ మూడో వార్డ్ కార్పొరేటర్ గంటా అప్పలకొండ, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు బోయి రమాదేవి, విశాఖ పార్లమెంట్ యువత ఉపాధ్యక్షులు గన్రెడ్డి రమేష్, నేలతేరు మాజీ ఎంపీటీసీ లోడగల వెంకటరమణ, గొట్టిపెల్లి ఎంపీటీసీ దొంతల కనకరాజు నియోజకవర్గ తెలుగు యువత, అధ్యక్షులు షినగం రామకృష్ణ, నియోజకవర్గ నాయకులు పాలొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ విజయం దేశ రాజకీయాలకు ఆదర్శం

### రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సభ్యులు నియోజక వర్గ ఇన్‌చార్జ్ తెడ్డు రామదాసు



భీమునిపట్నం, మే 13, ప్రభాతవార్త

కర్ణాటక రాష్ట్రంలోని కాంగ్రెస్ పార్టీ విజయం దేశ రాజకీయాలకు ఆదర్శం, ఈ సందర్భంగా తెడ్డు రామదాసు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సభ్యులు నియోజక వర్గ ఇన్‌చార్జ్ ఆధ్వర్యంలో కేక్ కటింగ్ స్థానిక ఘంట స్తంభం వద్ద జరిగినది. దేశంలో రాహుల్ గాంధీ నాయకత్వాన్ని ప్రజలు కోరుకుంటున్నారు. దీనికి కారణం రాజకీయాలకతీతం గా తలపెట్టినటువంటి భారత్ జూడో యాత్ర కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు ప్రజలను చైతన్యపరిచే విషయం పెను మార్పులు తీసుకొచ్చింది. కేంద్రంలోని బిజెపి అవినీతి, అధిక రేట్లు ప్రజలపై నిర్లక్ష్యపు వైకిరే ప్రధాన కారణమని రాష్ట్రంలో అభివృద్ధి లేదు, పరిశ్రమలు లేవు, సామాన్యులపై అధికధరలు పెరిగిన నిరుద్యోగం పరిపాలనపై నిబద్ధతలేని ఈ రాష్ట్ర ప్రభుత్వం ఏ విధంగా ఉందో అందరికీ తెలుసు నని భవిష్యత్తులో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ తెలుగు రాష్ట్రాలలో కాంగ్రెస్ పార్టీ మల్లికార్జున కార్గే అధ్యక్ష తన రాహుల్ గాంధీ నాయకత్వంలోని ఆలోచన విధానాలతో రానున్న 2024 అసెంబ్లీ ఎన్నికలలో ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గిడుగు రుద్రరాజు నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని ఆశాభావాన్ని వ్యక్తపరుస్తున్నామని సీనియర్ కాంగ్రెస్ నాయకులు నిమ్మకాయల పైడిరాజు, గురుమూర్తి, కాటా సన్యాసిరావు, వాసుపల్లి ఎల్లారావు, వెరు పండ శేఖర్, తెడ్డు అఖిల్ పాల్గొన్నారు.

## గోపిబాబు స్థాయి మరిచి మాట్లాడకు..

పద్మనాభం, మే 13, ప్రభాతవార్త



విశాఖపట్నం జిల్లా పద్మనాభం మండలంలో ఉన్న వైఎస్సార్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాబోయే సార్వత్రిక ఎన్నికలలో భీమిలి ఎమ్మెల్యేగా నిలబడి గెలిచేది ముత్తంశెట్టి శ్రీనివాసరావు అని ఈ సందర్భంగా పద్మనాభం మండల పార్టీ అధ్యక్షులు కే.లక్ష్మణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పద్మనాభం మాజీ ఎంపీపీ డి.గోపిబాబు చేసిన ఆరోపణలను ముక్తకంఠంతో ఖండించారు. మాజీ ఎంపీపీ డి.గోపి బాబు వైఎస్సార్ పార్టీకి ఎటువంటి సంబంధం లేదని గత సార్వత్రిక ఎన్నికలలో గాని ఎంపీటీసీ జడ్పీటీసీ ఎన్నికలలో గాని పంచాయితీ ఎన్నికలలో గాని వైఎస్సార్ పార్టీకి ఏ విధంగా సపోర్ట్ చేయకపోయినా స్థానికం గురించి అతను మాట్లాడడం విడ్డూరంగా ఉన్నదని తెలిపారు. స్థానికత అంటే నీకేమైనా తెలుసా, సొంత పార్టీలోనే ఉంటూ గెలిచిన ఏ ఎమ్మెల్యేతో కూడా సఖ్యంగా ఉండని నీవు సొంత గ్రామాన్ని వదిలి వెళ్లి పోయిన నువ్వు స్థానిక గురించి మాట్లాడుతుంటే దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందని, ప్రస్తుత భీమిలి ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు రాష్ట్రంలో ఏ ఎమ్మెల్యే చేయ్యని విధంగా అభివృద్ధి కార్యక్రమాలను భీమిలి నియోజకవర్గంలో చేశారని గడపగడపకు తిరిగి ప్రజా సమస్యలు తెలుసుకుని వెంటనే సత్వర పరిష్కార మార్గాలను అడుగులు వేశారని నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి, దోపిడీ అవినీతి ఆరోపణలు కబ్జాలు లంచగొండి తనాన్ని నిరోధించి అభివృద్ధికి పాటుపడే అటువంటి ఎమ్మెల్యేను డి.గోపిబాబు విమర్శించే హక్కు గాని ఆరోపణలు చేసే హక్కు గాని లేదని పద్మనాభ ఎంపీపీ కె.రాంబాబు జెడ్పీటీసీ ఎస్.గిరిబాబు ఈ సమా వేశంలో తెలిపారు. ఇకపైనా మాట్లాడేటప్పుడు ఆలోచించి నోరు అదుపులో పెట్టుకునేటట్లు ఉండాలని, కుటిల రాజకీయాలు స్వార్థ రాజకీయాలు మీ రాజకీయ అవసరం కోసం ఎంతటి వారినైనా బలి తీసు కునే నువ్వు నిజాయితీ పరుడైన ఎమ్మెల్యే విమర్శించే స్థాయి నీది కాదా అని అనంతవరం సర్పంచ్ గొర్లిపోటు ఎర్రి బాబు డి.గోపి బాబుని హెచ్చరించారు. పద్ధతి మార్చుకోకపోతే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవలసి ఉంటుందని పార్టీలో నీలాంటి వాళ్ళు ఉంటే పార్టీకి దరిద్రం శని అని ఈ విషయాలన్నిటిపై మూడు జిల్లాల రీజనల్ కో-ఆర్డినేటర్ వైవి సుబ్బారెడ్డికి, పార్టీ అధిష్టానానికి తెలియపరచామని త్వరలో దీనిపై తుది నిర్ణయం వస్తుందని విలేకరుల సమావేశంలో తెలిపారు. పద్మనాభ మండలంలో ఉన్న అన్ని గ్రామ పంచాయతీల సర్పంచులు ప్రాంతంగి పిఏసిఎస్ చైర్మన్ అముజూరి అప్పారావు, నాయుడు ఈశ్వర రావు విలాస్ స్వాన్ పాలెం ఎంపిటీసీ బోని సన్యాసి నాయుడు రేవిడి ఎంపిటీసీ ఎన్.సన్యాసప్పుడు గ్రామాల ఎంపిటీసీలు పార్టీ గ్రామ అధ్యక్షులు పాల్గొని గోపిబాబు తీరును ఎండగట్టారు.

## విద్యుత్ ఘాతానికి యువకుడు మృతి



హుకుంపేట, మే 13, ప్రభాతవార్త

మండల కేంద్రంలో పెళ్లి పనులు నిర్వహిస్తూ విద్యుత్ ఘాతానికి బలైన సంఘటన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. హుకుంపేట మండలం పాటి మామిడి గ్రామానికి చెందిన కిలో ప్రవీణ్(22) అనియువకుడు హుకుంపేటలో జరుగుతున్న పెళ్లికి టెంటు పనులు నిర్వహిస్తుండగా టెంట్ తాలూకా ఇనుప రాడ్ విద్యుత్ వైర్‌కు తగిలి తీవ్ర ప్రమాదానికి లోనయ్యాడు. దీనిని గమనించిన కుటుంబ సభ్యులు హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు. అప్పటికే పరిస్థితి విషమించిన యువకుడు 108కి సమాచారం అందించి పాడేరు జిల్లాఆసుపత్రికి తరలించే క్రమంలోనే మృతి చెందాడు. అయితే ఆసుపత్రి సిబ్బంది సరైన సమయానికి వైద్య సేవలు అందించకపోవడంతో యువకుడు మృతి చెందాడని బంధువుల ఆరోపించారు.

## అమ్మవారి జాతర విజయ వంతం చేయండి : ఐటిడిఏ పిఓ వి.అభిషేక్



పాడేరు, మే 13, ప్రభాతవార్త

అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి శ్రీశ్రీశ్రీ మోద కొండమ్మ అమ్మవారి జాతరను విజయవంతం చేయాలని ఐటిడిఏ పిఓ వి.అభిషేక్ స్పష్టం చేశారు. మోదకొండమ్మ జాతర నిర్వహణ, ఏర్పాట్లుపై శనివారం ఆయన కార్యాలయంలో అధికారులతో సమావేశం నిర్వహించారు. తాగునీటి సదుపాయాలు, మరుగుదొడ్లు ఏర్పాట్లు, రవాణా సౌకర్యాలు, ఆహార పొట్లాల పంపిణీ, కార్నివాల్ నిర్వహణపై సమీక్షించారు. ఈ పంట ఆయన మాట్లాడుతూ అధికారులకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాలని పేర్కొన్నారు. జాతరకు వచ్చే భక్తులకు తాగునీటి సదుపాయాలు, ఆహార పొట్లాలు పంపిణీ చేయాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యాక్రమాలపై ప్రదర్శన స్టాల్సును పక్కాగా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. జాతరలో నిరంతరం పారిశుద్ధ్యం పనులు చేపట్టాలన్నారు. వైద్య సిబ్బంది, వైద్యాధికారులు అప్రమత్తంగా ఉండాలని, అవసరమైన మందులు, అంబులెన్సులను అందుబాటులో ఉంచాలని వైద్య ఆరోగ్య శాఖ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఏ సహాయ ప్రాజెక్టు అధికారులు వి.ఎస్.ప్రభాకరరావు, ఎం.వేంకటేశ్వరరావు, గిరిజన సంక్షేమ శాఖ ఇఇ డి.వి.ఆర్.ఎం. రాజు, రహదారులు భవనాల శాఖ ఇఇ బాల సుందరబాబు, జిల్లా వైద్యఆరోగ్య శాఖాధి కారి డా.జమాల్ భాషా, ఐటిడిఏ పరిపాలనాధికారి హేమలత, గ్రామీణ నీటి సరఫరా విభాగం ఇఇ లీలా క్రిష్ణ, డిఇ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## ఐదుగురు ఉపాధ్యాయుల అరెస్టు, రిమాండ్‌కు తరలింపు : సీఐ బాజీ లాల్

రంపచోడవరం, మే 13, ప్రభాతవార్త

అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం జడ్డంగి జిల్లా పరిషత్ హైస్కూల్‌లో చదువుతున్న విద్యార్థినులను పట్ల అసభ్యంగా ప్రవర్తించిన కేసులో ఐదుగురు ఉపాధ్యాయులను అరెస్టు చేసి రంపచోడవరం కోర్టులో హాజరుపర్చగా మేజిస్ట్రేట్ రిమాండ్ విధిస్తూ తీర్పు నిచ్చారని రాజవొమ్మంగి సి.ఐ షేక్ బాజీలాల్ అన్నారు. జడ్డంగి గ్రామ జిల్లాపరిషత్ హైస్కూల్ విద్యార్థినులను అదే పాఠశాలకు చెందిన ఐదుగురు ఉపాధ్యాయులు వేధించినట్లు ఫిర్యాదులు అందడంతో విచారించి, పోక్సో చట్టం, మరో ఎనిమిది సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్లు శనివారం సిఐ షేక్ బాజీలాల్, జడ్డంగి ఎస్.ఐ షరీఫ్‌లు తెలిపారు. ఐదుగురు ఉపాధ్యాయులను రాజమండ్రి సెంట్రల్ జైలుకు తరలించినట్లు ఎస్.ఐ. షరీఫ్ అన్నారు.

## ఎగ్జిబిషన్ స్టాల్స్ పరిశీలించిన ఐటీడీఏ పీవో అభిషేక్



పాడేరు, మే 13, ప్రభాతవార్త

మోదకొండమ్మ జాతర సందర్భంగా వివిధ ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో స్థానిక జూనియర్ కళాశాల మైదానం వద్ద ఏర్పాటు చేస్తున్న ప్రదర్శన స్టాల్స్ ఏర్పాట్లను ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి వి.అభిషేక్ శనివారం పరిశీలించారు. అధికారులకు స్టాల్స్ ఏర్పాట్లపై పలు సూచనలు చేశారు. ఐటిడిఏ కాఫీ విభాగం, ఉద్యానవన విభాగం, వీడీవీకే, పశుసంవర్ధక శాఖ, సమాచార పౌర సంబంధాల శాఖ, వైద్య ఆరోగ్యశాఖ, ఐసిడిఎస్ తదితర స్టాల్స్‌ను ఏర్పాటు చేస్తున్నారు.

## ఉపాధి హామీ పనులు కల్పించాలని ధర్నా




హుకుంపేట, మే 13, ప్రభాతవార్త

ఉపాధి హామీ పనులు కల్పించాలని కోరుతూ మండల కేంద్రంలో గల ఎంపీడీవో కార్యాలయం ముందు గిరిజన సంఘ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం సందర్భంగా గిరిజన సంఘం మండల కార్యదర్శి తాపుల కృష్ణారావు మాట్లాడుతూ బూర్జ పంచాయతీ సులపకోని, కొండయ్యపాడు గ్రామాలకు చెందిన ఉపాధి కూలీలకు పనులు కల్పించాలని డిమాండ్ చేశారు. ఉపాధి పనులు ప్రారంభమై రెండు నెలలు గడుస్తున్నా నేటికీ పనులు కల్పించకపోవడం శోచనీయమన్నారు. పాత పనులు లేక పట్టణాలకు వలస వెళ్లి ప్రాణాలు పోగొట్టుకుంటున్నారని ఆరోపించారు. ఉపాధి పనులు కల్పించడంలో అధికారులు నిర్లక్ష్యంగా వహించడం తగదని ఈ గ్రామాలకు తక్షణమే ఉపాధి పనులు కల్పించాలని లేనిచో ది కూలీలతో మండల పరిషత్ కార్యాలయం ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు సూడుపల్లి కొండలరావు లక్ష్మణరావు ఎల్లో రామారావు మజి చంద్రన్న చిట్టిబాబు తులసిబాబు తదితరులు పాల్గొన్నారు.

## చింతూర్ డివిజన్‌లో 1000 కోట్ల వైసిపి అవినీతిపై ఎఎస్పీ చింతూరుకి బిజెపి చార్జీషీట్



మోతుగూడెం/చింతూరు, మే13, ప్రభాతవార్త

చింతూర్ డివిజన్‌లో వైసిపి నాయకులు అవినీతి అధికారులు ఇసుక 600 కోట్లు, గంజాయి 200కోట్లు, రోడ్ల, గృహ నిర్మాణ పథకం ద్వారా వెలుగు జల్ జీవన్ స్కీం జిసిసిలో జరిగిన అవకతవకలు కలిపి 200లు, 800 మొత్తం 1000కోట్ల ప్రజాధనం లూటీ దోపిడీ జరిగింది. దీనిపై ఏసిబి లేదా సిబిఐతో విచారణ జరిపించాలని బిజెపి డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు ఏఎస్పి కార్యాలయంలో ఏ.ఎస్.పి.కి ప్రజా చార్జిషీట్‌ను సమర్పించారు. ఈ సందర్భంగా చింతూరు సెంటర్లో బిజెపి కార్యకర్తలు అవినీతిని అరికట్టాలని, గంజాయి, గుండాల ఇసుక రాంపును వెంటనే ఆపాలని నినాదాలతో ప్రదర్శన ర్యాలీ చేస్తూ ఎఎస్పీ కార్యాలయానికి వెళ్ళి చార్జ్ చీటు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి పాయం వెంకయ్య ప్రసంగిస్తూ మొత్తం 1000కోట్ల అవినీతి స్థానిక ఎం.ఎల్.ఏ ఎం.పి.ఎం.ఎల్.సీ వారి కనుసన్నల్లో కొనసాగుతుందని ఆరోపించారు. జిసిసిలో కొంతమంది అవినీతి అధికారుల వల్ల ఆ శాఖ మొత్తం అవినీతి మాయమయిందని గంజాయి అక్రమ రవాణాలో పోలీసు అధికారుల పాత్రపై విచారణ జరపాలని డిమాండ్ చేశారు. రోడ్లు, జల్ జీవన్ స్కీమ్ పథకం తీవ్ర అవినీతిమైందని నిధులు ఏమౌతున్నాయని బిజెపి నాయకులు ప్రశ్నించారు. కరోనా నిధులు దుర్వినియోగంపై విచారించాలని కోరారు. బిజేపి మండల పార్టీ అధ్యక్షులు డివిఎస్ రమణారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా బిసి నాయకులు ముత్యాల రాంబాబు, కూనవరం మండల కన్వీనర్ కేవి.రమణ, సవలం ముత్తమ్మ వీర్రజు, పాయం రాములు, సొడి వెంకట్రావు, పుసం నాగమ్మ, పాయం ముత్తయ్య సవలం వేరయా వెట్టి రాము వెట్టి సీత సవళం రమణ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాసామగ్రి అందజేసిన ఎమ్మెల్యే గణేష్



నర్సీపట్నం, మే 13, ప్రభాతవార్త

జిల్లా స్పోర్ట్స్ వారు ఇచ్చిన క్రీడా సామాగ్రిని శనివారం నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ చేతుల మీదుగా నర్సీపట్నం క్రీడాకారులకు అందజేశారు. అనకాపల్లి జిల్లా స్పోర్ట్స్ అథారిటీ వారి అధ్వర్యంలో నర్సీపట్నంలో సమ్మర్ కోచింగ్లో భాగంగా ఎన్టీఆర్ మినీ స్టేడియంలో ఆర్చరీ, బాక్సింగ్, వూషూ, థాయ్ కోండో, వాలీబాల్, వెయిట్ లిఫ్టింగ్ మొత్తం ఆరు క్రీడలకు సంబంధించి క్రీడా సామాగ్రిను క్రీడాదికారి నగిరెడ్డి సూర్యారావు అందజేసినట్లు శాప్ కోచ్ అబ్బు తెలిపారు. అలాగే సీఎం కప్ బాక్సింగ్ గోల్డ్ సాధించిన బోంతు మౌనిక, కొలుకుల కృష్ణవేణిలను ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో నింజాస్ అకాడెమీ డైరెక్టర్స్ వెలగా నారాయణరావు, లగుడు శ్రీనివాస్, వెలగా జగన్నాథ్, వూషూ కోచ్ శేఖర్ పాల్గొన్నారు.

### నారా లోకేష్ యువగళం వంద రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా

## మాజీ మంత్రి అయ్యన్న ఆధ్వర్యంలో పాదయాత్ర



నర్సీపట్నం, మే 13, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా నర్సీపట్నం నియోజవర్గం నర్సీపట్నంలోని మాజీ మంత్రి చింతకాయల అయ్యన్న పాత్రుడు ఇంటి వద్ద తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు తోటి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్ర సోమవారం నాటికి 100 రోజులు ప్రయాణం 1250 కిలోమీటర్లు నడక చేసినందుకు మద్దతుగా మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు సోమవారం పాదయాత్ర నిర్వహించాలని నిర్ణయించారు. సోమవారం సాయంత్రం నర్సీపట్నం మరిడి తల్లిగుడి వద్ద నుండి పాదయాత్ర ప్రారంభిస్తారు. మరిడి తల్లి గుడి దగ్గర నుండి కోమటి వీధి, ఐదు రోడ్ల జంక్షన్, కృష్ణ బజార్ అబీద్ సెంటర్‌కు వచ్చి డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి తదనంతరం కనకదుర్గమ్మ గుడి వద్దకు చేరుకుని అమ్మవారికి పూజలు చేసి యువ గళం యాత్ర సంపూర్ణంగా విజయవంతం కావాలని కోరుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో చింతకాయల రాజేష్, మండల తెలుగుదేశం పార్టీ మండల ప్రెసిడెంట్లు, తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## మద్ది గ్రామ కళ్యాణ మండపంలో నూతన ఓటర్ ట్యాంక్ నిర్మాణంతో నీటి సమస్యకు పరిష్కారం



పద్మనాభం, మే 13, ప్రభాతవార్త

పద్మనాభం మండలం మద్ది గ్రామ పంచాయితీలో ఉన్న కళ్యాణ మండపంలో మంచినీటి సమస్యకు పద్మనాభం ఎంపీపీ కె.రాంబాబు పట్టుదలతో సమస్యకు పరిష్కార మార్గం అయ్యింది. కార్పొరేట్ స్థాయిలో అన్ని మౌలిక వసతులతో సుందరవంతమైన కళ్యాణ మండపం నిర్మాణం ఎంపీపీ రాంబాబు పట్టుదలతో నిర్మాణం చేపట్టడం జరిగింది. అదే కళ్యాణ మండపంలో త్రాగునీటి సౌకర్యార్థం మినీ వాటర్ ట్యాంక్ నిర్మాణం చేపట్టి భీమిలి ఎమ్మెల్యే అవంతి శ్రీనివాసరావు చేతులు మీదుగా ప్రారంభోత్సవం చేయడంతో ప్రజలందరూ హర్షతు కేతాలు తెలిపారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పద్మనాభం జడ్పిటిసి ఎస్.గిరిబాబు మద్ది గ్రామ సర్పంచ్ బి.సత్యనారాయణ సన్యాసమ్మ మద్ది గ్రామ మాజీ ఎంపీటీసీ బి.శ్రీనివాసరావు గ్రామ సీనియర్ వైసీపీ నాయకులు బి.ఎర్రి నాయుడు పంచాయితీ వార్డు సభ్యులు పెద్దసంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## విశాఖ జిల్లా ఖజానా కార్యాలయంలో హెల్ప్‌డెస్క్‌ను ఏర్పాటు చేయాలి : యుటిఎఫ్ డిమాండ్



విశాఖపట్నం, మే 13, ప్రభాతవార్త

జివో నెంబర్ 84 ద్వారా జీవీఎంసీ ఉపాధ్యాయులకు, ప్రధానోపాధ్యాయులు ఎంఈఓ ద్వారా జీతాలు డ్రా చేసుకునే అవకాశం ప్రభుత్వం కల్పించినప్పటికీ, గత నెల జీతాలు బిల్లులు సమర్పించడంలో తలెత్తిన సాంకేతిక సమస్యలను సిఎఫ్ఎంఎస్ అమరావతి వారు పరిష్కరించడంలో పూర్తిగా విఫలమయ్యారని యుటిఎఫ్ ఆవేదన వ్యక్తం చేశారు. భీమిలి ఎంఈఓ పరిధిలో జీవీఎంసీ ఎంఎఫ్‌సీ యూపీ స్కూల్ జీవీఎంసీ 2వ వార్డు స్కూల్‌లో పని చేస్తున్న 14 మంది ఉపాధ్యాయులు తన డిడిఓ పరిధిలోకి రాకుండా అర్బన్ డిఇ పరిధిలో మ్యాపింగ్ అవ్వడం జరిగిందని జిల్లా అధ్యక్షుడు ప్రధాన కార్యదర్శులు అంబేద్కర్ దాసరి నాగేశ్వరరావు అన్నారు. ఈ సమస్యను పరిష్కరించమని, భీమిలి ఎంఈఓ ఏప్రిల్ 26న సీఎఫ్ఎంఎస్ అధికారులకు తగు ఆధారాలతో కోర్రీ పెట్టినప్పటికి ఇప్పటికి కూడా సమస్య పరిష్కారం కాలేదు. దీనితో 14 మంది ఉపాధ్యాయులకు జీతాలు లేని పరిస్థితి, అదే విధంగా మధురానగర్ పాఠశాలలో కూడా టిఎఎన్ నంబర్ సమస్య కారణం వారికి కూడా జీతాలు బిల్ పెట్టలేకపోవడం వలన 20 మంది ఉపాధ్యాయులు నష్టం జరిగిందని వారన్నారు. ఈ విధంగా చాలామంది ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లు ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితి! విశాఖ జిల్లా ఖజానా శాఖ కార్యాలయంలో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసి, సత్వర సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులు చొరవ చూపాలని, లేనియెడల ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ విశాఖజిల్లా పక్షానా పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

## నేడు అభయాంజనేయ స్వామి జయంతోత్సవాలు

### ఘనంగా ఏర్పాట్లు.... భారీ అన్న సమారాధన



నక్కపల్లి, మే 13, ప్రభాతవార్త

హనుమాన్ సేవా సంఘం ఆధ్వర్యంలో నక్కపల్లి ఆలయంలో హనుమాన్ జయంతోత్సవాలు ఆదివారం పెద్దఎత్తున నిర్వహించేందుకు ఘనంగా ఏర్పాటు చేశారు. చరిత్ర కలిగిన నక్కపల్లి అభయాంజనేయ స్వామి ఆలయం నక్కపల్లి జాతీయ రహదారి ఆనుకుని ఉన్న విషయం తెలిసినదే! ఈ ఆలయానికి ప్రతి ఏడాది జయంతోత్సవాల సందర్భంగా పెద్ద ఎత్తున కార్యక్రమాలు నిర్వహిస్తుంటారు. ఈ మేరకు ఉత్సవాలను విఘ్నేశ్వరుని పూజా కార్యక్రమంలో పూజ కార్యక్రమాలను నిర్వహించినారు. ఈ పూజా కార్యక్రమం సందర్భంగా హోమం ఆలయం వద్ద జరపనున్నారు. చుట్టుపక్కల గ్రామాలతో పాటు పట్నంలో గల భక్తులు ఈ జయంతోత్సవాల్లో పాల్గొనున్నారు. వేలాదిమంది భక్తులు వస్తారని అంచనాతో పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేశారు. ఈ ఉత్సవాల్లో సందర్భంగా ఆలయ ఎదురుగా ఉన్న సుబ్బరామిరెడ్డి కళ్యాణమండపం ఆవరణలో అన్న సమారాధన కార్యక్రమాన్ని కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. భక్తులు ఈ కార్యక్రమంలో భాగస్వాములై ఉత్సవాలను జయప్రదం చేయాలని హనుమాన్ జయంతి ఆహ్వాన కమిటీ కోరారు.

## కర్ణాటక ఫలితం... కాంగ్రెస్ శ్రేణుల్లో సంబరాలు..



నక్కపల్లి, మే 13, ప్రభాతవార్త

కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఊహించిన మెజారిటీ సాధించడంతో నక్కపల్లిలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సంబరాలు చేసుకున్నారు. పాయకరావుపేట నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు బూర్తి ఏసు ఆధ్వర్యంలో దేవవరంలో కేక్ కట్ చేసి ఇది ప్రజా విజయమని నినాదాలు చేశారు. సోనియా రాహుల్ ప్రియాంక మల్లికార్జున కరిగే నాయకత్వం వర్ధిల్లాలంటూ నినాదాలు చేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రసాదుల సత్యనారాయణ, అప్పలకొండ, పైల గణేష్, నర్సింగ్‌రావులు ఉన్నారు.



## రమణయ్యపేటలో పారిశుధ్య పనులు

నక్కపల్లి, మే 13, ప్రభాతవార్త

మండలంలోని రమణయ్యపేట గ్రామంలో సర్పంచ్ కర్రీ శ్రీను ఆధ్వర్యంలో గత మూడు రోజులుగా పారిశుద్ధ్య పనులను చురుగ్గా చేపట్టారు. కాలువలో ఉన్న పూడిక తీయించి గ్రామమంతా క్లోరినేషన్ చేయించారు. పంచాయితీ కార్యదర్శి పర్యవేక్షణలో ఈ పనులు జరుగుతున్నాయి.


## వినోద్‌రాజు కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్సీ రాజేంద్రప్రసాద్



ఎస్.రాయవరం, మే 13, ప్రభాతవార్త

మాజీ ఎమ్మెల్సీ, రాష్ట్ర తెదేపా ఉపాధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ పంచాయితీ ఛాంబర్ అధ్యక్షులు, వై.వి.బి.రాజేంద్రప్రసాద్, మాజీ ఎంపిపి వినోద్‌రాజు కుటుంబాన్ని పరామర్శించారు. శనివారం పెదగుమ్ములూరు గ్రామంలో ఉన్న వినోద్ రాజు ఇంటికి వచ్చారు. ఈ నెల 5వ తేదీన వినోద్ రాజు తల్లి అరుణమ్మ మృతి చెందిన విషయం తెలిసినదే! ఈ మేరకు వినోద్ రాజు, సోదరుడు నవీన్ రాజులను ఓదార్చి ధైర్యం చెప్పారు. కుటుంబ సభ్యులను పరామర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. రాజేంద్రప్రసాద్‌తో పాటు టిడిపి నాయకులు పంచాయితీ ఛాంబర్ ప్రధాన కార్యదర్శి బిర్రా ప్రతాప్ రెడ్డి, పంచాయితీ ఛాంబర్ ఉపాధ్యక్షులు సింగంశెట్టి సుబ్బరామయ్య, అన్నెపు రామకృష్ణ, బొర్రా నాగరాజు, చుక్కా ధనుంజయ యాదవ్, ఉమ్మడి విశాఖ జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు చింతకాయల ముత్యాలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు ఉన్నారు.


## కర్ణాటక ఫలితం... నక్కపల్లిలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సంబరాలు..



నక్కపల్లి, మే 13, ప్రభాతవార్త

కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఊహించిన మెజారిటీ సాధించడంతో నక్కపల్లిలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సంబరాలు చేసుకున్నారు. శనివారం సాయంత్రం పాయకరావుపేట నియోజకవర్గం నాయకులు, మాజీ జిల్లా అధికార ప్రతినిధి (ఉమ్మడి జిల్లా కాంగ్రెస్) పార్టీ నాయకులు మేడేటి శంకర్ ఆధ్వర్యంలో నక్కపల్లిలో కేక్ కట్ చేసి బాణాసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు. ఇది ప్రజా విజయమని నినాదాలు చేశారు. సోనియా రాహుల్ ప్రియాంక మల్లికార్జున కరిగే నాయకత్వం వర్ధిల్లాలంటూ నినాదాలు చేశారు. 2024 సంవత్సరంలో భారతదేశానికి భారత ప్రధానిగా రాహుల్ గాంధీ నాయకత్వం రానున్నదని దానికి ఇదే నిదర్శనని శంకర్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎన్ఎస్‌వి సత్యనారాయణ, గుమ్మల్ల గోవిందు, డాక్టర్ బత్తుల రఘు, గణేష్, చిన్ని, ముద్ద నాగేశ్వరరావు, నీలి అశోక్, చింతకాయల సింహాద్రి ప్రగడ చక్రరావు ఉన్నారు.

## మునగపాకలో ఇంటింటా ధర్మ ప్రచారం



మునగపాక, మే 13, ప్రభాతవార్త

సమరసత సేవా ఫౌండేషన్ ధర్మ ప్రచారం ద్వారా హిందువులలో మంచి చైతన్యం వస్తుందని రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ బొద్దేడ ప్రసాద్ అన్నారు. శనివారం మునగపాకలో ఇంటింటా ధర్మప్రచారం ప్రచారంలో భాగంగా బొద్దేడ ప్రసాద్ని ఎస్.ఎస్.ఎఫ్ సభ్యులు కలిశారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ దేవాలయాల కేంద్రంగా మంచి కార్యక్రమాలు నిర్వహిస్తూ హిందువులలో ఉత్సాహం తీసుకొస్తుందన్నారు. అనంతరం కరపత్రాలను స్టిక్కర్లను విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో సబ్ డివిజన్ ధర్మప్రచారకులు కొల్లి అప్పారావు,జిల్లా సభ్యులు వివి రమణ మండల కన్వీనర్ ఆదారి లక్ష్మణరావు,ఆదారి ఉమా శంకర్ రావు, ఆదారి దానకర్ణ, ఆదారి గోపి, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ ప్రజల కలలు సాకారం చేయడమే ప్రభుత్వ లక్ష్యం

### డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు

మాడుగుల, మే13, ప్రభాతవార్త

గ్రామీణ ప్రాంత ప్రజల కలలు సహకారం చేయడమే ప్రభుత్వ ఆశయమని ఆ దిశగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాలన సాగుతుందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు చెప్పారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా శనివారం చీడికాడ మండలంలోని చుక్కపల్లి గ్రామంలో నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న పంచాయితీ రాజ్ శాఖ మంత్రి ముత్యాల నాయుడు ప్రజలతో ముచ్చటించారు. ఈ సందర్భంగా గడపగడపలో ప్రజల సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. గ్రామమంతా పర్యటించి అక్కడ నెలకొన్న పరిస్థితులను స్వయంగా పరిశీలించారు. రూ.95.3 లక్షలతో గ్రామంలో అందుబాటులోకి రానున్న సచివాలయం భవనం, రైతు భరోసా కేంద్రం, డిజిటల్ లైబ్రరీ మొదలైన అభివృద్ధి నిర్మాణ పనులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో అభివృద్ధి, మౌళిక వసతులు, శాశ్వత వనరులు కల్పించి సమస్యలు పరిష్కరించేందుకు రూ.20లక్షల నిధులు మంజూరు చేస్తున్నట్టు ప్రకటించారు. సాంకేతిక కారణాల వల్ల ఆగిన సంక్షేమ పథకాల సమస్యలను మంత్రి పరిష్కరించారు. జగనన్న ఇళ్ల పథకం ద్వారా 51 మంది లబ్ధిదారులకు నిర్మాణ దశలో ఉన్న సొంత ఇల్లునీ పరిశీలించి త్వరితి గతిన ఇల్లు నిర్మాణం పూర్తి చేయాలని లబ్ధిదారులకు సూచించారు. రెండవ రోజు గ్రామంలో 475 నివాసాలను తీవ్ర ఎండలో సందర్శించి, ప్రభుత్వం ముద్రించిన కరపత్రాలను అందించి, ఆయా కుటుంబాలకు ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాల గూర్చి వివరించారు. గ్రామ పర్యటనలో మానసిక వికలాంగులను, దివ్యాంగులను, వృద్దులను చూసి మంత్రి చలించారు. మానసిక వికలాంగురాలు ఎస్.ముత్యాలమ్మ, సహా దీనావస్థలో ఉన్న వృద్ధులకు ఆర్థిక సహాయం అందజేశారు. మంత్రి పర్యటించిన ప్రాంతంలోని విద్యుత్ స్తంభాలను, వైర్లను పరిశీలించి అవసరమైన చోట్ల ఆధునీకరణ పనులు తక్షణమే చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అలాగే అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించిన మంత్రి భవనాలకు మరమ్మతుల చేయాలనీ అధికారులకు సూచించారు. అనంతరం చిన్నారులతో ముచ్చటించి వారికీ తినుబండారాలను అందించారు. మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో 23.54 లక్షల రూపాయలతో చేపట్టిన నాడు-నేడు ఆధునీకరణ పనుల శిలాఫలకాన్ని ఈ సందర్భంగా మంత్రి ముత్యాల నాయుడు ఆవిష్కరించారు. అనంతరం అదే పాఠశాలలో పదవ తరగతి లో లి556లి మార్కులతో మొదటి స్థానం సాధించిన పిల్లా బిందుప్రియను డిప్యూటీ సిఎం ఘనంగా సత్కరించి, ఉన్నత విద్య అభ్యసించి మరిన్ని విజయాలు సాధించాలని అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రెసిడెంట్ రాజాబాబు, నాయకులు లాలం జానకిరామ్, కురచ సత్యనారాయణ, మజ్జీ దేవానంద్, ఎంపీడీవో, మండల, గ్రామ స్థాయి అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## అరకులోయలో ఘనంగా శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి పూజలు

అరకులోయ, మే 13, ప్రభాతవార్త

అరకులోయ పట్టణంలో శనివారం ఆర్యవైశ్యుల ఇంటి వద్ద శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి పూజలు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగాయి. అమ్మవారి జన్మస్థల మేనా పెనుగొండ నుండి మైలార్లు సుగంధం అజయ్ కుమార్, ఇందుకూరి శ్రీనివాసరావులు అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని ప్రత్యేకంగా అరకులోయకు తీసుకు వచ్చి ఆర్య వైశ్యుల ఇంటి వద్ద పూజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా మైలార్లు విలేకరులతో మాట్లాడుతూ శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి పుట్టినరోజున పెనుగొండ నుండి బయలుదేరి మైదాన ప్రాంతంతో పాటు ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న ఆర్యవైశ్యుల ఇంటి వద్దకు అమ్మవారి ఉత్సవ విగ్రహంను ప్రత్యేకంగా పల్లకిలో తీసుకువచ్చి పూజలు నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అమ్మవారి భక్తులు పాల్గొన్నారు.

## బీజేపీ ఆధ్వర్యంలో భీమిలి ఎమ్మెల్యేపై చార్జి షీట్ నమోదు చేయాలని వినతి



పద్మనాభం, మే 13, ప్రభాతవార్త

విశాఖపట్నం జిల్లా పద్మనాభం మండలం బిజెపి పార్టీ ఆధ్వర్యంలో పద్మనాభం పోలీస్ స్టేషన్‌లో స్థానిక భీమిలి ఎమ్మెల్యే ముత్తం శెట్టి శ్రీనివాసరావు చార్జీ ఫైల్ చేయమని శనివారం వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పద్మనాభ మండలంలో ఇసుక అక్రమ తవ్వకాలను పట్టించుకోకపోవడం రేవిడి రెడ్డి వాని కల్లాలలో ఇరిగేషన్ కాలువకు ప్రభుత్వం కేటాయించిన భూమిని స్థానిక వైసిపి నాయకులు ఆక్రమించుట లేవిడి యాతవాని చెరువు బంధ నేరెళ్లవలస పొట్నూరు గవరరాజుల చెరువులలో కొంత భాగమును కబ్జాలకు గురికావడం పేదలకు పట్టాలిచ్చి వారికి ఇంకను ఇళ్ల స్థలాల కేటాయించకపోవడం ల్యాండ్ పులింగ్‌లో జరిగిన అక్రమాలు పాండ్రంగి బ్రిడ్జి నిర్మాణం ఇల్లు కొట్టుకోలేని నిరుపేదలకు నిర్మాణాలను చేపట్టక పోవడం అనంత పద్మనాభ స్వామి ఘాట్ రోడ్ నిర్మాణం ఇలా 2019లో జరిగిన సార్వత్రిక ఎన్నికలలో ఇచ్చిన హామీలను ఎన్నికైన స్థానిక ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు నెరవేర్చకపోవడంతో, అక్రమాలను అరికట్టకపోవటంతో కబ్జాలు నిలువరించలేకపోవటంతో స్థానిక భీమిలి ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావుపై చార్జ్ షీటు వేయాలని కోరుతూ పద్మనాభ స్టేషన్‌లో పద్మనాభ మండల బీజేపీ నాయకులు వినతిపత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భీమిలి నియోజకవర్గం భారతీయ జనతా పార్టీ కన్వీనర్ కే రామనాయుడు పద్మనాభం మండల బిజెపి ప్రధాన కార్యదర్శి మహంతి అప్పల రమణ మండల బిజెపి కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## అనుమానం...ఆ ..ఇంటి దీపం ఆర్పింది..

### చీడికలో వివాహిత దారుణ హత్య.... పోలీసులు ఎదుట లొంగిపోయిన భర్త.... తల్లి ఫిర్యాదు.. కేసు నమోదు..





చెన్నపల్లి, మే 13, ప్రభాతవార్త

కట్టుకున్న భార్యను నూరేళ్లు పాటు ఏ కష్టం రాకుండా సంతోషంగా చూసు కుంటానని ప్రమాణం చేసిన భర్తే కడ తేర్చడానికి సిద్ధమయ్యాడంటే ఆ అనుమాన భూతం ఎంత ప్రమాదం తెచ్చిందో ఈ హత్యను బట్టి అర్థం వుతుంది..! కట్టుకున్న భార్య ఎవరో తెలియని వ్యక్తులతో నిత్యమూ ఫోన్లో మాట్లాడుతుందని అనుమానం పెంచుకున్న భర్త భార్యతో ఘర్షణకు దిగిన సంఘటన ఇది...... భార్యపై అనుమానంతో భర్త హత్యకు పాల్పడిన సంఘటన మండలంలోని గిరిజన గ్రామమైన చీడికలో చోటుచేసుకుంది... ఈ హత్యకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.... చీడిక గ్రామానికి చెందిన చీడపల్లి నాగేంద్ర వర్మ తూర్పుగోదావరి జిల్లా పెలెక్కలరుకు చెందిన రాజ్యలక్ష్మి (27) 10సం.ల క్రితం వివాహం చేసుకున్నారు. ఇద్దరు ఆడపిల్లలు కూడా పుట్టారు.. అప్పటినుండి సజావుగా సాగుతున్న కాపురం ఈ మధ్యకాలంలో తన భార్య రాజ్యలక్ష్మి సెల్ఫోన్లో తరచూ మాట్లాడుతుందని భావించిన నాగేంద్ర వర్మ భార్యపై అనుమానంతో రెండేళ్లనుంచి గొడవపడేవాడు. ఇదిలా ఉండగా అత్త రోజా అప్పలరాజు అబ్బులకే వచ్చిన లక్షలు అప్పుడే ఇచ్చింది, ఈ డబ్బులు వర్మకు ఖర్చు చేశాడు. ఈ డబ్బుల విషయం, భార్యా సెల్ఫోన్లో మాట్లాడుతుందన్న పరిస్థితులు అనుమానం.. ఇద్దరి మధ్య గొడవలు జరిగేవి. శుక్రవారం భార్య సెల్ఫోన్ తీసుకున్నాడు. దీనికోసం పలుమార్లు భార్య అడగడానికి ప్రయత్నించింది. ఇవ్వకపోవడంతో ఘర్షణ పడ్డారు. వర్మ ఈ తగాదాలను దృష్టిలో పెట్టుకొని శుక్రవారం రాత్రి కత్తి పీట చెక్కతో భార్య రాజ్యలక్ష్మి పడుకున్న సమయంలో తలపై మోది హత్యకు పాల్పడ్డాడు. భార్యను హతమార్చిన వర్మ నక్కపల్లి పోలీస్ స్టేషన్లో లొంగిపోయాడు విషయం తెలుసుకున్న సిఐ, వి.నారాయణరావు, ఎస్సై శిరీషలు కలిసి సంఘటన స్థలం చేరుకొని హత్యకు పాల్పడిన సంఘటనలు సంఘటన ప్రదేశాన్ని పరిశీలించారు. తన కుమార్తెను అనుమానంతో హత్య చేశాడని స్థానిక పోలీసులకు తల్లి అప్పలరాజు ఫిర్యాదు చేశారు. తల్లి ఫిర్యాదు మేరకు సిఐ నారాయణరావు ఆధ్వర్యంలో ఎస్సై శిరీష కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ముందుగా హత్య జరిగిన సంఘటన ప్రదేశాన్ని క్లూస్ టీం ద్వారా దర్యాప్తు చేశారు.

### అనాధలైన చిన్నారులు

అల్లారుముద్దుగా చూసుకుంటాడు అనుకున్నా తండ్రి తల్లిని హతమార్చడంతో ఇటు తల్లిలేదు... అటు తండ్రి జైలు వెళ్లిపోవడంతో ...ముక్కు పచ్చలారని ఆడపిల్లలు అనాధలయ్యారు. ఆ చిన్నారులు కన్నీరే మున్నీరై వినిపిస్తుంటే కానీ ఓదార్చడం ఎవరి తరం కాలేదు. ప్రస్తుతానికి అమ్మమ్మ అప్పలరాజు వారిని అమ్మకి ఏమైందని అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పలేని పరిస్థితిలో రోదిస్తున్న అమ్మమ్మను ఓదార్చ డం ఎవరి తరం కాలేదు.. ఆ చిన్నారులను.. వాళ్ళ అమ్మమ్మను చూసిన ప్రతి ఒక్కరు కంటతడి పెట్టించింది.

## నేరాల నియంత్రణ అందరి బాధ్యత

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

నేరాల నియంత్రణ అనేది నగర పౌరులుగా మీ అందరి బాధ్యతని క్రైమ్స్ డీసీపీ నాగన్న అన్నారు. నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ సి.ఎం.త్రివిక్రమ వర్మ ఆదేశాల మేరకు ఆటో కార్మిక సంఘాల ప్రతినిధులు,ఆటో డ్రైవర్లతో శనివారం నగర పోలీస్ కాన్ఫరెన్స్ హాల్లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డి.సి.పి నాగన్న మాట్లాడుతూ నగరంలో క్రైమ్ ఎప్పటికప్పుడు అరికట్టడంలో, నేరాలు జరగకముందే తెలిపేలన్నారు. అనుమానితులను గుర్తించడంలోనూ, ఎటువంటి అక్రమ రవాణా అవుతున్నా పోలీసులకు తెలియజేయాలన్నారు. నగరం ప్రశాంతముగానూ, మరింత అభివృద్ధి దిశగా మారేందుకు అందరి సహకారం కావాలని తెలియ చేశారు. డి.సి.పితో పాటుగా నగర పోలీసు స్టేషన్ ఇన్‌స్పెక్టర్‌లు, ఎస్సైలు, ఐఎన్టీయూసీ ఆటో యూనియన్ ప్రెసిడెంట్ మెరపురెడ్డి కొండబాబు, సిఐటియు ఆటో యూనియన్ జనరల్ సెక్రెటరీ సత్యనారాయణ, ఏఐటియుసి ఆటో యూనియన్ జనరల్ సెక్రెటరీ రెహమాన్, ఏఐటియుసి ఆటో యూనియన్ ప్రెసిడెంట్ పడాల గోవిందా పాల్గొన్నారు.

## ఫోర్త్ ఫ్లోర్ నుండి దూకి విద్యార్థి మృతి

### పదవ తరగతిలో మార్కులు తక్కువ రావడమే కారణం

విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త

పదవ తరగతి పరీక్షల్లో మార్కులు తక్కువ వచ్చాయని ఓ విద్యార్థి మేడ పై నుండి దూకడంతో తీవ్రంగా గాయపడి మృతి చెందాడు. పోలీసుల సమాచారం మేరకు బాలయ్య శాస్త్రి లే అవుట్, శివ సిద్ధు అపార్ట్మెంట్‌కు చెందిన నక్కా అపురూప కుమార్(15) శుక్రవారం మధ్యాహ్నం 2.30 గంటల సమయంలో అపార్ట్మెంట్ నాల్గవ అంతస్తు నుండి దూకాడు. దీంతో తండ్రి అప్పారావు తన కొడుకును చికిత్స నిమిత్తం ఎన్.ఆర్ .ఐ ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు చికిత్స పొందుతూ శనివారం సాయంత్రం 6.30 గంటలకు మృతి చెందాడు. ఫోర్త్ టౌన్ ఎస్సై వెంకట్రావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. అయితే పదవతరగతి అపురూప కుమార్‌కి మార్కులు తక్కువగా రావడంతో మనస్థాపానికి గురై మేడపై

## సెల్‌ఫోన్ మాట్లాడుతూ విద్యుత్ షాక్‌తో యువకుడి మృతి



నర్సీపట్నం, మే 13, ప్రభాతవార్త

నర్సీపట్నంకు చెందిన యువకుడు విద్యుదాఘాతానికి గురై మృతి చెందిన సంఘటన శుక్రవారం సాయంత్రం జరిగింది. టౌన్ ఎస్సై గోవిందరావు కథనం ప్రకారం కె.లక్ష్మణ్(25) అనే యువకుడు క్యాటరింగ్ బాయ్స్ సప్లై చేస్తుంటాడు. ఇంట్లో ఫోన్ చార్జింగ్ పెట్టినప్పుడు కాల్ రావడంతో చార్జింగ్‌తో ఉన్న ఫోన్ తీసుకొని మాట్లాడుతుండగా ఆకస్మికంగా షాక్ కొట్టడంతో కుప్పకూలిపోయాడు. ఆసుపత్రికి తీసుకువెళుతుండగా మార్గమధ్యంలో చనిపోయాడు.

## సమస్యలు తెలుసుకుంటూ ముందుకు సాగుతున్న జనం కోసం జనసేన కార్యక్రమం



నర్సీపట్నం/నాతవరం, మే 13, ప్రభాతవార్త

ఇటీవల నర్సీపట్నం నియోజకవర్గంలో జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జ్ రాజాన వీర సూర్యచంద్ర ఆధ్వర్యంలో ప్రారంభమైన జనం కోసం జనసేన కార్యక్రమం మూడో రోజు శుక్రవారం నాతవరం మండలం వైడిపేట పంచాయితీ మర్రిపాలెం గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సూర్యచంద్ర గ్రామంలో పర్యటిస్తూ ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. అదే విధంగా జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలు, ఆశయాలను వివరిస్తూ పవన్ కళ్యాణ్కు ఒక్క అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. అలాగే ఉపాది హామీ కూలీల వద్ద వెళ్లి మాట్లాడారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అలాగే గ్రామంలో ప్రజలను కలిసినప్పుడు పలు సమస్యలను జనసేన నాయకుల దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా సూర్యచంద్ర మాట్లాడుతూ గ్రామంలో యాదవ కాలనీలో గత మూడేళ్ల నుంచి వాటర్ ట్యాంక్ ఉన్నా వినియోగంలోకి లేకపోవడంతో తాగునీటికి అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఉపాధి హామీ పని ప్రదేశాల్లో టెంట్లు, మెడికల్ కిట్లు లేవని, కనీసం మజ్జిగ ఇవ్వడం లేదన్నారు. ఉపాధి కూలీలకు 350 కూలీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. గ్రామంలో నెలకొన్న ప్రధాన సమస్యలను తక్షణమే పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాతవరం మండల నాయకులు వేగిశెట్టి శ్రీను, మండల యువత అధ్యక్షులు బైన మురళీ, వేగిశెట్టి దత్తుడు తదితర జనసైనికులు పాల్గొన్నారు.

## హైదరాబాద్‌లో దొంగ నోట్ల ముఠా గుట్టురట్టు..

### నర్సీపట్నంకు చెందిన ఇద్దరు యువకులు అరెస్ట్

నర్సీపట్నం, మే13, ప్రభాతవార్త

నకిలీ నోట్ల దందాకు చెక్ పెట్టేందుకు పోలీసులు ఎన్ని రకాల కఠిన చర్యలు చేపట్టినా ఏదో కొత్త మార్గాన్ని ఎంచుకొని నిందితులు రెచ్చిపోతున్నారు. తాజాగా ఇలాంటిదే ఓ భారీ ఫేక్ నోట్ల వ్యవహారం వెలుగులోకి వచ్చింది. నకిలీ కరెన్సీని తయారు చేస్తున్న అంతర్రాష్ట ముఠాను శంషాబాద్ పోలీసులు ఇవాళ అదుపులోకి తీసుకున్నారు. ఈ ముఠా దగ్గర నుంచి మొత్తం రూ.11 లక్షల కరెన్సీనీ స్వాధీనం చేసుకున్నాట్లు శంషాబాద్ డీసీపీ నారాయణ రెడ్డి వెల్లడించారు. అనకాపల్లి జిల్లా నర్సీపట్నంకి చెందిన తోమంద్ర రంజిత్ సింగ్, కొవ్వూరుకి చెందిన మలస్థ మోహన్‌రావుని అరెస్ట్ చేసినట్లు తెలిపారు.

## పవన్ రావాలి... పాలన మారాలి

### జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్‌చార్జ్ రాజాన వీరసూర్యచంద్ర

నర్సీపట్నం, మే13, ప్రభాతవార్త



పవన్ కళ్యాణ్ ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్ర ప్రజల కష్టాలు తీరుతాయని నర్సీపట్నం నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్‌చార్జ్ రాజాన వీరసూర్యచంద్ర అన్నారు. శనివారం నర్సీపట్నం మండలం వేముల పూడి పంచాయితీ బుచ్చన్నపాలెం గ్రామంలో జనం కోసం జనసేన పార్టీ కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో నెలకొన్న సమస్యలతో పాటు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఇంటింటికి వెళ్లి సూర్యచంద్ర అడిగి తెలుసుకున్నారు. రాష్ట్రంలో నెలకొన్న ఆర్థిక సమస్యలు, ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా సూర్యచంద్ర మాట్లాడుతూ జనం కోసం జనసేన కార్యక్రమాన్ని విశేష స్పందన వస్తుంద న్నారు. కృష్ణాపురం నుంచి బుచ్చన్నపాలెం వెళ్లే రహదారి గోతులమయంగా మారిందన్నారు. దీన్ని తక్షణమే మరమ్మత్తులు చేపట్టాలన్నారు. గ్రామంలో బ్రిడ్జి కూడా కూలిపోయే పరిస్థితిలో ఉందన్నారు. బ్రిడ్జి కూలి ప్రమాదం సంభవిస్తే దీనిపై ఆర్అండి అధికారులే బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. గ్రామంలో డ్రైనేజీలు లేవన్నారు. హౌసింగ్ బిల్లులు ఇవ్వడం లేదన్నారు. ప్రతీ గ్రామంలో ఇదే సమస్య ఉందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో సమస్యలను పరిష్కరించకపోతే జనసేన పార్టీ తరపున ఆందోళన చేస్తామన్నారు. స్థానిక నాయకులు అనిమిరెడ్డి యామేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో గొలుగొండ మండల అధ్యక్షులు గండెం దొరబాబు, గొలుగొండ సీనియర్ నాయకులు రేగుబల్ల శివ, అప్పలరాజు, అంకంరెడ్డి అప్పలనాయుడు, అంకంరెడ్డి నాయుడు, అంరెడ్డి, అంకంరెడ్డి నగేష్, లాలం నాని పాల్గొన్నారు.

## గోదావరి నదిలో మునిగి బాలుడు మృతి

కూనవరం, మే 13, ప్రభాతవార్త



గోదావరి నదికి స్నానానికి వెళ్లి బాలుడు మృతి చెందిన విచార సంఘటన ఇది. గ్రామస్తుల కథనం ప్రకారం మండల కేంద్రమైన కూనవరం కు చెందిన గుమ్మల అక్షిత్(9) శనివారం మధ్యాహ్నం తల్లితో ఆడుకుంటానని చెప్పి దగ్గరలో ఉన్న గోదావరి నదికి స్నానానికి వెళ్లడం జరిగింది. నదిలో దిగే ప్రయత్నంలో బండపై కూర్చుని కాలుజారి నదిలో పడిపోవడం జరిగింది. దగ్గరలో బట్టలు ఉతుకుతున్న మహిళ గమనించి కాపాడే ప్రయత్నం చేయడంతోపాటు, గట్టిగా కేకలు వేయడం జరిగింది. ఒడ్డు పైనున్న గ్రామస్తులు వచ్చి బాలుడిని రక్షించే ప్రయత్నం చేశారు. బాలుడిని ఒడ్డుపైకి తీసుకువచ్చినా ఫలితం లేకపోయింది. అప్పటికే ఊపిరాడక బాలుడు మృతి చెందాడు. బాలుడి తండ్రి సతీష్ తల్లి కొడుకు మృతదేహాన్ని చూసి రోధిస్తూ ఉండడం అందర్నీ కంటతడి పెట్టించింది. అప్పటివరకు కళ్ళ ముందు ఉన్న కొడుకు మృతి చెందడంతో తల్లిదండ్రులు రోధనలతో విలపిస్తూ ఉండడం వర్ణనాతీతం.

## మానసికంగా, దృఢంగా తయారయ్యేందుకు యోగ దోహదపడుతుంది : విజయలక్ష్మి



అరకులోయ, మే 13, ప్రభాతవార్త

శారీరకంగా, మానసికంగా ధృడంగా తయారయ్యేందుకు యోగా ఎంతగానో దోహదం చేస్తుందని, యోగాను ప్రజలకు మరింత చేరువ చేసేందుకు ప్రతీఏటా జూన్ 21న ప్రపంచ యోగా దినోత్సవాన్ని నిర్వహించడం జరుగుతోందని సెంటర్ ఫర్ యోగా అండ్ మెడిటేషన్ (సిమ్) డైరెక్టర్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్.ఎస్.ఎస్.ప్రోగ్రాం అధికారి వై.విజయలక్ష్మి చెప్పారు. శనివారం విలేకరులతో ఆమె మాట్లాడుతూ సామరస్య జీవన విధానమే లక్ష్యంగా, యోగాపై దేశవ్యాప్తంగా విస్తృత ప్రచారాన్ని నిర్వహించేందుకు 100 రోజుల కౌంట్‌డౌన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని, దీనిలో భాగంగా 39వ రోజు ప్రచార కార్యక్రమం విజయనగరంలో మోతీమహల్ దర్బార్ పేలస్‌లో జరిగిందని తెలిపారు. గీతం డీమ్డ్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో ఉదయం ఐదున్నర గంటలు నుంచి 7గం.లు వరకు జరిగిన ఈ ప్రత్యేక యోగా కార్యక్రమంలో గీతం యూనివర్సిటీ అప్లైయిడ్ సైకాలజీ విభాగాధిపతి, ప్రొఫెసర్ కె. సునీత, యోగా చైతన్యారామం అధ్యక్షులు నరసింగరావు, అకాడమీ ఆఫ్ యోగా కాన్స్వీక్వెన్సస్ అసోసియేట్ ప్రొఫెసర్ డా.సిహెచ్.శ్రీకృష్ణ, సిమ్ వ్యవస్థాపకుడు బి.రామకృష్ణ పాల్గొన్నట్లు ఆమె తెలిపారు.

## దేశంలో బిజెపి పార్టీ పతనం ప్రారంభమైంది

### కాంగ్రెస్ పార్టీ అరకులోయ నియోజకవర్గ ఇన్‌చార్జి పాచిపెంట శాంతికుమారి



అరకులోయ, మే 13, ప్రభాతవార్త

కర్ణాటక రాష్ట్రంలో భారీ మెజారిటీతో కాంగ్రెస్ పార్టీ గెలవడం, బడుగు, బలహీన వర్గాల వారికి దేశానికి, శుభ పరిణామమని, ఈ విజయంతో బిజెపి పార్టీ పతనం ప్రారంభమైందని కాంగ్రెస్ పార్టీ అరకులోయ అసెంబ్లీ నియోజక వర్గ ఇన్‌చార్జి పాచి పెంట శాంతకుమారి అన్నారు. కాంగ్రెస్ పార్టీ గెలుపును పురస్కరించుకొని శనివారం అరకులోయ నాలుగు రోడ్ల జంక్షన్ వద్ద ఆమె కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి విజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుండి నిత్యావసర సరుకులు ధరలు, పెట్రోల్, డీజిల్ ధరలు రోజురోజుకు పెరిగాయని, ఈ కారణంగానే కర్ణాటక ప్రజలు బిజెపి పార్టీకి నోటితో సమాధానం చెప్పారన్నారు. దేశంలో మార్పు మొదలైందని, రాబోయే 2024లో భారత దేశానికి రాహుల్ గాంధీ ప్రధానమంత్రి ఆమె ఆశా భావాన్ని వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీకి భారీ మెజారిటీతో కర్ణాటక ప్రజలు గెలిపించినందుకు, ఆంధ్ర రాష్ట్రం నుండి రాష్ట్ర అధ్యక్షులు గిడుగు రుద్రరాజు, రాష్ట్ర నాయకులు కర్ణాటక రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ గెలుపు కృషి చేసినందుకు అరకు నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ నుండి ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. పార్లమెంట్ ఉపాధ్యక్షులు చటారి సాయిబాబా, యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కొర్ర సూరిబాబు, వంతల గోపీనాథ్, కృష్ణ పడల్, లక్కీ రామారావు, కోర్ర పోతురాజు, బోయి మోహన్ రావు, పాంగి గంగాధర్, కిల్లో జగన్నాథం, కుర్తడి మత్స్యరాజు, శెట్టి భగత్రం, సీధరి రాధలక్ష్మి, కుర్రా రఘురాం, శెట్టి రాంచంద్, తడబారికి భీమారావు, కె.లక్ష్మి, పి.మాలతి. జి.సింహాచలం కొర్ర మోహన్‌రావు జి.రామచందర్ శెటి ప్రసాద్. నాయకులు కారకరలు. అబిమానులు పాలొనారు.

## పేద ప్రజల కళ్ళల్లో ఆనందమే సీఎం జగన్ లక్ష్యం

### యలమంచిలి నియోజకవర్గ శాసనసభ్యులు కన్నబాబురాజు

మునగపాక, మే 13, ప్రభాతవార్త



పేద ప్రజల కళ్ళల్లో ఆనందమే సీఎం జగన్ లక్ష్యమని యలమంచిలి నియోజకవర్గ శాసనసభ్యులు కన్న బాబురాజు అన్నారు. మండలంలో వెంకటాపురం గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో కన్నబాబు రాజు పాటు సుకుమార్ వర్మ పాల్గొని ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం జగన్ అహర్నిశలు కృషి చేస్తున్నారని ఆయన అన్నారు. అనంతరం డా.బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ డిసిసిబి చైర్మన్ సుకుమార్ వర్మ, ఎంపీపీ మళ్ళ జయలక్ష్మి,జడ్పిటిసి సోము సత్యనారాయణ, మునపాక మండల వైఎస్సార్సీపీ అధ్యక్షుడు ఆడారి గణపతి అచ్చియ్యనాయుడు, వెంకటాపురం గ్రామ సర్పంచ్ సుందరపు తాతాజీ, మాజీ సర్పంచ్ సుందరపు కనక అప్పారావు, స్థానిక ఎంపీటీసీ మద్దాల వీరనాయుడు,అచ్యుతాపురం మండల పార్టీ అధ్యక్షులు దేశం శెట్టి శంకర్రావు, జడ్పిటిసి కో-ఆప్షన్ మెంబరు నర్మాల కుమార్, ఉప సర్పంచ్ బొమ్మిరెడ్డిపల్లి సాయివజ్రం, షేక్ ఇస్మాయిల్, దొడ్డి బాలాజీ, మద్దాల నాగప్పారావు,బొమ్మిరెడ్డిపల్లి శ్రీను మందా రాము, కాండ్రేగుల జగన్, మండలంలో వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, మార్కెట్ కమిటీ చైర్మన్ పిల్లి కనక లక్ష్మీ అప్పారావు, పిఎసిఎస్ చైర్పర్స్ కోనపల్లి రామమోహనరావు, సరిసా శ్రీనివాసరావు, కొయిలాడ జగదీష్, కొయ్య చక్రం, ఆడారి సంతోష్, ఎండిఓ రవికుమార్, డిటీ వినయ్, ఇఓఆర్డి ఈశ్వరరావు, మండల అనుబంధ విభాగాల అధ్యక్షులు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మండల స్థాయి అధికారులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

## విశాఖ తీరంలో విషాదం

విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త

ఆహ్లాదంగా కనిపించే సముద్ర మాటున దాగి ఉన్న రాక్షస అలలకు మరో ఇద్దరు బాలురు బలైయ్యారు. విశాఖ సాగర తీరంలో సముద్ర స్నానానికి వెళ్లిన ఇద్దరు బాలుబు కెరటాల్లో చిక్కుకొని మృతి చెందారు. వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం జరిగిన ఘటనతో స్థానికంగా విషాదం అలముకొంది. పోలీసుల సమాచారం మేరకు బెల్లం వినాయక టెంపుల్ దరి అఫీషియల్ కోలానికి చెందిన డి.ఇషాంత్ (14), కొత్త జాలరిపేట, గొల్లవీధికి చెందిన పి.సత్యశ్యామ్ కుమార్ (5)లు శనివారం గంగాలమ్మ ఆలయం దగ్గర,కొత్త జాలరి పేట ఎన్.సి.బి కార్యాలయంలో ఎదురుగా ఉన్న సముద్రంలోకి స్నానానికి వెళ్లారు. సరదాగా సముద్ర స్నానం చేస్తుండగా కెరటాల్లో చిక్కుకున్నారు. వెంటనే పర్యాటకులు గమనించి లైఫ్ గార్డులకు తెలియజేశారు. వెంటనే సముద్రంలోకి దిగి రెస్క్యూ చేసి ఇద్దరు బాలురు ను ఒడ్డుకు చేర్చారు. అప్పటికే ఇద్దరిలో ఒకరు మృతి చెందగా మరొకరిని ఆసుపత్రికి తరలించి చికిత్స అందజేశారు. అయినప్పటికీ ప్రయోజనం లేకపోయింది. రెండో బాలుడు కూడా మృతి చెందినట్టు వైద్యులు నిర్ధారించారు. వన్ టౌన్ సిఐ రేవతమ్మ నేతృత్వంలోని కేసు నమోదు చేసి మృతదేహాలను పోస్ట్ మార్టం నిమిత్తం కేజీహెచ్ మార్చురీకి తరలించారు. దర్యాప్తు చేస్తున్నారు. సముద్ర కెరటాలకు చిక్కి ప్రాణాలు పోగొట్టుకొన్న ఇద్దరు బాలురకు సంబంధించిన కుటుంబాలు శోక సంద్రంలో మునిగారు.

## డ్రగ్స్ విక్రయాలపై టాస్క్ ఫోర్స్ కొరడా

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

విశాఖ నగరంలో డ్రగ్స్ విక్రయాలు, రవాణాపై టాస్క్ ఫోర్స్ పోలీసులు దృష్టి సారించారు. మత్తు ఇంజెక్షన్లు, గంజాయి విక్రయిస్తున్న వారిపై నిఘా పెట్టి అదుపులోకి తీసుకొన్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు అల్లిపురంకు చెందిన ఇద్దరు భీమిలి చెందిన మరో వ్యక్తి కలిసి అల్లిపురం అడ్డాగా మత్తు ఇంజెక్షన్లు, గంజాయి విక్రయాలు సాగిస్తున్నారు. సమాచారం అందుకొన్న టాస్క్ ఫోర్స్ పోలీసులు నిఘా వేసి శనివారం ఆ ప్రాంతంలో దాడి నిర్వహించారు. ఈ మేరకు డ్రగ్స్ విక్రయాలు జరుపుతున్న ముగ్గురిని అదుపులోకి తీసుకొని వారి నుండి 2100 మత్తు ఇంజెక్షన్లు, 21కేజీల గంజాయిని స్వాధీనం చేసుకొన్నారు. నిందితులను అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు.

# కాంగ్రెస్ జయభేరి

>> జనార్దన్‌రెడ్డి గెలుచుకున్న గంగావతి స్థానం కూడా ఉంది. బిజెపికి రాజీ నామా చేసిన గాలి జనార్దన్‌రెడ్డి కళ్యాణ రాజ్య ప్రగతిపక్ష పేరుతో కొత్త పార్టీని స్థాపించిన విషయం తెలిసిందే. మరో స్థానంలో కాంగ్రెస్ బలపరిచిన సర్వో దయ కర్నాటక పక్ష అభ్యర్థి కూడా గెలుపొందారు. ఓటింగ్ సరళిని పరిశీలిస్తే అధికారం చేపట్టనున్న కాంగ్రెస్‌కు 42.98 శాతం, రెండోస్థానంలో ఉన్న బిజెపికి 35.91 శాతం, మూడోస్థానంలోని జెడిఎస్‌కు 13.33 శాతం ఓట్లు పోలయ్యాయి. హంగ్ ఏర్పడితే కింగ్ మేకర్ అవుతుందని భావించిన జెడిఎస్ 19 సీట్లకే పరిమితమైంది.కాంగ్రెస్ మ్యాజిక్ మార్క్(113)కన్నా అత్యధిక స్థానాలు(136) గెలుచుకోవడంతో ఒంటరిగానే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు మార్గం సుగమమైంది. ఇక ముఖ్యమంత్రి పీఠం ఎవరిని వరిస్తుందన్నదే ఆ పార్టీ శ్రేణుల్లో చర్చనీయాంశంగా మారింది. బిజెపి ప్రభుత్వం పట్ల వ్యతిరేకత, కాంగ్రెస్ తమ ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించిన కొన్ని సంక్షేమ పథకాలే ఆ పార్టీకి మెజార్టీ సీట్లు కట్టబెట్టేందుకు కారణమయ్యాయని రాజకీయ పరిశీలకులు చెబుతున్నారు.

**హోరాహోరీ ప్రచారం:**అటుప్రధాని మోడీ, అమిత్‌షా, బిజెపి సీనియర్లు...ఇటు సోనియా, రాహుల్,ఖర్గే తదితర తలపండిన నేతలు పాల్గొన్నారు. **హీటెక్కించిన బజరంగ్‌దళ్ అంశం:** దక్షిణాదిలో బిజెపి అధికారంలో ఉన్న ఏకైక రాష్ట్రం కర్ణాటకను నిలబెట్టుకునేందుకు బిజెపి నేతలు తమ సర్వశక్తుల్నీ వడ్డారనే చెప్పవచ్చు. ముందుగా కేంద్రమంత్రులు అమిత్‌షా, స్మృతి ఇరానీలాంటివారిని ప్రచారంలోకి దించిన బిజెపి చివరగా ప్రధాని మోడీతో రోడ్‌షోలు, భారీ బహిరంగ సభలతో విస్తృత ప్రచారం సాగించింది. ఇటు కాంగ్రెస్ కూడా ఈ ఎన్నికల్ని ప్రతిష్ఠాత్మకంగా భావించింది. కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీ తోపాటు ఆమె తనయుడు రాహుల్‌గాంధీ, ప్రియాంకగాంధీలను కూడా ప్రచారా నికి దించింది. మరోవైపు ఎన్నికల షెడ్యూల్‌కు ముందే రాహుల్ ఆ రాష్ట్రంలో భారత్‌జోడో యాత్ర నిర్వహించిన విషయం తెలిసిందే. ఇరువైపులా ప్రచారంలో పాల్గొన్న అగ్రనేతలు చివరికి తీవ్ర విమర్శలు, ఆరోపణలతో కాక పుట్టించారు. కాంగ్రెస్ తమ ఎన్నికల మేనిఫెస్టోలో బజరంగ్‌దళ్‌ను నిషేధిస్తామని ప్రకటించడం బిజెపి, సంఘ్‌పరివార్ శక్తులకు ఆగ్రహం తెప్పించింది. దాదాపు వారంపాటు బజరంగ్‌దళ్ అంశంపైనే బిజెపి ప్రచారం సాగిస్తూ కాంగ్రెస్‌ను ఇరకాటంలోకి నెట్టింది. మెజార్టీ వర్గం ప్రజల్లో కాంగ్రెస్ పట్ల వ్యతిరేకత పెంచే యత్నం చేసిందని చెప్పవచ్చు. చివరికి ప్రధాని మోడీ సైతం బజరంగ్‌దళ్ అంశాన్ని తన ఎన్నికల ప్రచారంలో ప్రస్తావించారు. పోలింగ్ రోజున జై బజ రంగ్‌బలి అని నినదిస్తూ మీట నొక్కాలని ప్రధాని పిలుపునివ్వడాన్ని కాంగ్రెస్ తోపాటు ఇతర ప్రతిపక్షాలు కూడా తప్పు పట్టాయి. ఎవరేమన్నా.. బిజెపి మాత్రం కాంగ్రెస్‌పై విమర్శల దాడిని మరింత పెంచిందేతప్ప ఏమాత్రం తగ్గ లేదు. నిషేధిత పిఎఫ్ఐ(ఇస్లామిక్ అతివాద సంస్థ) చేతిలో కాంగ్రెస్ కీలుబొమ్మ అని బిజెపి ఆరోపించింది. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రాష్ట్రంలో అరాచక పాలన ఖాయమని అమిత్‌షా ఘాటు వ్యాఖ్యలు చేశారు. బజరంగదళ్‌ను భగ వాన్ హనుమంతుడితో పోలుస్తూ బిజెపి చేపట్టిన సెంటిమెంట్ ప్రచారం కాం గ్రెస్‌ను ఇరకాటంలోకి నెట్టిందనడం అతిశయోక్తికాదు. దాంతో, బజరంగదళ్‌ను నిషేధించే విషయంలో కాంగ్రెస్ కాస్త వెనక్కి తగ్గింది. కాంగ్రెస్ నేతలు హను మాన్ ఆలయాల చుట్టూ తిరుగుతూ..తామూ ఆయన భక్తులమేనని చాటు కోవాల్సి వచ్చింది. కాంగ్రెస్ అధికారం చేపడితే వాడవాడలా హనుమంతుడి ఆలయాలు నిర్మిస్తామని భరోసా ఇచ్చింది. బిజెపి నేతలు హనుమాన్ చాలీసా పఠిస్తూ ఎన్నికల్ని సెంటిమెంట్లమయం చేశారు. ఈ నేపథ్యంలో మెజార్టీ ఓటర్లు తమవైపే మొగ్గు చూపుతారని అంచనా వేసిన బిజెపి నేతల ఆశలు చివరికి అడియాసలే అయ్యాయన్నది ఫలితాల్ని విశ్లేషిస్తే అర్థమవుతోంది.బజరంగదళ్‌కు గట్టి పట్టు ఉన్న చిక్కమగళూరు, కొడగు జిల్లాల్లో బిజెపి ఘోర పరాజయం మూటగట్టుకుంది. ఒకప్పటి బజరంగ్‌దళ్ నేత, ప్రస్తుత బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఉన్న సిటి రవి తన సిట్టింగ్ స్థానంలో ఓడిపోవడం అందుకు నిదర్శనం.

# గుంతకల్లు వైఎస్సార్సీ నేతల్లో అసమ్మతి

>>లకు సంబంధించి వైఎస్సార్సీ నేతలతో పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షల్లో వైఎస్సార్సీ జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్యతోపాటు పార్టీ పరిశీలకులు కూడా హాజరయ్యారు. మంత్రి ఉషాశ్రీ చరణ్ ప్రాతినిధ్యం వహిస్తున్న కళ్యాణదుర్గం శాసనసభ స్థానంలో అసమ్మతి నాయకులు మంత్రి పట్ల సరైన అభిప్రాయం లేని నాయకలు సమీక్ష సమావేశానికి దుమ్మా కొట్టారు. మాజీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ తిప్పేస్వామి, మాజీ గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు ఎల్ఎం.మోహన్‌రెడ్డి, మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ రఘునాథరెడ్డి, వైఎస్సార్సీ నాయకులు ఒంటెద్దు శ్రీకాంత్‌రెడ్డి తదితరులు సమావేశానికి వివిధ కారణాలతో హాజరు కాలేదని సమాచారం. ఈ నేపథ్యంలో మంత్రి ఉషాశ్రీ చరణ్ ఇతర నాయకులతో జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి మాట్లాడుతూ.. జగనన్నే మా భవిష్యత్తు అనే కార్యక్రమంలో కళ్యాణదుర్గం నాల్గవ స్థానంలోకి వచ్చిందని వైఎస్సార్సీ నాయకులు భాగా పని చేశారని, ఇంకా కష్టపడి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని సిఎం చేయాల్సిన అవసరం ఉందని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆదేశించినట్లు తెలిసింది. పార్టీలో అందరినీ కలుపుకుని వెళ్లాలని ప్రభుత్వ కార్యక్రమాలను జనంలోకి తీసుకెళ్లాలని మంత్రి ఉషాశ్రీ చరణ్ దృష్టికి తీసుకెళ్లారు. ఇదే సమయంలో అనంతపురం అర్బన్ నియోజకవర్గానికి సంబంధించి పలువురు వైఎస్సార్సీ నాయకులతో వేరువేరుగా జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సమాలోచన చేసినట్లు తెలిసింది. మైనార్టీ నాయకుడు నదీమ్‌తో చర్చ జరిపినప్పుడు అనంతపురం అర్బన్‌లో మైనార్టీలు ఎక్కువగా ఉన్నారని వచ్చే ఎన్నికల్లో తాను వైఎస్సార్సీ తరుపున పోటీ చేసేందుకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని కోరినట్లు తెలిసింది. అనంతపురం లోక్ సభలో కూడా మైనార్టీలు ఎక్కువగా ఉన్నందున అనంతపురం అర్బన్ లేకపతే లోక్ సభ సీటు ఇచ్చే విషం పరిశీలించాలని నదీం కోరినట్లు సమాచారం. మరో వైఎస్సార్సీ నాయకుడు బి.ఎర్రిస్వామిరెడ్డి, జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని కలిసి వచ్చే ఎన్నికల్లో బిఎన్ఆర్ సోదరులకే అనంతపురం అర్బన్ టికెట్ ఇవ్వాలని మొదటి నుంచి వైఎస్ఆర్ కుటుంబం సానుభూతిపరులుగా ఉన్నామని, పార్టీకి తాము చేసిన కృషిని గుర్తించి తమకు ప్రాధాన్యత ఇవ్వాలని ఇన్‌చార్జ్ మంత్రి కోరినట్లు సమాచారం. అహుడా చైర్మన్ మహాలక్ష్మి శ్రీనివాసులు కూడా వచ్చే ఎన్నికల్లో తనకు టికెట్టు ఇచ్చే విషయాన్ని పరిశీలించాలని ఇన్‌చార్జ్ మంత్రిని కోరినట్లు తెలియవచ్చింది. ఇదే సమయంలో కొందరు వైఎస్సార్సీ నాయకులు అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డిపై ఫిర్యాదు కూడా చేసినట్లు తెలియవచ్చింది. పార్టీలో తమకు గుర్తింపు ఇవ్వడం లేదని ఇన్‌చార్జ్ మంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు తెలియవచ్చింది. ఇదే సమయంలో అనంతపురంమేయర్ వసీం, డిప్యూటీ మేయర్లు కొగటం విజయభాస్కర్‌రెడ్డి, వాసంతి సాహిత్య తదితరులు జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని వేరువేరుగా కలిసి రాబోయే ఎన్నికల్లో సిట్టింగ్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డికే టికెట్టు ఇవ్వాలని, పట్టణ అభివృద్ధికి అనంత వెంకటరామిరెడ్డి ఎంతో కృషిచేసి పార్టీకి మంచి పేరు తెచ్చారని ఇన్‌చార్జ్ మంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు తెలియవచ్చింది.

స్వప్న సినిమా నిర్మాణంలో టాలెంటెడ్ డైరెక్టర్ నందినిరెడ్డి దర్శకత్వంలో రూపొందిన చిత్రం అన్నీమంచి శకునములే.. సంతోష్ శోభన్,మాళవిక నాయర్ హీరోహీరోయిన్లుగా నటించారు.. ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతోంది.. మిత్ర వింధా మూవీస్‌తో కలిసి ప్రియాంక దత్ నిర్మించారు. ఈచిత్రం మే 18న ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఈసందర్భంగా సంతోష్ శోభన్ మీడియాతో మాట్లాడారు. ఆయన మాటల్లోనే..

# చాలా నిజాయితీగా తీసే మూవీ అన్పించింది: సంతోష్ శోభన్



ఈ చిత్రం ఎలా మొదలైందంటే.. నాకు అడ్వాన్స్ చెక్ 2018లో ఇచ్చింది ప్రియాంక దత్‌గారే.. పేపర్ బాయ్ తర్వాత అయిదేళ్ల గాప్‌తోసరైన కథ, సరైన టైమ్‌లోవచ్చింది అను కున్నాను..అలా ఈ సినిమా మొద లైంది..నేను కథ విన్నపుడు పలు పాత్రలున్నాయని తెలిపారు.. నందినిరెడ్డిగారు స్వప్న గారు నన్ను ఆడిషన్‌లో ఎంపిక చేశారు. ఆరోజు నన్ను నమ్మి నాకు అవకాశం ఇచ్చారు.. నేను వారిని కలవటం అనేది చాలా సంతోషంగా ఫీలయ్యాను.. వెన్నెల కిశోర్‌తో ఇంతకుముందు చేశాను..కానీ మిగిలిన వారితోమొదటి సారి నటించా.. ఈ సినిమాలో కొన్ని మెమొరబుల్ సం ఘటనలు ఉన్నాయి.. ఈసినిమాలో నేను, షావుకారు జానకిగారు డార్లింగ్ అని పిలుచు కుంటాం.. ఇలాంటి పాత్ర చేసే అవకాశం యూత్‌లోనాకే వచ్చింది అనుకుంటున్నా.. తను చాలా ఫ్రెండ్లీగా ఉంటారు.. సీనియర్‌గా ఆమె నటనానుభవాలను షేర్ చేసుకున్నారు. నందినిరెడ్డిగారితో పనిచేయటం ఎట్రాక్ట్.. అలా మొదలైంది సినిమా చూశాక చాలా కాలం తర్వాత బోనిఫైడ్ రామ్‌కామ్‌ను అద్భు తంగా తీశారని పించింది.. కథలో ప్రేక్షకులను లీనం చేశారు. ఈ సినిమాలో చాలా మ్యాజిక్ జరిగింది.. నాకు అవకాశం రావటం అదృ ష్టమే.. నా కెరీర్‌లో ఇలాంటి కథకానీ, ఇంత మంది నటీనటుల కాంబినేషన్ లో భాగమయ్యే అవకాశం రాదేమోనని అనుకుంటున్నా... నాకెరీర్‌ఓలనే బిగ్గెస్ట్ కథ,. వెండితెరపై చూడాల్సిన సినిమా ఇది.. ఆ ఫీలింగ్ సినిమాచేసేటపుడు అన్పించింది.. ఈసినిమా టైటిల్‌వినగానేచాలా నిజాయితీగా తీసేసినిమా అని అన్పించింది. ఇటీవలే ఈసినిమాను ఎలాంటి బీజియమ్ లేకుండా చూశాను.. బయటకు వచ్చాక చాలా తేలిగ్గా హాయిగా అన్పించింది.. అదే శుభశకునం నాకు.. యూరప్‌లో ఒక సీన్ ఉంటుంది.. నా ఫేవరేట్ హీరో ప్రభాస్ కటౌట్ ని పెట్టటం ఆ సీన్ ఫన్‌గా ఉంటుంది. సినిమాలో చూస్తే మీరు ఎంజాయ్ చేస్తారు.. ఈచిత్రంలో రుషి అనే పాత్ర చేశాను.. ఏక్‌మినీ కథలో బరువుమోసే పాత్ర చేశాను.. ఇందులోనవ్వుతూ, నవ్విస్తూ ఉండే పాత్ర పోషించాను.. నేను ఇలా చేయగలనా.. అని అన్పిస్తుంది.. చాలా మందికి.. కాగా హీరోయిన్ మాళవిక ..ఆమెకళ్లలోనే అభినయించగల నటి., చాలా తక్కువ మందికి ఆ ప్రతిభ ఉంటుంది.. ఈ విషయంలో ఆమెను చూసి ఒక్కోసారి జెలసీగా ఫీలవుతా.. మా ఇద్దరి మధ్య కెమిస్ట్రీ విషయానికొస్తే మాది మూడు స్టేజ్‌ల్లో కథ నడుస్తుంది.. ప్రతిచోటా మా ఇద్దరి మధ్య కెమిస్ట్రీ బాగుంటుంది.. యూవీ క్రియేషన్స్‌తో కొత్త సినిమాచేస్తున్నా... ఆ తర్వాత కొత్త బ్యానర్‌లో చేయబోతున్నా.. త్వరలో ఆ వివరాలు వెల్లడిస్తా.

# బోయపాటి-రాపో ఫస్ట్ థండర్ రిలీజ్ డేట్



బ్లాక్‌బస్టర్ మేకర్ బోయపాటి శ్రీను, ఉస్తాద్ రామ్ పోతినేని క్రేజీ ప్రాజెక్టు ప్రస్తుతం హైదరా బాద్‌లో చిత్రీకరణ జరుపుకుంటోంది. అన్ని కమర్షియల్ అంశాలతో కూడిన యాక్షన్ మాస్ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతున్న ఈచిత్రాన్ని శ్రీనివాసా సిల్వర్ స్క్రీన్ పతాకంపై శ్రీనివాస చిట్టూరి నిర్మిస్తున్నారు.. ఈచిత్రాన్ని జీ స్టూడియోస్, పవన్‌కుమార్ సమర్పిస్తున్నారు.. ఈచిత్రం ఫస్ట్ థండర్‌ను రామ్ పుట్టినరోజు మే 15న విడుదల చేస్తున్నట్టు ప్రకటించారు. అనౌన్స్ మెంట్ పోస్టర్‌లో రామ్ డాషింగ్, డైన మిక్‌గా కన్పిస్తున్నారు. స్టైలిష్ హెయిర్‌డో, మందపాటి గడ్డం రగ్గడ్ నెస్‌ను తీసుకొచ్చింది.. డెనిమ్ షర్ట్, జీన్స్ ధరించిన రామ్ తన చేతిలో బేస్‌బాల్ బ్యాట్‌తో ఇంటెన్స్ లుక్‌లోకన్పిస్తున్నారు. బ్యాగ్రౌండ్లఓ పెద్దఎద్దును చూడవచ్చు.. ఈ సినిమాలో మాసీవ్ క్యారెక్టర్‌లో నటించేందుకు రామ్ బీస్ట్‌లుక్‌లో కన్పించారు.. శ్రీలీల ఈ మాస్ యాక్షన్ ఎంటర్ టైనర్‌లోరామ్‌కు జోడీగా నటి స్తోంది.. థమన్ సంగీతం అందిస్తున్నారు.. దసరా కానుకగా అక్టోబర్ 20న హిందీతోపాటుఅన్ని దక్షిణాది భారత భాషల్లో విడుదలకానుంది.

# విద్యార్థుల ఆత్మహత్యలపై దర్శకుడు పాపారావు స్పందన



సిబిఎస్‌ఇ ఇంటర్‌ఫలితాలు, శుక్రవారం నాడు విడుదలైన సంగతి తెలిసిందే. అదేసందర్భంలో తెలంగాణ రాష్ట్రంలోని హైదరాబాద్, నిజామాబాద్ ప్రాంతాలకు చెందిన విద్యార్థులు తక్కువ మార్కులు తెచ్చుకోవటంతో ఇటు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఒత్తిడిని తట్టుకోలేక ఆత్మహత్యలు చేసుకున్న వైనం విదితమే.. ఈ ఘటనలపై మ్యూజిక్ స్కూల్ మూవీ దర్శకుడు పాపరావు బియ్యాల స్పందించారు.. కాగా ఆయన ఐఎఎస్ ఆఫీసర్‌గా పనిచేశారు. ఆయన మ్యూజిక్ స్కూల్‌చిత్రంతో దర్శకుడిగా మారారు.. ఇళయరాజా సంగీతం అందించారు. ఈచిత్రాన్ని తెరకెక్కించటంతో పాటు నిర్మించారు. పిల్లల్లో కళల పట్ల ఆసక్తి పెంపొందించాల్సిన తల్లిదండ్రులు, టీచర్లు, సమాజం అందకు భిన్నంగా వ్యవహరిస్తోంది.. విద్యార్థు లపై విద్యాపరమైన ఒత్తిడి పెంచేస్తోంది.. ఇదే వారిలోని ఎదుగుదలను అపేస్తోంది.. ఈ విషయాన్ని మ్యూజిక్‌స్కూల్ అనే మల్టీ లింగ్వువల్ చిత్రం ద్వారా ఎంటర్‌టైనింగ్‌గా వివరించారు.. డ్రామా టీచర్‌గా శర్మన్ జోషి, మ్యూజిక్ టీచర్‌గా నటించిన శ్రియాశరణ్, ఓ లొకేషన్‌లో తల్లిదండ్రులు, టీచర్స్ ద్వారా విద్యాపరమైన ఒత్తిడిని ఎదుర్కొంటున్న కొంత మందిపిల్లలతో కలిసి సౌండ్ ఆఫ్ మ్యూజిక్ అనే సంగీత నాటకాన్ని రూపొందించటానికి కష్టపడటమే మ్యూజిక్ స్కూల్ ప్రధాన కథాంశంగా ఉంది.. ఈసందర్భంగా పాపారావు మాట్లాడుతూ, చుట్టూ సమాజం కారణగా వారు నిర్ణయించుకున్న కొన్నిప్రమాణాల కారణంగా గొప్ప సామర్థ్యం ఉన్నకుర్రాడు తన ప్రాణాలను కోల్పోవటం మన దురదృష్టకరమని అన్నారు. ఈ విషయాన్నే మా చిత్రం ద్వారా తెలియజేశామన్నారు.. విద్యార్థుల శ్రేయస్సుఅభివృద్ధి ముఖ్యమని తెలియజేసేలా ఈచిత్రాన్ని రూపొదించినట్టు తెలిపారు. తెలుగు, తమిళ, హిందీ భాషల్లోవిడుదలై మ్యూజిక్ స్కూల్ విజయవంతంగా ప్రదర్శించబడుతోందన్నారు.

న్యూ ఫొటోషూట్ రకుల్‌ప్రీత్ సింగ్



# 'టక్కర్' నుంచి రొమాంటిక్ సాంగ్



చార్మింగ్ హీరో సిద్ధార్థ్ త్వరలో టక్కర్ అనే సినిమాతో రాబోతున్నారు.. ఈచిత్రానికి కార్తీక్ జి.క్రిష్ దర్శకత్వం వహిస్తున్నారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పై అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్, ఫాషన్ స్టూడియోస్‌తో కలిసి టీజీ విశ్వప్రసాద్ ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. వివేక్ కూచిభొట్ల సహ నిర్మాతగా వ్యవహరిస్తున్న ఈసినిమాలో దివ్యాంశ కౌశిక్ హీరోయిన్‌గా నటిస్తోంది.. మే 26న తెలుగు, తమిళ భాషల్లో భారీ స్థాయిలో విడుదల కానుంది.. ఇప్పటికే విడుదలైన టక్కర్ టీజర్ ప్రేక్షకులను ఆకట్టు కుంది.. టీజర్‌లో సిద్ధార్థ్ సరికొత్త మేకోవర్ అయ్యారు.. ఈచిత్రంతో ఆయన రో విజయం అందుకోవటం ఖాయమనే అంచనాలున్నాయి. ఈచిత్రం నుంచి పెదవులు వీడి మౌనం.. అనే పాటను విడుదల చేశారు. ఈ రొమాంటిక్ యాక్షన్ రైడ్ ప్రేక్షకులను ఆకట్టుకుని ఘన విజయం సాధిస్తుందని ఎంతో నమ్మకంగా ఉన్నారు. ఈసినిమాలో అభిమన్యు సింగ్, యోగిబాబు, మునీశ్‌కాంత్, ఆర్జే విఘ్నేశ్ తదితరులు నటిస్తున్నారు.. నివాస్‌కె. ప్రసన్నసంగీతం అందిస్తున్నారు..

# 'బూట్ కట్ బాలరాజు' సాంగ్



బిగ్‌బాస్ ఫేమ్ సోహెల్ టైటిల్ రోల్‌లోశ్రీ కోనేటి దర్శకత్వంలో ఎండి పాషా నిర్మిస్తున్న చిత్రం బూట్ కట్ బాలరాజు.. మేఘ లేఖ, సునీల్, సిరి హన్మంత్, ఇంద్రజ తదితరులు నటిస్తున్నారు. ఈచిత్రాన్ని ఎండీ పాషా నిర్మిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ప్రమోషనల్ కంటెంట్‌కు మంచి స్పందన వచ్చింది.. తాజాగా ఈచ్తిరం నుంచి రాజు నా బాల రాజు..అనే పాటను హీరో విజయ్ అంటోనీ విడుదలచేశారు. భీమ్స్ సిసిరోలియో సంగీతం అందించారు..

# 'అజాగ్రత్త' ప్రారంభం

పుష్ప సినిమాతో అల్లు అర్జున్‌కు నార్త్‌లో ఎంత పేరు వచ్చిందో తెలిసిందే. ఆ పాత్రకు డబ్బింగ్ చెప్పిన శ్రేయాస్ తల్పడేకు కూడ అంతే గుర్తింపు వచ్చింది.. బాలీవుడ్ పాపులర్ యాక్టర్ శ్రేయాస్ తల్పడే కామెడీ, సీరియస్ రోల్స్‌లో తన నటనతో అందరినీ మెప్పించారు.. ఆజాగ్రత్త సినిమాతో శ్రేయాస్ ఇపుడు తెలుగు ఇండస్ట్రీ లోకిఎంట్రీ ఇస్తున్నారు. ఈ టైటిల్ చూస్తుంటే ఎంతో పవర్‌ఫుల్‌గా కన్పిస్తోంది. రాధిక కుమారస్వామి ఈ సినిమాలో హీరోయిన్‌గా నటిస్తోంది.. ఈచిత్రానికి ఎం.శశిధర్ దర్శకత్వం వహిస్తున్నారు. రవిరాజ్ ఈ మూవీని నిర్మిస్తు న్నారు. ఈసినిమాను శనివారం టాలీవుడ్ ప్రముఖుల సమక్షంలోఘనంగా ప్రారంభించారు.. తొలి సన్నివేశానికి నిర్మాత ఎఎం రత్నం క్లాప్ ఇచ్చారు.. నిర్మాత ఠాగూర్ మధు కెమెరా స్విచ్చాన్‌చేశారు.. సైకలాజికల్ యాక్షన్ థ్రిల్లర్ జానర్‌లో వస్తున్న ఈ అజాగ్రత్త సినిమాలో ప్రముఖ నటీనటులు ముఖ్యపాత్రల్లో కన్పించనున్నారు. రావు రమేష్, సునీల్, ఆదిత్య మీనన్ తదితరుల నటిస్తున్నారు. నిర్మాత రవిరాజ్ మాట్లాడుతూ, అన్ని భాషల్లో ఈసినిమాను నిర్మిస్తున్నామని తెలిపారు. అందరూ ఈచిత్రాన్ని ఆదరించాలని కోరుకుంటున్నట్టు తెలిపారు. దర్శకుడు శశిధర్‌మాట్లాడుతూ, ఇలాంటి మంచి ప్రొడక్షన్ కంపెనీ చాన్స్ లభించటం , రాధిక మేడం అవకాశం ఇవ్వటం ఎంతో ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో విలన్ పాత్రధారి శ్రవణ్, ఆదిత్య మీనన్, రాధిక కుమారస్వామి, శ్రేయాస్ తల్పడే తదితరులు మాట్లాడారు.



# ప్రతి యాక్షన్‌సీన్‌ను ప్రేక్షకులు మెచ్చుకుంటున్నారు: నాగచైతన్య

అక్కినేని నాగచైతన్య, వెంకట్ ప్రభు తెలుగు, తమిళ చిత్రం కస్టడీ.. కృతిశెట్టి హీరోయిన్‌గా నటించింది.. శ్రీనివాసా సిల్వర్‌స్క్రీన్ బ్యానర్‌పై నిర్మాత శ్రీనివాస చిట్టూరి నిర్మించారు. పవన్ కుమార్ సమర్పించారు.. ఈచిత్రం మే12న విడుదలై బ్లాక్‌బస్టర్ హిట్‌గా నిలిచింది. ఈసందర్భంగా శనివారం హైదరాబాద్‌లోయూనిట్ సక్సెస్‌మీట్ నిర్వహించింది. నాగచైతన్య మాట్లాడుతూ, కస్టడీని ఆదరిస్తున్న ప్రేక్షకులకు థాంక్స్ అన్నారు. మొదటి షో నుంచి పాజిటివ్ టాక్ వచ్చిందన్నారు. మేం



నమ్మి చేసిన అండర్ వాటర్ సీన్, పోలీసు స్టేషన్‌లోసింగిల్ షాట్‌ఫైట్ , ట్రైన్ ఫైట్, ఫ్లాష్‌బ్యాక్‌లో వచ్చే ఓ సీన్‌కు మంచి స్పందన వచ్చిందన్నారు. రొటీన్‌గా కాకుండా కొత్తగా చేయాలని ప్రయత్నం చేశానని అన్నారు. ఆదరిసుత్న్న ప్రేక్షకులకు అభినందనలు అన్నారు. హీరోయిన్‌కృతిశెట్టి మాట్లాడుతూ, దర్శకుడు వెంకట్ ప్రభు గారు నన్నునమ్మి మంచిపాత్ర ఇచ్చారన్నారు. ఆపాత్రకు థియేటర్‌లో మంచి అప్లాజ్ వస్తోందన్నారు. నాగచైతన్యతో నటించటం ఆనందంగా ఉందన్నారు.. కార్యక్రమంలో చిత్ర దర్శకుడు వెంకట్ ప్రభు, నిర్మాత శ్రీనివాస్ చిట్టూరి, ఆర్ట్ డైరెక్టర్ సత్యనారాయణ తదితరులు మాట్లాడారు.

# పంజా వైష్ణవ్ తేజ్ సరసన శ్రీలీల



బ్లాక్ బస్టర్ నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, మెగా చార్మింగ్ హీరో పంజా వైష్ణవ్‌తేజ్‌తో ఓయాక్షన్ ఎంటర్‌టైనర్‌ను నిర్మిస్తోంది.. శ్రీకరా స్టూడియోస్ సమర్పిస్తున్న ఈ చిత్రానికి ఫార్చ్యూన్‌ఫోర్ సినిమాస్ సహ నిర్మాతగా వ్యవహరిస్తోంది.. ఈ చిత్రాన్ని భారీస్థాయిలో రూపొందిస్తున్నారు నిర్మాతలు నాగవంశీ, సాయి సౌజన్య. ఎక్కడా వెనుకాడకుండా ప్రేక్షకులకు థియేటర్లలో అద్భుతమైన అనుభూతిని అందిం చాలన్న ఉద్దేశ్యంతో అత్యున్నత స్థాయిలో నిర్మిస్తున్నారు.. శ్రీకాంత్ ఎస్,రెడ్డి ఈసినిమాతో దర్శకుడిగా పరిచయం అవుతున్నారు.. ఈచిత్రాన్ని ఆయన అదిరిపోయే మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కిస్తున్నారు..శ్రీలీల కథానాయికగా నటిస్తోంది.. సినిమాకు కీలకమైన పవర్‌ఫుల్ పాత్రలో జోజు జార్జ్, అపర్ణా దాస్ నటిస్తున్నట్టు ఇటీవల యూనిట్ అధికారంగా తెలిపింది.. ఇప్పటికే విడుదలైన ప్రచారచిత్రాలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుని సినిమాపై అంచనాలను పెంచే శాయి.. జివి ప్రకాష్ కుమార్ సంగీతం అందిస్తున్నారు. ఈ చిత్రంలో హీరోయిన్ శ్రీలీల పాత్ర వివరాలను తాజాగా యూనిట్ తెలిపింది. ఇందులో ఆమె ఉల్లాసభరితంగా కొంటెగా ఉంటూ అందరి మనసులుదోచుకునే అందమైన చిత్ర పాత్రను పోషిస్తోంది.. తాను పోషిస్తున్న చిత్ర పాత్ర పట్ల శ్రీలీల ఎంతో ఉత్సాహంగా ఉన్నారు.. ఇప్పటిదాకా చిత్రీకరించిన ఆమె పాత్రకు సంబంధించిన సన్నివేశాలన్నీ అద్భుతంగా వచ్చాయని అనానరు. త్వరలోనే ప్రేక్షకుల అంచనాలను రెట్టింపుచేసేలా ఈమూవీ నుంచి అదిరిపోయే యాక్షన్ గ్లింప్స్ విడుదల కానుంది. పివిటి04 ప్రాజెక్టుకు సంబంధించి మరిన్ని వివరాలు త్వరలో వెల్లడికానున్నాయి.

# 'మేమ్ ఫేమస్' టీజర్, సాంగ్స్

సరికొత్త కథలతో విభిన్నమైన చిత్రాలు నిర్మించే చాయ్ బిస్కెట్, లహరి ఫిలింస్ సంయుక్తంగా నిర్మించిన చిత్రం మేమ్‌ఫేమస్.. విడుదలైన టీజర్ మంచి ఆదరణ పొందింది.. ఈసినిమా ప్రమోషన్‌కు విజయ్ దేవరొండ, అనిల్ రావిపూడి , హరీశ్‌శంకర్, నాగచైతన్య వంటి ప్రముఖులు సపోర్ట్‌గా నిలిచి ఈసినిమాకు మరింత హైప్‌క్రియేట్ చేశారు. ఇందులో నటించిన 35 మంది



కొత్తవారితో పాటు, సినిమా కంటెంట్ విడుదలకు ముందే ఫేమస్ అయిపోయింది.. ఈసందర్భంగా శనివారం మేమ్ ఫేమస్ చిత్రం యూనిట్ ధావత్ అనే కార్యక్రమాన్ని ప్రసాద్‌ల్యాబ్‌ల్సలో నిర్వహించి టీజర్, రెండు పాటలను మీడియాకు ప్రదర్శించింది.. నిర్మాతల్లో ఒకరైన శరత్‌చంద్ర మాట్లాడారు.. కొత్తవారిని లాంచ్ చేయటం ఆనందంగా ఉందన్నారు. గీతా ఆర్ట్స్ రెండు రాష్ట్రాల్లో విడుదల చేస్తోందన్నారు. నిర్మాతల్లో మరొకరు అనురాగ్‌రెడ్డి మాట్లాడుతూ ఈనెల26న ఈచిత్రం విడుదల అవుతుందన్నారు. కార్యక్రమంలోలహరి ఫిలింస్ చంద్రు మనోహర్, రచయిత, దర్శకుడు సుమంత్ ప్రభాస్,సంగీత దర్శకుడు కల్యాణ్ నాయక్, కెమెరా మెన్ శ్యామ్, నటి సిరి రాశి మాట్లాడారు

# స్వచ్ఛమైన తెలంగాణ పల్లె కథ: తురుమ్‌ఖాన్‌లు



తెలుగు పరిశ్రమలోప్రస్తుతం తెలంగాణ మట్టి కథలను తెలంగాణ నేపథ్యంలో వస్తున్న పల్లెకథలను రెండు తెలుగు రాష్ట్రాల సినిమా ప్రేక్షకులు విశేషంగా ఆదరిస్తున్నారు.. ఇదే తరహా తెలంగాణ పల్లె కథలో వస్తున్న చిత్రం తురుమ్ ఖాన్‌లు.. స్టార్‌ఫిల్మ్ ఫ్యాక్టరీ బ్యానర్‌పై ఎండి ఆసిఫ్ జానీ నిర్మాతగా వ్యవహరి స్తున్నారు. శివకళ్యాణ్ దర్శకత్వంలో రూపుదిద్దుకుంటోంది. ఈచిత్రం శంషాబాద్‌లో జరిగిన చివరి షెడ్యూల్‌తో షూటింగ్ పూర్తిచేసుకుంది.. పల్లెటూరు రివెంజ్ కామెడీ జోనర్‌లో మొదటిసారి మహబూబ్‌నగర్ స్లాంగ్‌లో తెరకెక్కిస్తున్న ఈచిత్రంలో దాదాపు 90శాతం కొత్త నటీనటులే కన్పించారు.. చిత్ర దర్శకుడు శివకల్యాణ్‌మాట్లాడారు.. 12 ఏళ్లుగా తెలుగులోఎన్నో సినిమాలకు అసిస్టెంట్ డైరెక్టర్‌గా , డైలాగ్ రైటర్‌గా పనిచేసిన నాకు దర్శకుడిగా మొదటి సినిమాఅన్నారు.. నన్ను నా కథను నమ్మిన నిర్మాత అసిఫ్ జానీకి ఎపుడూ కృతజ్ఞుడిగా ఉంటున్నానని అన్నారు. నిర్మాత ఆసిఫ్ జానీ మాట్లాడుతూ, బలమైన కథ, సహజమైన పాత్రల ఉన్న ఈచిత్రాన్ని క్వాలిటీగా ఊపొందించటానికి ఎక్కడా, ఏమాత్రం కాంప్రమైజ్ అవలేదని అన్నారు..

## సిబిఎస్ఈ టెన్త్ ఫలితాల్లో జ్ఞానభారతి శతశాతం ఉత్తీర్ణత



ఇచ్ఛాపురం, మే 13 ప్రభాతవార్త

సిబిఎస్ఈ పదో తరగతి ఫలితాల్లో జ్ఞానభారతి ఇంగ్లీష్‌మీడియం స్కూల్ శతశాతం ఫలితాలు సాధించింది. సాలిన అక్షయ్‌కుమార్ 475 మార్కులతో మొదటిస్థానం, దీప్తేస్‌కుమార్ గౌడో 459 మార్కులతో ద్వితీయస్థానం సాధించారు. 84మంది ఉత్తీర్ణులు కాగా 8 మంది 98కి పైగా మార్కులు సాధించారు. 33 మంది ప్రథమశ్రేణిలో, మిగిలిన వారంతా ద్వితీయ శ్రేణిలోఉత్తీర్ణత సాధించారు. వీరిని సెక్రటరీ జోహార్‌ఖాన్, ఎగ్జిక్యూటివ్ ట్రస్టీ రమణమూర్తి, ప్రిన్సిపాల్ ఐబి పండా, హెచ్ఎం రషీదాసుల్తానా, ఎట ప్రేమ్‌ఖాన్, మేనేజర్ ప్రమోద్‌కుమార్ బెహరా తదితరులు అభినందించారు.

## జన సైనికునికి ఆర్థికసాయం

ఇచ్ఛాపురం, మే 13 ప్రభాతవార్త



మండలం బొడ్డఖాళి గ్రామానికి చెందిన జనసైనికుడు లండ శ్రీనివాస్ కొద్ది రోజుల క్రితం అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. సుమారు 3 లక్షల రూపాయల వరకు డబ్బులు ఖర్చయ్యాయి. విషయం తెలుసుకున్న జనసేన రాష్ట్రసంయుక్త కార్యదర్శి తిప్పన దుర్యోధనరెడ్డి పవన్ సేవా సమితి తరపున 4వేల రూపాయలను అందించారు. కార్యక్రమంలో డొంబురురెడ్డి, శ్రీధర్, కృష్ణ, ధర్మరాజు తదితరులు పాల్గొన్నారు.

## మహిళ ప్రతినిధులకు సన్మానం



ఇచ్ఛాపురం, మే 13 ప్రభాతవార్త

గ్రామదేవత స్వేచ్ఛావతి అమ్మవారి సంబరాల్లో భాగంగా పలువురు అమ్మవారిని దర్శించుకున్నారు. జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పిరియా విజయ, మాజీ కేంద్ర మంత్రి కిల్లి కృపారాణి తదితరులు దర్శనం చేసుకున్నారు. వీరిని ఆలయ అభివృద్ధి కమిటీ ఘనంగా సన్మానించింది. అంతకు ముందు జిల్లా ఎస్పి రాధిక దంపతులు, జిల్లా హౌసింగ్ పీడీ నక్క గణపతి, టెక్కలి ఈఈ జోగారావు, సోంపేట అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ సూర్యనారాయణ తదితరులు దర్శించుకున్నారు. వీరినికూడా ఆలయ అభివృద్ధి కమిటీ ఘనంగా సన్మానించింది. ఉత్సవాల్లో భాగంగా నిర్వహిస్తున్న సాంస్కృతిక కార్యక్రమాలు అలరిస్తున్నాయి.

## ప్రభుత్వ విద్య ముద్దు.. ప్రైవేట్ విద్య వద్దు,

పొందూరు, మే 13, ప్రబాతవార్త

కార్పొరేట్ పాఠశాలల హంగులు ఆర్భాటాలను చూసి మోసపోవద్దని పొందూరు ప్రాదమిక పాఠశాల ప్రదానోపాధ్యాయులు కోరుకొండ విజయ్‌కుమార్ అన్నారు,ప్రభుత్వ పాఠశాలల్లో చదుకున్న వారికే ఎక్కువ ఉద్యోగ అవకాశాలు ప్రభుత్వాలు కల్పిస్తున్నాయని ప్రతి విద్యార్థినీ విద్యార్దుల తల్లి తండ్రులు గుర్తుంచుకోవాలని ఆయన తెలిపారు.అంగులు ఆర్భాటాలు చూడకండి పిల్లల భవిష్యత్‌ను మాభవిష్యత్ గా భావించే సర్కార్ సూ క్లల్లోనే చదివించాలని పొందూరు గ్రామంలో ఇంటింటికీ తిరుగుతూ ప్రచారం చేసారు.ఇటీవల విడుదల చేసిన పదవ తరగతి ఫలితాలలో ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో మంచి ఫలితాలు వచ్చాయని దీనిని ఉదాహరణగా తీసుకుని ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని వారు కోరారు.ఈయనతోపాటు శ్రీనివాసరావు,మరియు ఇతర ఉపాద్యాయులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమమే వైకాపా ప్రభుత్వ లక్ష్యం

### -శాసన సభాపతి తమ్మినేని సీతారాం

పొందూరు, మే13, ప్రభాతవార్త



దనిక, పేద, బడుగు బలహీన వర్గాలు అనే తారతమ్యం లేకుండా అన్ని వర్గాలకు సంక్షేమమే ధ్యేయంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పరిపాలన సాగిస్తుందని ఆంధ్రప్రదేశ్ శాసన సభాపతి తమ్మినేని సీతారాం అన్నారు, వైకాపా మండలపార్టీ అద్యక్షుడు పప్పల రమేష్‌కుమార్,గోకర్ణపల్లి సర్పంచ్ చింతాడ మాదురి ఆద్వర్యంలో గోకర్ణపల్లి గ్రామంలో గడపగడపకు వైఎస్సార్ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ గతంలో ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరాలంటే ఆకమిటీల చుట్టూ ప్రదక్షణలు చేయాల్సి వచ్చేదని ఆయన తెలిపారు,జగన్ ప్రభుత్వం వచ్చిన తరువాత ప్రతి ఇంటికి నేరుగా గ్రామ వాలంటీర్ల ద్వారా సంక్షేమ పదకాలు మీ ఇ ంటికే చేరుతున్నాయని ఆయన తెలిపారు,ఒక్క రూపాయి కూడా లంచం లేకుండా ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ ప్రదక్షణలు చేయకుండా మీసొంత ఖాతాలలో జమ చేసిన ఏకైక ప్రభుత్వం వైసిపి ప్రభుత్వమని ఆయన వివరి ంచారు,ప్రతి ఇంటికి ఏదో ఒక పదకం అందుతుందని ఆయన తెలిపారు,ప్రభుత్వం ఏర్పడిన తరువాత విద్యావ్యవస్థలో నాడునేడు ద్వారా పాఠశాలల మార్పును చూశామని ఆయన తెలిపారు.ప్రతీ ఒక్కరని అవసరమైన విద్య,వైద్యంలో సమూల మార్పులు తీసుకు వచ్చామని ఆయన వివరించారు,ఈకార్యక్రమానికి ఆగ్రామ సర్పంచ్ ప్రతినిది చింతాడ ప్రసాద్, జడ్‌పిటిసి సభ్యుడు లోలుగు కాంతారావు,ఎంపిఎ కిల్లి ఉషారాణి,ఎంపిపి ప్రతినిది నాగేశ్వరరావు, పిఏసియస్ అద్యక్షుడు కొంచాడ రమణమూర్తి,ఏఎంసి చైర్మన్ బాడాన సునీల్,దల్లిపేట సర్పంచ్ కంబాపు సూర్యారావు,గార వెంకటరమణ,గాడు నాగరాజు,కొంచాడ గిరిబాబు,బాడాన క్రిష్ణ,మరియు ఇతర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం



పలాస, మే 13 ప్రభాతవార్త

పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధి కాశీబుగ్గ హైస్కూల్ రోడ్డులో ఉదయాన్నే ఓ ఇంటి ఆరుబయట సుమారు 45 సంవత్సరాల వయస్సు గల గుర్తు తెలియని వ్యక్తి మృతదేహాన్ని గమనించిన ఇంటి యజమాని స్థానిక పోలీస్‌స్టేషన్‌కు సమాచారం అందించడంతో పోలీసులు కేసు నమోదు చేసుకుని మృతుని వివరాల కోసం ఆరా తీస్తున్నారు. మృతుని నోటి నుంచి, ముక్కునుంచి రక్తస్రావం అయి ఉన్న నేపథ్యంలో కాశీబుగ్గ పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం పలాస ప్రభుత్వాసుపత్రికి తరలించి దర్యాప్తు చేపట్టారు.

## బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే చర్యలు తప్పవు : కాశీబుగ్గ సిఐ శ్రీనివాస్

పలాస, మే 13 ప్రభాతవార్త



బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించినా, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడినా చట్టపరమైన చర్యలు తీసుకంటామని కాశీబుగ్గ సీఐ శ్రీనివాస్ హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిసర ప్రాంతాల్లో మందుబాబులు, ఆకతాయిలు విచ్చలవిడిగా బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించినా, అతివేగంతో వాహనాలు నడిపినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. పేకాట వంటి అసాంఘిక ఆటలు ఆడేవారికి హిస్టరీ షీట్ ఓపెన్ చేస్తామని హెచ్చరించారు. భూదందాలు జరగకుండా ప్రత్యేకనిఘా ఏర్పాటు చేయడం జరిగిందని, ఎవరైనా బెదిరింపులకు పాల్పడినా ఫిర్యాదులు అందితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. గడచిన వారం రోజుల్లో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించిన, అతివేగంతో వాహనం నడిపిన కేసులలో పట్టుబడిన 96 మందిని సివిల్‌జడ్జికోర్టులో హాజరు పరుస్తామని తెలిపారు. పై నేరాలకు సంబంధించిన సమాచారం పోలీసులకు అందిస్తే చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## పొలం పని చేస్తున్న మహిళ మెడలో పుస్తెలతాడు అపహరణ

కొత్తూరు, మే 13 ప్రభాతవార్త

పొలంలో ఒంటరిగా పని చేస్తున్న మహిళ మెడలో ఉన్న బంగారు పుస్తెలతాడును తెంపి ఓ గుర్తు తెలియని వ్యక్తి పారిపోయిన ఘటన మండలంలో చోటు చేసుకుంది. స్థానిక పోలీసులు తెలిపిన సమాచారం మేరకు కొత్తూరు మండలం మారుమూల గిరిజన గ్రామం లబ్బ పెద్ద చెరువు సమీపంలో మెట్టూరు బిట్ 3కి చెందిన 55 ఏళ్ల వయస్సు గల కడగల సావిత్రి శుక్రవారం సాయంత్రం 4.30 గంటల సమయంలో తన పొలంలో నువ్వుచేను కోస్తుండగా గుర్తు తెలియని వ్యక్తి పొలం వద్దకు వచ్చి తాగడానికి మంచినీళ్లు అడగగా వెంటనే స్పందించిన ఆమె మంచి నీరు ఇవ్వగా అతను నీరు తాగి కొంత సమయం ఆమెతో కలిసి పని సాయం చేసినట్లు నటించి ఆ తర్వాత కడగల సావిత్రి మెడలో ఉన్న సుమారు 30వేల రూపాయల విలువ గల బంగారు పుస్తెలు తాడును బలవంతంగా తెంపి అక్కడే ఆమెను కిందకు పడేసి అక్కడి నుంచి చిత్తగించినట్లు ఫిర్యాదుదారు సావిత్రి పోలీస్‌స్టేషన్‌లో శుక్రవారం రాత్రి ఫిర్యాదు చేసినట్లు కొత్తూరు ఎస్సై మురపాక గోవింద స్థానిక విలేకర్లకు తెలియజేశారు. ఇదిలా ఉండగా ఫిర్యాదుదారు కడగల సావిత్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్సై గోవింద తక్షణమే ఘటనా స్థలానికి చేసుకుని జరిగిన విషయం పట్ల ఆరా తీసి వివరాలు సేకరించారు. అనంతరం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## దాహార్తిని తీర్చేందుకు మజ్జిగ పంపిణీ

నరసన్నపేట, మే 13 ప్రభాతవార్త

శ్రీసత్యసాయి సేవాసమితి మారుతీనగర్ సభ్యులు అఖిలాండ కోటి బ్రహ్మాండనాయకులు భగవాన్ శ్రీసత్యసాయిబాబా వారి దివ్య అనుగ్రహ ఆశీస్సులతో ఓవైపు ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తూనే మరో వైపు సామాజిక కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. శనివారం మారుతీనగర్ సత్యసాయి సమితి ఆధ్వర్యంలో బాటసారులకు దాహార్తిని తీర్చుటకై మజ్జిగ పంపిణీ కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సమితి కన్వీనర్ ఎంఎల్‌నాయుడు, ఆర్.అప్పలస్వామి, కోరాడ గోవిందరావు, జామి రామకృష్ణ, రామినాయుడు, దుబ్బ కళ్యాణి, రూపావతి, జనప్రియ మరియు ఇతర సత్యసాయి కుటుంబ సభ్యులందరూ పాల్గొన్నారు.

## క్యాన్సర్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

ఆమదాలవలస, మే 13 ప్రభాతవార్త



క్యాన్సర్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని డాక్టర్ తమ్మినేని మోహనరావు అన్నారు. శనివారం గేట్‌లోని ఇందిరాగాంధీ విగ్రహం వద్ద శివ వెంకటసాయి క్లీనిక్ మరియు పావని డెంటల్ క్లీనిక్ ఆధ్వర్యంలో విశాఖపట్నం హెచ్‌సిజి క్యాన్సర్ సెంటర్ ఉచిత క్యాన్సర్ వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వంద మందికి ఉచిత క్యాన్సర్ వైద్యపరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బగాన కార్తికేశ్వరరావు, తమ్మినేని మోహనరావు, ఆరోగ్య సిబ్బంది, కోటి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ సిబ్బంది ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు



ఆమదాలవలస, మే 13 ప్రభాతవార్త

ఆర్టీసీ సిబ్బంది ఆధ్వర్యంలో చలివేంద్రం ఆర్టీసీ బస్టాండ్‌వద్ద ఏర్పాటు చేశారు. శనివారం ఆమదాలవలస రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ బస్టాండ్ వద్ద వేసవి కాలం సందర్భంగా ప్రయాణీకులు, పాదచారులు దాహార్తిని తీర్చేందుకు ఆర్టీసీ తరపున చలివేంద్రం ఏర్పాటు చేసినట్లు కాంప్లెక్స్‌పర్యవేక్షణ అధికారి సూరిబాబు, రవి తెలిపారు. ఈకార్యక్రమంలో పొట్లూరు కిరణ్‌కుమార్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

## పనితీరులో నిర్లక్ష్యాన్ని సహించేది లేదు

### - ఏపీఎం పైడి కూర్మారావు

ఆమదాలవలస, మే 13 ప్రభాతవార్త



స్వయం శక్తి సంఘాల అభ్యున్నతి కోసం గ్రామీణ ప్రాంతంలో నిత్యం పనిచేస్తున్న సిబ్బంది పనితీరులో నిర్లక్ష్యం వహిస్తే సహించేదిలేదని వైఎస్సార్ క్రాంతిపదం అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ పైడి కూర్మారావు తెలిపారు. అన్ని గ్రామ సంఘాలలో గల మహిళా పొదుపు సంఘాలు నిత్యం జరుపుతున్న ఆర్థిక లావాదేవీలపై సభ్యులందరికీ అవగాహన, సరైన పుస్తక నిర్వహణ ఉండాలని సూచించారు. శనివారం మండల సమాఖ్యలో సిబ్బంది శిక్షణ సమీక్షా సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ప్రతి సంఘ పంచసూత్రాలు పాటించేటట్లుగా చూడాల్సిన బాధ్యత సిబ్బందిపైన ఉందని తెలిపారు. లావాదేవీలను ఆన్‌లైన్‌లో పొందుపరిచే ప్రక్రియ అయిన మొబైల్‌బుక్ కీపింగ్ షెడ్యూల్ ప్రకారం ఏ గ్రేడ్‌లో ఉండేటట్లు పని చేయాల్సి ఉందని, ఈ విషయంలో సిబ్బంది నిర్లక్ష్యాన్ని సహించేది లేదని హెచ్చరించారు. క్లస్టర్ కోఆర్డినేటర్లు షెడ్యూల్ ప్రకారం టూర్ చేస్తూ గ్రామాల్లో సంఘాల సమావేశం, పుస్తక నిర్వహణను నిత్యం పర్యవేక్షించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో క్లస్టర్ కోఆర్డినేటర్లు చంద్రరావు, రమణ,సుభద్ర, ఉమా, రామప్పడుతో పాటు మండల సమాఖ్య సిబ్బంది పాల్గొన్నారు.

## సముద్రతీరంలో ప్లాస్టిక్ వ్యర్థ పదార్థాలపై అవగాహన ర్యాలీ



సంతబొమ్మాళి, మే 13 ప్రభాతవార

సముద్రతీరంలో ప్లాస్టిక్ వ్యర్థ పదార్థాల మూలంగా సముద్రం కలుషితం అవుతుండడంతో సంతబొమ్మాళి మండలం తీర గ్రామమైన భావనపాడులో శనివారం ఫారెస్ట్ అధికారులు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్ బుడ్డ మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో భావనపాడు పంచాయతీ పరిధిలోని కొత్తపేట, మధ్యపేట, భావనపాడు గ్రామాల్లో నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. సముద్రతీరానికి వచ్చిన పర్యాటకులు వదిలేస్తున్నప్లాస్టిక్ వ్యర్థ పదార్థాలతో సముద్రం కలుషితం అవుతుందని అందువల్ల ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ వాడకాన్ని నిషేదించాలని కోరారు.

## 22516 తమలపాకులతో హనుమాన్‌కు అర్చన

శ్రీకాకుళం, మే 13 ప్రభాతవార్త



అరసవిల్లి సమీపంలో గల వాడాడ రోడ్డులో నాగావళి ఫంక్షన్ హాల్ దగ్గర కాజీపేట జంక్షన్ పొగాకు వానిపేట జంక్షన్‌లో గల శ్రీఅభయాంజనేయస్వామి ఆలయ ప్రాంగణంలో అరసవిల్లి గ్రామ పురోహితులు భాస్కరభట్ల చంద్రశేఖర్‌శర్మ, కృష్ణశర్మల ఆధ్వర్యంలో హనుమాన్ జయంతి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా చంద్రశేఖరశర్మ, కృష్ణశర్మలు స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ శ్రీహనుమాన్ జయంతి ఉత్సవాలు గత రెండు రోజులుగా ప్రారంభమయ్యాయని ఈ రెండు రోజులుగా విఘ్నేశ్వరపూజతో ప్రారంభించి మొదటిరోజు నవచండి పారాయణ చేపట్టామని అలాగే శ్రీచక్రార్చన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని, అలాగే శనివారం సాయంత్రం 1116 ఉండ్రాళ్లతో లక్ష్మీగణపతి హోమం, అలాగే సహస్ర లింగార్చన రుద్రాభిషేకం కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు. అలాగే ఆదివారం హనుమాన్ అభిషేకం అనంతరం 22వేల 516 తమలపాకుల అర్చన సిందూర అర్చన కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. హైదరాబాద్ నుంచి పలువురు వచ్చి ఈ ఉత్సవాల్లో పాల్గొన్నారు. సోమవారం మహాపూర్ణాహుతి కార్యక్రమంతో హనుమాన్ జయంతి ఉత్సవాలు ముగుస్తాయని తెలిపారు. వందల సంఖ్యలో భక్తులు హాజరై స్వామి వారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో 15 మంది రుత్వికులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## వడ్డితాండ్రలో విద్యార్థులతో సరదాగా దువ్వాడ





సంతబొమ్మాళి, మే 13 ప్రభాతవార్త

సంతబొమ్మాళి మండలం వడ్డితాండ్ర సచివాలయం పరిధి వడ్డితాండ్ర గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ శనివారం నిర్వహించారు. చిన్నారులు, విద్యార్థులతో ముచ్చటిస్తూ అవ్వలకు యోగక్షేమాలు అడుగుతూ నవ్వుతూ సరదాగా దువ్వాడ గడపగడపకు వెళ్లారు. ఇంతవరకు నవరత్నాలు, సంక్షేమ పథకాలు అడిగిన దువ్వాడ పిల్లలతో సరదాగా గడపడం కార్యకర్తలు, నాయకులలో జోష్ నింపింది. గ్రామంలో ప్రజా సమస్యలు తెలుసుకుంటూ కొన్నింటిని అక్కడికక్కడే స్పందిస్తూ పరిష్కరించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ పాల వసంతరెడ్డి, ఎంపీపీ ప్రతినిధి మేరుగు అప్పారావు, పిఏసిఎస్ చైర్మన్ కెల్లి జగన్నాయకులు, వైస్ ఎంపీపీ ప్రతినిధులు నక్క భీమారావు, పొందల రామకృష్ణ, మండల పార్టీ అధ్యక్షుడు కోత సతీష్, స్థానిక సర్పంచ్ కోత ఇందిర, ఇన్‌చార్జ్ హన్నురావు, ఎంపీటీసీ కోత శ్రీకన్య, మండల జెసిఎస్ కన్వీనర్ మోడీ భాస్కర్‌రెడ్డి, మండల వ్యవసాయ సలహామండలి చైర్మన్ ఎన్ని మన్మధరావు, నాయకులు, అధికారులు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు, గృహసారధులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## వేసవి విజ్ఞాన శిబిరాల్లో ఉల్లాసంగా విద్యార్థులు



సంతబొమ్మాళి, మే 13 ప్రభాతవార్త

సంతబొమ్మాళి మండల పరిధిలోని నౌపడ, సంతబొమ్మాళి శాఖా గ్రంథాలయాల్లో జరుగుతున్న వేసవి విజ్ఞాన శిబిరాల్లో భాగంగా ఆరవ రోజు సంతబొమ్మాళిలో విద్యార్థులు పెన్నులు, నోటు పుస్తకాలు అందించారు. అలాగే గణితంలో మెళకువలను ఉపాధ్యాయులు కాంతారావు విద్యార్థులకు తెలిపారు. నౌపడలో పుస్తకపఠనం, డస్టర్ గేమ్స్ ఆడించారు. ఈకార్యక్రమంలో గ్రంథాలయ అధికారులు రామకృష్ణ, రూపావతి, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం వార్త 25 Glorious years



## ప్రజాదరణ



కోటబొమ్మాళి, మే 13 ప్రభాతవార్త

ఇటీవల మండలంలోని చీపుర్లపాడు పంచాయతీలో నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి ఆ పంచాయతీ ప్రజల నుంచి మంచి ప్రజాదరణ లభించింది. ఆ పంచాయతీ పరిధిలోని చీపుర్లపాడు, ఊడికలపాడు, దుర్గంపేట తదితర గ్రామాల్లో ఎమ్మెల్సీ మరియు టెక్కలి నియోజకవర్గం ఇన్‌చార్జ్ దువ్వాడ శ్రీనివాస్‌కు ప్రజలు బ్రహ్మరథం పట్టారు. ఎంపీటీసీ మరియు మండల విప్ బొడ్డు అప్పన్న ఆధ్వర్యంలో పంచాయతీలోని అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి ప్రభుత్వపరంగా లబ్ధి చేకూరడం వలన ప్రజలంతా సంతోషం వ్యక్తం చేశారు. ఎమ్మెల్సీతో పాటు మండలస్థాయి పార్టీ కేడర్,సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వివిధ హోదాల్లో ఉన్న నాయకులు ప్రజాదరణ చూసి కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. దువ్వాడ ప్రతిగృహానికి వెళ్లి సమస్య ఉంటే తక్షణం పరిష్కరించడంతో మరింత ఉత్సాహం ప్రజల్లో కలిగింది. ఎమ్మెల్సీ దువ్వాడ వెంట మండల విప్ ప్రతి ఇంటికి తిరిగి సమస్యలు పరిష్కరించారు.

## లోక్ అదాలత్‌లో 420 కేసులు పరిష్కారం

కోటబొమ్మాళి, మే 13 ప్రభాతవార్త

స్థానిక కోర్టులో అంతర్జాలం ద్వారా శనివారం నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్‌లో 420 కేసులు పరిష్కరించబడినట్లు కోర్టు వర్గాలు తెలిపాయి. మండల న్యాయసేవా సంఘం ఇన్‌చార్జ్ అధ్యక్షులు మరియు జూనియర్ సివిల్ జడ్జ్ కోటబొమ్మాళి డి.భరిణి అంతర్జాలం ద్వారా ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. అయితే జాతీయ రాష్ట్ర జిల్లా న్యాయసేవాధికారుల సంస్థల ఆదేశాలపై ఈ కార్యక్రమం నిర్వహించామన్నారు. ఇందులో 75 క్రిమినల్ కేసులు, 343 పెట్టీకేసులు, 2 సివిల్‌దావాలు పరిష్కారమయ్యాయి. ఈ కేసులలో పరిష్కరించిన నగదు సుమారు 8లక్షలు కాగా అపరాధ రుసుం సుమారు పది వేలు ఉంటుందన్నారు. ఈ అదాలత్‌కు బెంచ్ సభ్యులుగా వెలమల అప్పలనాయుడు, సీనియర్ న్యాయవాది ఎల్.గోవిందరావు, స్వచ్ఛంద కార్యకర్త వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో2వ తరగతి మెజిస్ట్రేట్ సీపాన భాస్కరరావు, న్యాయవాదులు సంఘం అధ్యక్షులు దుంపల నర్సింహమూర్తి, న్యాయవాదులు సంపతిరావు, శ్రీధర్‌రాజు, కె.వెంకటరావు, కోర్టు కానిస్టేబుళ్లు జలుమూరు, నౌపడ కక్షిదారులు పాల్గొన్నవారిలో ఉన్నారు.

## నేడు హనుమాన్ జయంతి

కోటబొమ్మాళి, మే 13 ప్రభాతవార్త

మండలంలోని తర్లిపేట పంచాయతీ చలమయ్యపేట గ్రామంలో నేడు ఆదివారం హనుమత్ జయంతి పూజలు ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ ధర్మకర్త గేదెల వీరన్నస్వామి తెలిపారు. ఆంజనేయస్వామి గుడిలో ఉదయం 6 గంటల నుంచి పూజా కార్యక్రమాలు శ్రీకాకుళం వారిచే భజన కార్యక్రమాలు జరుగునని పరిసర ప్రాంతాల భక్తులు యావన్మంది పూజా భజనకార్యక్రమాల్లో పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించి ఆ అంజన్నస్వామి కృపకు పాత్రులు కాగలరని కోరారు.

## జగనన్న ప్రభుత్వంలో సంతోషంగా ఉన్నాం

### -ఎమ్మెల్యేకు బ్రహ్మరథం పట్టిన ప్రజలు

మెళియాపుట్టి, మే 13 ప్రభాతవార్త



రాష్ట్ర ముఖ్యమంత్రి అందిస్తున్న సంక్షేమం, అభివృద్ధిపై ప్రజలు హర్షాతిరేఖాలు తెలియజేస్తూనే ఉన్నారని పాతపట్నం శాసనసభ్యురాలు రెడ్డి శాంతిఅన్నారు. ఆమె శనివారం సాయంత్రం మెళియాపుట్టి మండలంలోని వెంకటాపురం గ్రామ సచివాలయం పరిధిలోని వెంకటాపురం, బందపల్లి, ఎగువ బందపల్లి, జంతురు తదితర గ్రామాల్లో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజలకు సంక్షేమ పథకాలు వివరించారు. నవరత్నాల ద్వారా అర్హత కలిగిన ప్రతి పేదవాడు లబ్ధి పొందడమేనని ఆమె తెలిపారు. ఎప్పటిలాగే గిరిజనులు ఆమెతో కరాచలనం చేసుకుని బ్రహ్మరథం పట్టారు. రానున్న ఎన్నికల్లో సైతం జగనన్నకే ఓటు వేసి మరల గెలించుకుంటామని మాటిస్తున్నట్లు పలువురు గిరిజనులు ఎమ్మెల్యేకు తెలిపారు. కార్యక్రమంలో జెడ్పీటిసి గూడ ఎండయ్య, పిఏసిఎస్ అధ్యక్షుడు బాలరాజు, మండల కన్వీనర్ పల్లియోగి, మండల సచివాలయాల ఇన్‌చార్జ్ జయమునిరావు, స్థానిక సర్పంచ్‌లతో పాటుగా ఎంపీడీఓ చంద్రకుమారి, ఎంఈఓ దేవేంద్రరావు, తహశీల్దార్ సరోజిని, మండల వ్యవసాయ శాఖ అధికారి దానకర్ణుడు, పలువురు సచివాలయ సిబ్బంది,పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.



## విధి నిర్వహణలో నిర్లక్ష్యం తగదు


### -అదనపు డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ కె.అనురాధ

బూర్జ, మే 13 ప్రభాతవార్త

విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే వారిపై కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని శ్రీకాకుళం జిల్లా అదనపు జిల్లావైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ ఎన్.అనురాధ హెచ్చరించారు. శనివారం బూర్జ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. కుష్టువ్యాధి గ్రస్తుల వివరాలు, చికిత్స పొందుతున్న విధానం, వారి కేసు కార్డులు, ఓపి రికార్డులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 22 వారాల గర్భిణీలను స్కానింగ్ సెంటర్‌కు తీసుకు వెళ్లాలని ముఖ్యంగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల శాతం పెంచాలని ఆమె సిబ్బందికి ఆదేశించారు. వైద్య ఆరోగ్యశాఖ అన్ని లక్ష్యాలను జాతి ఆరోగ్య లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలన్నారు. గర్భవతులను, పుట్టిన పిల్లలను పిహెచ్‌సిలో నమోదు చేయాలన్నారు. హైరిస్క్ గర్భవతులను పాలకొండ ఏరియా ఆసుపత్రికి తరలించి తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. టీబీ కేసులను నమోదు, స్క్రీనింగ్ విధానం చికిత్స విధానం గూర్చి వివరించారు. ఆమెతో పాటు వైద్యాధికారులు డాక్టర్ రాజశేఖర్, డాక్టర్ పావని సతీష్, సిబ్బంది ఉన్నారు.

## క్రికెట్ టోర్నమెంట్ విజేత అయ్యవారిపేట

బూర్జ, మే 13 ప్రభాతవార్త



మండలంలోని తోటవాడ గ్రామంలో గత వారం రోజులుగా నిర్వహిస్తున్న సేపేన ప్రకాశ రావు స్మారక టోర్నమెంట్ శనివారంతో ముగిసింది. ఈ టోర్నమెంట్‌లో విజేతగా అయ్యవారిపేట జట్టు నిలిచింది. చివరి మ్యాచ్‌లో తోటవాడ అంబేద్కర్ టీం అయ్యవారిపేట టీం తలబడ్డాయి. హోరాహోరీగా జరిగిన పోటీలో అయ్యవారిపేట జట్టు విజయతీరాలకు చేరింది. విన్నర్‌టీంకు 5వేలరూపాయల నగదు, ట్రోపీ, రన్నర్‌టీంకు రెండు వేల రూపాయలు నగదు, ట్రోఫీ, మ్యాన్‌ఆఫ్‌ది సిరీస్, మ్యాన్ ఆఫ్‌ది మ్యాచ్ అవార్డులును మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మామిడివలస ఎంపీటీసీ సభ్యులు గుమ్మడి రాంబాబు, జనసేన పార్టీ బూర్జ మండలం కన్వీనర్ కొత్తకోట నాగేంద్ర చేతుల మీదుగా అందజేశారు. టోర్నమెంట్ నిర్వాహకులు సేపేనసాయికుమార్, రాజేష్,స్వరూప్, రాజశేఖర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## శ్రీఅభయాంజనేయ స్వామి దేవాలయ వార్షికోత్సవం

సారవకోట, మే 13 ప్రభాతవార్త

పద్మాపురం గ్రామంలో ఉన్న శ్రీఅభయాంజనేయస్వామి ఆలయం 14వ వార్షికోత్సవం వైభవంగా ఆదివారం యత్ర ఉత్సవం జరుగుతుంది. మధ్యాహ్నం భారీ అన్నదానం ప్రసాదిస్తున్నారు. రాత్రి ధర్మ పోరాటం సాంఘిక నాటకం సినీ సెట్టింగులతో కళాకారులచే నిర్వహించబడును. ప్రత్యేకపూజా కార్యక్రమాలు శాస్త్రోక్తంగా ఆలయ అర్చకులచే నిర్వహించబడును. గ్రామ పురజనులు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు.

## తిమడాం ఆయా పోస్టుకు దరఖాస్తులు

జలుమూరు, మే 13 ప్రభాతవార్త

మండలంలోని తిమడాం 2 ఆయా పోస్టుకు ధరఖాస్తులను కోటబొమ్మాళి ప్రాజెక్టుకు అందజేయవలెను. ధరఖాస్తులను పెట్టుటకు అర్హులైన వివాహిత మహిళా అభ్యర్థులు ఈనెల 19వ తేదీ సాయంత్రం 5 గంటల్లోపు కోటబొమ్మాళి ఐసిడిఎస్ ప్రాజెక్ట్ కార్యాలయంనకు అందజేయవలెను. ఇంటర్వ్యూ తేదీ, స్థలాన్ని తర్వాత తెలియజేయబడునని తెలిపారు. ఈ పోస్టుకు బిసిఎ కులమునకు సంబంధించిన వివాహితులు అర్హులుగా తెలిపారు. నిబంధనలు ప్రకారం వచ్చిన ధరఖాస్తులను మాత్రమే ఇంటర్వ్యూకు పిలవబడును.

**CHANGE OF NAME**

I, GREESHMASAI BAGGU, Daughter of BAGGU LAKSHMI NARAYANA, Residing at Pathapadu (vill), Thelikipenta (po), Sarubujjili (Mdl), Srikakulam (dist), Pin 532458. My Surname has been changed to BAGGU GREESHMA SAI here after my Surname known as GREESHMASAI BAGGU for all purpose.

14-5Pg10:Layout 1 5/14/23 12:49 AM Page 1



# లక్నో దెబ్బకు తేలిపోయిన సన్‌రైజర్స్!

## ఏడు వికెట్ల తేడాతో లక్నో సూపర్ జెయింట్స్ విక్టరీ



**హైదరాబాద్:** ఐపిఎల్ 2023సీజన్‌లోసన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు ప్లేఆఫ్ ఆశలకు గండిపడింది. ఉప్పల్ మైదానంలో శనివారం జరిగిన మ్యాచ్‌లో లక్నో సూపర్‌జెయింట్స్ హిట్టర్ల దెబ్బకు సన్‌రైజర్స్ బౌలర్లు తేలిపోయారు. టాస్ గెలిచి మొదట బ్యాటింగ్‌చేసిన హైదరాబాద్ టీమ్ 182 పరుగులుచేయగా ఛేదనలో ప్రేరాక్ మన్కడ్ 64 పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచాడు. 45 బంతుల్లో ఏడు ఫోర్లు, రెండు సిక్స్‌లు సాధించాడు.నికొలస్ పూరన్ 44 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. 13 బంతుల్లో మూడుఫోర్లు, నాలుగు సిక్స్‌లతో చెలరేగడంతో లక్నోటీమ్ 19.2 ఓవర్లలోనే లక్ష్యాన్ని సులువుగాఛేదించేసింది. సీజన్‌లో 11వ మ్యాచ్ ఆడిన హైదరాబాద్‌కి ఇది ఏడో ఓటమి కాగా మూడు మ్యాచ్‌లను మాత్రమే లీగ్‌దశలో హైదరాబాద్ ఆడుతుంది. ఈ మూడింట్లోగెలిచినా ప్లే ఆఫ్స్‌కు కష్టమే. మరోవైపు 12వ మ్యాచ్ ఆడిన లక్నోజట్టు ఐదో విజయంతో పాయింట్ల పట్టికలో టాప్ నాలుగులోకి దూసుకుపోయింది. 183 పరుగుల ఛేదనలో లక్నోటీమ్‌కి పేలవమైన ఆరంభం లభించింది ఓపెనర్ కైల్‌మేయర్స్ 14 బంతులాడి కేవలం రెండు పరుగులకే ఔట్ అయ్యాడు. మరో ఓపెనర్ డికాక్‌కూడా 19 బంతుల్లో 29 పరుగులుచేసి వికెట్‌నష్టపోయాడు. మూడోనెంబరులో వచ్చిన మన్కడ్‌చివరివరకూ క్రీజులో నిలిచి బాధ్యతాయుత ఇన్నింగ్స్ ఆడాడు. ఆతనికి మిడిల్ ఓవర్లలో మార్కస్ స్టొయినిస్ 40 పరుగులతో కొంత ఊరటనిచ్చాడు. ఇన్నింగ్స్ 16వ ఓవర్ వేసిన స్పిన్నర్ అభిషేక్‌శర్మ బౌలింగ్‌లో రెండు సిక్సర్లుకొట్టి మూడో బంతికి స్టొయినిస్ ఔట్ అయిపోగా తర్వాతక్రీజులోకి వచ్చిన పూరన్ వరుసగా మూడు సిక్సర్లు బాదేసాడు. దాంతో ఆ ఓవర్‌లో 31 పరుగులు వచ్చాయి ఇక్కడే మ్యాచ్ లక్నోవైపు మారింది. అంతకుముందు హెన్రిచ్‌క్లాసెన్ 47 పరుగులు, అన్‌మోల్‌ప్రీత్‌సింగ్ 36 పరుగులు చేశారు. అబ్దుల్‌సమద్ 37 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. మొదట బ్యాటింగ్‌చేసిన హైదరాబాద్ టీమ్ ఆరువికెట్లనష్టానికి 182 పరుగులుచేసింది. లక్నోబౌలర్లలో కృనాల్‌పాండ్యా రెండు, యుధ్వీర్, ఆవేశ్‌ఖాన్, యశ్‌ఠాకూర్, మిశ్రా తలో వికెట్‌తీసారు.



# ఉప్పల్‌లో కైల్‌మేయర్స్ వింత నోబాల్!

**న్యూఢిల్లీ:** ఐపిఎల్ 2023 సీజన్‌లో లక్నో సూపర్ జెయింట్స్ ఆల్‌రౌండర్ కైల్‌మేయర్స్ వింత నోబాల్ విసిరాడు. సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో ఉప్పల్‌లో జరిగిన మ్యాచ్‌లో రెండో ఇన్నింగ్స్ రెండో ఓవర్‌ని కైల్‌మేయర్స్ వేసాడు. ఆ ఓవర్‌లోని ఐదో బంతిని ఓపెనర్ అభిషేక్‌శర్మ మిడ్‌వికెట్‌దిశగా హిట్‌చేసి సింగిల్ తీయగా ఆ బంతిని నోబాల్‌గా అంపైర్ ప్రకటించాడు. దాంతో కైల్ మేయర్స్ తానుచేసిన తప్పు ఏంటో అర్థంకాక అంపైర్‌వైపు చూసాడు. ఐదో బంతిని క్రీజులోపలే పాదం ఉంచి విసిరాడు. అలాగే బీమర్‌కూడా కాదు. మరి ఎందుకు నోబాల్ ఇచ్చాడని ప్రశ్నార్థకంగామేయర్స్ చూసాడు. అయితే రిప్లేలోకానీ అసలు విషయం ఆతనికి తెలియరాలేదు. కైల్‌మేయర్స్ బంతిని విసిరే క్రమంలో రిటర్న్ క్రీజుపై పాదం ఉంచాడు. వికెట్లకు అటూ ఇటూ ఉండే రిటర్న్ క్రీజుపై పాదం ఉంచి బౌలర్ బంతి విసరకూడదు. రూల్ 21.5.1 ప్రకారం అలా బౌలర్ రిటర్న్‌క్రీజులో పాదం ఉంచి బంతిని విసిరితే దాన్ని బ్యాక్‌ఫుట్‌నోబాల్‌గా అంపైర్లుప్రకటిస్తారు. అలాగే ఫ్రీ హిట్‌ఛాన్స్‌కూడా బ్యాటింగ్ టీమ్‌కి ఇస్తారు. ఈరోజు మ్యాచ్‌లో కైల్‌మేయర్స్ విసిరిన ఫ్రీహిట్ బంతికి అన్‌మోల్‌ప్రీత్‌సింగ్ కనీసం ఒక్కపరుగుకూడా చేయలేకపోయాడు. లక్నో సూపర్‌జెయింట్స్ టీమ్‌లో ఓపెనర్‌గా ఆడుతున్న కైల్‌మేయర్స్ బౌలర్‌గా కూడా సత్తాచాటుతున్నాడు. పవర్‌ప్లేలోనేకాదు డెత్‌ఓవర్లలోనూ ఈ వెస్టిండీస్ ఆల్‌రౌండర్ లక్నో టీమ్‌కి సాయంచేస్తున్నాడు. అయితే పొదుపుగా బౌలింగ్‌చేస్తున్నా వికెట్లు తీయలేకపోతున్నాడు.

# ఆ సెంచరీ తర్వాత అతికష్టంగా నవ్వాను

## తన మనోగతం వెల్లడించిన కోహ్లీ



**న్యూఢిల్లీ:** ఆసియాకప్ 2022లో ఆఫ్ఘనిస్తాన్‌పై సెంచరీ సాధించిన తర్వాత అతికష్టంగా నవ్వానని టీమిండియా మాజీ సారథి విరాట్‌కోహ్లీ గుర్తుచేసుకున్నాడు. ఈ సెంచరీకోసం తాను రెండేళ్లకుపైగా నిరీక్షిం చాల్సివచ్చిందని, ఎన్నో బాధలు ఎదుర్కొనాల్సి వచ్చిందని తెలిపాడు. 2019 బంగ్లాదేశ్‌పై టెస్ట్ సెంచరీ తర్వాత విరాట్ మూడేళ్ల పాటు ఒక్కసెంచరీ కూడా చేయలేక పోయాడు. అర్థసెంచరీలు సాధించినా వాటిని సెంచరీలుగా మార్చడంలో విఫలం అయ్యాడు. ఈ క్రమంలోనే కెప్టెన్సీ కూడా కోల్పోయిన కోహ్లీ జట్టులో చోటుకోల్పోయే ప్రమాదాన్ని తెచ్చుకున్నాడు. నెలరోజులపాటు ఆటకు దూరంగా ఉన్న కోహ్లీ గత ఏడాది టి20 ఫార్మాట్‌లోజరిగిన ఆసియాకప్ టోర్నీలో అఫ్ఘనిస్థాన్‌పై సెంచరీసాధించాడు. అంతర్జాతీయ టి20ల్లో కోహ్లీకి తొలి శతకం కూడా అదేకావడం విశేషం. ఇది విరాట్‌కోహ్లీకి 71వ అంతర్జాతీయ సెంచరీ. ఆ తర్వాత వన్డేల్లోకూడా వెంటవెంటనే సెంచరీలు చేసి పాత కోహ్లీని గుర్తుచేసాడు. ఒక టివిలో ప్రసారం అవుతున్న లెట్‌దేర్‌బి స్పోర్ట్ అనే కార్యక్రమంలో విరాట్‌కోహ్లీ ఆ సెంచరీని మళ్లీ గుర్తుచేసుకున్నాడు. 94 పరుగుల వద్ద ఉన్నపుడు ఒక్కటే అనుకున్నానని, ఎలాగైనా సెంచరీ సాధించాలని తర్వాత బంతిని సిక్స్‌గా మలిచానని, సెంచరీ పూర్తికాగానే అతికష్టంగా నవ్వానని, ఎందుకంటే దాదాపు రెండేళ్లకుపైగా దీనికోసం ఎదురుచూసానని ఇందుకేనా నేను బాధపడిందని అప్పుడు అనిపించిందని కోహ్లీ అన్నాడు. ప్రస్తుతం 75 సెంచరీలు, వన్డేల్లో 46, టెస్టులు 26, టి20ల్లో ఒకటితో ఉన్న కోహ్లీ సచిన్ వందసెంచరీల రికార్డును దాటలంటే ఇంకా 25 సెంచరీలు చేయాలి. వన్డేల్లో మరోనాలుగుచేస్తే సచిన్ 49 సెంచరీలరికార్డును లాగేస్తాడు. వన్డే ప్రపంచకప్, ఆసియాకప్‌లున్నందున సచిన్‌రికార్డుబ్రేక్ చేయడం పెద్ద కష్టమేమీ కాదని కోహ్లీ ఫాన్స్ అంచనాలు వేస్తున్నారు.

# సైబర్‌క్రైమ్‌కు సచిన్ ఫిర్యాదు



**ముంబయి:** తన పేరును అక్రమంగా ఉపయోగిస్తూ దుర్వినియోగంచేస్తునన ఒక మెడికల్‌కంపెనీపై టీమ్ ఇండియా మాజీ క్రికెటర్ సచిన్ టెండూల్కర్ ఫిర్యాదుచేసాడు. సచిన్ అనుమతిలేకుండా ఆతడి ఫోటోలతోపాటు వాయిస్‌ను కూడా ప్రమోషన్స్ కోసం ఈ మెడికల్‌కంపెనీ ఉపయోగించుకుంటున్నట్లు తేలింది. ఈ మెడికల్ కంపెనీపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని సచిన్ టెండూల్కర్ సైబర్ పోలీసులను ఆశ్రయించారు. సచిన్‌హెల్త్ డాట్‌ఇన్ పేరుతో డ్రగ్‌కంపెనీ వెబ్‌సైట్‌నేర్పాటుచేసింది. సచిన్‌ఫోటోను ఉపయోగిస్తూ తమ సంస్థకు చెందిన మెడికల్ ఉత్పత్తులను అమ్ముతున్నట్లు సమాచారం. సచిన్ వాయిస్‌ను డబ్బింగ్‌ద్వారా ఉపయోగిస్తూ ప్రమోషన్స్‌చేస్తున్నట్లు తెలుస్తోంది. తనపేరును ఉపయోగించుకునేలా ఈ సంస్థకు సచిన్‌కు ఎలాంటి అనుమతులు ఇవ్వలేదని తెలిసింది. తన అనుమతిలేకుండా పేరుతో పాటు వాయిస్ ఫోటోగ్రాఫ్స్ వాడుతున్న మెడికల్ కంపెనీపై చర్యలు తీసుకోవాలంటూ సచిన్ వెస్ట్ రీజియన్ సైబర్‌క్రైమ్ పోలీసులకు ఫిర్యాదుచేసాడు. సచిన్ వన్డేలకు 2012లోను, టెస్ట్‌లకు 2013లోను రిటైర్‌మెంట్‌ప్రకటించాడు. అయినా అతడికి ఉన్న ఇమేజ్‌మాత్రం తగ్గలేదు. ప్రస్తుతం ఒక్కోబ్రాండ్ ప్రమోషన్‌కోసం సచిన్ ఏడునుంచి ఎనిమిదికోట్ల వరకూ తీసుకుంటున్నట్లు సమాచారం. కోహ్లీ,ధోనీ తర్వాత బ్రాండ్స్‌ద్వారా అత్యధికంగా ఆదాయాన్ని ఆర్జిస్తున్న క్రికెటర్‌గా సచిన్‌నిలుస్తున్నాడు.

# ఎయిర్‌పోర్టులో చాహాల్ అల్లరి

**న్యూఢిల్లీ:** యుజ్వేంద్రచాహాల్ క్రికెట్ అభిమానులకు ప్రత్యేకించి పరిచయం చేయనవసరంలేని పేరు. తన స్పిన్ మాయాజాలంతో టీమిండియాకు ఎన్నో మరుపురాని విజయాలు తెచ్చాడు. ఐపిఎల్ లీగ్‌లో అత్యధిక వికెట్లుతీసిన ఆటగాళ్ల జాబితాలో అగ్రస్థానంలో ఉన్నాడు. మైదానంలో తన బౌలింగ్‌తో ఆకట్టుకునే ఈస్పిన్నర్ తన చేష్టలతో అభిమానులను ఎంటర్‌టైన్‌చేస్తాడు. సోషల్‌మీడియాలో మంచి యాక్టివ్. ఈ ఐపిఎల్‌లోతన తోటిఆటగాడైన రూట్‌తోకలిసి డ్యాన్స్‌చేసిన విడియో నెట్టింట వైరల్ అయింది. తాజాగా రాజస్థాన్ రాయల్స్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్న చాహల్‌జోరూట్‌తో కలిసి మరో సరదారీల్‌చేసాడు.

చూసేందుకు చిన్నగా కనిపించే చాహల్ ఎయిర్‌పోర్టులో సూట్‌కేస్ ట్యాక్సీలో ప్రయాణించాడు. ఇదేంటి అని ఆశ్చర్యపోవడం మనవంతవుతుంది. రాజస్థాన్ రాయల్స్ ఆటగాడు జోరూట్ చాహల్ కూర్చుని ఉన్న సూట్ కేసును తోసుకుంటూ వెళుతునానడు. దానిపై కూర్చుని చాహల్‌చేసే చేష్టలుచూపరులను ఆకట్టుకుంటున్నాయి.

# లండన్‌లో ఆసియాకప్!

## పాక్ బోర్డు కొత్త ప్రతిపాదన



**న్యూఢిల్లీ:** ఆసియాకప్ ఆతిథ్యంపై గడచిన కొన్నిరోజులుగా ఆసియా క్రికెట్ కౌన్సిల్ సభ్యదేశాల మధ్య ఏకాభిప్రాయం కుదరడంలేదు. షెడ్యూలు ప్రకారం ఈ మెగా టోర్నీ పాకిస్థాన్‌లో జరగాల్సి ఉండగాభద్రతా కారణాల రీత్యా భారత్ పాక్‌లో అడుగుపెట్టేది లేదని చెప్పింది. దీనితో మరో ఆప్షన్ లేని పాక్ టీమిండియా ఆడే మ్యాచ్‌లను తటస్థ వేదికపై అంటే యుఎఇలో నిర్వహిస్తామని ప్రతిపాదిస్తూనే వన్డేప్రపంచకప్‌కోసం తాముకూడా భారత్‌లో పర్యటించమని మెలికపెట్టింది. తాము భారత్‌లో జరిగే ప్రపంచకప్‌లో పాల్గొనాలంటే టీమిండియా సైతం పాక్‌లో ఆసియా కప్ మ్యాచ్‌లు ఆడాలని ప్రకటించింది. ఈమధ్యలో ఎసిసి మిగతా సభ్యదేశాలైన శ్రీలంక, బంగ్లాదేశ్‌లు యుఎఇలో ఆసియాకప్ జరిగే రోజుల్లో ఎండ తీవ్రత ఎక్కువ ఉంటుందని, యుఎఇలో ఆడలేమని ప్రకటించాయి. ఈ పరిస్థితుల్లో పిసిబి చీఫ్ నజమ్‌సేథి కొత్తప్రతిపాదన తెచ్చాడు. ఆతిథ్య హక్కులు తమవే కాబట్టి వేదికను ఎంచుకునే అధికారం తమకే ఉంటుందని చెపుతూ ఆసియాకప్ 2023ను పాక్, యుఎఇ, శ్రీలంకల్లో కాకుండా ఇంగ్లండ్‌లోనిర్వహిస్తే బాగుంటుందన్నాడు. పిసిబి బాస్‌కొత్తప్రతిపాదనపై ఇపుడు ఎసిసి సభ్యదేశాల స్పందన ఎలా ఉంటుందన్నది ఇపుడు అంతుబట్టకుండా ఉంది.

# వాణిజ్యం

# మింట్ నుంచి నేరుగా స్వచ్ఛమైన వెండి, పసిడి

**న్యూఢిల్లీ, మే 13:** ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా పరిస్థితులు ఆందోళన కలిగిస్తున్నాయి. ఈ క్రమంలో చాలా మంది తమ డబ్బును సురక్షితమైన స్వర్గంగా భావించే బంగారంలోకి మళ్లిస్తున్నారు. పైగా భారతీయులకు బంగారానికి మధ్య ఉన్న సంబంధం విడదీయలేనిది. ఈ క్రమంలో బంగారం, వెండి కొనుగోలును సులభతరం చేసేందుకు భారత ప్రభుత్వం మంచి అవకాశాన్ని అందుబాటులోకి తెచ్చింది. ప్రజలు ఇప్పుడు నేరుగా భారత ప్రభుత్వ మింట్ నుంచి గోల్డ్, సిల్వర్ నాణేలను కొనుగోలు చేయవచ్చు. ఈ క్రమంలో పసిడి ప్రియులు 2.5 గ్రాముల నుంచి 100 గ్రాముల వరకు నాణేల ధరలను కనుగొనవచ్చు.



ఎవరైనా స్వచ్ఛమైన బంగారం, వెండిని కొనుగోలు చేయాలనుకునే కస్టమర్లు నేరుగా ఆన్‌లైన్‌లో ఆర్డర్ చేసుకోవచ్చు. దేశంలోని ముంబై, ఢిల్లీ, హైదరాబాద్, నోయిడా, కోల్‌కత్తాలోని ఐదు ప్రదేశాల్లో మింట్ విక్రయ కేంద్రాలను సందర్శించి నేరుగా కొనుగోలు చేయవచ్చు. అలాగే భారతీయ ప్రభుత్వ మింట్ అధికారిక డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ డాట్ ఇండియా గవర్నమెంట్ డాట్‌ఇన్ నుంచి వినియోగదారులు బంగారం, వెండి నాణేలను కొనుగోలు చేయవచ్చు. క్రెడిట్ కార్డు, డెబిట్ కార్డు లేదా నగదు చెల్లింపు ఆప్షన్లను వినియోగించుకునేందుకు వెసులుబాటు ఉంది. భారతప్రభుత్వ మింట్‌లో ముద్రించి దేశంలో విక్రయించబడే నాణేలు బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ హాల్‌మార్క్ ప్రకారం నాణ్యత ధృవీకరణను పొందుతాయి. నాణేలు 24 క్యారెట్ల బంగారం 99.9 శాతం స్వచ్ఛతను కలిగి ఉంటాయి. బంగారం ద్రవ్యోల్బణానికి రక్షణగా పనిచేస్తూ, పెట్టిన పెట్టుబడి మొత్తాన్ని స్థిరంగా ఉంచుతుంది. అందుకే చాలా మంది ఇన్వెస్టర్లు తమ పోర్ట్‌ఫోలియోలో బంగారం, వెండి వంటి లోహాలను చేర్చుకుంటుంటారు.

# దిగుమతి పన్నులు ఎగ్గొట్టిన 24 పెద్ద సంస్థలు..

**న్యూఢిల్లీ, మే 13:** ఇండియన్ డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ జీఎస్టీ ఇంటెలిజెన్స్, డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ భారీగా పన్ను ఎగవేతదారులను గుర్తించాయి. ఇందులో దాదాపు 24 పెద్ద దిగుమతిదారులు ఉన్నట్లు వారు వెల్లడించారు. ఈ బడా దిగుమతిదారులు ప్రభుత్వానికి దాదాపు 1.5 బిలియన్ డాలర్లు అంటే రూ.11వేల కోట్ల ఇంటిగ్రేటెడ్ జీఎస్టీని ఎగ్గొట్టినట్లు అధికారులు కనుగొన్నారు. పన్ను ఎగవేసిన వాటిలో ఉక్కు, ఫార్మాస్యూటికల్, రత్నాలు, ఆభరణాలు, టెక్స్‌టైల్స్ రంగాల్లోని కొన్ని కంపెనీలు ఇందులో ఉన్నట్లు వెల్లడైంది. పరోక్ష పన్నుల్లో అడ్వాన్స్‌డ్ అనలిటిక్స్ రూపొందించిన డేటా ఆధారంగా పన్ను మోసం బయటపడింది. మొత్తం 24 పెద్ద దిగుమతిదారులు రూ.11వేల కోట్ల మోసానికి పాల్పడినట్లు అధికారులు గుర్తించగా, దీనికి సంబంధించిన 7 యూనిట్లకు నోటీసులు పంపారు. గత 20 రోజుల్లో ముంబై, కోల్‌కతా, చెన్నై అధికార పరిధిలోని దిగుమతిదారులకు ఈ నోటీసులు పంపబడ్డాయి. ఇతర ఇంపోర్టర్లకు కూడా నోటీసులు పంపే ప్రక్రియను ఏజెన్సీలు ప్రారంభించాయి. ఇన్‌పుట్ టాక్స్ క్రెడిట్‌ను తప్పుగా పొందే సంస్థలను గుర్తించేందుకు అడ్వాన్స్‌డ్ అనలిటిక్స్



సాంకేతికతను అధికారులు వినియోగిస్తున్నందున ఈ వ్యవహారం బయటకు వచ్చింది. అయితే డేటా స్వతంత్రంగా ధృవీకరించబడిన, ఫీల్డ్ ఫార్మేషన్‌ల ద్వారా తనిఖీ చేయబడిన సందర్భాల్లో మాత్రమే నోటీసులు పంపబడ్డాయని అధికారి తెలిపారు. దిగుమతిదారులు, ఎగుమతిదారుల గురించి కొత్త సమాచారాన్ని సంగ్రహించడానికి పరోక్ష పన్నుల్లో అడ్వాన్స్‌డ్ అనలిటిక్స్‌ని మరింత బలోపేతం చేయడాన్ని ప్రభుత్వం ఇప్పుడు పరిశీ లిస్తోంది. నకిలీ ఇన్‌వాయిస్‌లు, నకిలీ జిఎస్‌టి రిజిస్ట్రేషన్, తప్పుడు ఇన్‌పుట్ టాక్స్ క్రెడిట్‌లను గుర్తించడానికి ప్రభుత్వం మే 16 నుంచి రెండు నెలల పాటు ఇంటెన్సివ్ ప్రచారాన్ని ప్రారంభించబోతోంది.

# వడ్డీరేట్లు పెంచిన బ్యాంకు ఆఫ్ బరోడా!

**న్యూఢిల్లీ, మే 13:** ప్రభుత్వ రంగ బ్యాంకు ఆఫ్ బరోడా తన ఫిక్స్‌డ్ డిపాజిట్లపై వడ్డీరేట్లను పెంచుతున్నట్లు ప్రకటించింది. రూ.2 కోట్ల వరకు డిపాజిట్లపై 30 బేసిస్ పాయింట్లు పెంచుతూ నిర్ణయించింది. సవరించిన రేట్లు అమల్లోకి వచ్చాయి. దీంతో బ్యాంకు ఆఫ్ బరోడాలో సాధారణ ఖాతాదారుల ఎఫ్‌డిలపై కనిష్టంగా 3శాతం నుంచి గరిష్టంగా 7.05శాతం వడ్డీ ఇవ్వనుంది. సీనియర్ సిటిజన్లకు 3.50శాతం నుంచి 7.55 శాతం వడ్డీ రాబడిని బ్యాంకు ఆఫర్ చేస్తోంది. బ్యాంకు అధికారిక వెబ్‌సైట్ వివ రాల ప్రకారం, సాధారణ ఖాతా దారులకు 7-45రోజులకు 3శాతం, 46-180 రోజులకు 4.5శాతం, 181-210 రోజులకు 5.25శాతం, 211 రోజుల నుంచి యేడాది కాలవ్యవధి ఉన్న డిపాజిట్లపై 5.75శాతం, 1-2 యేళ్లకు 6.75శాతం, 2-3 యేళ్లకు 7.05శాతం, 3-10యేళ్లకు 6.50 శాతం వడ్డీ ఇవ్వనుంది. సీనియర్ సిటిజన్లకు అన్ని కాల వ్యవధులపై అదనంగా 0.50శాతం వడ్డీఆదాయం లభిస్తుంది. 399 రోజుల కాల వ్యవధి కలిగిన ప్రత్యేక డిపాజిట్ పథకం 'బరోడా తిరంగా ప్లస్'కు అధికంగా 7.25 శాతం వడ్డీ ఇవ్వనుంది.

# ఈ యేడాదిలో టాప్ 5 ఐపిఒలు..

**ముంబై, మే 13:** మారుతున్న జీవన శైలికి అనుగుణంగా ప్రజలు ఇన్వెస్ట్‌మెంట్ వైపు మొగ్గుచూపుతున్నారు. కొంత రిస్క్ ఎక్కువగా ఉన్న అధికరిటర్న్లు వస్తుండడంతో, ఈక్విటీస్‌లో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపుతున్నారు. ఇటీవల మార్కెట్‌లోకి వచ్చిన ఐపిఒలు ఓవర్ సబ్‌స్క్రైబ్ కావడమే ఇందుకు నిదర్శనం. 2023లో ఐపిఒకి రానున్న టాప్ 5 కంపెనీలు ఇవే. ఈ యేడాది మార్కెట్లోకి రానున్న ఐపిఒల్లో ప్రముఖంగా చెప్పుకోవాల్సింది టాటా టెక్నాలజీస్. ప్రొడక్ట్ డిజైన్, డెవలప్‌మెంట్, ఇంజినీరింగ్, సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్, కన్సల్టింగ్ సర్వీసెస్‌ను ఈ సంస్థ అందిస్తోంది. టాటా గ్రూపు నుంచి దాదాపు 19యేళ్ల తర్వాత వస్తున్న ఐపిఒ ఇది కావడం విశేషం. దీనికి సంబంధించి సైజ్ వివరాలు ఇంకా వెల్లడించలేదు. పాపులర్ పేమెంట్స్ ప్లాట్‌ఫారం మొబిక్విక్ ఈ యేడాది మార్కెట్లో అరంగేట్రం చేయనుంది. మొబైల్ రీఛార్జ్ దగ్గర నుంచి బిల్లుల చెల్లింపులు, ఆన్‌లైన్ షాపింగ్ సహా అనేక రకాల సేవలను అందిస్తోంది. 1,900 కోట్ల ఇష్యూ సైజ్‌తో రానుంది. సేకరించిన నిధులను కంపెనీ అభివృద్ధితో పాటు ప్రొడక్ట్ ఆఫర్‌లను విస్తరించడం సహా మార్కెట్ వాటాను పెంచుకోవడానికి వినియోగించ నున్నట్లు ప్రకటించింది. హైదరాబాద్ కేంద్రంగా పనిచేస్తున్న పెన్నా సిమెంట్ ఇండస్ట్రీస్ నుంచి ఈ యేడాది ఐపిఒ విడుదల కానుంది. పోర్ట్ ల్యాండ్ పోజోలానా సిమెంట్ (పిపిసి), ఆర్డినరీ పోర్ట్ ల్యాండ్ సిమెంట్ (ఒపిసి), పోర్ట్ ల్యాండ్ స్లాగ్ సిమెంట్ (పిఎస్‌పి) సహా పలు సిమెంట్ ప్రొడక్టులను ఈ కంపెనీ తయారు చేస్తోంది.



రూ.1,550 కోట్లు సమీకరించాలని ఇది లక్ష్యంగా పెట్టుకుంది. స్మాల్ ఫైనాన్స్ బ్యాంకింగ్ రంగంలో మంచి గుర్తింపు సొంతం చేసుకున్న ఫిన్‌కేర్ బ్యాంకు కూడా ఐపిఒకు సిద్ధమైంది. సేవింగ్ అకౌంట్స్, లోన్‌లు, మైక్రో ఫైనాన్స్ సర్వీసులు సహా పలు రకాల బ్యాంకింగ్ ప్రొడక్టులు, సర్వీసులు అందిస్తోంది. 625 కోట్ల నిధులు సమీకరించే యోచనలో సంస్థ ఉంది. న్యూట్రిషన్ ఇండస్ట్రీలో హెక్సాగాన్ న్యూట్రిషన్ అగ్రగామిగా ఎదిగింది. 600 కోట్లు సేకరించడమే లక్ష్యంగా ఐపిఒతో ముందుకు రానుంది. 2021 డిసెంబరులోనే ఇందుకోసం సెబి వద్ద డిఆర్‌హెచ్‌పి డ్రాఫ్ట్‌ను ఫైల్ చేసింది.

# పెరుగుతూ పోతున్న పసిడి ధరలు

**ముంబై, మే 13:** దేశీయంగా బంగారం ధరలు కాస్త తగ్గినట్టే తగ్గి మళ్లీ పెరుగుతున్నాయి. శని వారం 22 క్యారెట్ల 10 గ్రాముల బంగా రం ధర రూ.100, 24 క్యారెట్లు రూ.110 మేర పెరిగాయి. హైదరాబాద్‌లో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.56,650గా ఉండగా, 10 గ్రాముల 24 క్యారెట్లు రూ.61,850గా ఉంది. దేశ రాజధాని ఢిల్లీలో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.56,800లుగా ఉండగా, 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ.61,950గా ఉంది. దేశ ఆర్థిక రాజధాని ముంబైలో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.56,650గా ఉండగా, 24 క్యారెట్లు రూ.61,850గా ఉంది. విజయవాడ, విశాఖ పట్నం, గుంటూరు, చిత్తూరు, తిరుపతి, కర్నూలు, నెల్లూరు, రాజమండ్రి, కాకినాడ, అనంతపురంలలో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.56,650 గా ఉండగా, 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ.61,850గా ఉంది. బెంగళూరులో 22 క్యారెట్లు 10 గ్రాములకు రూ.56,700లుగా ఉండగా, 24 క్యారెట్లు 10 గ్రాములకు రూ.61,850గా ఉంది. దేశంలోనే బంగారం ధరలు ఎక్కువగా ఉండే తమిళనాడు రాష్ట్రంలోని చెన్నై, మధురై, కోయంబత్తూర్, సేలం, ఈరోడ్, తిరుపూర్, తిరునెల్వేలి, తిరుచ్చిలలో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర 57,150గా ఉండగా, 10 గ్రాముల 24క్యారెట్ల బంగారం ధర రూ. 62,350గాఉంది.

# గోఫస్ట్ విమాన లీజుదారుల ఆందోళన..

**న్యూఢిల్లీ, మే 13:** గోఫస్ట్ విమాన సంస్థకు అనుకూలంగా ఎన్సీఎల్టీ తీర్పు ప్రకటించినప్పటికీ కష్టాలకు మాత్రం ఫుల్‌స్టాప్ పడలేదు. ఎయిర్ క్రాఫ్ట్ లీజర్లు అప్పిలేట్ ట్రిబ్యునల్‌కు వివాదాన్ని తీసుకెళ్లారు. దివాలా తీసిన విమాన సంస్థకు చెందిన విమాన అద్దెదారులు ఎస్ఎంబిసి ఏవియేషన్ కేపిటల్, ఎస్ఎఫ్‌వి ఎయిర్ క్రాఫ్ట్ హోల్డింగ్స్, జివై ఏవియేషన్ వంటి ఎయిర్ క్రాఫ్ట్ లీజర్లు తమ వాదనను వినిపించాయి. ఎయిర్‌క్రాఫ్ట్ లీజర్ ఎస్ఎంబిసి 26 ఫంక్షనల్ ఎయిర్‌క్రాఫ్ట్‌లను కలిగి ఉన్నప్పటికీ, భవిష్యత్తు తేదీల కోసం బుకింగ్‌లను తీసుకున్నప్పటికీ, గో ఫస్ట్ స్వచ్ఛంద దివాలా దాఖలు చేయడం వెనుక ఉన్న హేతుబద్ధతను ప్రశ్నించింది. గోఫస్ట్ నుంచి తమకు రూ.700-800కోట్ల వరకు చెల్లించని బకాయిలు ఉన్నాయని ఎస్ఎంబిసి ఏవియేషన్ పేర్కొంది. లా ట్రిబ్యునల్ తమ పక్షాన వాదనలు వినిపించే అవకాశాన్ని కల్పించలేదని, మొత్తం పరిస్థితిని నిర్ధారించకుండానే దివాలా కోసం గోఫస్ట్ అభ్యర్థనను అంగీకరిం చిందని వెల్లడించింది. మారటోరియం కంటే ముందే తాము లీజులను రద్దు చేశామని, కానీ ట్రిబ్యునల్ ఆదేశం కారణంగా తాము విమానాలను స్వాధీనం చేసుకోలేకపోతున్నామని విమాన అద్దెదారు వాదించారు. కేవలం లీజుకు తీసుకున్న విమానాన్ని నిర్వహించ డానికి, ఛార్జీలు చెల్లించడానికి గోఫస్ట్‌కి నెలకు 4.2 మిలియన్ డాలర్లు ఖర్చు అవుతుందని లీజింగ్ కంపెనీ ఎస్ఎంబిసి వాదించింది. ఈ క్రమంలో తమ స్వంతం కానీ ఆస్తులను తమ ఆధీనంలో ఉంచుకునేందుకు గోఫస్ట్ ప్రయత్నిస్తోందని విమాన అద్దెదారులు వాదించారు. డైరెక్టర్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ తాత్కాలిక నిషేధం కారణంగా విమానాల రిజిస్ట్రేషన్‌ను రద్దు చేయలేమని లీజర్‌లకు చెప్పినట్లు వాదించింది.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.